SIVA PURANA
RUDRA SAMHITHA

2



KAUSIKI

శ్రీ శివ మహా పురాణము

రుద్ర సంహితము లోని

సృష్టి ఖండము

1 – ముని ప్రశ్న వర్ణనము

శ్రీ గణేశాయ నమః ।

గౌరీ శంకరాభ్యాం నమః ।

అథ ద్వితీయా రుద్ర సంహితా ప్రారభ్యతే ॥

విశ్వోద్భవస్థితిలయాదిషు హేతుమేకం గౌరీపతిం విదితతత్త్వమనంత కీ◌ర్తిమ్ । మాయాశ్రయం విగతమాయ మచింత్య రూపం బోధస్వరూపమమలం హి శివం నమామి॥

వందే శివం తం ప్ర కృతే రనాదిం ప్రశాంతమేకం పురుషోత్తమం హి ।

స్వమాయయా కృత్స్నమిదం హి సృష్ట్వా నభోవదంతర్బహి రాస్థితో యః ॥

వందేతరస్థం నిజగూఢ రూపం శివం స్వత స్స్రష్టు మిదం విచష్టే ।

జగంతి నిత్యం పరితో భ్రమంతి యత్సన్నిధౌ చుంబకలో హవత్తమ్ ॥

శ్రీ గణేశునకు, శ్రీ గౌరీ శంకరులకు నమస్కారము. ఇపుడు రెండవది యగు రుద్ర సంహిత ఆరంభింపబడుచున్నది. జగత్తు యొక్క సృష్టి స్థితి లయాదులకు ఏకైక కారణము, గౌరీ దేవికి భర్త, తత్త్వముల నెరింగిన వాడు, అనంతమగు కీర్తి గలవాడు, మాయకు ఆశ్రయమైన వాడు, మాయచే ప్రభావితుడు కాని వాడు, మనస్సుచే ఊహింపశక్యము గాని రూపము గలవాడు, జ్ఞాన స్వరూపుడు, నిర్దోషుడునగు శివునకు నమస్కరించెదను. ప్రకృతి కంటే అతీతుడు, ఆది లేని వాడు, శాంతస్వరూపుడు, అద్వితీయుడు, పురుషోత్తముడునగు శివునకు నమస్కరించుచున్నాను. ఆయన ఈ జగత్తు నంతనూ తన మాయచే సృష్టించి, జగత్తునకు లోపల, బయట ఆకాశమువలె వ్యాపించి యున్నాడు. శివుడీ జగత్తును తన స్వరూపము నుండియే సృజించి సర్వమును వ్యాపించి యున్నవాడై, తన గూఢ రూపమునందు ప్రతిష్ఠితుడై యున్నాడు. అయస్కాంత సన్నిధిలో లోహశకలములు వలె, ఈ భువనములు నిత్యము ఆయన చుట్టూ తిరుగాడుచున్నవి. అట్టి శివుని నమస్కరించుచున్నాను.

వ్యాస ఉవాచ ।

జగతః పితరం శంభుం జగతో మాతరం శివామ్ ।

తత్పుత్రం చ గణాధీశం నత్వైత ద్వర్ణయామహే ॥

ఏకదా మునయస్సర్వే నైమిషారణ్య వాసినః ।

పప్రచ్ఛుర్వరయా భక్త్యా సూతం తే శౌనకాదయః ॥

వ్యాసుడిట్లు పలికెను –

జగత్తునకు తండ్రియగు శివుని, తల్లియగు పార్వతిని, వారి కుమారుడగు గణపతిని సమస్కరించి, ఈ గాథను వర్ణించుచున్నాము. ఒకప్పుడు నైమిషారణ్యము నందు నివసించే శౌనకుడు మొదలగు మునులందరు గొప్ప భక్తితో సూతుని ప్రశ్నించిరి.

ఋషయ ఊచుః ।

విద్యేశ్వర సంహితాయాః శ్రుతా సా సత్కథా శుభా ।
సాధ్య సాధన ఖండాఖ్యా రమ్యాద్యా భక్త వత్సలా ॥
సూతసూత మహా భాగ చిరంజీవ సుఖీ భవ ।
యచ్ఛ్రావయసి నస్తాత శాంకరీం పరమాం కథామ్ ॥
పిబంతస్త్వన్ముఖాంభోజ చ్యుతం జ్ఞానామృతం వయమ్ ।
అవితృప్తాః పునః కించిత్ ప్రష్టు మచ్ఛా మహేఽనఘ ॥
వ్యాస ప్రసాదాత్సర్వజ్ఞో ప్రాప్తోఽసి కృతకృత్యతామ్ ।
నాజ్ఞాతం విద్యతే కించిద్భూతం భవ్యం భవచ్చ యత్ ॥

ఋషులు ఇట్లు పలికిరి -

మంగళ కరము, సాధ్యసాధన ఖండ యను పేరు గలది, సుందరమైనది, భక్తులకు అనుగ్రహ కారకమునగు విద్యేశ్వర సంహితా ప్రసంగమును వినియుంటిమి. ఓ సూతా! మహాత్మా! చిరకాలము సుఖివై జీవించుము. వత్సా! నీవు మాకు శంకరుని దివ్యగాథను వినిపించుచున్నావు గదా! ఓ పుణ్యాత్మా! నీ ముఖ పద్మము నుండి ప్రసరించు జ్ఞానామృతమును మేము పానము చేసినాము. కాని, మాకు తృప్తి కలుగుట లేదు. మేము నిన్ను ఒక విషయమును ప్రశ్నించగోరుచున్నాము. నీవు వ్యాసుని అనుగ్రహముచే సర్వజ్ఞుడవు, కృతార్థుడవు అయినావు. భూత, వర్తమాన, భవిష్యత్ కాలములలో నీకు తెలియనిది లేదు.

గురోర్వ్యాసస్య సద్భక్త్యా సమాసాద్య కృపాం పరామ్ ।
సర్వం జ్ఞాతం విశేషేణ సర్వం సార్థం కృతం జనుః ॥
ఇదానీం కథయ ప్రాజ్ఞ శివరూపమనుత్తమమ్ ।
దివ్యాని వై చరిత్రాణి శివయోరప్యశేషతః ॥
అగుణో గుణతాం యాతి కథం లోకే మహేశ్వరః ।
శివతత్త్వం వయం సర్వే న జానీమో విచారతః ॥
సృష్టేః పూర్వం కథం శంభుస్స్వరూపేణావతిష్ఠతే ।
సృష్టి మధ్య స హి కథం క్రీడన్ సంవర్తతే ప్రభుః ॥

నీవు గొప్ప భక్తిచే గురువు యొక్క పరమకృపను పొంది, సర్వమును వివరముగా తెలుసుకొంటివి. నీ జన్మ సార్థకమైనది. ఓ గొప్ప జ్ఞానీ! ఇపుడు సర్వశ్రేష్ఠమగు శివుని స్వరూపమును, శివ పార్వతుల దివ్య చరిత్రలను సంపూర్ణముగా చెప్పుము. మహేశ్వరుడు నిర్గుణుడైననూ, లోకములో సగుణుడుగ నున్నాడు. ఇది యెట్లు? విచారించినచో, మాకెవ్వరికీ శివుని తత్త్వము తెలియదు. శంభుడు సృష్టికి పూర్వము స్వరూపములో నుండుట యెట్టిది? స్థితి కాలములో ఆ ప్రభువు క్రీడించు విధమెట్టిది?

తదంతే చ కథం దేవస్స తిష్ఠతి మహేశ్వరః ।

కథం ప్రసన్నతాం యాతి శంకరో లోక శంకరః ॥

స ప్రసన్నో మహేశానః కిం ప్రయచ్ఛతి సత్ఫలమ్ ।

స్వభక్తేభ్యః పరేభ్యశ్చ తత్సర్వం కథయస్వ నః ॥

సద్యః ప్ర సన్నో భగవాన్ భవతీ త్యనుశుశ్రుమ ।

భక్త ప్రయాసం స మహాన్న పశ్యతి దయాపరః ॥

బ్రహ్మా విష్ణుర్మ హేశశ్చ త్రయో దేవాశ్శి వాంగజాః ।

మహేశస్తత్ర పూర్ణాంశస్స్వయ మేవ శివోఽపరః ॥

ఆ మహేశ్వరుడు లయకాలమునందెట్లుండును? లోకములకు శుభమును కలుగజేయు ఆ శంకరుడు ప్రసన్నుడగు విధమెయ్యది? ఆ మహేశ్వరుడు ప్రసన్నుడై తన భక్తులకు మరియు ఇతర భక్తులకు ఇచ్చే మహా ఫలము ఏది? ఈ విషయములనన్నిటినీ మాకు చెప్పుము. భగవానుడు వెనువెంటనే ప్రసన్నుడగునని వింటిమి. దయామయుడగు ఆ మహాదేవుడు భక్తుల కష్టమును చూడజాలడు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులను ముగ్గురు దేవతలు శివుని దేహము నుండి జన్మించిరి. వారిలో మహేశుడు శివుని పూర్ణాంశము కలవాడు గనుక, సాక్షాత్తుగా శివస్వరూపుడే.

తస్యావిర్భావమాఖ్యాహి చరితాని విశేషతః ।

ఉమావిర్భావమాఖ్యాహి తద్వివాహం తథా ప్రభో ॥

తద్గార్హస్థ్యం విశేషేణ తథా లీలాః పరా అపి ।

ఏతత్సర్వం తదన్యచ్చ కథనీయం త్వయానఘ ॥

హే ప్రభూ! ఆ శివుని ఆవిర్భావమును, చరిత్రలను, ఉమ యొక్క ఆవిర్భావము ను, మరియు వారి వివాహమును వివరముగా చెప్పుము. ఓ అనఘా! శివుని గృహస్థాశ్రమ గాథలను, ఇతర లీలలను వివరముగా చెప్పుము. ఇదంతయూ మాత్రమే గాక, ఇంకను చెప్పదగిన విశేషములను కూడ చెప్పవలెను.

వ్యాస ఉవాచ ।

ఇతి పృష్టస్తదా తైస్తు సూతో హర్షసమన్వితః ।

స్మృత్వా శంభు పదాంభోజం ప్రత్యువాచ మునీశ్వరాన్ ॥

వ్యాసుడిట్లు పలికెను -

ఈ విధముగా ఆ ముని వరులచే ప్రార్థింపబడిన సూతుడు శంభుని పాదపద్మములను స్మరించి వారికి ఇట్లు బదులిడెను.

సూత ఉవాచ ।

సమ్యక్ పృష్టం భవద్భిశ్చ ధన్యా యూయం మునీశ్వరాః ।

సదాశివ కథాయాం వో యజ్జాతా నైష్ఠికీ మతిః ॥

సదాశివ కథా ప్రశ్నః పురుషాన్ త్రీన్ పునాతి హి।

వక్తారం పృచ్ఛకం శ్రోతౄన్ జాహ్నవీ సలిలం యథా ॥

శంభోర్గుణానువాదాత్కో విరజ్యేత పుమాన్ ద్విజాః ।

వినా పశుఘ్నం త్రివిధజనానంద కరాత్సదా ॥

సూతుడిట్లు పలికెను –

ఓ మునిశ్రేష్ఠులారా! మీరు చక్కగా ప్రశ్నించితిరి. మీ మనస్సులలో సదాశివుని గాథయందు నిష్ఠ కలిగినది. మీరు ధన్యులు. సదాశివుని కథలను గురించిన ప్రశ్న గంగా జలమువలె స్త్రీలను, పురుషులను, చెప్పు వానిని, మరియు వినువానిని పవిత్రము చేయును. ఓ ద్విజులారా! శంభుని గుణముల ప్రసంగము సాత్త్వికులను, రాజసులను, తామసులను కూడా సర్వదా ఆనందింపజేయును. అట్టి ప్రసంగమునందు పశు హింసకునకు తప్ప మరెవ్వరికి విరక్తి కలుగును?

గీయమానో వితృష్ణైశ్చ భవరో గౌషధోఽపి హి ।

మనః శ్రోత్రాభిరామశ్చ యతస్సర్వార్థదస్స వై ॥

కథయామి యథా బుద్ధి భవత్ప్రశ్నానుసారతః ।

శివలీలాం ప్రయత్నేన ద్విజాస్తాం శృణుతాదరాత్ ॥

భవద్భిః పృచ్ఛ్యతే యద్వత్తత్తథా నారదే న వై ।

పృష్టం పిత్రే ప్రేరితేన హరిణా శివరూపిణా ॥

బ్రహ్మా శ్రుత్వా సుతవచశ్శివ భక్తః ప్రసన్నధీః ।

జగౌ శివయశః ప్రీత్యా హర్షయన్ మునిసత్తమమ్ ॥

సూతోక్తమితి తద్వాక్యమాకర్ణ్య ద్విజసత్తమాః ।

పప్రచ్ఛుస్తత్సుసంవాదం కుతూహల సమన్వితాః ॥

శంభుని గుణములను నిష్కామ భావనతో గానము చేయు భక్తునకు సంసారమనే రోగము తొలగిపోవును. ఈ గుణగానము మనస్సునకు ఆహ్లాదకరముగను, చెవులకు ఇంపుగను ఉండుటయే గాక, సర్వకార్యములను సిద్ధింపజేయును. మీ ప్రశ్నకు సమాధానముగా నేను శివలీలను నా బుద్ధికి తోచినంతలో శ్రద్ధతో వర్ణించెదను. ఓ ద్విజులారా! మీరు ఆదరముతో వినుడు. ఒకప్పుడు నారదుడు శివస్వరూపుడగు విష్ణువుచే ప్రోత్సహింపబడినవాడై, తండ్రిని ఇదే ప్రశ్నను మీరు అడిగినట్లే అడిగెను. శివభక్తుడగు బ్రహ్మ గారు కుమారుని ప్రశ్నను విని, ప్రసన్నమగు మనస్సు గలవాడై, నారదునకు ఆనందము కల్గు విధముగా ప్రీతితో శివుని కీర్తిని గానము చేసెను. సూతుడు పలికిన ఈ మాటలను విని ఆ మునివరులు కుతూహలము గలవారై ఆ సంవాదమును చెప్పుమని ఆయనను కోరిరి.

ఋషయ ఊచుః

సూత సూత మహాభాగ శైవోత్తమ మహామతే ।

శ్రుత్వా తవ వచో రమ్యం చేతో నస్సుకుతూహలమ్ ॥

కదా బభూవ సుఖకృద్విధి నారదయోర్మహాన్ ।

సంవాదో యత్ర గిరిశ సులీలా భవమోచినీ ॥

విధి నారద సంవాద పూర్వకం శాంకరం యశః ।

బ్రూహి నస్తాత తత్ప్రీత్యా తత్తత్ప్రశ్నాను సారతః ॥

ఇత్యాకర్ణ్య వచస్తేషాం మునీనాం భావితాత్మనామ్ ।

సూతః ప్రోవాచ సుప్రీత స్తత్సంవాదానుసారతః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సం హితాయాం ప్రథమ ఖండే సృష్ట్యు పాఖ్యానే మునిప్రశ్న వర్ణనం నామ ప్రథమోఽధ్యాయః.

ఋషులు ఇట్లు పలికిరి -

ఓ సూతా! మహాత్మా! నీవు శైవులలో గొప్పవాడివి. మహాబుద్ధి శాలివి. నీ మధురమగు పలుకులను వినుటకై మా మనస్సులు కుతూహలముతో ఉవ్విళ్లూరుచున్నవి. బ్రహ్మకు, నారదునకు రమ్యమగు ఆ గొప్ప సంవాదము ఎప్పుడు జరిగెను? కైలాసగిరివాసుని లీలా సంవాదము సంసారము నుండి విముక్తిని కలిగించును. హే సూతా! శంకరుని కీర్తిని గానము చేయు బ్రహ్మనారద సంవాదమును ప్రీతితో మా ప్రశ్నలకను రూపముగా మాకు వివరింపుము. పవిత్రాంతః కరణులగు ఆ మహర్షుల ఈ పలుకులను విని సూతుడు మిక్కిలి సంతసించినవాడై ఆ సంవాదము యొక్క వివరములను వర్ణించెను.

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సం హితయందలి సృష్ట్యుపాఖ్యానమను మొదటి ఖండలో ముని ప్రశ్న వర్ణనమనే మొదటి అధ్యాయము ముగిసినది.

2 – నారదుని తపస్సు

సూత ఉవాచ –

ఏకస్మిన్ సమయే విప్రా నారదో మునిసత్తమః ।

బ్రహ్మపుత్రో వినీతాత్మా తపోర్థం మన ఆదధే ॥

హిమశైల గుహా కాచిదేకా పరమశోభనా ।

యత్సమీపే సురనదీ సదా వహతి వేగతః ॥

తత్రాశ్రమో మహాదివ్యో నానాశోభాసమన్వితః ।

తపోర్థం స యయౌ తత్ర నారదో దివ్య దర్శనః ॥

తం దృష్ట్వా మునిశార్దూలస్తేపే స సుచిరం తపః ।

బద్ధ్వాసనం దృఢం మౌనీ ప్రాణానాయమ్య శుద్ధధీః ॥

సూతుడిట్లు పలికెను –

ఓ విప్రులారా! ఒకప్పుడు మునిశ్రేష్ఠుడు, బ్రహ్మ గారి కుమారుడు, వినయస్వభావము కలవాడు నగు నారదుడు తపస్సును చేయ సంకల్పించెను. హిమవత్పర్వతము నందు ఒక మిక్కిలి సుందరమగు గుహ కలదు. దాని సమీపమునందు జీవనదియగు గంగ వేగముగా ప్రవహించుచుండును. అచట అనేక శోభలతో గూడిన దివ్యమగు ఆశ్రమము గలదు. పుణ్య దర్శనుడగు నారదుడు తపస్సు చేయుటకు అచటికి వెళ్లెను. ఆ ముని పుంగవుడు ఆ ఆశ్రమమును చూచి, అచటనే దృఢమగు ఆసనమును వేసి, మౌనియై, ప్రాణాయామమును చేసి, పవిత్రాంతః కరణుడై దీర్ఘకాలము తపమాచరించెను.

చక్రే మునిస్సమాధిం తమహం బ్రహ్మేతి యత్ర హ ।

విజ్ఞానం భవతి బ్రహ్మ సాక్షాత్కారకరం ద్విజాః ॥

ఇత్థం తపతి తస్మిన్ వై నారదే మునిసత్తమే ।

చకంపేఽథ శునాసీరో మనస్సం తాపవిహ్వలః ॥

మనసీతి విచింత్యాసౌ మునిర్మే రాజ్యమిచ్ఛతి ।

తద్విఘ్న కరణార్థం హి హరిర్యత్న మియేష సః ॥

సస్మార స్మరం శక్రశ్చేతసా దేవనాయకః ।

ఆజగామ ద్రుతం కామస్సుమధీర్మహి మాన్వితః ॥

నారదముని 'అహం బ్రహ్మాస్మి (బ్రహ్మము నేనే)' అను దర్శనము గల సమాధిని పొందెను. ఓ ద్విజులారా! ఇట్టి తపస్సు వలన బ్రహ్మ సాక్షాత్కారహేతువగు జ్ఞానము సిద్ధించును. మునిశ్రేష్ఠుడగు నారదుడు ఈ తీరున తపస్సు చేయుచుండగా, ఇంద్రుని మనస్సు తీవ్రమగు ఆదుర్దాతో కంపించెను. 'ఈ మహర్షి నా రాజ్యమును కోరుచున్నాడు' అని తలపోసిన వాడై ఇంద్రుడు నారదుని తపస్సునకు విఘ్నము చేయ నిశ్చయించుకొనెను. దేవతలకు నాయకుడగు ఇంద్రుడు మనస్సులో మన్మథుని స్మరించెను. అపుడు మహిమ గలవాడు, పుష్పబాణుడు నగు మన్మథుడు వెంటనే విచ్చేసెను.

అథాగతం స్మరం దృష్ట్వా సంబోధ్య సురరాట్ ప్రభుః ।

ఉవాచ తం ప్రపశ్యాశు స్వార్థే కుటిలశేముషిః ॥

ఇంద్ర ఉవాచః మిత్రవర్య మహావీర సర్వదా హితకారక ।

శృణు ప్రీత్యా వచో మే త్వం'కురు సాహాయ్యమాత్మనా ॥

త్వద్బలాన్మే బహూనాం చ తపోగర్వో వినాశితః ।

మద్రాజ్యస్థిరతా మిత్ర త్వదనుగ్రహతస్సదా ॥

హిమశైల గుహాయాం హి మునిస్తపతి నారదః ।

మనసోద్దిశ్య విశ్వేశం మహా సంయమవాన్ దృఢః ॥

దేవతలకు ప్రభువగు ఇంద్రుడు మన్మథుని రాకను చూచెను. ఆతడు స్వార్థము◌ను సాధించుకొనుటలో కుటిలమగు బుద్ధి చతురత గలవాడు. ఆతడు మన్మథుని వెంటనే పిలిచి ఇట్లు పలికెను.

ఇంద్రుడిట్లు పలికెను -

ఓ శ్రేష్ఠమిత్రమా! నీవు గొప్ప వీరుడవు. మాకు ఎల్లవేళలా హితమును చేయువాడవు. నీవు నా మాటను ప్రీతితో విని, సాహాయ్యమును చేయుము. నేను నీ బలముతోనే అనేకుల తపోగర్వమును అడంచితిని. ఓ మిత్రమా! నా రాజ్యము యొక్క స్థిరత్వము అన్ని వేళలా నీ అనుగ్రహముపై నాధారపడి యున్నది. హిమవత్పర్వత గుహలో నారదముని జగత్పి తను ఉద్దేశించి గొప్ప నియమముతో కఠినమగు తపము నాచరించుచున్నాడు.

యాచేన్న విధితో రాజ్యం స మమేతి విశంకితః ।

అద్యైవ గచ్ఛ తత్ర త్వం తత్తపోవిఘ్నమాచర ॥

ఇత్యాజ్ఞప్తో మహేంద్రేణ స కామస్సమధుప్రియః ।

జగామ తత్స్థలం గర్వాదుపాయం స్వం చకార హ ॥

రచయామాస తత్రాశు స్వకలాస్సకలా అపి ।

వసంతోఽపి స్వ ప్రభావం చకార వివిధం మదాత్ ॥

న బభూవ మునేశ్చేతో వికృతం మునిసత్తమాః ।

భ్రష్టో బభూవ తద్గర్వో మహేశానుగ్రహేణ హ ॥

ఆ నారదుడు బ్రహ్మ నుండి నా రాజ్యమును వరముగా కోరునేమో యను శంక నాకు గలదు. నీవీనాడే అచటకు వెళ్ళి, ఆయన తపస్సునకు విఘ్నమును కలిగించుము. ఈ విధముగా మహేంద్రునిచే ఆజ్ఞాపింపబడిన ఆ మన్మథుడు ప్రియమిత్రుడగు వసంతునితో గూడి గర్వముతో ఆ ప్రదేశమునకు వెళ్లి తన ఉపాయమును మొదలిడెను. ఆతడచట వెనువెంటనే తన కళలనన్నిటినీ ప్రదర్శింపజొచ్చెను. వసంతుడు కూడా గర్వించిన వాడై, తన ప్రభావమును అనేక విధములుగా చూపెట్టెను. ఓ మునిశ్రేష్ఠులారా! నారదముని యొక్క మనస్సు మహేశుని అనుగ్రహముచే వికారమును పొందలేదు. మన్మథునకు గర్వ భంగమాయెను.

శృణుతాదరతస్తత్ర కారణం శౌనకాదయః ।
ఈశ్వరానుగ్రహేణాత్ర న ప్రభావః స్మరస్య హి ॥
అత్రైవ శంభునాఽకారి సుతపశ్చ స్మరారిణా ।
అత్రైవ దగ్ధస్తేనాశు కామో మునితపోపహః ॥
కామ జీవనహేతోర్హి రత్యా సంప్రార్థితైస్సురైః ।
సంప్రార్థిత ఉవాచేదం శంకరో లోకశంకరః ॥
కంచిత్సమయమాసాద్య జీవిష్యతి సురాః స్మరః ।
పరం త్విహ స్మరో పాయశ్చరిష్యతి న కశ్చన ॥
ఇహ యావద్దృశ్యతే భూర్జనై స్థిత్వాఽ మరాస్సదా ।
కామబాణ ప్రభావోఽత్ర న భవిష్యత్య సంశయమ్ ॥

ఓ శౌనకాది ఋషులారా! అట్లు జరుగుటకు గల కారణమును శ్రద్ధగా వినుడు. ఈశ్వరుని అనుగ్రహముచే ఆ ప్రదేశములో మన్మథుని ప్రభావము నిరుపయోగము. మన్మథ శత్రువగు శంభుడు గొప్ప తపస్సు చేసిన స్థలమదియే. మహర్షుల తపస్సును భంగము చేయు మన్మథుడచటనే శివునిచే దహింపబడినాడు. మన్మథుని బ్రతికించుడని రతీదేవి దేవతలను ప్రార్థించగా, వారు శివుని ప్రార్థించిరి. లోకములకు మంగళములను కలుగజేయు శంకరుడు అపుడిట్లనెను. ఓ దేవతలారా! కొంతకాలము తరువాత మన్మథుడు మరల జీవించగలడు. కాని ఈ స్థానములో మన్మథుని ఆటలేమియూ సాగవు. ఓ దేవతలారా! ఇచట నుండి కనుచూపుమేర వరకు ఉండే ప్రదేశములో మన్మథ బాణముల ప్రభావము చెల్లదు. దీనిలో సందియము లేదు.

ఇతి శంభూక్తితః కామో మిథ్యాత్మ గతికస్తదా ।
నారదే స జగామాశు దివమింద్ర సమీపతః ॥
ఆచఖ్యౌ సర్వవృత్తాంతం ప్రభావం చ మునే స్స్మరః ।
తదాజ్ఞయా యయౌ స్థానం స్వకీయం స మధుప్రియః ॥
విస్మితోఽ భూత్సురాధీశః ప్రశశంసాథ నారదమ్ ।
తద్వృత్తాంతానభిజ్ఞో హి మోహితశ్శివ మాయయా ॥
దుర్ జ్ఞేయా శాంభవీ మాయా సర్వేషాం ప్రాణినామిహ ।
భక్తం వినార్పితాత్మానం తయా సమ్మోహ్యతే జగత్ ॥

శివుని ఈ పలుకులచే నారదుని యందు చూపదలచిన తన ప్రతాపము భగ్నము కాగా, మన్మథుడు వెనువెంటనే స్వర్గములో ఇంద్రుని వద్దకు వెళ్లెను. మన్మథుడు నారదుని ప్రభావమును, జరిగిన వృత్తాంతమును పూర్తిగా ఇంద్రునకు విన్నవించెను. వసంత మిత్రుడగు మన్మథుడు ఇంద్రుని వద్ద సెలవు తీసుకుని తన స్థానమును చేరెను. అపుడు ఇంద్రుడు ఆశ్చర్య చకితుడై నారదుని ప్రశంసించెను. నారదుని వృత్తాంతము నెరుంగని ఇంద్రుడు శివమాయచే మోహితుడయ్యెను. శివుని మాయ సర్వప్రాణులకు తెలియ శక్యము కానిది. సర్వ స్వార్పణము చేసిన భక్తుడు తక్క ఈ జగత్తంతయూ శివమాయచే మోహితమగును.

నారదోఽపి చిరం తస్థౌ తత్రేశాను గ్రహేణ హ ।
పూర్ణం మత్వా తపస్తత్ స్వం విరరామ తతో మునిః ॥
కామాజ్జయం నిజం మత్వా గర్వితోఽ భూన్మునీశ్వరః ।
వృథైవ విగతజ్ఞాన శ్శివమాయా విమోహితః ॥
ధన్యా ధన్యా మహామాయా శాంభవీ మునిసత్తమాః ।
తద్గతిం నహి పశ్యంతి విష్ణు బ్రహ్మాదయోఽపి హి ॥
తయా సం మోహితోఽ తీవ నారదో మునిసత్తమః ।
కైలాసం ప్రయయౌ శీఘ్రం స్వవృత్తం గదితుం మతీ ॥

ఈశ్వరుని అనుగ్రహముచే నారదుడచటనే చిరకాలముండెను. తరువాత ఆ మహర్షికి తన తపస్సు పూర్ణమైనదనే తలంపు కలిగి విరమించెను. మన్మథునిపై విజయము తన ప్రభావమేనని ఆ మహర్షి తలపోసెను. ఆయన శివమాయచే మోహితుడయ్యెను. ఆయన జ్ఞానము వృథా ఆయెను. ఓ మునిశ్రేష్ఠులారా! శంభుని మహా మాయ మిక్కిలి ధన్యమైనది. బ్రహ్మ, విష్ణువు మొదలగు వారికి కూడా దాని ప్రసారము తెలియకుండును. మునిశ్రేష్ఠుడగు నారదుడు ఆ మాయచే మిక్కిలి సంమోహితుడై, తన మహిమను శివునకు చాటిచెప్పే ఉద్దేశ్యముతో వెంటనే కైలాసమునకు బయలు దేరెను.

రుద్రం నత్వాబ్రవీత్సర్వం స్వవృత్తం గర్వవాన్మునిః ।
మత్వాత్మానం మహాత్మానం స్వప్రభుం చ స్మరంజయమ్ ॥
తచ్ఛ్రుత్వా శంకరః ప్రాహ నారదం భక్తవత్సలః ।
స్వమాయా మోహితం హేత్వనభిజ్ఞం భ్రష్టచేతసమ్ ॥

గర్వితుడగు ఆ మహర్షి తాను మహాత్ముడననియు, మన్మథునిపై విజయము తన ప్రభావమేననియు తలంచినవాడై, రుద్రునకు నమస్కరించి తన వృత్తాంతమునంతయూ చెప్పెను. భక్త వత్సలుడగు శంకరుడా పలుకులను విని, తన మాయచే మోహితుడై వివేకమును కోల్పోయిన ఆ నారదునితో నిట్లనెను.

రుద్ర ఉవాచ ।

హే తాత నారద ప్రాజ్ఞ ధన్యస్త్వం శృణు మద్వచః ।
వాచ్యమేవం న కుత్రాపి హరేరగ్రే విశేషతః ॥
పృచ్ఛమానోఽ పి న బ్రూయాః స్వవృత్తం మే యదుక్తవాన్ ।
గోప్యం గోప్యం సర్వథా హి నైవ వాచ్యం కదాచన ॥
శాస్మ్యహం త్వాం విశేషేణ మమ ప్రియతమో భవాన్ ।
విష్ణుభక్తో యతస్త్వం హి తద్భక్తో ఽ తీవ మేఽనుగః ॥
శాస్తి స్మేత్థ చ బహు శో రుద్రస్సూతికరః ప్రభుః ।
నారదో న హి తం మేనే శివమాయావిమోహితః ॥

రుద్రుడు ఇట్లనెను -

వత్సా! నారదా! నీవు ప్రాజ్ఞుడవు. ధన్యుడవు. నీవు నా మాటను వినుము. ఈ మాటలను ఇతరుల వద్ద చెప్పకుము. విష్ణువు యెదుట సుతరాము చెప్పకుము. నీవు నాకు చెప్పిన ఈ వృత్తాంతమును రహస్యముగ నుంచుము. ఏనాడైననూ బయటపెట్టకుము. నీవు విష్ణుభక్తుడవు. విష్ణు భక్తులు నాయందు కూడ భక్తిని కలిగియుందురు. కావున, నీవు నాకు మిక్కిలి ప్రియమైనవాడవు. నేను నిన్ను ప్రత్యేకించి శాసించు చున్నాను. ఈ విధముగా, జగత్తును సృష్టించి పాలించు రుద్రుడు నారదునికి అనేక విధముల నచ్చచెప్పెను. అయిననూ, శివమాయచే విమోహితుడైన నారదుడు ఆ మాటలను లెక్కచేయలేదు.

ప్రబలా భావినీ కర్మ గతిర్ జ్ఞేయా విచక్షణై: ।

న నివార్య జనైః కైశ్చిదపీచ్ఛా సైవ శాంకరీ ॥

తతస్స మునివర్యో హి బ్రహ్మలోకం జగామ హ ।

విధిం నత్వాఽ బ్రవీత్కామజయం స్వస్య తపోబలాత్ ॥

తదాకర్ణ్య విధిస్సోఽథ స్మృత్వా శంభుపదాంబుజమ్ ।

జ్ఞాత్వా సర్వం కారణం తన్నిషిషేధ సుతం తదా ॥

మేనే హితం న విధ్యుక్తం నారదో జ్ఞాని సత్తమః ।

శివమాయామోహితశ్చ రూఢచిత్తమదాంకురః ॥

శివేచ్ఛా చ యాదృశీ లోకే భవత్యేవ హి సా తదా ।

తదధీనం జగత్సర్వం వచస్తథ్యం స్థితం యతః ॥

రాబోవు కర్మఫలము చాల బలీయమైనదని విద్వాంసులు తెలియవలెను. మానవులెవ్వరైననూ కర్మగతిని తప్పించుకొనలేరు. శంకరుని ఇచ్ఛానుసారముగా కర్మగతి ప్రవర్తిల్లును. అపుడా మహర్షి బ్రహ్మలోకమునకు వెళ్లి, బ్రహ్మకు నమస్కరించి, తాను తన తపశ్శక్తి చేత కాముని జయించితినని చెప్పెను. విధి ఆ మాటలను విని శంభుని పాదపద్మములను స్మరించి, కాముని జయించుటకు గల కారణమునెరింగి, కుమారుడగు నారదుని అట్లు ప్రచారము చేయవద్దని నివారించెను. నారదుడు గొప్ప జ్ఞానియే అయిననూ, శివమాయచే మోహితుడగుటచే, ఆతని మనస్సునందు గర్వము అంకురించి, బ్రహ్మ గారి మాటను పెడచెవిని పెట్టెను. లోకమునందు సర్వము శివుని ఇచ్ఛ ప్రకారమే జరుగును. జగత్తంతయూ శివుని అధీనమునందుండును. ఇది సత్యము.

నారదోఽ థ యయౌ శీఘ్రం విష్ణులోకం వినష్టధీః ।

మదాంకురమనా వృత్తం గదితుం స్వం తదగ్రతః ॥

ఆగచ్ఛంతం మునిం దృష్ట్వా నారదం విష్ణురాదరాత్ ।

ఉత్థిత్వాగ్రే గతోఽ రం తం. శిశ్లేష జ్ఞాతహేతుకః ॥

స్వాసనే సముపావేశ్య స్మృత్వా శివపదాంబుజమ్ ।

హరిః ప్రాహ వచస్తథ్యం నారదం మదనాశనమ్ ॥

వివేకము నశించి గర్వము అంకురించిన మనస్సు గల నారదుడు తరువాత వెను◌వెంటనే తన గొప్పదనమును ప్రకటించుటకు విష్ణులోకమునకు వెళ్లెను. నారద మహర్షి వచ్చుచుండుటను గాంచి, విష్ణువు లేచి, కొద్ది దూరము ఎదురేగి కౌగిలించుకొనెను. నారదుని రాకకు కారణము ఆయనకు విదితమే. విష్ణువు నారదుని తన ఆసనముపై కూర్చుండబెట్టి, శివుని పాదపద్మములను స్మరించి అతని గర్వమును పోగొట్టు సత్యవచనముల నిట్లు పలికెను.

విష్ణు రువాచ:

కుత ఆగమ్యతే తాత కిమర్థమిహ చాగతః ।

ధన్యస్త్వం మునిశార్దూల తీర్థోఽహం తు తవాగమాత్ ॥

విష్ణు వాక్యమితి శ్రుత్వా నారదో గర్వితో మునిః ।

స్వవృత్తం సర్వమాచష్ట సమదం మద మోహితః ॥

శ్రుత్వా మునివచో విష్ణుస్స మదం కారణం తతః ।

జ్ఞాతవానఖిలం స్మృత్వా శివపాదాంబుజం హృది ॥

తుష్టావ గిరిశం భక్త్యా శివాత్మా శైవరాడ్ హరిః ।

సాంజలిర్విసుధీర్నమ్ర మస్తకః పరమేశ్వరమ్ ॥

విష్ణువు ఇట్లు పలికెను -

వత్సా! ఎచటనుండి వచ్చుచున్నావు? ఇచటకు వచ్చుటకు కారణమేమి? ఓ మునిశ్రేష్ఠా! నీవు ధన్యుడవు. నీ రాకచే నేను పవిత్రుడనైతిని. విష్ణువు యొక్క ఈ మాటలను విని, గర్వితుడగు నారద మహర్షి మోహమునకు వశుడై అహంకారముతో తన వృత్తాంతమును చెప్పెను. అపుడు విష్ణువు గర్వముతో నిండియున్న మహర్షి వాక్యములను వినినే గానీ, కామజయమునకు గల వాస్తవ కారణము ఆయనకు విదితమే. ఆయన శివుని పాదపద్మములను హృదయములో స్మరించెను. శివభక్తులలో శ్రేష్ఠుడు, పరిశుద్ధమగు అంతఃకరణము గలవాడునగు విష్ణువు శిరసువంచి, దోసిలి యొగ్గి పరమేశ్వరుని భక్తితో స్తుతించెను.

విష్ణురువాచ ।

దేవదేవ మహాదేవ ప్రసీద పరమేశ్వర ।

ధన్యస్త్వం శివ ధన్యా తే మాయా సర్వవిమోహినీ ॥

ఇత్యాది స స్తుతిం కృత్వా శివస్య పరమాత్మనః ।

నిమీల్య నయనే ధ్యాత్వా విరరామ పదాంబుజమ్ ॥

యత్కర్తవ్యం శంకరస్య స జ్ఞాత్వా విశ్వ పాలకః ।

శివ శాసనతః ప్రాహ హృదాథ మునిసత్తమమ్ ॥

విష్ణువు ఇట్లు పలికెను -

హే శివ! పరమేశ్వర! నీవు దేవదేవుడవు. మహాదేవుడవు. అనుగ్రహింపుము. నీవు ధన్యుడవు. అందరినీ మోహింపజేయు నీ మాయ ధన్యము. ఈ విధముగా ఆయన పరమేశ్వరుని స్తుతించి, కళ్లను మూసుకుని, శివుని పాదపద్మములను ధ్యానించి, విరమించెను. శివుని యాజ్ఞచే జగత్తును పరిపాలించు విష్ణువు మనస్సులో శంకర కృతమగు కామజయమును ఎరింగి, నారద మహర్షితో నిట్లనెను.

విష్ణు రువాచ -

ధన్యస్త్వం ముని శార్దూల తపోనిధిరుదారధీః ।

భక్తి త్రికం న యస్యాస్తి కామ మోహాదయో మునే ॥

వికారాస్తస్య సద్యో వై భవంత్య ఖిలదుః ఖదాః ।

నైష్ఠికో బ్రహ్మచారీ త్వం జ్ఞానవైరాగ్యవాన్ సదా ॥

కథం కామవికారీ స్యా జన్మనాఽ వికృతస్సుధీః ।

విష్ణువు ఇట్లు పలికెను -

ఓ మునిశ్రేష్ఠా! నీవు ధన్యుడవు. తపస్సునకు నిధివి. గొప్ప జ్ఞానివి. ఓ మహర్షీ! భక్తి జ్ఞానవైరాగ్యములనే మూడు లేనివానికి, సర్వ దుఃఖములనిచ్చే కామ మోహాది వికారములు శీఘ్రమే కలుగును. నీవు నైష్ఠిక బ్రహ్మచారివి. సదాజ్ఞాన వైరాగ్యములు గలవాడవు. నీవు జన్మ ప్రభృతి వికారములు లేని వాడవు. గొప్ప జ్ఞానివి. నీకు కామవికారమెట్లు కలుగును?

ఇత్యాద్యుక్తం వచో భూరి శ్రుత్వా స మునిసత్తమః ॥

విజహాస హృదా నత్వా ప్రత్యువాచ వచో హరిమ్ ।

నారద ఉవాచ ।

కిం ప్రభావః స్మరస్స్వామిన్ కృపా యద్యస్తి తే మయి ॥

ఇత్యుక్త్వా హరి మానమ్య యయౌ యాదృచ్ఛికో మునిః ॥

ఈ విధముగా అనేకములగు పలుకులను విని ఆ మహర్షి పెద్దగా నవ్వెను. ఆతడు మనస్సులో విష్ణువునకు నమస్కరించి ఇట్లు బదులిడెను.

నారదుడిట్లు పలికెను -

ప్రభూ! నీదయ నాయందున్నచో మన్మథుని సామర్థ్యమెంతటిది? ఇట్లు పలికి విష్ణువునకు నమస్కరించి ఆ మహర్షి తనకు తోచిన దారిన వెళ్లెను.

3 – నారదుని మోహము

ఋషయ ఊచు: ।

సూత సూత మహాభాగ వ్యాసశిష్య నమోఽస్తు తే ।

అద్భుతేయం కథా తాత వర్ణితా కృపయా హి నః ॥

మునౌ గతే హరిస్తాత కిం చకార తతః పరమ్ ।

నారదోఽపి గతః కుత్ర తన్మే వ్యాఖ్యాతు మర్హసి ॥

ఋషులు ఇట్లు పలికిరి –

ఓ సూతా! మహాత్మా! వ్యాస శిష్యుడవగు నీక నమస్కారము. వత్సా! నీవు దయతో మాకు ఈ అద్భుతమగు గాథను వర్ణించితివి. ఓ వత్సా! మహర్షి వెళ్లగానే, విష్ణువు ఏమి చేసెను? నారదుడు ఎక్కడకు వెళ్లెను ? ఈ విషయములను వివరింపుము.

వ్యాస ఉవాచ:

ఇత్యాకర్ణ్య వచస్తేషాం సూతః పౌరాణి కోత్తమః ।

ప్రత్యువాచ శివం స్మృత్వా నానాసూతికరం బుధః ॥

వ్యాసుడిట్లు పలికెను –

పౌరాణిక శ్రేష్ఠుడు, విద్వాంసుడు నగు సూతుడు వారి ఈ పలుకులను విని, అనేక గొప్ప లీలలను చేయు' శివుని స్మరించి, ఇట్లు బదులిడెను.

సూత ఉవాచ ।

మునౌ యదృచ్ఛయా విష్ణుర్గతే తస్మిన్ హి నారదే ।

శివేచ్ఛయా చకారాశు మాయాం మాయా విశారదః ॥

ముని మార్గస్య మధ్యే తు విరేచే నగరం మహత్ ।

శత యోజన విస్తారమద్భుతం సుమనోహరమ్ ॥

స్వలోకాదధికం రమ్యం నానావస్తు విరాజితమ్ ।

నరనారీ విహారాఢ్యం చతుర్వర్ణాకులం పరమ్ ॥

తత్ర రాజా శీలనిధి ర్నామైశ్వర్య సమన్వితః ।

సుతాస్వయం వరోద్యుక్తో మహోత్సవ సమన్వితః ॥

సూతుడిట్లు పలికెను –

ఆ నారదముని తన దారిన వెళ్లగానే, మాయలో సమర్థుడగు విష్ణువు శివుని ఇచ్ఛను అనుసరించి, వెంటనే మాయను ప్రయోగించెను. నారదముని వెళ్లు మార్గములో ఒక గొప్ప నగరమును నిర్మించెను. వంద యోజనములు నిడివి గల ఆ అద్భుత నగరము మిక్కిలి సుందరముగ నుండెను, విష్ణులోకముకంటే అధిక సుందరముగా నున్న ఆ నగరము అనేక వస్తువులతో విరాజిల్లెను. దాని యందు స్త్రీ పురుషులు విహరించుచుండిరి. నాల్గు వర్ణముల వారితో ఆ నగరము విరాజిల్లెను.

ఆ నగరమును శీలనిధియను రాజు పరిపాలించెను. ఆతడు గొప్ప ఐశ్వర్యము గలవాడు. ఆతడా సమయములో తన కుమార్తె యొక్క స్వయంవరోత్సవమును ఏర్పాటు చేసెను.

చతుర్దిగ్భ్యః సమాయాతైస్సంయుతం నృపనందనైః ।

నానావేషై స్సు శోభైశ్చ తత్కన్యావరణోత్సుకైః ॥

ఏతాదృశం పురం దృష్ట్వా మోహం ప్రాప్తోఽథ నారదః ।

కౌతుకీ తన్నృపద్వారం జగామ మదనైధితః ॥

ఆగతం మునివర్యం తం దృష్ట్వా శీలనిధిర్నృపః ।

ఉపవేశ్యార్చయాం చక్రే రత్న సింహాసనే వరే ॥

అథ రాజా స్వతనయాం నామతశ్శ్రీమతీం వరామ్ ।

సమానీయ నారదస్య పాదయోస్సమపాతయత్ ॥

ఆ కన్యను వివాహమాడే ఉత్సాహముతో నాల్గు దిక్కుల నుండి రాజ కుమారులు వచ్చియుండిరి. సుందరమగు వేషములను ధరించిన ఆ రాజ కుమారులతో నగరము నిండియుండెను. ఇట్టి నగరమును చూచి నారదుడు మోహమును పొందెను. కామవశుడై ఆయన ఉత్కంఠతో రాజద్వారమును సమీపించెను. అచటకు విచ్చేసిన నారద మహర్షిని చూచి, శీలనిధి మహారాజు ఆయనను శ్రేష్ఠమగు రత్నసింహాసనముపై ఆసీనుని చేసి పూజించేను. అపుడు రాజు తన కుమార్తెను పిలిపించెను.ఆమె పేరు శ్రీమతి. ఆమెచే రాజు నారదుని పాదములకు నమస్కరింపజేసెను.

తత్కన్యాం ప్రేక్ష్య స మునిర్నారదః ప్రాహ విస్మితః ।

కేయం రాజన్మ హాభాగా కన్యా సురసుతోపమా ॥

తస్య తద్వచనం శ్రుత్వా రాజా ప్రాహ కృతాంజలిః ।

దుహితేయం మమ మునే శ్రీమతీ నామ నామతః ॥ ।

ప్రదాన సమయం ప్రాప్తా వరమన్వేషతీ శుభమ్ ।

సా స్వయం వర సంప్రాప్తా సర్వలక్షణ లక్షి తా ॥

అస్యా భాగ్యం వద మునే సర్వం జాతకమాదరాత్ ।

కీదృశం తన యేయం మే వరమాప్స్యతి తద్వద ॥

నారదమహర్షి ఆ కన్యను చూచి, ఆశ్చర్యమును పొంది, ఇట్లనెను: రాజా! దేవకన్య వలె ుున్న ఈ శ్రేష్ఠకన్య ఎవరు? రాజు ఆ మాటను విని, దోసిలి యొగ్గి ఇట్లు పలికెను: మహర్షీ! ఈమె నా కుమార్తె. పేరు శ్రీమతి. ఈమెకు యుక్త వయస్సు వచ్చినది. సర్వ లక్షణములతో శోభిల్లు ఈమె యోగ్యుడగు వరుని కొరకై స్వయంవర సభలో అన్వేషించబోవుచున్నది. ఓ మహర్షీ! ఈమె జాతకమును చూచి ఈమె భాగ్యమును చెప్పుడు. ఈ నా కుమార్తె ఎట్టి వరుని పొందగలదో చెప్పుడు.

ఇత్యుక్తో ముని శార్దూల స్తామిచ్ఛుః కామవిహ్వలః ।

సమాభాష్య స రాజానం నారదో వాక్య మబ్రవీత్ ॥

సుతేయం తవ భూపాల సర్వలక్షణ లక్షితా ।

మహాభాగ్యవతీ ధన్యా లక్ష్మీ రివ గుణాలయా ॥

సర్వేశ్వరోఽజితో వీరో గిరీశసదృశో విభుః ।

అస్యాః పతిర్హ భావీ కామ జిత్సురసత్తమః ॥

ఇత్యుక్త్వా నృపమామంత్ర్య యయౌ యాదృచ్ఛికో మునిః ।

బభూవ కామ వివశశ్శివమాయా విమోహితః ॥

మన్మథ పీడితుడగు ఆ ముని వర్యుడు ఈ మాటను విని, ఆమెను పొందగోరెను. ఆయన రాజును సంబోధించి, ఇట్లు పలికెను. ఓ రాజా! ఈ నీ కుమార్తె సర్వ శుభలక్షణములతో విరాజిల్లుచున్నది. ఈమె లక్ష్మీదేవి వలె మహాభాగ్యము గల ధన్యురాలు. ఈమె సద్గుణములకు నిలయము. సర్వసమర్థుడు, పరాజయమునేరుంగని వాడు, వీరుడు, శివునితో సమానమగు మహిమ గల వాడు, మన్మథుని జయించిన వాడునగు దేవశ్రేష్ఠుడు ఈమెకు పతి కాగలడు. ఇది నిశ్చయము. ఇట్లు రాజుతో పలికి నారదముని రాజువద్ద సెలవు తీసుకొని తన దారిన వెళ్లెను. ఆ ఋషి శివమాయచే మోహితుడై కామమునకు వశుడై యుండెను.

చిత్తే విచింత్య స ముని రాప్నుయాం కథమేనకామ్ ।

స్వయంవరే నృపాలానామేకం మాం వృణుయాత్కథమ్ ॥

సౌందర్యం సర్వనారీణాం ప్రియం భవతి సర్వథా ।

తద్దృష్ట్వైవ ప్రసన్నా సా స్వవశా నాత్ర సంశయః ॥

విధాయేత్థం విష్ణురూపం గ్రహీతుం మునిసత్తమః ।

విష్ణులోకం జగామాశు నారదస్స్మర విహ్వలః ॥

ప్రణిపత్య హృషీకేశం వాక్యమేతదువా చ హ ।

రహసి త్వాం ప్రవక్ష్యామి స్వవృత్తాంతమశేషతః ॥

ఈమెను నేను పొందుట యెట్లు? రాజకుమారులు పాల్గొనే స్వయంవరము లో ఈమె నన్ను వరించు ఉపాయమేది? అని ఆ మహర్షి తన మనమున ఆలోచించెను. స్త్రీలందరికీ సౌందర్యమే ప్రీతిపాత్రమగును. వారు సౌందర్యమును చూచి మాత్రమే పురుషునకు వశులగుదురనుటలో సందియము లేదు. కామ వివశుడగు నారదమహర్షి ఇట్లు తలపోసి, విష్ణువు యొక్క రూపమును పొందుటకే వెంటనే విష్ణులోకమునకు వెళ్లెను. ఆయన విష్ణువునకు నమస్కరించి, "నా వృత్తాంతమునంతనూ నీకు ఏ కాంతములో చెప్పవలె నని పలికెను.

తథేత్యుక్తే తథా భూతే శివేచ్ఛా కార్యకర్తరి ।

బ్రూహీత్యుక్తవతి శ్రీశే మునిరాహ చ కేశవమ్ ॥

నారద ఉవాచ ।

త్వదీయో భూపతి శ్శీలనిధిస్స వృషతత్పరః ।

తస్య కన్యా విశాలాక్షీ శ్రీమతీ వరవర్ణినీ ॥

జగన్మోహిన్య భిఖ్యాతా త్రైలోక్యే ప్యతి సుందరీ ।

పరిణేతుమహం విష్ణో తామిచ్ఛామ్యద్య మా చిరమ్ ॥

స్వయంవరం చకారాసౌ భూపతిస్తనయేచ్ఛయా ।

చతుర్దిగ్భ్య స్సమాయాతా రాజపుత్రాస్సహస్రశః ॥

శివుని ఇచ్ఛననుసరించి కార్యములను నిర్వర్తించు లక్ష్మీపతి 'సరే, చెప్పుము' అని బదులిడగా, నారదముని కేశవునితో నిట్లనెను.

నారదుడిట్లు పలికెను -

శీలనిధి మహారాజు నీ భక్తుడు. ధర్మాత్ముడు. అతని కుమార్తె నిడివి కన్నులు గల సుందరి. ఆమె పేరు శ్రీమతి. ఆమె ముల్లో కములలో కెల్లా అతి సుందరి, జగన్మోహిని అని ప్రఖ్యాతి గాంచినది. హే విష్ణో! నేనామెను ఈనాడే విలంబము లేకుండగా వివాహమాడ గోరుచున్నాను. ఆమె కోర్కె మేరకు శీలనిధి మహారాజు స్వయంవరము నేర్పాటు చేసెను.. వేలాది రాజపుత్రులు నాల్గు దిక్కుల నుండి విచ్చేసినారు.

యది దాస్యసి రూపం మే తదా తాం ప్రాప్నుయాం ధ్రువమ్ ।

త్వద్రూపం సా వినా కంఠే జయమాలాం న ధాస్యతి ॥

స్వరూపం దేహి మే నాథ సేవ కోఽహం ప్రియస్తవ ।

వృణుయాన్మాం యథా సా వై శ్రీమతీ క్షితిపాత్మజా ॥

నీవు నాకు రూపము నొసంగినచో, నేనామెను పొందుట నిశ్చయము. నీ రూపము నాకు లేనిదే, ఆమె నా కంఠములో జయమాలను వేయదు. ఓ నాథా! నీ రూపమును నాకిమ్ము. నేను నీకు ప్రియమైన సేవకుడను. నీ రూపము నాకున్నచో, ఆ రాజకుమార్తె శ్రీమతి నన్ను వరించును.

సూత ఉవాచ ।

వచః శ్రుత్వా మునేరిత్థం విహస్య మధు సూదనః ।

శాంకరీం ప్రభుతాం బుద్ధ్వా ప్రత్యువాచ దయాపరః ॥

సూతుడిట్లు పలికెను -

మహర్షి యొక్క ఈ మాటను విని దయాళువగు మధుసూదనుడు శంకరుని సామర్థ్యము నెరింగినవాడై చిరునవ్వుతో నిట్లనెను.

విష్ణురువాచ ।

స్వేష్టదేశం మునే గచ్ఛ కరిష్యామి హితం తవ ।

భిషగ్వరో యథార్త్తస్య యతః ప్రియతరోసి మే ॥

ఇత్యుక్త్వా మునయే తస్మై దదౌ విష్ణుర్మ్ముఖం హరేః ।

స్వరూపమనుగృహ్యాస్య తిరోధానం జగామ సః ॥

ఏవముక్తో మునిర్హృష్ట స్స్వరూపం ప్రాప్య వై హరేః ।

మేనే కృతార్థమాత్మానం తద్యత్నం న బుబోధ సః ॥

విష్ణువు ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! నీవు తోచిన చోటికి వెళ్లుము. నీవు నాకు మిక్కిలి ప్రియమైన వాడవు. కావున, శ్రేష్టుడగు వైద్యుడు రోగికి హితమును చేయు విధమున, నేను నీకు హితమును చేసేదను. విష్ణువు ఇట్లు పలికి ఆ నారదమునికి కోతి ముఖమును, మిగిలిన దేహములో తన రూపమును ఇచ్చి అంతర్ధానమయ్యెను. ఈ మాటలను విని నారదుడు చాల సంతోషించి, కృతార్థుడనైతినని తలపోసెను. ఆయన కోతి ముఖమును, విష్ణువు రూపము (ఇతర దేహమునందు) ను పొందెను. విష్ణువు యొక్క ఈ కార్యమును ఆయన ఎరుంగలేక పోయెను.

అథ తత్ర గతశ్శీఘ్రం నారదో మునిసత్తమః ।

చక్రే స్వయంవరం యత్ర రాజపుత్రై స్సమాకులమ్ ॥

స్వయంవర సభా దివ్యా రాజపుత్ర సమావృతా ।

శుశుభేఽతీవ విప్రేంద్రా యథా శక్రసభాఽపరా ॥

తస్యాం నృపసభాయాం వై నారదస్సముపావిశత్ ।

స్థిత్వా తత్ర విచింత్యేతి ప్రీతియుక్తేన చేతసా ॥

మాం వరిష్యతి నోన్యం సా విష్ణు రూపధరం ధ్రువమ్ ।

ఆననస్య కురూపత్వం న వేద మునిసత్తమః ॥

పూర్వ రూపం మునీం సర్వే దదృశుస్తత్ర మానవాః ।

తద్భేదం బుబుధుస్తే న రాజపుత్రాదయో ద్విజాః ॥

అపుడా నారదమహర్షి వెనువెంటనే రాజపుత్రులతో కోలాహలముగా నున్న స్వయం వర సభకు చేరుకొనెను. ఓ విప్రశ్రేష్ఠులారా! రాజపుత్రులతో నిండియున్న ఆ దివ్యమగు స్వయంవర సభ రెండవ ఇంద్రసభ వలె మిక్కిలి ప్రకాశించేను. నారదుడు ఆనందముతో నిండిన అంతరంగము గలవాడై ఆ రాజసభ యందు గూర్చుండి, 'విష్ణురూపమును ధరించియున్న నన్ను తక్క ఆమె మరియొకరిని వరించదు, ఇది నిశ్చయము' అని తలపోసెను. ఆ మహర్షి తన ముఖము కురూపముగా నుండుటను యెరుంగడు. ఓ ద్విజులారా! అక్కడనున్న జనులందరు ఆ మహర్షి యొక్క పూర్వ రూపమును మాత్రమే చూచిరి. రాజపుత్రులకు, ఇతరులకు నారదముని యొక్క రూపములోని మార్పు తెలియదు.

తత్ర రుద్ర గణౌ ద్వౌ తద్రక్షణార్థం సమాగతౌ ।

విప్రరూప ధరౌ గూఢౌ తద్భేదం జజ్ఞతుః పరమ్ ॥

మూఢం మత్వా మునిం తౌ తన్నికటం జగ్మతుర్గణౌ ।

కురుతస్తత్ర్పహాసం వై భాషమాణౌ పరస్పరమ్ ॥

పశ్య నారదరూపం హి విష్ణో రివ మహోత్తమమ్ ।

ముఖం తు వానరస్యేవ వికటం చ భయంకరమ్ ॥

ఇచ్ఛత్యయం నృపసుతాం వృథైవ స్మరమోహితః ।

ఇత్యుక్త్వా సచ్ఛలం వాక్యముపహాసం ప్రచక్రతుః ॥

నారదుని రక్షణ కొరకు అచటకు ఇద్దరు రుద్రానుయాయులు వచ్చి బ్రాహ్మణవేషము ులో రహస్యముగా నుండిరి. వారిద్దరికి నారదుని వికృతరూపము యొక్క రహస్యము తెలిసిపోయెను. వారిద్దరు మహర్షిని మూడునిగా తలంచి, ఆయన వద్దకు వెళ్ళి ఒకరితోనొకరు మాటలాడుచూ ఆయనను వెటకారము చేసిరి, విష్ణువువలె మిక్కిలి గొప్ప రూపమును ధరించియున్న నారదుని చూడుము. కాని, ఈతని ముఖము కోతి ముఖము. వికటముగ, భయంకరముగా నున్నది, కామముచే విమోహితుడైన ఈతడు రాజకుమార్తెను కోరుచున్నాడు. ఈతని కోరిక వ్యర్థము. ఈ విధముగా వారు నిందావచనములతో ఆ మహర్షిని పరిహాసము చేసిరి.

న శుశ్రావ యథార్థం తు తద్వాక్యం స్మరవిహ్వలః ।

పర్యేక్షచ్ఛ్రీమతీం తాం వై తల్లిప్సుర్మోహితో మునిః ॥

ఏతస్మిన్నంతరే భూపకన్యా చాంతః పురాత్తు సా ।

స్త్రీ భిస్సమావృతా తత్రా జగామ వరవర్ణినీ ॥

మాలాం హిరణ్మయీం రమ్యామాదాయ శుభలక్షణా ।

తత్ర స్వయంవరే రేజే స్థితా మధ్యే రమేవ సా ॥

బభ్రామ సా సభాం సర్వాం మాలామాదాయ సువ్రతా ।

వరమన్వేషతీ తత్ర స్వాత్మాభీష్టం నృపాత్మజా ॥

కామమోహితుడగు ఆ మహర్షి వారి సత్యవచనములను చెవిని పెట్టలేదు. మోహితుడగు ఆ ముని శ్రీమతిని పొందగోరి, ఆమె కొరకు ఎదురుచూచెను. ఇంతలో సుందరియగు ఆ రాజకుమార్తె అంతఃపురము నుండి పరిచారికలతో కూడి అచటకు వచ్చెను. శుభలక్షణములు గల ఆమె అందమైన బంగరు మాలను చేతబట్టి, స్వయంవర సభామధ్యములో లక్ష్మీదేవి వలె నిలబడెను. దృఢవ్రతము గల ఆ రాజకుమారి మాలను చేతబట్టి, తనకు నచ్చే వరుని అన్వేషిస్తూ, సభనంతను తిరిగేను.

వానరాస్యం విష్ణుతనుం మునిం దృష్ట్వా చుకోప సా ।

దృష్టిం నివార్య చ తతః ప్రస్థితా ప్రీతమానసా ॥

న దృష్ట్వా స్వవరం తత్ర త్రస్తా సీన్మనసేప్సితమ్ ।

అంత స్సభాస్థితా కస్మిన్నర్పయామాస న స్రజమ్ ॥

ఏతస్మిన్నంతరే విష్ణురాజగామ నృపాకృతిః ।

న దృష్టః కైశ్చిదపరైః కేవలం సా దదర్శ హి ॥

అథ సా తం సమాలోక్య ప్రసన్న వదనాంబుజా ।

అర్పయామాస తత్కంఠే తాం మాలాం వరవర్ణినీ ॥

ఉల్లాసమగు మనస్సుతో నున్న ఆమె విష్ణు రూపమును, కోతి ముఖమును కలిగి◌ిన ఆ మునిని చూచి, కోపముతో ముఖమును త్రిప్పుకొనెను. ఆమెకు తన మనస్సునకు నచ్చే వరుడు దొరకడేమో యను భయము కలిగెను. ఆమె సభలోని వారెవ్వరికీ మాలను ఈయకుండగా సభలో నిలబడి యుండెను. ఇంతలో అచటకు రాజవేషములో విష్ణువు వచ్చెను. ఆయన ఇతరులెవ్వరికీ కానరాలేదు. ఆమె మాత్రమే ఆయనను చూచెను. అపుడా సుందరి ఆయనను చూచి ప్రసన్నమగు ముఖపద్మము గలదై ఆయన కంఠములో మాలను అర్పించెను.

తామాదాయ తతో విష్ణూ రాజరూపధరః ప్రభుః ।

అంతర్ధానమగాత్సద్య స్స్వస్థానం ప్రయయౌ కిల ॥

సర్వే రాజకుమారాశ్చ నిరాశా శ్రీమతీం ప్రతి ।

మునిస్తు విహ్వలోఽతీవ బభూవ మదనాతురః ॥

తదా తావూచతుస్సద్యో నారదం స్మరవిహ్వలమ్ ।

విప్రరూపధరౌ రుద్రగణౌ జ్ఞానవిశారదౌ ॥

అపుడు రాజరూపమును ధరించిన విష్ణు భగవానుడు ఆమెను తీసుకొని, అంతర్ధానమై◌ై వెంటనే తన లోకమునకు వెళ్లెను. రాజకుమారులందరు శ్రీమతి విషయంలో నిరాశను పొందిరి. కామపీడితుడగు నారదముని మిక్కిలి దుఃఖించెను. అపుడు గొప్ప జ్ఞానులు, బ్రాహ్మణవేషధారులునగు రుద్రానుచరులిద్దరు కామనాదుఃఖితుడగు నారదునితో నిట్లనిరి.

గణావూచతు :।

హే నారదమునే త్వం హి వృథా మదనమోహితః ।

తల్లిప్సు స్స్వముఖం పశ్య వానరస్యేవ గర్హితమ్ ॥

రుద్రాను చరులిద్దరు ఇట్లు పలికిరి –

ఓ నారదమహర్షీ! నీవు కామపీడితుడవై ఆమెను పొందగోరుట వ్యర్థము. నీ ముఖమును చూచుకొనుము. కోతి ముఖము వలె వికటముగ నున్నది..

సూత ఉవాచ ।

ఇత్యా కర్ణ్య తయోర్వాక్యం నారదో విస్మితోఽభవత్ ।
ముఖం దదర్శ ముకురే శివమాయా విమోహితః ॥
స్వముఖం వానరస్యేవ దృష్ట్వా చుక్రోధ సత్వరమ్ ।
శాపం దదౌ తయోస్తత్ర గణయోర్మోహితో మునిః ॥
యువాం మమోపహాసం వై చక్రతుర్బ్రాహ్మణస్య హి ।
భవేతాం రాక్ష సౌ విప్రవీర్య జౌ హి తదాకృతీ ॥
శ్రుత్వా హరగణా విత్థం స్వశాపం జ్ఞానిసత్తమౌ ।
న కించి దూచతుస్తౌ హి ముని మాజ్ఞాయ మోహితమ్ ॥
స్వస్థానం జగ్మతుర్విప్రా ఉదాసీనౌ శివస్తుతిమ్ ।
చక్రతుర్మన్యమానౌ వై శివేచ్ఛాం సకలాం సదా ॥

సూతుడిట్లు పలికెను -

వారి ఈ మాటలను విని నారదుడు ఆశ్చర్యచకితుడయ్యెను. శివమాయచే మోహితుడైన ఆ ఋషి అద్దములో ముఖమును చూచుకొనెను. తన ముఖము కోతి ముఖమువలె నుండుటను గాంచిన ఋషికి వెంటనే కోపము కలిగెను. మోహితుడగు ఆ ముని రుద్రానుయాయులిద్దరిని శపించెను. మీరిద్దరు బ్రాహ్మణుడనగు నన్ను పరిహాసము చేసిరి. కావున, మీరిద్దరు బ్రాహ్మణులై పుట్టి రాక్షసరూపమును పొందెదరు. మహర్షి మోహితుడై యుండుటను యెరింగిన ఆ జ్ఞానులిద్దరు ఋషి తమకిచ్చిన శాపమును విని ఏమియూ బదులిడలేదు. ఓ విప్రులారా! ఉదాసీనముగా నున్న వారిద్దరు తమలోకమునకు వెళ్లిరి. సర్వము సర్వదా శివుని ఇచ్ఛ ప్రకారమే జరుగునని తలంచినవారై వారు శివుని స్తుతించిరి.

4 - నారదునకు విష్ణువు ఉపదేశించుట

ఋషయ ఊచుః :

సూత సూత మహాప్రాజ్ఞ వర్ణితా హ్యద్భుతా కథా ।
ధన్యా తు శాంభవీ మాయా తదధీనం చరాచరమ్ ॥
గతయోర్గణయోశ్శంభోస్స్వయ మాత్మేచ్ఛయా విభోః ।
కిం చకార మునిః క్రుద్ధో నారదస్స్మరవిహ్వలః ॥

ఋషులిట్లు పలికిరి -

ఓ సూతా! మహాజ్ఞానివగు నీవు అద్భుతమగు కథను చెప్పితివి. శివుని మాయ ధన్యురాలు. స్థావరజంగమాత్మకమగు జగత్తు ఆమె అధీనమునందున్నది. శివుని అనుయాయులిద్దరు శివుని ఇచ్ఛను గ్రహించి తమ స్థానమునకు వెళ్లిపోగా, కామపీడితుడగు నారదముని క్రుద్ధుడై ఏమి చేసెను?

సూత ఉవాచ ।

విమోహితో మునిర్దత్వా తయాశ్శాపం యథోచితమ్ ।
జలే ముఖం నిరీక్ష్యాథ స్వరూపం గిరిశేచ్ఛయా ॥
శివేచ్ఛయా న ప్ర బుద్ధస్స్మృత్వా హరికృతచ్ఛలమ్ ।
క్రోధం దుర్విషహం కృత్వా విష్ణులోకం జగామ హ ॥
ఉవాచ వచనం క్రుద్ధస్సమిద్ధ ఇవ పావకః ।
దురుక్తి గర్భితం వ్యంగ్యం నష్టజ్ఞాన శ్శివేచ్ఛయా ॥

సూతుడిట్లు పలికెను -

మోహితుడై యున్న నారదుడు వారిద్దరికి తగు శాపమునిచ్చి, నీటిలో తన ముఖమును, తన ఇతర స్వరూపమును చూచుకొనెను. ఇది అంతయూ శివుని ఇచ్ఛచే జరుగుచుండెను. ఆతనికి ఇంకనూ జ్ఞానప్రబోధము కాలేదు. ఆతడు విష్ణువు చేసిన మోసమును స్మరించి, సహింప శక్యము కాని కోపమును పొంది విష్ణులోకమునకు వెళ్లెను. ఇంధనము వేసిన అగ్ని హోత్రమువలె క్రోధముతో మండిపడుచున్నవాడై, ఆతడు వెటకారముతో నిందావచనములను పలికెను. శివుని సంకల్పముచే నాతడు జ్ఞానమును కోల్పోయి ఉండెను.

నారద ఉవాచ ।

హే హరే త్వం మహాదుష్టః కపటీ విశ్వమోహనః ।
పరోత్సాహం న సహసే మాయావీ మలినాశయః ॥
మోహినీ రూపమాదాయ కపటం కృతవాన్ పురా ।
అసురేభ్యోఽపాయయస్త్వం వారుణీ మమృతం న హి ॥
చేత్పి బేన్న విషం రుద్రో దయాం కృత్వా మహేశ్వరః ।
భవేన్నష్టాఽ ఖిలా మాయా తవ వ్యాజరతే హరే ॥
గతిస్స కపటా తేఽతిప్రియా విష్ణో విశేషతః ।
సాధుస్స భావో న భవాన్ స్వతంత్రః ప్రభుణా కృతః ॥

హే హరే ! నీవు మహాదుష్టుడవు. మోసగాడవు. జగత్తును వ్యామోహపెట్టెదేవు. మాయావివి. దుష్ట స్వభావము గల నీవు ఇతరుల ఉత్సాహమును సహించలేవు. నీవు పూర్వము మోహినీ రూపమును ధరించి, మోసము చేసి, రాక్షసులచే సురను త్రాగించితివి. వారికి అమృతము దక్కకుండ చేసితివి. మోసమునందు ప్రీతి గల ఓ హరీ! మహేశ్వరుడగు రుద్రుడు దయతో విషమును త్రాగకున్నచో, నీ మాయ ఆనాడే నశించి యుండెడిది. హే విష్ణో! నీకు కపట మార్గము మిక్కిలి ప్రియమైనది. నీ స్వభావము మంచిది కాదు. అయిననూ, శంకరుడు నిన్ను స్వతంత్రుని చేసినాడు.

కృతం సముచితం నైవ శివేన పరమాత్మనా ।
తత్స్వ భావబలం ధ్యాత్వా స్వతంత్రకృతికారకః ॥
త్వద్గతిం సుసమాజ్ఞాయ పశ్చాత్తాపమవాప సః ।
విప్రం సర్వోపరి ప్రాహ స్వోక్తవేద ప్రమాణ కృత్ ॥
తద్ జ్ఞాత్వాహం హరే త్వాద్య శిక్షయిష్యామి తద్బలాత్ ।
యథా న కుర్యాః కుత్రాపీ దృశం కర్మ కదాచన ॥
అద్యాపి నిర్భయస్త్వం హి సంగం నాపస్తరస్వినా ।
ఇదానీం లప్స్యసే విష్ణో ఫలం స్వకృతకర్మణః ॥

నిన్ను స్వతంత్రుని చేయుటలో శివుడు పొరపాటు చేసినాడు. ఆయన తన ప్రభావముచే నిన్ను స్వతంత్రుని చేసినాడు. నీ ప్రవృత్తిని చూసి ఆయన పశ్చాత్తాపమును పొందెను. ఆయన వేదప్రామాణ్యమును నిరూపించి, విప్రుడు సర్వ శ్రేష్ఠుడని చెప్పెను. హే హరే! నేనా విషయము నెరింగి ఆ బలము వలన, నీవు మరల ఇట్టి పనిని ఏ నాడూ చేయకుండునట్లు నిన్నీనాడు శిక్షించెదను. నీకు ఇప్పటికైననూ భయము కలుగలేదు. నీవు ఇంతవరకు తేజశ్శాలియగు వ్యక్తిని ఎదుర్కొనలేదు. హే విష్ణో! ఈ నాడు నీవు, చేసిన పనికి ఫలమునను భవించెదవు.

ఇత్థముక్త్వా హరిం సోఽథ మునిర్మాయ విమోహితః ।
శశాప క్రోధనిర్విణ్ణో బ్రహ్మతేజః ప్రదర్శయన్ ॥
స్త్రీ కృతే వ్యాకులం విష్ణో మామకార్షీర్విమోహకః ।
అన్వకార్షీ స్స్వరూపేణ యేన కాపట్య కార్యకృత్ ॥
తద్రూపేణ మనుష్యస్త్వం భవ తద్దుఃఖభుగ్ఘరే ।
యన్ముఖం కృతవాన్ మే త్వం తే భవంతు సహాయినః ॥
త్వం స్త్రీ వియోగజం దుఃఖం లభస్వ పరదుఃఖదః ।
మనుష్యగతికః ప్రాయో భవాజ్ఞానవిమోహితః ॥

మాయా మోహితుడగు నారదముని విష్ణువుతో నిట్లు పలికి, బ్రహ్మతేజస్సును ప్రదర్శించుచున్నవాడై, క్రోధావేశముతో శపించెను. హే విష్ణో! స్త్రీ కొరకై నన్ను మోసము చేసి దుఃఖమును కలిగించితివి. హే హరే! నీవు కపటముచేసి నాకు ఏ రూపమును ఇచ్చితివో, అదే రూపముతో మనుష్యుడవై జన్మించి, ఆ జన్మలో దుఃఖము ననుభవింపుము. నీవు నాకు ఏ వానరముఖమును ఇచ్చితివో, అదే వానరులు నీకు సహాయ కారులగుదురు. ఇతరులకు దుఃఖమును కలిగించిన నీవు స్త్రీ వియోగ దుఃఖమును పొందెదవు. మనుష్య జన్మలో నీవు తరచు అజ్ఞానముచే మోహితుడవై ఉండెదవు.

ఇతి శప్త్వా హరిం మోహన్నారదోఽజ్ఞానమోహితః ।
విష్ణుర్జగ్రాహ తం శాపం ప్రశంసన్ శాంభవీ మజామ్ ॥
అథ శంభుర్మహాలీలో నిశ్చకర్ష విమోహినీమ్ ।
స్వమాయాం మోహితో జ్ఞానీ నారదోఽప్య భవద్యయా ॥
అంతర్హితాయాం మాయాయాం పూర్వవన్మతి మానభూత్ ।
నారదో విస్మితమనాః ప్రాప్తబోధో నిరాకులః ॥
పశ్చాత్తాపమవాప్యాతి నినింద స్వం ముహుర్ముహుః ।
ప్రశశంస తదా మాయాం శాంభవీం జ్ఞానమోహినీమ్ ॥

అజ్ఞానముచే మోహితుడైన నారదుడు విష్ణువును ఇట్లు శపించగా, విష్ణువు పుట్టుకలేని శివమాయను ప్రశంసించి, ఆ శాపమును స్వీకరించెను. అపుడు గొప్ప లీలలు గల శంభుడు మోహమును కలిగించు తన మాయను ఉపసంహరించెను. ఆ మాయచేతనే జ్ఞానియగు నారదుడు కూడ మోహితుడాయెను గదా! మాయ తొలగిపోగానే, నారదుడు పూర్వమునందు వలె జ్ఞాని ఆయెను. జ్ఞానము కలుగగానే దుఃఖము తొలగి, నారదుడు ఆశ్చర్యచకితుడాయెను. అతడు పశ్చాత్తాపమును పొంది తాను చేసిన పనులను పునః పునః నిందించుకొనెను. అపుడాతడు, జ్ఞానమును పోగొట్టి మోహింపజేయు శివమాయను కొనియాడెను.

అథ జ్ఞాత్వా మునిస్సర్వం మాయావిభ్రమమాత్మనః ।
అపతత్పాదయోర్విష్ణోర్నారదో వైష్ణవోత్తమః ॥
హర్యుపస్థాపితః ప్రాహ వచనం నష్టదుర్మతిః ।
మయా దురుక్తయః ప్రోక్తా మోహితేన కుబుద్ధినా ॥
దత్తశ్శాపోఽపి తేనాథ వితథం కురు తం ప్రభో ।
మహత్పాపమకర్షం హి యాస్యామి నిరయం ధ్రువమ్ ॥
కముపాయం హరే కుర్యాం దాసోఽహం తే తమాదిశ ।
యేన పాపకులం నశ్యేన్నిరయో న భవేన్మమ ॥

అపుడా మహర్షికి తాను మాయా విమోహితుడై చేసిన పనులన్నియు తెలియ వచ్చెను. వైష్ణవోత్తముడగు నారదుడు అపుడు విష్ణువు పాదములపై పడెను. శ్రీహరి ఆతనిని లేవదీయగా, దుష్టబుద్ధి తొలగిపోయిన నారదుడిట్లు పలికెను. మోహితుడనైన నేను దుర్బుద్ధితో దుష్ట వచనములను పలికితిని. పైగా, శాపమును కూడ ఇచ్చితిని. హే ప్రభో! ఆ శాపము అసత్యమగునట్లు చేయుము. నేను మహాపాపమును చేసితిని. నేను నరకమును పొందుట నిశ్చయము. హే హరే! పాపమంతయూ నశించి, నాకు నరకము కలుగకుండునట్లు ఉపాయమేమి గలదు? నేను నీ దాసుడను. నాకు అట్టి ఉపాయమును ఉపదేశింపుము.

ఇత్యుక్త్వా స పునర్విష్ణోః పాదయోర్మునిసత్తమః ।
పపాత సుమతీర్భక్త్యా పశ్చాత్తాపము పాగతః ॥
అథ విష్ణుస్తముత్థాప్య బభాషే సూనృతం వచః ।

ఇట్లు పలికి నారదమహర్షి పశ్చాత్తాపమును పొంది, సద్బుద్ధి గల వాడై భక్తితో మరల విష్ణువు పాదములపై పడెను. విష్ణువు అపుడాతనిని లేపి ఈ సత్యవచనమును పలికెను.

విష్ణు రువాచ।

న ఖేదం కురు మే భక్తవరస్త్వం నాత్ర సంశయః ॥
శృణు తాత ప్రవక్ష్యామి సుహితం తవ నిశ్చయాత్ ।
నిరయస్తే న భవితా శివశ్శం తే విధాస్యతి ॥
యదకార్షీ శ్శివవచో వితథం మదమోహితః ।
స దత్తవానీదృశం తే ఫలం కర్మఫలప్రదః ॥
శివేచ్ఛయాఽఖిలం జాతం కుర్విత్థం నిశ్చితాం మతిమ్ ।
గర్వాపహర్తా స స్వామీ శంకరః పరమేశ్వరః ॥
పరం బ్రహ్మ పరాత్మా స సచ్చిదానంద బోధనః ।
నిర్గుణో నిర్వికారో చ రజస్సత్త్వతమః పరః ॥

విష్ణువు ఇట్లు పలికెను:

నీవు దఃఖింపకుము. నీవు నా భక్తులలో శ్రేష్టుడవనుటలో సందియము లేదు. వత్సా్స! నేను నీకు నిశ్చయముగా హితమును చెప్పెదను. వినుము. నీకు నరకము సంప్రాప్తము కాదు. శివుడు నీకు మంగళమును చేయగలడు. నీవు గర్వముచే మోహితుడవై శివుని వచనమును అవమానించితివి. కర్మఫలములనిచ్చు శివుడు నీకీ ఫలము నిచ్చినాడు. సర్వము శివుని ఇచ్ఛ చేతనే సంభవించునని నీవు మనస్సులో నిర్ణయించు కొనుము. శంకరస్వామి గర్వమును పోగొట్టును. ఆయనయే పరమేశ్వరుడు, పరబ్రహ్మ, పరమాత్మ సచ్చిదానందస్వరూపుడు, నిర్గుణుడు, వికార రహితుడు, రజస్సత్త్వ తమోగుణాతీతుడు.

స ఏవమాదాయ మాయాం స్వాం త్రిధా భవతి రూపతః ।

బ్రహ్మ విష్ణుమహేశాత్మా నిర్గుణోఽ నిర్గుణోపి సః ॥

నిర్గుణత్వే శివాహ్వో హి పరమాత్మా మహేశ్వరః ।

పరం బ్రహ్మావ్యయోఽనంతో మహాదేవేతి గీయతే ॥

తత్సేవయా విధిస్స్రష్టా పాలకో జగతామహమ్ ।

స్వయం సర్వస్య సంహారీ రుద్రరూపేణ సర్వదా ॥

సాక్షీ శివస్వరూపేణ మాయా భిన్నస్స నిర్గుణః ।

స్వేచ్ఛాచారీ సంవిహారీ భక్తానుగ్రహకారకః ॥

ఆయన మాయను ఈ విధముగా తన వశము చేసుకొని, బ్రహ్మవిష్ణు మహేశ్వరులనే త్రిమూర్తుల రూపములో నుండును. సగుణుడు, నిర్గుణుడు కూడా ఆయనయే. నిర్గుణుడగు పరమాత్మకు శివుడని పేరు. ఆయనయే మహేశ్వరుడు, పరబ్రహ్మ అవ్యయుడు, అనంతుడు, మహాదేవుడు అని కీర్తింపబడును. శివుని సేవించి బ్రహ్మ సృష్టికర్త అయినాడు. నేను జగద్రక్షకుడనైతిని. శివుడు స్వయముగా రుద్రరూపుడై సర్వమును సంహరించును. పరమాత్మ శివస్వరూపములో సాక్షియై ఉండును. నిర్గుణుడగు పరమాత్మకు, మాయకు భేదము లేదు. ఆయన స్వేచ్ఛగా విహరించును. ఆయన భక్తులననుగ్రహించును.

శృణు త్వం నారదమునే సదుపాయం సుఖప్రదమ్ ।

సర్వపాపా పహర్తారం భుక్తిముక్తి ప్రదం సదా ॥

త్యక్త్వా స్వసంశయం సర్వం శంకరసద్యశః ।

శతనామ శివస్తోత్రం సదానన్యమతీర్జప ॥

యజ్జపిత్వా ద్రుతం సర్వం తవ పాపం వినశ్యతి ।

ఇత్యుక్త్వా నారదం విష్ణుః పునః ప్రాహ దయాన్వితః ॥

మునే న కురు శోకం త్వం త్వయా కించిత్ కృతం న హి ।

స్వేచ్ఛయా కృతవాన్ శంభురిదం సర్వం న సంశయః ॥

ఓ నారదమహర్షి! సర్వ పాపములను పోగొట్టి సుఖము నిచ్చునది, సర్వదా భుక్తిని ముక్తిని ఇచ్చునది యగు మంచి ఉపాయమును నీవు వినుము. నీవు నీ సందేహముల నన్నిటినీ విడనాడి, శంకరుని యశస్సును గానము చేయుము. నీవు మనస్సును లగ్నముచేసి, సర్వదా శివశతనామ స్తోత్రమును జపించుము. దానిని జపించినచో నీ పాపము వెనువెంటనే నశించును. అని నారదునకు బోధించి, దయామయుడగు విష్ణువు మరల ఇట్లు అనుచున్నాడు. ఓ మహర్షీ! నీవు శోకించకుము. నీవు చేసిన దేమియూ లేదు. దీని నంతనూ శంభువు తన ఇచ్ఛ చేతనే నడిపించినాడనుటలో సందియము లేదు.

అహార్షీత్త్వన్మతిం దివ్యాం కామక్లేశమదాత్స తే ।

త్వన్ము ఖాద్దాపయాంచక్రే శాపం మే స మహేశ్వరః ॥

ఇత్థం స్వచరితం లోకే ప్రకటీ కృతవాన్ స్వయమ్ ।

మృత్యుంజయః కాలకాలో భక్తోద్ధార పరాయణః ॥

న మే శివసమానోఽస్తి ప్రియస్స్వామీ సుఖప్రదః ।

సర్వశక్తి ప్రదో మేఽస్తి స ఏవ పరమేశ్వరః ॥

తస్యో పాస్యాం కురు మునే తమేవ సతతం భజ ।

తద్యశః శృణు గాయ త్వం కురు నిత్యం తదర్చనమ్ ॥

నీ మనస్సులో కామము, చిత్తమలములు, గర్వము ప్రవేశించినవి. అందువలననే ఆయన నీ దివ్యమగు బుద్ధిని అపహరించినాడు. ఆ మహేశ్వరుడే నీ నోటినుండి నాకు శాపము నొప్పించినాడు. మృత్యువును జయించిన వాడు, మృత్యువునకు మృత్యువు, భక్తులను ఉద్ధరించుటయే ప్రధాన లక్ష్యముగా గలవాడు నగు శివుడు తన చరితమును తానే లోకములో ప్రకటించినాడు. నాకు శివునితో సమముగా సుఖములనిచ్చు ప్రభువు మరియొకడు లేడు. ఆ పరమేశ్వరుడే నాకు శక్తులనన్నింటినీ ఇచ్చినాడు. ఓ మహర్షీ! నీవా శివుని ఉపాసించుము. సర్వదా శివుని మాత్రమే భజించుము. శివుని కీర్తిని వినుము, పాడుము. నిత్యము శివుని పూజింపుము.

కాయేన మనసా వాచా యశ్శంకరముపైతి భోః ।

స పండిత ఇతి జ్ఞేయస్స జీవన్ముక్త ఉచ్యతే ॥

శివేతి నామ దావాగ్నే ర్మహాపాతక పర్వతాః ।

భస్మీ భవన్త్య నాయాసా త్సత్యం సత్యం న సంశయః ॥

పాపమూలాని దుఃఖాని వివిధాన్యపి తాన్యతః ।

శివార్చనైక నశ్యాని నాన్యనశ్యాని సర్వథా ॥

స వైదికస్స పుణ్యాత్మా స ధన్యస్స బుధో మునే ।

యస్సదా కాయవాక్చిత్తై శ్శరణం యాతి శంకరమ్ ॥

ఓయీ! శరీరముతో, మనస్సుతో, వాక్కుతో ఎవడు శంకరుని భజించునో, వాడే పండితుడని తెలియవలెను. ఆతడే జీవన్ముక్తుడనబడును. శివనామము అనే దావాగ్ని మహాపాతకములనే పర్వతములను బూడిద చేయును.

ఇది సత్యము. నిస్సంశయముగా సత్యము. వివిధ దుఃఖములకు పాపములే కారణము. అవి శివార్చన చేత మాత్రమే నశిస్తాయి. అవి నశించు మార్గము మరియొకటి లేనే లేదు. ఓ మహర్షీ! ఎవడైతే సర్వదా శరీరముతో, వాక్కుతో, మనస్సుతో శంకరుని శరణు వేడునో, వాడే వైదికుడు; వాడే పుణ్యాత్ముడు; వాడే ధన్యుడు; వాడే పండితుడు.

భవంతి వివిధా ధర్మా యేషాం సద్యః ఫలోన్ముఖాః ।

తేషాం భవతి విశ్వాసస్త్రీ పురాంతక పూజనే ॥

పాతకాని వినశ్యంతి యావంతి శివ పూజయా ।

భువి తావంతి పాపాని న సంత్యేవ మహామునే ॥

బ్రహ్మ హత్యాది పాపానాం రాశయోఽప్యమితో మునే ।

శివస్మృత్యా వినశ్యంతి సత్యం సత్యం వదామ్యహమ్ ॥

శివనామతరీం ప్రాప్య సంసారాబ్ధిం తరంతి తే ।

సంసారమూల పాపాని తస్య నశ్యంత్య సంశయమ్ ॥

త్రిపురములను నశింపజేసిన శివుని పూజ యందు శ్రద్ధ గలవారు ఆచరించే ధర్మ్ములు వెంట వెంటనే ఫలముల నిచ్చును. ఓ మహర్షీ! శివపూజచే ఎన్ని పాపములు నశించునో, అన్ని పాపములు భూలోకములో లేనే లేవు. ఓ మహర్షీ! బ్రహ్మ హత్యాది పాపముల అంతులేని రాశులైననూ శివస్మరణ చేత నశించును. నేను ముమ్మాటికి సత్యమును పలుకు చున్నాను. శివనామము అనే నావను ఆశ్రయించిన వారి సంసారమూల భూతము లైన పాపము లన్నియూ నశించి, వారు సంసారసముద్రమును దాటుదురు. ఇది నిశ్చయము.

సంసారమూలభూతానాం పాతకాం మహా మునే ।

శివనామకుఠారేణ వినాశో జాయతే ధ్రువమ్ ॥

శివనామామృతం పేయం పాపదావానలార్దితైః ।

పాపదావాగ్ని తప్తానాం శాంతిస్తేన వినా న హి ॥

శివేతి నామపీయూష వర్ష ధారా పరిప్లుతః ।

సంసార దవమధ్యేఽపి న శోచతి న సంశయః ॥

న భక్తి శ్శంకరే పుంసాం రాగద్వేషరతాత్మనామ్ ।

తద్విధానాం హి సహసా ముక్తి ర్భవతి సర్వథా ॥

ఓ మహర్షీ! సంసారమునకు మూలమైన పాపములు శివనామమనే గొడ్డలిచే నశించుట నిశ్చయము. పాపమనే దావాగ్నిచే పీడింపబడు మానవులు శివనామమనే అమృతమును పానము చేయవలెను. పాపమనే దావాగ్నిచే పీడింప బడు వారికి శివనామము లేకుండా శాంతి లేదు. శివానామమనే అమృత వర్షధారలతో తడిసిన మానవుడు సంసారమనే దావాగ్ని మధ్యలో నున్ననూ దుఃఖించడు. దీనిలో సందేహము లేదు. రాగ ద్వేషముల యందు సక్తమైన అంతః కరణము గల వారికి శంకరుని యందు భక్తి కుదరదు. శంకరుని యందు భక్తి కుదిరిన మానవులకు శీఘ్రముగా మోక్షము లభించును.

అనంత జన్మభిర్యేన తపస్తప్తం భవిష్యతి ।
తస్యైవ భక్తిర్భవతి భవానీ ప్రాణవల్లభే ॥
జాతాపి శంకరే భక్తి రస్య సాధారణీ వృథా ।
పరం త్వవ్యభి చారేణ శివభక్తి రపేక్షితా ॥
యస్యా సాధారణీ శంభౌ భక్తి రవ్యభిచారిణీ ।
తస్యైవ మోక్షస్సులభో నాన్య స్యేతి మతిర్మమ ॥
కృత్వాప్యనంతపాపాని యది భక్తిర్మహేశ్వరే ।
సర్వపాప వినిర్ముక్తో భవత్యేవ న సంశయః ॥
భవంతి భస్మ సాద్వృక్షా దవదగ్ధా యథా వనే ।
తథా భవంతి దగ్ధాని శాంకరాణా మఘాన్యపి ॥

అనంత జన్మల యందు తపము నాచరించిన వానికి మాత్రమే భవానీదేవి యొక్క ప్రాణవల్ల భుడుగు శంకరుని యందు భక్తి కుదురును. సంసారములోని ఇతర వస్తువులతో సమానముగా శంకరుని యందు భక్తి కుదిరినా, అది వ్యర్థము. శివుని యందు అచంచలమైన పరాభక్తి మోక్ష సాధనమగును. ఎవనికి శంభుని యందు అచంచల, అసాధారణ భక్తి కుదురునో, వానికి మాత్రమే మోక్షము సులభముగా లభించునని నా అభిప్రాయము. అనంత పాపములను చేసిన వాడైననూ మహేశ్వరుని యందు భక్తి గలవాడైనచో, ఆ పాపములన్నియూ తొలగి పోవుననుటలో సందేహము లేదు వనములోని వృక్షములు దావాగ్నిచే దగ్ధమైన తీరున, శంకర భక్తుల పాపములన్నియు దగ్ధములగును.

యో నిత్యం భస్మపూతాంగో శివపూజోన్ముఖో భవేత్ ।
స తరత్యేవ సంసార మపారమతి దారుణమ్ ॥
బ్రహ్మ స్వహరణం కృత్వా హత్వాపి బ్రాహ్మణాన్ బహూన్ ।
న లిప్యతే నరః పాపైర్విరూపాక్షస్య సేవకః ॥
విలోక్య వేదానఖిలాన్ శివస్యైవార్చనం పరమ్ ।
సంసార నాశనోపాయ ఇతి పూర్వైర్వినిశ్చితమ్ ॥
అద్య ప్రభృతి యత్నేన సావధానో యథా విధి ।
సాంబ సదాశివం భక్త్యా భజ నిత్యం మహేశ్వరమ్ ॥
ఆపాద మస్తకం సమ్యక్ భస్మనో ధూల్య సాదరమ్ ।
సర్వశ్రుతిశ్రుతం శైవం మంత్రం జప షడక్షరమ్ ॥

ఎవడైతే ప్రతిదినము భస్మచే పవిత్రమైన దేహము గలవాడై, శివపూజా తత్పరుడై యుండునో, వాడు అనంతమైన, మిక్కిలి భయంకరమైన సంసార సముద్రమును నిశ్చయముగా తరించగల్గును. ముక్కంటి దేవుని పూజించు భక్తునకు బ్రాహ్మణ ద్రవ్యాపహరణము వలన కలిగే పాపము, మరియు అనేక బ్రహ్మ హత్యల పాపము కూడ అంటవు. పూర్వము ఋషులు వేదములనన్నిటినీ పరిశీలించి, శివార్చనమే సర్వోత్కృష్టమగు సంసారతరణ సాధనమని తేల్చిరి. నీవు

ఈనాటి నుండి సావధానుడవై ప్రయత్న పూర్వకముగా ప్రతిదినము యథావిధిగా భక్తితో సాంబ సదాశివుని భజించుము. పాదముల నుండి తల వరకు భస్మను శ్రద్ధతో చక్కగా ధరించి, సర్వవేద ప్రతిపాదితమైన 'నమశ్శివాయ' అను శివ మంత్రమును జపించుము.

సర్వాంగేషు ప్రయత్నేన రుద్రాక్షాన్ శివవల్లభాన్ ।
ధారయస్వాతి సద్భక్త్యా సమంత్రం విధిపూర్వకమ్ ॥
శృణు శైవీం కథాం నిత్యం వద శైవీం కథాం సదా ।
పూజయస్వాతీ యత్నేవ శివభక్తాన్ పునః పునః ॥
అప్రమాదేన సతతం శివైక శరణో భవ ।
శివార్చనేన సతతమానందః ప్రాప్యతే యతః ॥
ఉరస్యాధాయ విశదే శివస్య చరణాంబుజౌ ।
శివ తీర్థాని విచర ప్రథమం ముని సత్తమ ॥

శివునకు ప్రీతికరములగు రుద్రాక్షలను మిక్కిలి భక్తితో ప్రయత్నపూర్వకంగా మంత్రముతో యథావిధిగా అన్ని అవయవముల యందు ధరించుము. నిత్యము శివగాథను వినుము. సదా శివ గాథను చెప్పుము. శివ భక్తులను మరల మరల ప్రత్యేక శ్రద్ధతో పూజింపుము. సర్వకాలముల యందు అప్రమత్తుడవై శివుని శరణు వేడుము. శివుని అర్చించినచో నిత్యానందము లభించును. ఓ మహర్షీ! శివ పాదుకలను స్వచ్ఛమగు వక్షస్థలము నందు ధరించి ముందుగా శివతీర్థములను దర్శించుము.

పశ్యన్ మాహాత్మ్య మతులం శంకరస్య పరాత్మనః ।
గచ్ఛానందవనం పశ్చాచ్ఛంభు ప్రియతమం మునే ॥
తత్ర విశ్వేశ్వరం దృష్ట్వా పూజనం కురు భక్తితః ।
నత్వా స్తుత్వా విశేషేణ నిర్వికల్పో భవిష్యసి ॥
తతశ్చ భవతా నూనం విధేయం గమనం మునే ।
బ్రహ్మలోకే స్వకామార్థం శాసనాన్మమ భక్తితః ॥
నత్వా స్తుత్వా విశేషేణ విధిం స్వజనకం మునే ।
ప్రష్టవ్యం శివమాహాత్మ్యం బహుశః ప్రీత చేతసా ॥

పరమాత్మయగు శంకరుని సాటిలేని మహిమను యెరుంగుము. ఓ మహర్షీ! తరువాత శంకరునకు మిక్కిలి ప్రియమైన కాశీనగరమునకు వెళ్లుము. అచట విశ్వేశ్వరుని దర్శించి, భక్తితో పూజించి, నమస్కరించి, విశేషముగా స్తుతించుము. నీ సందేహములన్నియూ తొలగిపోవును. ఓ మహర్షీ! తరువాత నీవు నా యాజ్ఞానుసారముగా బ్రహ్మలోకమునకు వెళ్లుము. అచట నీ కోరిక తీర గలదు. హే మునే! నీ తండ్రియగు బ్రహ్మకు నమస్కరించి ఆనందముతో నిండిన మనస్సుతో శివుని మాహాత్మ్యమును విస్తారముగా అడిగి తెలుసుకొనుము.

స శైవ ప్రవరో బ్రహ్మా మాహాత్మ్యం శంకరస్య తే ।
శ్రావయిష్యతి సుప్రీత్యా శతనామస్తవం చ పా ॥
అద్యతస్త్వం భవ మునే శైవశ్శివ పరాయణః ।
ముక్తి భాగీ విశేషేణ శివస్తే శం విధాస్యతి ॥
ఇత్థం విష్ణుర్మునిం ప్రీత్యా హ్యుపదిశ్య ప్రసన్నధీః ।
స్మృత్వా నుత్వా శివం స్తుత్వా తతస్త్వంతరధీయత ॥

శ్రీ శివ మహా పురాణే ద్వితియాయం రుద్ర సమ్హితాయం ప్రథమ ఖండే సృష్ట్య పఖ్యానే నారదస్య విష్ణూప దేశ వర్ణనం నామ అష్ఠమోఽధ్యాయః.

శైవులలో శ్రేష్ఠుడగు ఆ బ్రహ్మదేవుడు నీకు శంకరుని శతనామస్తోత్రమును మి॑క్కిలి ప్రీతితో వినిపించగలడు. ఓ మహర్షీ! ఈ నాటి నుండియు నీవు శివుని శ్రద్ధతో పూజించి, శైవుడవు కమ్ము, అట్లు చేయుటవలన నీవు మోక్షమును పొందగలవు. శివుడు నీకు మంగళమును చేయగలడు. ప్రసన్నమగు మనస్సు గల విష్ణువు నారదునకు ఇట్లు ప్రీతితో ఉపదేశించి, శివుని స్మరించి నమస్కరించి, స్తుతించి, తరువాత అంతర్ధానమయ్యెను.

శ్రీ శివ మహా పురాణములో రెండవది యగు రుద్ర సం హిత యందలి మొదటి ఖండములో సృష్ట్య పాఖ్యానము నందు నారదస్య విష్ణూప దేశ వర్ణనను అనే నాల్గవ అధ్యాయము ముగిసినది.

5 – నారదుడు తండ్రిని ప్రశ్నించుట

సూత ఉవాచ ।

అంతర్హితే హరౌ విప్రా నారదో మునిసత్తమః ।
విచచార మహీం పశ్యన్ శివలింగాని భక్తితః ॥
పృథివ్యా అటనం కృత్వా శివరూపాణ్యనేకశః ।
దదర్శ ప్రీతితో విప్రా భుక్తిముక్తి ప్రదాని సః ॥
అథ తం విచరంతం కౌ నారదం దివ్యదర్శనమ్ ।
జ్ఞాత్వా శంభుగణౌ తౌ తు సుచిత్తముపజగ్మతుః ॥
శిరసా సుప్రణమ్యాశు గణావూచతురాదరాత్ ।
గృహీత్వా చరణౌ తస్య శాపోద్ధారేచ్ఛయా చ తౌ ॥

సూతుడిట్లు పలికెను –

ఓ విప్రులారా! విష్ణువు అంతర్ధానము కాగానే, నారద మహర్షి భక్తితో శివలింగములను దర్శిస్తూ, భూలోకము నంతయూ పర్యటించెను. ఓ విప్రులారా! ఆతడు భూలోకమును పర్యటించి, భుక్తిని ముక్తిని ఇచ్చే అనేక శివరూపములను ప్రీతితో దర్శించెను. దివ్యజ్ఞాని యగు నారదుడు ప్రసన్న మనస్కుడై భూలోకములో సంచరించుచున్నాడని తెలిసి, ఆ శంభుభక్తులిద్దరు ఆతని వద్దకు వచ్చిరి. తమకీయబడిన శాపము నుండి ఉద్ధారమును గోరు వారై వారిరువురు వెంటనే ఆతనికి తలవంచి నమస్కరించి, పాదములను పట్టుకొని ఆదరముతో నిట్లనిరి.

శివగణావూచతుః ।

బ్రహ్మపుత్ర సురర్షే హి శృణు ప్రీత్యావయోర్వచః ।
తవాపరాధకర్తా రావావాం విప్రా న వస్తుతః ॥
ఆవాం హరగణౌ విప్ర తవాగస్కారిణౌ మునే ।
స్వయంవరే రాజపుత్ర్యా మాయా మోహితచేతసా ॥
త్వయా దత్తశ్చ నౌ శాపః పరేశ ప్రేరితేన హ ।
జ్ఞాత్వా కుసమయం తత్ర మౌనమేవ హి జీవనమ్ ॥
స్వకర్మణః ఫలం ప్రాప్తం కస్యాపి నహి దూషణమ్ ।
సుప్రసన్నో భవ విభో కుర్వను గ్రహ మద్య నౌ ॥

శివభక్తులిద్దరు ఇట్లు పలికిరి –

బ్రహ్మపుత్రా! దేవర్షీ! నీవు ప్రసన్నుడవై మా ఇద్దరి మాటను వినుము. విప్రులమగు మేము యథార్థముగా నీయందు అపరాధమును చేయలేదు. హే విప్రా! మేమిద్దరము శివుని అనుచరులము. ఓ మహర్షీ! మేము నీయందు తప్పు చేసితిమి. స్వయంవరములో మాయా ప్రభావముచే నీ మనస్సు రాజపుత్రి యందలి మోహముతో నిండి యుండెను. అట్టి నీవు మాకిద్దరికి శాపము నిచ్చితివి. పరమేశ్వరుని ప్రేరణ చేతనే అట్లు జరిగినది. అది మాటలాడుటకు సమయము

కాదనియు, మౌనమే రక్షక మనియు తెలుసుకొంటిమి. జీవుడు తన కర్మల ఫలమును పొందును. ఇతరులను దూషింప బనీ లేదు. హే ప్రభో! నీవు మాయందు ప్రసన్నుడవై మమ్ములనను గ్రహింపుము.

సూత ఉవాచ ।

వచ ఆకర్ణ్య గణయో రితి భక్త్యుక్త మాదరాత్ ।

ప్రత్యు వాచ మునిః ప్రీత్యా పశ్చాత్తాపమవాప్య సః ॥

సూతుడిట్లు పలికెను –

శివుని అనుచరులిద్దరు భక్తితో చెప్పిన ఈ మాటను విని, నారదముని పశ్చాత్తాపమును పొందిన వాడై, ప్రీతితో ఆదరముతో నిట్లు బదులిడెను.

నారద ఉవాచ ।

శృణుతం మే మహా దేవగణౌ మాన్యతమౌ సతామ్ ।

వచనం సుఖదం మోహనిర్ముక్తం చ యథార్థకమ్ ॥

పురా మమ మతిర్భ్రష్టాసిచ్ఛి వేచ్ఛావశాత్ ధ్రువమ్ ।

సర్వథా మోహమాపన్నశ్శప్తవాన్ వాం కుశేముషిః ॥

యదుక్తం తత్తథా భావి తథాపి శృణుతాం గణౌ।

శాపోద్ధారమహం వచ్మి క్షమేతామఘమద్య మే ॥

వీర్యాన్ము నివరస్యాప్త్వా రాక్షసే శత్వమా దిశమ్ ।

స్యాతాం విభవసంయుక్తౌ బలినౌ సుప్రతాపినౌ ॥

నారదుడిట్లు పలికెను –

మహాదేవాను చరులారా! నా మాటను వినుడు. మీరు సత్పురుషులలో మిక్కిలి శ్రేష్ఠులు. మీరు సుఖమును కలిగించు, మోహము లేని సత్య వచనమును పలికినారు. కొద్ది కాలము క్రితము నా బుద్ధి భ్రష్టమైనది. శివుని ఇచ్ఛ వలననే అట్లు జరిగిన దనుట నిశ్చయము. నేను పూర్తిగా మోహమును పొంది, దుష్టబుద్ధి గలవాడనై మిమ్ముల నిద్దరినీ శపించితిని. నా శాప వచనములు సత్యములయి తీరును. అయిననూ, శివ భక్తులారా! నా యీ పాపమును క్షమించుడు. ముని శ్రేష్ఠుని బిడ్డలై పుట్టి, మీరు సంపత్తులు గల వారై బలము, ప్రతాపము గల రాక్షస ప్రభువులు అగుదురు.

సర్వ బ్రహ్మాండరాజానౌ శివ భక్తౌ జితేంద్రియౌ ।

శివాపరతనో ర్మృత్యుం ప్రాప్య స్వం పదమాప్స్యథః ॥

మీరు ఇంద్రియజయము గల శివ భక్తులై శివుని రెండవ స్వరూపమగు విష్ణువు చేతిలో మృత్యువును పొంది, మీ స్వస్థానమును పొందెదరు.

సూత ఉవాచ ।

ఇత్యా కర్ణ్య మునేర్వాక్యం నారదస్య మహాత్మనః ।
ఉభౌ హర గణౌ ప్రీతౌ స్వం పదం జగ్మతుర్ముదా ॥
నారదోఽపి పరం ప్రీతో ధ్యాయ చ్ఛివమనన్య ధీః ।
విచచార మహీం పశ్యన్ శివతీర్థాన్య భీక్ష్ణశః ॥
కాశీం ప్రాప్యాథ స ముని స్సర్వోపరి విరాజితామ్ ।
శివప్రియాం శంభు సుఖ ప్రదాం శంభుస్వరూపిణీమ్ ॥
దృష్ట్వా కాశీం కృతార్థోఽభూత్ కాశీనాథం దదర్శ హ ।
ఆనర్చ పరమ ప్రీత్యా పరమానంద సంయుతః ॥

మహాత్ముడగు నారదముని యొక్క ఈ వాక్యమును విని శివానుచరులిద్దరు సంతసిం◌ంచి, ఆనందముతో తమ స్థానమునకు వెల్లిరి. నారదుడు కూడ మిక్కిలి సంతసించి, శివుని ఏకాగ్రమగు బుద్ధితో ధ్యానిస్తూ, భూలోకములో శివతీర్థములనన్నింటినీ చూస్తూ సంచరించెను. తరువాత ఆ మహర్షి కాశీని చేరెను. కాశీ తీర్థములన్నింటిలో గొప్పది. శివునకు ప్రియమైనది. కాశీ శివుని స్వరూపము. ఆతడు కాశీని దర్శించి కృతార్థుడయ్యెను. కాశీనాథుని దర్శించి, పరమానంద భరితుడై పూజించెను.

సముదః సేవ్య తాం కాశీం కృతార్థో మునిసత్తమః ।
నమన్ సంవర్ణయన్ భక్త్యా సంస్మరన్ ప్రేమవిహ్వలః ॥
బ్రహ్మలోకం జగామాథ శివస్మరణ సన్మతిః ।
శివతత్త్వం విశేషేణ జ్ఞాతుమిచ్ఛుస్సు నారదః ॥
నత్వా తత్ర విధిం భక్త్యా స్తుత్వా చ వివిధౌ స్త్ర వైః ।
పప్రచ్ఛ శివ తత్త్వం శివ సంభక్తమానసః ॥

ఆ మహర్షి ఆనందముతో ఆ కాశీనగరమును సేవించి, శివునికి నమస్కరించి, భక్తితో శివమహిమను వర్ణించి, ప్రేమవ్యాకులుడై శివుని స్మరించి కృతార్థుడాయెను, శివుని స్మరించుటచే పవిత్రమైన బుద్ధి గల ఆ నారదుడపుడు శివతత్త్వమును అధికముగా తెలియగోరి బ్రహ్మలోకమునకు వెళ్లెను. అచట బ్రహ్మకు భక్తితో నమస్కరించి, వివిధ స్తోత్రములతో స్తుతించి, శివుని యందలి భక్తితో నిండిన మనస్సు గలవాడై శివతత్త్వమును గూర్చి ప్రశ్నించెను.

నారద ఉవాచ ।

బ్రహ్మన్ బ్రహ్మ స్వరూపజ్ఞ పితామహ జగత్ప్ర భో ।

త్వత్ప్రసాదాన్మయా సర్వం విష్ణో ర్మాహాత్మ్యముత్తమమ్ ॥

భక్తిమార్గం జ్ఞానమార్గం తపోమార్గం సుదుస్తరమ్ ।

దానమార్గం చ తీర్థానాం మార్గం చ శ్రుతవానహమ్ ॥

న జ్ఞాతం శివతత్త్వం చ పూజావిధిమతః క్రమాత్ ।

చరిత్రం వివిధం తస్య నివేదయ మమ ప్రభో ॥

నిర్గుణోఽపి శివస్తాత సగుణ శ్శంకరః కథమ్ ।

శివతత్త్వం న జానామి మోహితశ్శివ మాయ యా ॥

నారదుడిట్లు పలికెను –

హే బ్రహ్మన్! నీవు పరబ్రహ్మ స్వరూపము నెరింగిన వాడవు. హే పితామహా! నీవు జగత్తునకు అధీశుడవు. నేను నీ అనుగ్రహముచే ఉత్తమమగు విష్ణు మాహాత్మ్యమును పూర్తిగా వినియుంటిని. భక్తి మార్గమును, జ్ఞానమార్గమును, కఠినమగు తపో మార్గమును, దానమార్గమును, మరియు తీర్థమార్గమును నేను విని యంటిని. కాని, నాకు శివతత్త్వము తెలియదు. కావున, హే ప్రభో! నాకు శివపూజా విధిని, శివుని వివిధ చరిత్రలను క్రమముగా చెప్పుము. తండ్రీ! శివుడు నిర్గుణుడైననూ సగుణుడు ఎట్లు అయినాడు? నేను శివమాయచే మోహితుడనగుటచే, శివతత్త్వమును తెలియకున్నాను.

సృష్టేః పూర్వం కథం శంభు స్స్వరూపేణ ప్రతిష్ఠితః ।

సృష్టి మధ్యే స హి కథం క్రీడన్ సంవర్తతే ప్రభుః ॥

తదంతే చ కథం దేవస్స తిష్ఠతి మహేశ్వరః ।

కథం ప్రసన్నతాం యాతి శంకరో లోకశంకరః ॥

సంతుష్టశ్చ స్వభక్తేభ్యః పరేభ్యశ్చ మహేశ్వరః ।

కిం ఫలం యచ్ఛతి విధే తత్సర్వం కథయస్వ మే ॥

సద్యః ప్రసన్నో భగవాన్ భవతీత్యనుశుశ్రుమ ।

భక్త ప్రయాసం స మహాన్న పశ్యతి దయాపరః ॥

సృష్టికి పూర్వము శంభుడు తన రూపములో ఎట్లు ప్రతిష్ఠితుడై యుండెను? ఆ ప్రభువు స్థితికాలములో క్రీడించు విధమెట్టిది? ఆ మహేశ్వరుడు ప్రలయ కాలములో నెట్లుండును? లోకములకు శుభములనిచ్చు శంకరుడు ప్రసన్నమగు విధమెట్టిది? హే బ్రహ్మన్! మహేశ్వరుడు సంతుష్టుడై తన భక్తులకు, ఇతరులకు ఏమి ఫలమునిచ్చును? ఈ సర్వమును నాకు చెప్పుము. భగవాన్ శంకరుడు శీఘ్రముగా ప్రసన్నుడగునని వినియుంటిమి, ఆ మహాను భావుడు దయాళువు. భక్తుల శ్రమను చూడలేడు.

బ్రహ్మా విష్ణుర్మహేశశ్చ త్రయో దేవాశ్శివాంశ జాః ।

మహేశస్తత్ర పూర్ణాంశ స్స్వయమేవ శివః పరః ॥

తస్యావిర్భా వమాఖ్యాహి చరితాని విశేషతః ।

ఉమావిర్భావమాఖ్యాహి తద్వివాహం తథా విభో ॥

తద్గార్హస్థ్యం విశేషేణ తథా లీలాః పరా అపి ।

ఏతత్సర్వం తథాన్యచ్చ కథనీయం త్వయాఽనఘ ॥

తదుత్పత్తిం వివాహం చ శివాయాస్తు విశేషతః ।

ప్రబ్రూహి మే ప్రజానాథ గుహజన్మ తథైవ చ ॥

బ్రహ్మ విష్ణు మహేశులు ముగ్గురు దేవులు శివుని అంశనుండి జన్మించిరి. వారిలో మహేశుడు శివుని పూర్ణ అంశముతో జన్మించెను. కాన, మహేశుడు సాక్షాత్తుగా పరమశివుడే. శివుని ఆవిర్భావమును, విశేషించి లీలలను చెప్పుము. హే ప్రభో! ఉమ యొక్క ఆవిర్భావమును, మరియు వివాహమును చెప్పుము. మరియు హే అనఘా! శివుని గార్హస్థ్యమును, లీలలను, ఇంతియే గాక ఇతర గాథలనన్నింటినీ చెప్పుము. హే ప్రజాపతే! ఉమ యొక్క ఆవిర్భావమును, వివాహమును మరియు గుహుని జన్మను నాకు చెప్పుము.

బహు భ్యశ్చ శ్రుతం పూర్వం న తృప్తోఽస్మి జగత్ప్రభో ।

అతస్త్వాం శరణం ప్రాప్తః కృపాం కురు మమోపరి ॥

ఇతి శ్రుత్వా వచస్తస్య నారదస్యాంగ జస్య హి ।

ఉవాచ వచనం తత్ర బ్రహ్మా లో కపితామహః ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే ద్వితియాయాం రుద్ర సంహితాయాం ప్రథమ ఖండే సృష్ట్యు పఖ్యానే నారద ప్రశ్న వర్ణనం నామ పంచమోఽధ్యాయః.

హే జగన్నాయకా! నేను అనేకుల నుండి పూర్వము విని యుంటిని. అయిననూ, తృప్తితి కలుగలేదు. కావుననే, నిన్ను శరణు వేడితిని. నాపై దయను చూపుము. కుమారుడగు నారదుని ఈ మాటను విని, లోకపితామహుడగు బ్రహ్మ అపుడు ఇట్లు పలికెను.

శ్రీ శివ మహా పురాణములో రెండవధి యగు రుద్ర సం హిత యందలి మొదటి ఖండములో ో సృష్ట్యు పాఖ్యానము నందు నారద ప్రశ్న వర్ణనను అనే ఐదవ అధ్యాయము ముగిసినధి.

6 – విష్ణువు జన్మించుట

బ్రహ్మోవాచ ।

భో బ్రహ్మన్ సాధు పృష్టోఽహం త్వయా విబుధసత్తమ ।
లోకోపకారిణా నిత్యం లోకానాం హితకామ్యయా ॥
యచ్ఛ్రుత్వా సర్వలోకానాం సర్వపాపక్షయో భవేత్ ।
తదహం తే ప్రవక్ష్యామి శివతత్త్వ మనామయమ్ ॥
శివతత్త్వం మయా నైవ విష్ణునాపి యథార్థతః ।
జ్ఞాతం చ పరమం రూపమద్భుతం చ పరేణ న ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ మహర్షీ! నీవు గొప్ప విద్వాంసుడవు. నిత్యము లోకుల హితమును గోరి, లోకమునకు ఉపకారము చేసే నీవు నన్ను చక్కగా ప్రశ్నించితివి. నేను నీకు చెప్పబోవు నిర్దోషమగు శివతత్త్వమును విన్న మానవులందరి పాపములన్నియూ నశించును. శివతత్త్వమును నేను గాని, విష్ణువుగాని సమగ్రముగా నెరుంగము. అది సర్వోత్కృష్టమైనది, అద్భుతమైనది, ఇతరులకు తెలియరానిది.

మహా ప్రలయకాలే చ నష్టే స్థావర జంగమే ।
ఆసీత్తమోమయం సర్వమనర్క గ్రహతారకమ్ ॥
అచంద్రమనహోరాత్ర మనగ్న్య నిలభూజలమ్ ।
అప్రధానం వియచ్ఛూన్య మన్యతేజో వివర్జితమ్ ॥
అదృష్టత్వాదిరహితం శబ్ద స్పర్శనముజ్ఝితమ్ ।
అవ్యక్త గంధరూపం చ రసత్యక్తమది జ్ముఖమ్ ॥
ఇత్థం సత్యంధ తమసే సూచీభేద్యే నిరంతరే ।
తత్సద్బ్రహ్మేతి యచ్ఛ్రుత్వా సదేకం ప్రతిపద్యతే ॥

మహా ప్రలయము సంభవించిన కాలములో చరాచరజగత్తు నశించగా, సర్వము చీకటి మయముగా నుండెను. సూర్యుడు, గ్రహములు, నక్షత్రములు లేకుండెను. చంద్రుడు, రాత్రింబగళ్లు, అగ్ని, వాయువు, భూమి, జలము, అవ్యక్త తత్త్వము, ఇతర తేజస్సులు లేకుండెను. ఆకాశము శూన్యముగా నుండెను. అదృష్టము మొదలైనవి లేకుండెను. శబ్ద, స్పర్శ, గంధ, రూప, రసములు లేకుండెను. దిగ్విభాగము లేకుండెను. ఈ విధముగా సూదితో పొడుచుటకు శక్యమా అన్నట్లు ఉన్న దట్టమైన కటిక చీకటి మాత్రమే ఉండెను. 'తత్స ద్బ్రహ్మ' అను శ్రుతిచే ప్రతిపాదింపబడే సత్తు ఒక్కటి మాత్రమే ఉండెను.

ఇతీదృశం యదా నాసీదత్తత్సద సదాత్మకమ్ ।

యోగినోఽంతర్హితాకాశే యత్పశ్యంతి నిరంతరమ్ ॥

అమనో గోచరం వాచాం విషయం న కదాచన ।

అనామరూపవర్ణం చ న స్థూలం న చ యత్కృశమ్ ॥

అహ్రస్వ దీర్ఘమలఘు గురుత్వపరివర్జితమ్ ।

న యత్రోపచయః కశ్చిత్తథా నాపచయోఽపి చ ॥

అభిధత్తే స చకితం యదస్తీతి శ్రుతిః పునః ।

సత్యం జ్ఞానమనంతం చ పరానందం పరం మహః ॥

ఇది, ఇట్టిది, ఏది, అది ఇత్యాది మూర్తి మూర్తాత్మకమగు జగత్తు ఆ సమయములో లేకుండెను. అప్పుడు ఉన్న పరబ్రహ్మమును యోగులు హృదయాకాశములో సర్వదా దర్శించెదరు. అది మనస్సునకు గోచరము కాదు. వాక్కునకెన్నడూ విషయము కాదు. దానికి నామ రూపములు, వర్ణము (రంగు, బ్రాహ్మణాది భేదము) లేవు. అది స్థూలము కాదు. కృశించినది కాదు, పొట్టికాదు. పొడుగు కాదు. తేలిక కాదు. బరువు కాదు. దానియందు పెరుగుదల లేదు. తగ్గుదల లేదు. సత్య నానంత స్వరూపము, పరమానంద ఘనము, పరంజ్యోతీ రూపమునగు, ఆ పరబ్రహ్మను గురించి, విస్మయావిష్టమగు శ్రుతి 'అస్తి (ఉన్నది)' అని మాత్రమే చెప్పగల్గుచున్నది.

అప్రమేయ మనాధార మవికారమనాకృతి ।

నిర్గుణం యోగిగమ్యం చ సర్వవ్యాప్యేక కారణమ్ ॥

నిర్వికల్పం నిరారంభం నిర్మాయం నిరుపద్రవమ్ ।

అద్వితీయమనాద్యంత మవికారం చిదాత్మకమ్ ॥

యస్యేత్థం సంవికల్పంతే సంజ్ఞాసంజ్ఞోక్తితస్స్మ వై।

కియతా చైవ కాలేన ద్వితీయేచ్ఛాఽభవత్కిల ॥

అమూర్తేన స్వమూర్తిశ్చ తేనాకల్పి స్వలీలయా ।

సర్వైశ్వర్య గుణోపేతా సర్వజ్ఞాన మయీ శుభా ॥

పరబ్రహ్మ ప్రమాణ గోచరము కాదు. అన్యముపై ఆధారపడదు. అది వికారములు లే◌నిది. ఆకారము లేనిది. గుణములు లేనిది. సర్వవ్యాపకము, జగత్తునకు ఏకైక కారణమునగు పరబ్రహ్మను యోగులు పొందగలుదురు. అది వికల్పములు లేనిది. ఆది లేనిది. మాయా ప్రభావములేనిది. ఉపద్రవములు లేనిది. బ్రహ్మము కంటే భిన్నమైన ద్వితీయవస్తువు ఏదియూ లేదు. అది ఆద్యంతములు లేనిది. వికారములు లేనిది. అది చైతన్యఘనము. ఈ తీరున పరబ్రహ్మను గురించి స్వరూప, తటస్థ లక్షణములు ఊహింపబడును. అట్టి పరమాత్మకు చాలకాలము తరువాత ద్వైతమునందు ఇచ్ఛ కలిగెను. నిరాకారుడగు ఆ పరమాత్మ తన లీలచే, సర్వైశ్వర్య గుణములతో కూడిన, సర్వజ్ఞానయుతమైన, మంగళకరమగు స్వీయమూర్తిని కల్పించెను.

సర్వగా సర్వరూపా చ సర్వదృక్సర్వకారిణీ ।
సర్వైకవంద్యా సర్వాద్యా సర్వదా సర్వసంస్కృతిః ॥
పరికల్ప్యేతి తాం మూర్తిమైశ్వరీం శుద్ధ రూపిణీమ్ ।
అద్వితీయ మనాద్యంతం సర్వాభాసం చిదాత్మకమ్ ॥
అంతర్దధే పరాఖ్యం యద్బ్రహ్మ సర్వగమవ్యయమ్ ।
అమూర్తేః యత్పరాఖ్యం వై తస్య మూర్తి స్సదాశివః ॥
అర్వాచీనాః పరాచీనా ఈశ్వరం తం జగుర్బుధాః ।
శక్తి స్తదైకలేనాపి స్వైరం విహరతా తనుః ॥
స్వవిగ్రహాత్స్వయం సృష్టి స్వశరీరానపాయినీ ।

ఆ మూర్తి సర్వరూపములను ధరించినదై, సర్వమును పొంది, సర్వమును చూస్తూ, సర్వమును చేయును. సర్వులచే నమస్కరింప దగిన ఆమె సర్వమునకు ఆది; సర్వమును ఇచ్చును. ఆమెయే సర్వ సంస్కృతులకు మూలము. ద్వితీయము లేనిది, ఆద్యంతములు లేనిది, సర్వమును ప్రకాశింపజేయు చిదనము, సర్వవ్యాపకము, వినాశము లేనిదియగు పరబ్రహ్మ శుద్ధరూపిణి, ఈశ్వరియగు ఆ మూర్తిని సృజించి అంతర్ధానము జెందెను. మూర్తి రహితమైన పరబ్రహ్మ యొక్క మూర్తియే సదాశివుడు. ఆయనయే ఈశ్వరుడని ప్రాచీన, ఆధునిక విద్వాంసులు వాక్రుచ్చినారు. ఏకాకియే స్వేచ్ఛగా సంచరించు సదాశివుడు తన స్వరూపమునుండి తన కంటే భిన్నముకాని శక్తిని స్వయముగా సృష్టించెను.

ప్రధానం ప్రకృతిం తాం చ మాయాం గుణవతీం పరామ్ ॥
బుద్ధి తత్త్వస్య జననీమాహుర్వికృతి వర్జితామ్ ।
సా శక్తి రంబికా ప్రోక్తా ప్రకృతిస్సకలేశ్వరీ ॥
త్రిదేవ జననీ నిత్యా మూలకారణమిత్యుత ।
అస్యా అష్టౌ భుజాశ్చాసన్ విచిత్ర వదనా శుభా ॥
రాకా చంద్ర సహస్రస్య వదనే భాశ్చ నిత్యశః ।
నానా భరణ సంయుక్తా నానాగతిసమన్వితా ॥
నానాయుధధరా దేవీ ఫుల్ల పంకజలోచనా ।
అచింత్య తేజసా యుక్తా సర్వయోనిస్సముద్యతా ॥

ఆమెయే ప్రధానము, ప్రకృతి, మాయ, త్రిగుణాత్మిక, పరాశక్తి, సమష్టి బుద్ధితత్త్వమునకు జనని, వికారము లేనిది యని ఋషులు చెప్పుదురు. ఆ శక్తియే అంబిక, ప్రకృతి, సర్వమునకు ఈశ్వరియని చెప్పబడును. మరియు ఆమె బ్రహ్మ విష్ణురుద్రులకు జనని, నిత్య, మూల కారణము అని కూడ చెప్పబడెను. ఆమెకు ఎనిమిది భుజములు గలవు. ఆమె యొక్క మంగళకరమగు ముఖము అనేక రంగులతో శోభిల్లును. ఆమె ముఖములో అనంతపూర్ణిమా చంద్రుల కాంతి నిత్యము ప్రకాశించును. ఆమె అనేక ఆభరణములను ధరించును. ఆమె అనేక విధముల గతి కలది. అనేక ఆయుధములను ధరించే ఆ దేవి యొక్క నేత్రములు వికసించిన పద్మములవలె నుండును. ఆమె తెజస్సు ఊహకందనిది. ఉద్యమ శీలియగు ఆమెయే సర్వకారణము.

ఏకాకినీ యదా మాయా సంయోగాచ్చాప్యనేకికా ।

పరః పుమా నీశ్వరస్స శివశ్శంభురనీశ్వరః ॥

శీర్ష మందాకినీధారీ భాలచంద్ర స్త్రిలోచనః ।

పంచవక్త్రః ప్రసన్నాత్మా దశబాహుస్త్రి శూలధృక్ ॥

కర్పూర గౌరసుసితో భస్మోద్ధూలిత విగ్రహః ।

యుగపచ్చ తయా శక్త్యా సాకం కాలస్వరూపిణా ॥

శివలోకాభిధం క్షేత్రం నిర్మితం తేన బ్రహ్మణా ।

తదేవ కాశికేత్యేతత్ప్రోచ్యతే క్షేత్రముత్తమమ్ ॥

ఆ మాయ ఏకాకినియే అయిననూ, గుణ సంయోగముచే అనేకముగా అగును. ఆ సదాశివుడే పరమ పురుషుడు, ఈశ్వరుడు, శివుడు, శంభువు. ఆయనకు ఈశ్వరులు లేరు. ఆయన తలపై మందాకినిని, ఫాలమునందు చంద్రుని ధరించును. ఆయన మూడు కన్నులు, అయిదు ముఖములు, పది చేతులు గలవాడు. ప్రసన్నమగు మనస్సు గలవాడు. ఆయన త్రిశూలమును ధరించును. ఆయన దేహము కర్పూరము వలె పచ్చగా, తెల్లగా నుండును. ఆయన దేహమంతటా భస్మను ధరించును. కాల స్వరూపుడగు ఆపర బ్రహ్మ శక్తితో బాటు శివలోకమను క్షేత్రమును నిర్మించెను. ఆ ఉత్తమక్షేత్రమునకు కాశీ అను పేరు గలదు.

పరం నిర్వాణ సంఖ్యానం సర్వోపరి విరాజితమ్ ।

తాభ్యాం చ రమణా భ్యాం చ తస్మిన్ క్షేత్రే మనోరమే ॥

పరమానందరూపాభ్యాం పరమానంద రూపిణి ।

మునే ప్రలయకాలేఽపి న తత్ క్షేత్రం కదాచన ॥

విముక్తం హి శివాభ్యాం యదవిముక్తం తతో విదుః ।

అస్యానందవనం నామ పురాఽకారి పినాకినా ॥

క్షేత్రస్యానందహేతుత్వా దవిముక్త మనంతరమ్ ।

కాశీనగరము సర్వశ్రేష్ఠమగు మోక్ష నగరి. తీర్థములలో కెల్లా గొప్పదియై ప్రకాశించుచున్నది. పరమానంద స్థానమగు ఆ సుందర క్షేత్రమునందు పరమానంద రూపులగు శివశక్తులు ఉందురు. ఓ మహర్షీ! పార్వతీ పరమేశ్వరులు ప్రలయకాలమందైననూ ఆ క్షేత్రమును ఏనాడూ విడువరు. అందువలననే ఈ క్షేత్రమునకు అవిముక్తము అని పేరు. పూర్వము శివుడు ఆనందమును కలిగించు నదగుటచే ఈ అవిముక్త క్షేత్రమునకు ఆనంద వనమని పేరిడేను.

అథానందవనే తస్మిన్ శివయో రమమాణయోః ॥
ఇచ్ఛేత్య భూత్సురర్షే హి సృజ్య: కోప్యపరః కిల ।
యస్మిన్ యస్య మహా భారమావాం స్వస్వైరచారిణౌ॥
నిర్వాణధారణం కుర్వ: కేవలం కాశీశాయినౌ ।
స ఏవ సర్వం కురుతాం స ఏవ పరిపాతు చ ॥
స ఏవ సంవృణోత్వంతే మదనుగ్రహతస్సదా ।
చేతస్సముద్రమాకుంచ్య చింతాకల్లోల లోలితమ్ ॥
సత్వరత్నం తమోగ్రాహం రజో విద్రుమవల్లితమ్ ।
యస్య ప్రసాదాత్తిష్ఠావస్సుఖమానంద కాననే ॥

ఓ దేవర్షి! శివశక్తులిద్దరు ఆ ఆనందవనమునందు రమించుచుండగా, మరియొకని ని సృష్టించవలెనని వారికి సంకల్పము కలిగెను. మరియొకనిని సృష్టించి, వానియందు సృష్టిభారమునుంచి మనము ఇద్దరము స్వేచ్ఛగా కాశీనగరమునందున్న వారమై పరమానందమును పొందెదము. ఆ పురుషుడు సదా నా అనుగ్రహముచే సర్వమును సృజించి, ఆతడే పరిపాలించుగాక!. ప్రలయమునందు అతడే సర్వమును ఉపసంహరించుగాక! చింతలు అనే తరంగములతో సంక్షుబ్ధమై, సత్త్వగుణము అనే రత్నములు, తమోగుణము అనే మొసళ్లు, రజోగుణమనే పగడములు గల చిత్తము అనే సముద్రమును ఉపసంహరించుకొని, ఆ పురుషుని అనుగ్రహము వలన మనమిద్దరము ఆనందకాననములో సుఖముగా నుండెదము.

పరిక్షిప్త మనోవృత్తౌ బహిశ్చింతా తురే సుఖమ్ ।
సంప్రధార్యేతి స విభుస్తయా శక్త్యా పరేశ్వరః ॥
సవ్యే వ్యాపారయాం చక్రే దశమేఽగే సుధాసవమ్ ।
తతః పుమానావిరాసీ దేకః త్రైలోక్య సుందరః ॥
శాంతస్సత్త్వ గుణోద్రిక్తో గాంభీర్యామిత సాగరః ।
తథా చ క్షమయా యుక్తో మునేఽలబ్ధోపమోఽభవత్ ॥
ఇంద్ర నీలద్యుతి శ్రీమాన్పుండరీ కోత్తమేక్షణః ।
సువర్ణకృతి భృచ్ఛ్రేష్ఠదు కూల ముగలావృతః ॥
లసత్ప్ర చండదోర్దండ యుగలో హ్యపరాజితః ।

నా మనోవృత్తులన్నియూ ఈ నగరమునందు లగ్నమగుచున్నవి. ఈ నగరమునకు బయట చింత, ఆదుర్దా గలవు. కాన, మనమిచట సుఖముగ నుండెదమని నిశ్చయించి, శక్తి సహితుడగు ఆ పరమేశ్వరుడు తన ఎడమ భాగము నందు జననేంద్రియము నందు అమృతమును చిందించేను. అపుడు ఒక త్రిలోక సుందరుడగు పురుషుడు ఆవిర్భవించెను. ఓ మహర్షీ! ఆతడు శాంతుడు, సత్త్వగుణ ప్రధానుడు, గాంభీర్యము నందు సముద్రము వంటి వాడు, మరియు క్షమాగుణము కలవాడు, సాటిలేనివాడు. శోభాయుక్తుడగు ఆ పురుషుడు ఇంద్రనీలమణుల కాంతి గలవాడు, పద్మముల వలె అందమగు కన్నులు కలవాడు,

బంగరు రంగు గల రెండు పట్టు వస్త్రములను ధరించెను. ప్రకాశించే బలమైన భుజదండములు గల నాతడు పరాజితుడు కాడు.

తతస్స పురుషశ్శంభుం ప్రణమ్య పరమేశ్వరమ్ ॥

నామాని కురు మే స్వామిన్ వద కర్మ జగావితి ।

తచ్ఛ్రుత్వా వచనం ప్రాహ శంకరః ప్రహసన్ ప్రభుః ॥

పురుషం తం మహేశానో వాచా మేఘగభీరయా ।

అపుడా పురుషుడు పరమేశ్వరుడగు శంభునకు నమస్కరించి, 'ఓ స్వామీ! నాకు పేరు పెట్టి పనిని ఆదేశించుము' అని పలికెను. ఆ మాటను విని శంకర ప్రభుడు చిరునవ్వు నవ్వి, మేఘ గర్జన వంటి ధ్వనితో ఆ పురుషునితో నిట్లనెను.

శివ ఉవాచ ।

విష్ణ్వితి వ్యాపకత్వాత్తే నామ ఖ్యాతం భవిష్యతి ॥

బహూన్యన్యాని నామాని భక్తసౌఖ్య కరాణి హ ।

తపః కురు దృఢో భూత్వా పరమం కార్యసాధనమ్ ॥

ఇత్యుక్త్వా శ్వాసమార్గేణ దదౌ చ నిగమం తతః ।

తతోఽచ్యుతశ్శివం నత్వా చకార విపులం తపః ॥

అంతర్ధానం గతశ్శక్త్యా సలోకః పరమేశ్వరః ।

దివ్యం ద్వాదశసాహస్రం వర్షం తప్త్వాపి చాచ్యుతః ॥

న ప్రాప స్వాభిలషితం సర్వదం శంభుదర్శనమ్ ।

శివుడిట్లు పలికెను

వ్యాపకుడవగుటచే నీకు విష్ణువు అను పేరు ప్రసిద్ధి చెందగలదు. భక్తులకు ఆనందమును కలిగించు అనేక ఇతర నామములు నీకు కలుగును. కార్యసిద్ధికి తపస్సు గొప్ప సాధనము. కాన నీవు దృఢచిత్తముతో తపస్సును చేయుము. ఇట్లు పలికి శివుడు శ్వాసమార్గము ద్వారా వేదము నొసంగెను. అపుడు విష్ణువు శివునకు నమస్కరించి, గొప్ప తపస్సును చేసెను. పరమేశ్వరుడు శక్తితో కూడి అంతర్హితుడయ్యెను. శివలోకము కూడ అంతర్ధానమయ్యెను. అచ్యుతుడు పన్నెండు వేల దివ్యవర్షములు తపస్సు చేసిననూ, సర్వమును ఇచ్చే, తనకు అభీష్టమైన శివుని సాక్షాత్కారమును పొందలేక పోయెను.

తత్త్వసంశయమాపన్న శ్చింతితం హృది సాదరమ్ ॥
మయాద్య కిం ప్రకర్తవ్యమితి విష్ణుశ్శివం స్మరన్ ।
ఏతస్మిన్నంతరే వాణీ సముత్పన్నా శివాచ్చు భా ॥
తపః పునః ప్రకర్తవ్యం సంశయస్యాపనుత్తయే ।
తతస్తేన చ తచ్ఛ్రుత్వా తపస్తప్తం సుదారుణమ్ ॥
బహుకాలం తదా బ్రహ్మ ధ్యాన మార్గపరేణ హి ।
తతస్స పురుషో విష్ణుః ప్రబుద్ధో ధ్యానమార్గతః ॥
సుప్రీతో విస్మయం ప్రాప్తః కిం యత్తవ మహో ఇతి ।
పరిశ్రమవతస్తస్య విష్ణోస్స్వాంగేభ్య ఏవ చ ॥
జలధారా హి సంయాతా వివిధా శివమాయయా ।

విష్ణువు మనస్సులో అనేక సంశయములు పొడసూపెను. ఆతడు ఆదరముతో శివుని స్మరిస్తూ 'నాకిప్పుడు కర్తవ్యమేమి?' అని చింతిల్లెను. ఇంతలో శివుని నుండి 'సంశయములను పోగొట్టుకొనుటకై మరల తపస్సును చేయుము' అను వాక్కు వెలువడెను. ఆ మాటను విని ఆతడు చిరకాలము పర బ్రహ్మధ్యానము నందు నిమగ్నుడై కఠో రమగు తపస్సును చేసెను. అపుడా విష్ణువు ధ్యానమార్గము నుండి బయటకు వచ్చి శివుని మహిమను స్మరించి ప్రీతిని, విస్మయమును పొందెను. ఈ విధముగా కఠిన తపస్సు చేసిన విష్ణువు అవయవముల నుండి శివమాయా ప్రభావముచే అనేక జలధారలు బయల్వెడలెను.

అభివ్యాప్తం చ సకలం శూన్యం యత్తన్మహామునే ॥
బ్రహ్మరూపం జలమభూత్స్పర్శనా త్పాపనాశనమ్ ।
తదా శ్రాంతశ్చ పురుషో విష్ణుస్తస్మిన్ జలే స్వయమ్ ॥
సుష్వాప పరమ ప్రీతో బహుకాలం విమోహితః ।
నారాయణేతి నామాపి తస్యాసీచ్ఛ్రుతి సంమతమ్ ॥
నాన్య త్కించిత్తదా హ్యాసీత్ ప్రాకృతం పురుషం వినా ।
ఏతస్మిన్నంతరే కాలే తత్త్వాన్యాసన్మహాత్మనః ॥
తత్ప్రకారం శృణు ప్రాజ్ఞ గదతో మే మహామతే ।

ఓ మహర్షీ! అపుడా అవకాశమంతయు ఆ బ్రహ్మరూపమగు జలముచే నిండిపోయెను. ఆ. జలమును స్పృశించినంతనే పాపములు నశించును. అపుడు అలసిన విష్ణువు ఆ జలమునందు మిక్కిలి సంతసముతో చిరకాలము మోహితుడై నిద్రించెను. అందువలననే, ఆయనకు వేద సమ్మతమగు నారాయణ (జలముపై శయనించువాడు) నామము కలిగెను. అపుడా పురుషుడు (విష్ణువు) తక్క ఇతర ప్రకృతి వికారము లేమియూ లేకుండెను. ఈ కాలములోనే ఆ మహాత్ముని నుండి వివిధ తత్త్వములు ఉద్భవించినవి. ఓ నారదా! నీవు గొప్ప బుద్ధిశాలివి. ఆ తత్త్వములు పుట్టిన తీరును నేను చెప్పెదను. వినుము.

ప్రకృతేశ్చ మహానాసీన్మహతశ్చ గుణాస్త్రయః ॥

అహంకారస్తతో జాత స్త్రీ విధో గుణభేదతః ।

తన్మాత్రాశ్చ తతో జాతాః పంచభూతాని వై తతః ॥

తదైవ తానీంద్రియాణి జ్ఞానకర్మమయాని చ ।

తత్త్వా నామీతి సంఖ్యానముక్తం తే ఋషిసత్తమ ॥

జడాత్మకం చ తత్సర్వం ప్రకృతేః పురుషం వినా ।

తత్తదైకీకృతం తత్త్వం చతుర్వింశతి సంఖ్య కమ్ ॥

శివేచ్ఛయా గృహీత్వా స సుష్వాప బ్రహ్మరూపకే ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే ద్వితీయాయం రుద్ర సంహితాయం ప్రథమ ఖండే సృష్ట్యు పఖ్యానే విష్ణూత్పత్తి వర్ణనం నామ షష్టో ఉధ్యాయః॥

ప్రకృతి నుండి మహత్తు, మహత్తు నుండి సత్త్వరజస్తమోగుణములు పుట్టెను. ఈ గుణముల భేదముచే మూడు విధములైన అహంకారము పుట్టెను. అహంకారము నుండి పంచతన్మాత్రలు, వాటి నుండి అయిదు స్థూల భూతములు పుట్టినవి. అదే కాలములో జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు పుట్టినవి. ఓ మహర్షీ! నీకీ విధముగా తత్త్వముల లెక్కను చూపించితిని. పురుషుడు తక్క, ప్రకృతి నుండి పుట్టిన తత్త్వములన్నియు జడములే. విష్ణువు ఈ ఇరువది నాల్గు తత్త్వములను ఏకము చేసి, దానిని శివుని ఇచ్ఛచే తనలో నుంచుకొని, బ్రహ్మ రూపమగు జలములో నిద్రించెను.

శ్రీ శివ మహా పురాణములో రెండవధి యగు రుద్ర సం హిత యందలి మొదటి ఖండములో సృష్ట్యు పాఖ్యానము నందు విష్ణూత్పత్తి వర్ణనను అనే ఆరవ అధ్యాయము ముగిసినధి.

7 – విష్ణు బ్రహ్మల వివాదము

బ్రహ్మోవాచ।

సుప్తే నారాయణే దేవే నా భౌ పంకజముత్తమమ్ ।
ఆవిర్బభూవ సహసా బృహద్వై శంకరేచ్ఛయా ॥
అనంతయష్టికాయుక్తం కర్ణికార సమప్రభమ్ ।
అనంత యోజనాయామ మనంతోచ్ఛ్రాయ సంయుతమ్ ॥
కోటి సూర్య ప్రతీకాశం సుందరం తత్త్వ సంయుతమ్ ।
అత్యద్భుతం మహారమ్యం దర్శనీయమనుత్తమమ్ ॥
కృత్వా యత్నం పూర్వవత్స శంకరః పరమేశ్వరః ।
దక్షిణాంగాన్నిజాన్మాం వై సాంబశ్శంభురజీజనత్ ॥
శివేచ్ఛయా గృహీత్వా స సుష్వాప బ్రహ్మరూపకే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

నారాయణ దేవుడు నిద్రించగానే, శంకరుని ఇచ్ఛచే ఆతని నాభియందు ఉత్తమమగు పెద్ద పద్మ మొకటి ఆవిర్భవించెను. దానికి అంసంఖ్యాకములగు నాళములు ఉండెను. అది కర్ణికార పుష్పమువలె ప్రకాశించెను. అది అసంఖ్యాక యోజనముల వెడల్పు, ఎత్తు కలిగి ఉండెను. సుందరమగు ఆ పద్మము ప్రాకృ తతత్త్వమలన్నింటితో గూడి కోటి సూర్యుల వలె భాసించెను. అత్యద్భుతము, సర్వశ్రేష్ఠము, అతి సుందరమునగు ఆ పద్మము చూడ ముచ్చట గొలిపెను. శుభములనిచ్చే పరమేశ్వరుడు సాంబశివుడు పూర్వము వలెనే యత్నము చేసి, తన దేహము యొక్క కుడి భాగమునుండి నన్ను సృష్టించెను.

స మాయా మోహితం కృత్వా మాం మహేశో ద్రుతం మునే ।
తన్నాభి పంకజాదా విర్భావయామాస లీలయా ॥
ఏవ మాద్యాత్తతో జజ్ఞే పుత్రోహం హేమగర్భకః ।
చతుర్ముఖో రక్తవర్ణ స్త్రీ పుండ్రాంకితమస్తకః ॥
తన్మాయామోహితశ్చాహం నావిదం కమలం వినా ।
స్వదేహజనకం తాత పితరం జ్ఞానదుర్బలః ॥
కోఽహం వా కుత ఆయాతః కిం కార్యం తు మదీయకమ్ ।
కస్య పుత్రోఽహముత్పన్నః కేనైవ నిర్మితోఽధునా ॥

ఓ మహర్షీ! ఆ మహేశ్వరుడు వెంటనే నన్ను మాయచే మోహింపజేసి తన లీలలో భా◌ాగముగా నన్ను ఆ నాభి పద్మము నుండి ఆవిర్భవింపజేసెను. ఈ విధముగా హిరణ్యగర్భుడనగు నేను నాల్గు ముఖములతో, ఎర్రని దేహముతో, త్రిపుండ్రముతో భాసించు లలాటముతో ఆ ఆదిదేవుని పుత్రునిగా జన్మించితిని. వత్సా! ఆ శివుని మాయచే మోహితుడనైన నేను అల్పజ్ఞుడనగుటచే, నాకు జన్మనిచ్చిన తండ్రిని యెరుంగ జాలక, నాకు జన్మనిచ్చినది కమలమే యని భావించితిని, నేనెవరిని? ఎక్కడ నుండి వచ్చితినీ? నా కర్తవ్యమేమి? నేను ఎవనికి పుత్రుడనై జన్మించితిని? ఈ పద్మమును నిర్మించినదెవరు ?

ఇతి సంశయమాపన్నం బుద్ధిర్మాం సమపద్యత ।

కి మర్థం మోహమాయామి తద్ జ్ఞానం సుకరం ఖలు ॥

ఏ తత్కమల పుష్పస్య పత్రారోహస్థలం హ్యధః ।

మత్కర్తా చ స వై తత్ర భవిష్యతి న సంశయః ॥

ఇతి బుద్ధిం సమాస్థాయ కమలాదవరోహయన్ ।

నాలే నాలే గతస్తత్ర వర్షాణాం శతకం మునే ॥

న లబ్ధం తు మయా తత్ర కమలస్థాన ముత్తమమ్ ।

సంశయం చ పునః ప్రాప్తః కమలే గంతుముత్సుకః ॥

ఇట్టి సంశయములతో నిండిన నాకు ఒక ఊహ కలిగెను. నేను ఇట్లు మోహము◌ను పొందనేల? ఈ విషయమును తేలికగా కనుగొనవచ్చును గదా!. ఈ కమలమునకు క్రింద పత్రములు ఆవిర్భవించిన చోట నన్ను సృష్టించినవాడు ఉండగలడనుటలో సందేహము లేదు. ఓ మహర్షీ! ఇట్లు భావించి, నేను కమలము నుండి క్రిందకు దిగి, ఒక నాళమునుండి మరియొక నాళమునకు తిరుగుతూ, వంద సంవత్సరములు గడిపితిని. కాని, ఆ గొప్ప కమలము యొక్క మొదలు నాకు దొరకలేదు. నాకు మరల సంశయములు పొడసూపి, తిరిగి కమలములోనికి వెళ్లుటకు ప్రయత్నించితిని.

ఆరురోహాథ కమలం నాలమార్గేణ వై మునే ।

కుడ్మలం కమలస్యాథ లబ్ధవాన్న విమోహితః ॥

నాలమార్గేణ భ్రమతో గతం వర్షశతం పునః ।

క్షణ మాత్రం తదా తత్ర తతస్తిష్ఠన్విమోహితః ॥

తదా వాణీ సముత్పన్నా తపేతి పరమా శుభా ।

శివేచ్ఛయా పరా వ్యోమ్నో మోహ విధ్వంసినీ మునే ॥

తచ్ఛ్రుత్వా వ్యోమవచనం ద్వాదశాబ్దం ప్రయత్నతః ।

పునస్తప్తం తపో ఘోరం ద్రష్టుం స్వజనకం తదా ॥

ఓ మహర్షీ! అపుడు నేను మరల నాలమార్గము ద్వారా పైకి ఎక్కితిని. కాని, మోహితుడనై పద్మము యొక్క మొదటికి చేరలేకపోతిని. ఆ నాల మార్గములో నేను వంద సంవత్సరములు పరిభ్రమించితిని. అపుడచట మోహితుడనై క్షణకాలము నిలబడితిని. ఓ మహర్షీ! అపుడు శివుని ఇచ్ఛచే ఆకాశము నుండి తపస్సును చేయుము అను శుభకరమగు వాక్కు పుట్టెను. నా మోహము తొలగెను. ఆ ఆకాశవాణిని విని నేను నా తండ్రిని చూచు కోరికతో మరల పన్నెండు సంవత్సరములు యత్నముతో ఘోరమగు తపస్సును చేసితిని.

తదా హి భగవాన్విష్ణుశ్చతుర్బాహుస్సులోచనః ।
మయ్యేవానుగ్రహం కర్తుం ద్రుతమావిర్బభూవ హ ॥
శంఖ చక్రాయుధకరో గదా పద్మధరః పరః ।
ఘనశ్యామల సర్వాంగః పీతాంబరధరః పరః ॥
ముకుటాది మహాభూషః ప్రసన్న ముఖ పంకజః ।
కోటి కందర్ప సంకాశస్సందృష్టో మోహితేన సః ॥
తద్దృష్ట్వా సుందరం రూపం విస్మయం పరమం గతః ।
కాలాభం కాంచనా భం చ సర్వాత్మానం చతుర్భుజమ్ ॥

అపుడు నాల్గు భుజములు, అందమగు కన్నులు గల విష్ణుభగవానుడు నన్నును అనుగ్రహించుటకై వెనువెంటనే ప్రత్యక్షమాయెను. ఆయన శంఖ, చక్రములను ఆయుధములను చేతులయందు ధరించియుండెను. నీలమేఘశ్యామల వర్ణముతో భాసించు దేహముగల విష్ణువు గదను, పద్మమును ధరించి, పీతాంబరుడై ప్రకాశించెను. కిరీటమును, ఇతర ఆభరణములను ధరించిన విష్ణువు యొక్క ముఖ పద్మము ప్రసన్నముగ నుండెను. నేను కోటి మన్మథుల సౌందర్యము గల విష్ణువును చూచి మోహమును పొందితిని. నల్లని మేనుతో, బంగరు ఆభరణములతో, నాల్గు భుజములతో ప్రకాశించే సర్వాత్మకుడగు విష్ణువు యొక్క సుందర రూపమును చూచి, నేను అత్యాశ్చర్యమగ్నుడనైతిని.

తథా భూతమహం దృష్ట్వా సదసన్మయమాత్మ నా ।
నారాయణం మహాబాహుం హర్షితో హ్యభవం తదా ॥
మాయయా మోహితశ్శంభో స్తదా లీలాత్మనః ప్రభోః ।
అవిజ్ఞాయ స్వజనకం తమవోచం ప్రహర్షితః ॥

ప్రకృతి పురుషరూపుడు, మహాబాహువు అగు నారాయణుని ఆ సుందర రూపమును చూచి, నేనప్పుడు సంతసించితిని. లీలామయుడగు శివప్రభువు యొక్క మాయచే మోహితుడనైన నేను ఆ సమయములో నన్ను సృష్టించిన తండ్రి గురించి తెలుసుకొన లేకపోతిని. నేనప్పుడు ఆనందించి విష్ణువుతో నిట్లంటిని.

బ్రహ్మో వాచ ।

కస్త్వం వహేతి హస్తేన సముత్థాప్య సనాతనమ్ ।
తదా హస్త ప్రహారేణ తీవ్రేణ సుదృఢేన తు ॥
ప్రబుద్ధ్యోత్థాయ శయనాత్సమాసీనః క్షణం వశీ ।
దదర్శ నిద్రావిక్లిన్న నీరజామలలోచనః ॥
మామత్ర సంస్థితం భాసా ధ్యాసితో భగవాన్ హరిః ।
ఆహ చోత్థాయ బ్రహ్మాణం హసన్మాం మధురం సకృత్ ॥

బ్రహ్మ ఇట్లనెను –

సనాతనుడగు విష్ణువును నేను "నీ వెవరివి?' అని చేతితో తట్టిలేపితిని. చేతి తో తట్టినపుడు ఆయనకు గట్టి దెబ్బ తగిలినది. ఆయన తెలివి తెచ్చుకొని, శయ్యపై నుండి లేచి, క్షణ కాలములో నిద్రను జయించి, నిద్ర తొలగి చూచుచున్న పద్మముల వంటి స్వచ్ఛమగు నేత్రములతో చూచెను. గొప్ప ప్రకాశముగల విష్ణుభగవానుడు లేచి, అక్కడ నిలబడి యున్న నన్ను చూచి, నవ్వుతూ మధురమగు మాటను పలికెను.

విష్ణు రువాచ :

స్వాగతం స్వాగతం వత్స పితామహ మహాద్యుతే ।

నిర్భయో భవ దాస్యేఽహం సర్వాన్కామన్న సంశయః ॥

తస్య తద్వచనం శ్రుత్వా స్మిత పూర్వం సురర్షభః ।

రజసా బద్ధవైరశ్చ తమవోచం జనార్దనమ్ ॥

విష్ణువు ఇట్లా పలికెను –

వత్సా! పితామహా! నీకు స్వాగతము. స్వాగతము. నీవు గొప్పగా ప్రకాశించుచున్నావు. భయపడకుము. నీ కోర్కెల నన్నిటినీ నేను నిస్సందేహముగా తీర్చెదను. దేవతలలో శ్రేష్ఠుడనగు నేను జనార్దనుని చిరునవ్వుతో గూడిన ఆ మాటను విని, రజో గుణముచే వైరము గలవాడనై ఆయనతో ఇట్లంటిని.

బ్రహ్మోవాచ ।

భాషసే వత్స వత్సేతి సర్వ సంహారకారణమ్ ।

మామిహాతి స్మితం కృత్వా గురుశ్శిష్య మివానఘ ॥

కర్తారం జగతాం సాక్షాత్ ప్రకృతేశ్చ ప్రవర్తకమ్ ।

సనాతనమజం విష్ణుం విరించిం విష్ణు సంభవమ్ ॥

విశ్వాత్మానం విధాతారం ధాతారం పంకజేక్షణమ్ ।

కి మర్థం భాషసే మోహా ద్వక్తు మర్హసి సత్వరమ్ ॥

వేదో మాం వక్తి నియమాత్స్వయం భువమజం విభుమ్ ।

పితామహం స్వరాజం చ పరమేష్ఠిన ముత్తమమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ పూజ్యుడా! సర్వమును సంహరించుటలో కారణమగు నన్ను ఉద్దేశించి, గురువు శిష్యుని వలె, మిక్కిలి చిరునవ్వుతో వత్సా! వత్సా! అని పలుకుచున్నావు. నేను సాక్షాత్తు సృష్టికర్తను. ప్రకృతిని ప్రవర్తిల్ల జేయునది నేనే. నేను సనాతనుడను. జన్మ లేని వాడను. సర్వవ్యాపకుడను. విష్ణువు నుండి జన్మించిన బ్రహ్మను. విశ్వ స్వరూపుడగు విధాతను. పద్మముల వంటి నేత్రములు గల ధాతను. నీవు మోహితుడవై నాతో ఇట్లు పలుకుటకు గల కారణమును వెంటనే చెప్పుము. వేదము తప్పని సరిగా నన్ను స్వయంభువుడు, జన్మ లేనివాడు, వ్యాపకుడు, పితామహుడు, స్వరాట్, పరమేష్ఠి మరియు ఉత్తముడు అని బోధించుచున్నది.

ఇత్యాకర్ణ్య హరిర్వాక్యం మమ క్రుద్ధో రమాపతిః ।

సోఽపి మామాహ జానే త్వాం కర్తా రమితి లో కతః ॥

ఈ నా మాటను విని లక్ష్మీపతి యగు విష్ణువు కోపించి, 'లోకములను సృష్టించినది నీవేనని నేను యెరుంగుదును' అని పలికెను.

విష్ణు రువాచ।

కర్తుం ధర్తుం భవానంగాద వతీర్ణో మమావ్యయాత్ ।

విస్మృతోఽసి జగన్నాథం నారాయణ మనామయమ్ ॥

పురుషం పరమాత్మానం పురుహూతం పురుష్టుతమ్ ।

విష్ణు మచ్యుత మీశానం విశ్వస్య ప్రభవోద్భవమ్ ॥

నారాయణం మహో బాహుం సర్వవ్యాపకమీశ్వరమ్ ।

మన్నాభిపద్మతస్త్వం హి ప్రసూతో నాత్ర సంశయః ॥

తవాపరాధో నాస్త్యత్ర త్వయి మాయాకృతం మమ ।

శృణు సత్యం చతుర్వక్త్ర సర్వదేవేశ్వరో హ్యహమ్ ॥

కర్తా హర్తా చ భర్తా చ న మయాస్తి సమో విభుః ।

అహమేవ పరం బ్రహ్మ పరం తత్త్వం పితామహ ॥

విష్ణువు ఇట్లు పలికెను -

నీవు జగత్తును సృష్టించి, ధరించుట కొరకై వినాశరహితమగు నా దేహము నుండి పుట్టితివి. కాని, లోకములకు ప్రభువు, దోషములు లేనివాడు, పరమాత్మ సర్వులచే ప్రార్థింపబడువాడు, సర్వులచే స్తుతింపబడువాడు, సర్వవ్యాపకుడు, అచ్యుతుడు, లోకములను రక్షించువాడు, జగత్తునకు నిమిత్త ఉపాదానకారణములైన వాడు, చతుర్భుజుడు, సర్వసమర్థుడు, నారాయణుడునగు నన్ను విస్మరించితివి. నీవు నా నాభియందలి పద్మమునుండి జన్మించితి వనుటలో సందియము లేదు. దీనిలో నీ అపరాధమేమియూ లేదు. నీవు నా మాయచే మోహితుడవైతివి. ఓ నాల్గు ముఖముల వాడా! సత్యమును వినుము. దేవతలందరికీ ప్రభువును నేనే. జగత్తు యొక్క సృష్టి స్థితి లయములను చేయువాడను నేనే. నాతో సమమగు విభుడు లేడు. ఓ పితామహా! పరమతత్త్వమగు పరబ్రహ్మను నేనే.

అహమేవ పరం జ్యోతిః పరమాత్మా త్వహం విభుః ।

అద్య దృష్టం శ్రుతం సర్వం జగత్యస్మింశ్చరాచరమ్ ॥

తత్తద్విద్ధి చతుర్వక్త్ర సర్వం మన్మయ మిత్యథ ।

మయా సృష్టం పురావ్యక్తం చతుర్వింశతి తత్త్వకమ్ ॥

నిత్యం తేష్వణవో బద్ధా స్సృష్టక్రోధ భయాదయః ।

ప్రభావాచ్చ భవానంగాన్యనేకానీహ లీలయా ॥

సృష్టా బుద్ధిర్మయా తస్యా మహంకారస్త్రిధా తతః ।

తన్మాత్రం పంకజం తస్మాత్మనో దేహేంద్రియాణి చ ॥

పరం జ్యోతి పరమాత్మను నేనే. నేను సర్వవ్యాపకుడను. ఓ నాలు మోముల వాడా! ఈ జగత్తులో కనబడే మరియు వినబడే స్థావర జంగమములన్నియు నా స్వరూపమేనని తెలుసుకో. ఇరువది నాలు తత్త్వముల అవ్యక్తమును పూర్వము నేనే సృష్టించితిని. వాటియందు నిత్యమగు అణువులను నేనే నిబద్ధము చేసితిని. నేను నా ప్రభావము చేత లీలగా క్రోధము, భయము మొదలగు వాటినే గాక, నిన్ను, జగత్తులో వివిధ అంశములను సృష్టించితిని. నేను అవ్యక్తము నుండి బుద్ధిని, బుద్ధి నుండి త్రివిధాహంకారములను, పంచతన్మాత్రలను, పద్మములను, మరియు మనస్సును, దేహమును, ఇంద్రియములను సృజించితిని.

ఆకాశాదీని భూతాని భౌతికాని చ లీలయా ।
ఇతి బుద్ధ్వా ప్రజానాథ శరణం వ్రజ మే విధే ॥
అహం త్వాం సర్వదుఃఖేభ్యో రక్షిష్యామి న సంశయః ।
ఇతి శ్రుత్వా వచస్తస్య బ్రహ్మా క్రోధ సమన్వితః ॥
కో వా త్వమితి సంభర్త్స్యాబ్రువం మాయావిమోహితః ।
కి మర్థం భాషసే భూరి బహ్వనర్థకరం వచః ॥
నేశ్వరస్త్వం పరబ్రహ్మా కశ్చిత్కర్తా భవేత్తవ ।
మాయయా మోహితశ్చాహం యుద్ధం చక్రే సుదారుణమ్ ॥

నేను లీలగా ఆకాశాది పంచ భూతములను, భౌతిక పదార్థములను సృష్టించితిని. ఓ ప్రజా◌ాపతీ! హే బ్రహ్మన్ ! నీవీ సత్యమునెరింగి, నన్ను శరణు పొందుము. నేను నిన్ను నిస్సంశయముగా సర్వ దుఃఖముల నుండి రక్షించెదను. ఆతని ఈ మాటలను విన్న బ్రహ్మకు కోపము కలిగెను. మాయచే మోహితుడనైన నేను “నీవెవ్వరివి? అర్థహీనములగు వాక్యములను అధికముగా నేల పలుకుచుంటివి?' అని కోపముతో బిగ్గరగా అరచితిని. నీవు ఈశ్వరుడవు కాదు. పరబ్రహ్మవు కాదు. నిన్ను సృష్టించిన వాడు మరియొకడు గలడు అని పలికి, మాయచే మోహితుడనైన నేను దారుణమగు యుద్ధమును చేసితిని.

హరిణా తేన వై సార్ధం శంకరస్య మహాప్రభోః ।
ఏవం మమ హరేశ్చా సీత్సంగరో రోమహర్షణః ॥
ప్రలయార్ణవమధ్యే తు రజసా బద్ధవైరయోః ।
ఏతస్మిన్నంతరే లింగమభవచ్చావయోః పురః ॥
వివాదశమనార్థం హి శమనార్థం తథాఽఽవయోః ।
జ్వాలామాలా సహస్రాఢ్యం కాలానల శతోపమమ్ ॥
క్షయవృద్ధి వినిర్ముక్తమాది మధ్యాంత వర్జితమ్ ।
అనౌపమ్యమనిర్దేశ్య మవ్యక్తం విశ్వ సంభవమ్ ॥

గొప్ప ప్రభువగు శంకరుని మాయచే మోహితుడనగు నాకు విష్ణువుతో యుద్ధము సంప్రాప్తమయ్యెను. ఈ విధముగా ప్రలయకాల సముద్ర మధ్యములో రజోగుణ ప్రభావముచే పరస్పర వైరము గల నాకు, విష్ణువునకు భయంకరమగు యుద్ధము జరిగెను. ఇంతలో మా ఇద్దరి యుద్ధమును చల్లార్చుటకై మా ఎదుట

లింగము ఆవిర్భవించెను. అది అనేక జ్వాలలతో నిండి, అసంఖ్యాకములగు ప్రలయకాలాగ్నులను పోలియుండెను. తగ్గుదల, పెరుగుదల లేని ఆ లింగమునకు తుది, మొదలు, మధ్యము లేకుండెను. ఆ లింగము సాటిలేనిది, పరిచ్ఛేదము లేనిది, ఇంద్రియములకు అందనిది, జగత్సృష్టికి ఆధారమైనది.

తస్య జ్వాలా సహస్రేణ మోహితో భగవాన్ హరిః ।
మోహితం చాహ మామత్ర కిమర్థం స్పర్ధసేఽధునా ॥
ఆగతస్తు తృతీయోఽత్ర తిష్ఠతాం యుద్ధమావయోః ।
కుత ఏవాత్ర సంభూతః పరీక్షావోఽగ్ని సంభవమ్ ॥
అధో గమిష్యామ్యనలస్తం భస్యానుపమస్య చ ।
పరీక్షార్థం ప్రజానాథ తస్య వై వాయు వేగతః ॥
భవానూర్ధ్వం ప్రయత్నేన గంతు మర్హతి సత్వరమ్ ।

ఆ లింగము యొక్క వేలాది జ్వాలలచే మోహితుడగు విష్ణుభగవానుడు మోహితుడనగు నాతో నిట్లనెను. ఇప్పుడు నాతో నీకు ఈ స్పర్ధ యేల? మన ఇద్దరి మధ్య ఈ మూడవది వచ్చినది. మనము యుద్ధమును విరమించేదము. ఈ అగ్ని స్తంభము ఎచట నుండి ఉత్పన్నమైనదో పరీక్షించెదము. ఈ సాటిలేని అగ్ని స్తంభము యొక్క క్రింది భాగమును నేను వాయు వేగముతో వెళ్లి పరీక్షించెదను. నీవు వెంటనే పై భాగమును పరీక్షించుటకు ప్రయత్నించుము.

బ్రహ్మో వాచ ।

ఏవం వ్యాహృత్య విశ్వాత్మా స్వరూప మకరోత్తదా ॥
వారాహ మహమప్యాశు హంసత్వం ప్రాప్తవాన్మునే ।
తదా ప్రభృతి మామహుర్హ్వం సహంసో విరాడితి ॥
హంస హంసేతి యో బ్రూయాత్స హంసోఽథ భవిష్యతి ।
సుశ్వేతో హ్యనల ప్రఖ్యో విశ్వతః పక్ష సంయుతః ॥
మనోనిల జవో భూత్వా గత్వోర్ధ్వం చోర్ధ్వతః పురా ।
నారాయణోఽపి విశ్వాత్మా సుశ్వేతో హ్యభవత్తదా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఇట్లు పలికి అపుడు జగద్రూపుడగు విష్ణువు వరాహరూపమును పొందెను. ఓ మహర్షీ! నేను కూడా వెంటనే హంస రూపమును పొందితిని. అప్పటి నుండియూ లోకములో నాకు హంస అనియు, విరాట్ అనియు ప్రసిద్ధి కలిగెను, హంస జపమును చేయువాడు హంస (విరాట్) రూపుడగును. నేను తెల్లనిది, అగ్నివలె ప్రకాశించునది, విశాలమగు రెక్కలు గలది, మనస్సుతో మరియు వాయువుతో సమమగు వేగము గలది అగు హంసరూపమును ధరించి పైకి, పైపైకి వెళ్లితిని. అపుడు జగద్రూపుడగు నారాయణుడు కూడా తెల్లని వరాహరూపమును ధరించెను.

దశయోజనవిస్తీర్ణం శతయోజన మాయతమ్ ।
మేరు పర్వత వర్ష్మాణం గౌరతీక్ష్ణో గ్రదంష్ట్రిణమ్ ॥
కాలాదిత్య సమాభాసం దీర్ఘఘోణం మహాస్వనమ్ ।
హ్రస్వపాదం విచిత్రాంగం జైత్రం దృఢమనౌపమమ్ ॥
వారాహా కారమాస్థాయ గతవాంస్త దధో జవాత్ ।
ఏవం వర్ష సహస్రం చ చరన్ విష్ణురధో గతః ॥
తదా ప్రభృతి లోకేషు శ్వేత వారాహ సంజ్ఞకః ।
కల్పో బభూవ దేవర్షే నరాణాం కాలసంజ్ఞకః ॥

ఆ వరాహము పదియోజనముల వెడల్పు, వంద యోజనముల పొడవు గల, మేరు పర్వతము వంటి దేహమును కలిగియుండెను. దాని తెల్లని పదునైన దంష్ట్రలు భయమును గొల్పుచుండెను. ప్రళయకాల సూర్యుని వలె ప్రకాశించే ఆ వరాహము పెద్ద ముట్టిని కలిగి, గొప్ప ధ్వనిని చేయుచుండెను. దాని పాదములు చిన్నవి గను, దాని అంగములు విచిత్రముగను ఉండెను. సాటిలేని దార్ఢ్యముగల దాని దేహము సర్వసమర్ధముగ నుండెను. విష్ణువు ఇట్టి వరాహ రూపమును ధరించి, ఆ లింగము క్రింది వైపునకు వేగముగా పయనిస్తూ, వేయి సంవత్సరములు గడి పెను. ఓ దేవర్షి! అప్పటి నుండియూ మానవలోకములో ఒక కల్పమునకు శ్వేత వరాహ కల్పమను పేరు కలిగెను.

బభ్రామ బహుధా విష్ణుః ప్రభ విష్ణు రధోగతః ।
నా పశ్య దల్పమప్యస్య మూలం లింగస్య సూకరః ॥
తావత్కాలం గత శ్చోర్ధ్వ మహమప్య రిసూదన ।
సత్వరం సర్వయత్నేన తస్యాంతం జ్ఞాతుమిచ్ఛయా ॥
శ్రాంతో న దృష్ట్వా తస్యాంతమహం కాలాదధోగతః ।
తథైవ భగవాన్విష్ణు శ్శాంతం కమలలోచనః ॥
సర్వ దేవని భస్తూర్ణ ముత్థితస్స మహావపుః ।
సమాగతో మయా సార్ధం ప్రణిపత్య భవం ముహుః ॥
మాయయా మోహితశ్శంభోస్తస్థౌ సంవిగ్నమానసః ।
పృష్ఠతః పార్శ్వతశ్చైవ హ్యగ్రతః పరమేశ్వరమ్ ॥
ప్రణిపత్య మయా సార్ధం సస్మార కిమిదం త్వితి ॥

సర్వ సమర్ధుడగు విష్ణువు వరాహరూపియై దాని క్రింది భాగములో అధికముగా పయనించియూ, దాని మూలము యొక్క దరిదాపులకు కూడ చేరలేకపోయెను. అంతశ్శత్రువులను జయించిన ఓ మహర్షీ! అదే కాలములో నేను కూడా దాని అగ్రమును చూచు కోరికతో వేగముగా పైకి ప్రయత్న పూర్వకముగా పయనించితిని. నేను దాని అగ్రమును కనుగొనలేక, అలసి సొలసి, వెనుకకు మరలితిని. పద్మము వంటి కన్నులు గల విష్ణు భగవానుడు కూడ అలసి అచటకు చేరెను. సర్వ దేవతా స్వరూపుడగు ఆ వరాహమూర్తి పెద్ద శరీరముతో అచటకు నేను చేరిన సమయమునకే చేరెను. మేము అనేక సార్లు శివునకు

నమస్కరించితిమి. శివుని మాయచే మోహితుడైన విష్ణువు వ్యాకులమగు మనస్సు గలవాడై, నాతో గూడి పరమేశ్వరునికి వెనుక, ప్రక్కన, మరియు ఎదుట నమస్కరించెను. ఇది ఏమై యుండును? అని మేము విస్మితులమైతిమి.

అనిర్దేశ్యం చ తద్రూప మనామకర్మ వర్జితమ్ ॥

అలింగం లింగతాం ప్రాప్తం ధ్యానమార్గేఽప్య గోచరమ్ ।

స్వస్థం చిత్తం తదా కృత్వా నమస్కారపరాయణౌ ॥

బభూవ తురుభావావా మహం హరిరపి ధ్రువమ్ ।

జానీవో న హి తే రూపం యోఽసి యోఽసి మహాప్రభో ॥

నమస్తేఽస్తు మహేశాన రూపం దర్శయ నౌ త్వరన్ ।

ఏవం శరచ్ఛతాన్యాసన్నమస్కారం ప్రకుర్వతోః ॥

ఆవయోర్మ్ముని శార్దూల మదమాస్థితయోస్తదా ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే ద్వితియాయాం రుద్ర సమ్హితాయాం ప్రథమ ఖండే సృష్ట్యు పఖ్యానే విష్ణు బ్రహ్మ వివాద వర్ణనం నామ సప్త మోఽధ్యాయః॥

పరమేశ్వరుని రూపము ఇదమిత్థముగా నిర్దేశింప శక్యము కానిది. నామము, కర్మ్ు, చిహ్నములు లేనట్టియు, ధ్యానమార్గములో నైననూ గోచరింపని పరమేశ్వరుడు లింగాకారమును పొందినాడు. విష్ణువు, నేను స్వస్థచిత్తులమై శివునకు నమస్కారములను చేయుచుంటిమి. మహాప్రభో! నీవెవ్వరివో, నీ స్వరూపమేమియో మాకు తెలియకున్నది. మహేశ్వరా! నీకు నమస్కారము. నీవు నీ రూపమును మాకు వెంటనే చూపుము. ఇట్లు శివునకు నమస్కరిస్తూ, మేము వంద ఏళ్ళు గడిపితిమి. ఓ మహర్షీ! గర్వించిన మేము అపుడాస్థితిలో నుంటిమి.

శ్రీ శివ మహా పురాణములో రెండవది యగు రుద్ర సం హిత యందలి మొదటి ఖండములో సృృష్ట్యు పాఖ్యానము నందు విష్ణు బ్రహ్మ వివాద వర్ణనను అనే ఏడ వ అధ్యాయము ముగిసినది.

8 – శబ్ద బ్రహ్మ

బ్రహ్మోవాచ ।

ఏవం తయోర్మునిశ్రేష్ఠ దర్శనం కాంక్షమాణయోః ।
విగర్వయోశ్చ సురయోస్సదా నౌ స్థితయోర్మునే ॥
దయాలు రభవచ్ఛంభుర్దీనాం ప్రతిపాలకః ।
గర్విణాం గర్వహర్తా చ సర్వేషాం ప్రభురవ్యయః ॥
తదా సమభవత్తత్ర నాదో వై శబ్దలక్షణః ।
ఓ మోమితి సురశ్రేష్ఠాత్సువ్యక్తః ప్లుతలక్షణః ॥
కిమిదం త్వితి సంచింత్య మయా తిష్ఠన్మహాస్వనః ।
విష్ణుస్సర్వ సురారా ధ్యో నిర్వైరస్తుష్టచేతసా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ ముని శ్రేష్ఠా! గర్వము తొలగి, దర్శనమును కోరి, అచట నిలబడియున్న మా ఇద్దరిపై, దీనులను రక్షించువాడు, గర్వము నడంచువాడు, సర్వ ప్రాణులకు ప్రభువు, వినాశము లేనివాడు నగు శివునకు దయకలిగెను. అపుడచట దేవతా శ్రేష్ఠుడగు శివుని నుండి, ఓం ఓం అనే స్పష్టమగు, దీర్ఘమైన శబ్దము బయలుదేరెను. ఈ మహాశబ్దము ఏమై యుండును? అని తలంచుచూ, సర్వ దేవతలచే పూజింపబడే విష్ణువు, వైరిభావము తొలగుటచే సంతోషముగా నున్న మనస్సుగలవాడై, నాతో గూడి నిలబడి యుండెను.

లింగస్య దక్షిణే భాగే తథాఽపశ్యత్సనాతనమ్ ।
ఆద్యం వర్ణమకారాఖ్య ముకారం చోత్తరం తతః ॥
మకారం మధ్యతశ్చైవ నాదమంతేఽస్య చోమితి ।
సూర్య మండల వద్దృష్ట్వా వర్ణమాద్యం తు దక్షిణే ॥
ఉత్తరే పావక ప్రఖ్యముకారమృషిసత్తమ ।
శీతాంశు మండల ప్రఖ్యం మకారం తస్య మధ్యతః ॥

అపుడాయన లింగమునకు దక్షిణమున సనాతనము, మొదటి వర్ణమునగు అకారమును, ఉత్తరమున ఉకారమును, మధ్యలో మకారమును, అంతమునందు ఓం అను నాదమును దర్శించెను. ఓ మహర్షీ! దక్షిణముననున్న మొదటి వర్ణము సూర్య మండలము వలె, ఉత్తరమున నున్న ఉకారము అగ్ని హోత్రమువలె, మధ్య లోని మకారము చంద్రమండలము వలె భాసించెను.

తస్యోపరి తదాఽఙ్ఛుశ్యచ్ఛుద్ధస్ఫటిక సుప్రభమ్ ।

తురీయాతీత మమలం నిష్కలం నిరుపద్రవమ్ ॥

నిర్ద్వంద్వం కేవలం శూన్యం బాహ్యాభ్యంతరవర్జితమ్ ।

స బాహ్యాభ్యంతరే చైవ బాహ్యాభ్యంతర సంస్థితమ్ ॥

ఆది మధ్యాంతరహిత మానందస్యాపి కారణమ్ ।

సత్య మానందమమృతం పరం బ్రహ్మ పరాయణమ్ ॥

కుత ఏషాత్ర సంభూతః పరీక్షావోఽగ్ని సంభవమ్ ।

అథో గమిష్యామ్యనలస్తంభ స్యానుపమస్య చ ॥

అపుడు విష్ణువు ఆ ఓంకారముపైన, స్ఫటికము వలె శుద్ధము, కాంతులను వెదజల్లునది, జాగ్రత్స్వప్న సుషుప్తుల కతీతమైన తురీయతత్త్వము, దోషరహితము, అంశములు లేనిది, దుఃఖమునకు అతీతమైనది, రెండవది లేనిది, ఏకము, ఆకాశ రూపము, బయట లోపల అను భేదము లేనిది, బయట లోపల కూడ వ్యాపించియున్నది, మొదలు, మధ్య, తుది లేనిది, ఆనందఘనము, సత్యము, అమృతము, సర్వోత్కృష్టము నగు పరబ్రహ్మను దర్శించేను. ఈ అగ్నిస్తంభము ఎచటనుండి పుట్టినది? మరల మనమిద్దరము పరిశీలించెదము. సాటిలేని ఈ అగ్ని స్తంభము యొక్క క్రింది భాగమును నేను పరిశీలించెదను.

వేదశబ్దో భయావేశం విశ్వాత్మానం వ్యచింతయత్ ।

తదాఽ భవదృష్టిస్తత్ర ఋషేస్సారతమం స్మృతమ్ ॥

తేనైవ ఋషిణా విష్ణు జ్ఞాతవాన్ పరమేశ్వరమ్ ।

మహాదేవం పరం బ్రహ్మ శబ్ద బ్రహ్మతనుం పరమ్ ॥

చింతయా రహితో రుద్రో వాచో యన్మనసా సహ ।

అప్రాప్య తన్నివర్తంతే వాచ్యస్త్వే కాక్షరేణ సః ॥

ఏకాక్షరేణ తద్వాచ్యమమృతం పరమకారణమ్ ।

సత్య మానంద మమృతం పరం బ్రహ్మ పరాత్పరమ్ ॥

ఏకాక్షరాదకారాఖ్యాద్భ గవాన్ బీజకోండజః ।

ఏకాక్షరాదుకారా ఖ్యాద్ధరిః పరమకారణమ్ ॥

అపుడు విష్ణువు వేదావేశ, శబ్దావేశములు గల, జగత్స్వరూపుడగు శివుని స్మరించెను. అపుడచట ఋషి పరంపరకు సారభూతుడైన ఋషి ఒకడు ప్రత్యక్షమాయెను. పరమేశ్వరుడు, పరబ్రహ్మ శబ్దమే దేహముగా గలవాడు, సర్వోత్కృష్టుడునగు మహాదేవుని విష్ణువు ఆ ఋషి వలన దర్శించ గ ల్గెను. రుద్రుడు మనోవృత్తులకు గాని, వాక్కులకు గాని గోచరుడు కాడు. మనస్సు ఆయనను పొందలేక వెనుదిరిగినది. అట్టి శివుడు ఓం కారము అనే ఒకే ఒక అక్షరముచే నిర్దేశించబడును. సర్వకారణ కారణము, అమృతము, సత్యము, ఆనందము, సర్వ శ్రేష్ఠమునగు పరబ్రహ్మను ఓం కారము నిర్దేశించును. అకారము అనే ఒక అక్షరముచే భగవాన్ హిరణ్యగర్భుడు (సృష్టికర్త), ఉకారమనే ఒక అక్షరముచే పరమ కారణము (స్థితికర్త) అగు విష్ణువు నిర్దేశింపబడుదురు.

ఏకాక్షరాన్మ కారాఖ్యాద్భ గవాన్నీలలోహితః ।

సర్గకర్తా త్వకారాఖ్యో హ్యుకారాఖ్యస్తు మోహకః ॥

మకారాఖ్యస్తు యో నిత్యమను గ్రహకరోఽభవత్ ।

మకారాఖ్యో విభుర్బీజీ హ్యకారో బీజ ఉచ్యతే ॥

ఉకారాఖ్యో హరిర్యోనిః ప్రధాన పురుషేశ్వరః ।

బీజీ చ బీజం తద్యోనిర్నాదాఖ్యశ్చ మహేశ్వరః ॥

మకారమనే ఒక అక్షరము కంఠమునందు నీల వర్ణము, ఇతరత్రా రక్తవర్ణము గల భగవాన్ శివుని నిర్దేశించును. అకారము సృష్టికర్త. ఉకారము మోహింప జేయునది, మకారము సదా అనుగ్రహమును ఇచ్చును. మకారముచే చెప్పబడే సర్వవ్యాపకుడగు శివుడు బీ (బీజముగలవాడు) అనబడును. అకారము బీజము. ఉకారముచే చెప్పబడు విష్ణువు యోని. ప్రకృతికి, పురుషునకు ప్రభువగు మహేశ్వరుని యందు బీజి, బీజము, యోని ఐక్యమగును. ఆయన నాదస్వరూపుడు.

బీజీ విభజ్య చాత్మానం స్వేచ్ఛయా చ వ్యవస్థితః ।

అస్య లింగాదభూద్బీజమకారో బీజినః ప్రభోః ॥

ఉకారయోనౌ నిక్షిప్త మవర్ధత సమంతతః ।

సౌవర్ణ మభవచ్చాండ మావేద్యం తదలక్షణమ్ ।

అనేకాబ్దం తథా చాప్సు దివ్యమండం వ్యవస్థితమ్ ।

తతో వర్ష సహస్రాంతే ద్విధాకృతమజోద్భవమ్ ॥

అండమప్సు స్థితం సాక్షాద్వ్యాఘాతే నేశ్వరేణ తు ।

తథాస్య సుశుభం హైమం కపాలం చోర్ధ్వ సంస్థితమ్ ॥

బీజి తన ఇచ్ఛచే తనను తాను విభజించుకొనెను. ప్రభువగు బీజియొక్క అకార రూపమగు బీజము ఉకారముతో గూడి సర్వత్రా విస్తరించి, సువర్ణాండము ఆయెను. దానికి ఇతర లక్షణము లేమియూ లేకుండెను. ఆ దివ్యమైన అండము అనేక సంవత్సరములు నీటి యందుండెను. ఆ అండము వేయి సంవత్సరముల తరువాత రెండు భాగములాయెను. నీటియందున్న ఆ అండము ఈశ్వరుని ఆఘాతముచే రెండు ముక్కలాయెను. ఆ సువర్ణాండము యొక్క పైనున్న సగభాగము మిక్కిలి శోభిల్లెను.

జజ్ఞే సా ద్యౌస్తదపరం పృథివీ పంచలక్షణా ।
తస్మాదండాద్భవో జజ్ఞే కకారాఖ్యశ్చతుర్ముఖః ॥
స స్రష్టా సర్వలోకానాం స ఏవ త్రివిధః ప్రభుః ।
ఏవమోమోమితి ప్రోక్త మిత్యాహుర్య జుషాం వరాః ॥
యజుషాం వచనం శ్రుత్వా ఋచస్సామాని చాదరమ్ ।
ఏవమేవ హరే బ్రహ్మన్నిత్యా హుశ్చావయోస్తదా ॥
తతో విజ్ఞాయ దేవేశం యథావచ్ఛక్తి సంభవైః ।
మంత్రైః మహేశ్వరం దేవం తుష్టావ సుమహోదయమ్ ॥

ఆ అర్ధభాగమే ద్యులోకమాయెను. క్రిందనున్న సగభాగము అయిదు గుణములతో (శబ్దస్పర్శరూపరసగంధములు) కూడిన పృథివి ఆయెను. ఆ అండమునుండి నాలు మోముల బ్రహ్మ జన్మించెను. ఆయనకు కకారము సంజ్ఞ. ఆయన సమస్తలోకములను సృష్టించెను. ఈ విధముగా ప్రభువగు మహేశ్వరుడు మూడు రూపములను దాల్చెను. ఈ తీరున ఓం ఓం అని వేదములు పరమేశ్వరుని నిర్దేశించునని శ్రేష్ఠమగు యజుర్వేద మంత్రములు చెప్పుచున్నవి. యజుర్వేద మంత్రముల ఈ ప్రతిపాదనను వినినవై ఋగ్వేద సామవేద మంత్రములు కూడ 'ఓ విష్ణూ! హే బ్రహ్మన్! అది సత్యమే' అని మాతో పలికినవి. ఈ తీరున దేవతలకు ప్రభువు, గొప్ప ఆవిర్భావము కలవాడునగు మహేశ్వరుని విష్ణువు శక్తి నుండి జన్మించిన మంత్రములతో యథావిధిగా స్తుతించెను.

ఏతస్మిన్నంతరేఽన్యచ్చ రూపమద్భుత సుందరమ్ ।
దదర్శ చ మయా సార్ధం భగవాన్ విశ్వపాలకః ॥
పంచవక్త్రం దశభుజం గౌరకర్పూరవన్మునే ।
నానా కాంతి సమాయుక్తం నానా భూషణ భూషితమ్ ॥
మహోదారం మహావీర్యం మహాపురుష లక్షణమ్ ।
తం దృష్ట్వా పరమం రూపం కృతార్థోఽ భూన్మయా హరిః ॥
అథ ప్రసన్నో భగవాన్ మహేశః పరమేశ్వరః ।
దివ్యం శబ్దమయం రూపమాఖ్యాయ ప్రహసన్ స్థితః ॥

ఇంతలో విశ్వమును పాలించు విష్ణువు నాతో గూడి మరియొక అద్భుత సుందర రూపమును చూచెను. ఓ మహర్షీ! ఐదు ముఖములు, పది భుజములు కలిగినట్టియు, తెల్లని కర్పూరము వలె అనంత కాంతి కిరణములతో ఒప్పుచున్నట్టియు, అనేక భూషణములను ధరించినట్టియు, అతిశయించిన శోభ కలిగినట్టియు, గొప్ప శక్తి కలిగినట్టియు, మహా పురుషలక్షణములు గల పరమేశ్వరుని దివ్య రూపమును చూచి, నేను, విష్ణువు కృతార్థులమైతిమి. అపుడు భగవాన్ మహేశ్వరుడు ప్రసన్నుడై తన దివ్యమగు నాదరూపమును ప్రకటించి చిరునవ్వుతో నిలబడి యుండెను.

అకారస్తస్య మూర్ధా హి లలాటో దీర్ఘ ఉచ్యతే ।

ఉకారో దక్షిణం నేత్ర మీకారో వామలోచనమ్ ॥

ఉకారో దక్షిణం శ్రోత్రమూకారో వామ ముచ్యతే ।

ఋకారో దక్షిణం తస్య కపోలం పరమేష్ఠినః ॥

వామం కపోల మూకారోణ ఇ నాసాపుటే ఉభే ।

ఏకారశ్చోష్ఠ ఊర్ధ్వశ్చ హ్యైకారస్త్వధరో విభోః ॥

ఓ కారశ్చ తథాకారో దంతపంక్తిద్వయం క్రమాత్ ।

అమస్తు తాలునీ తస్య దేవదేవస్య శూలినః ॥

అకారము పరమేశ్వరుని శిరస్సు. ఆకారము లలాటము. ఇకారము కుడి కన్ను. ఈ కారము ఎడమకన్ను, ఉకారము కుడి చెవి. ఊకారము ఎడమ చెవి. ఋకారము ఆ పరమేశ్వరుని కుడి చెక్కిలి. ఊకారము ఎడమ చెక్కిలి.ఇ, కారములు రెండు ముక్కు పుటములు. ఏకారము పై పెదవి. ఇకారము ఈశ్వరుని క్రింది పెదవి. ఓకారముపై పళ్ల వరుస. దేవదేవుడగు శివునికి అం, అః అనునవి తాలు స్థానములాయెను.

కాది పంచాక్షరాణ్యస్య పంచ హస్తాశ్చ దక్షిణే ।

చాది పంచాక్షరాణ్యేవం పంచ హస్తాస్తు వామతః ॥

టాది పంచాక్షరం పాదాస్తాది పంచాక్షరం తథా ।

పకార ఉదరం తస్య ఫకారః పార్శ్వ ఉచ్యతే ॥

బకారో వామపార్శ్వస్తు భకారస్స్కంధ ఉచ్యతే ।

మకారో హృదయం శంభో ర్మహాదేవస్య యోగినః ॥

యకారాది సకారాంతా విభోర్వై సప్తధాతవః ।

హకారో నాభిరూపో హి క్షకారో ఘ్రాణ ఉచ్యతే ॥

కవర్గలోని అయిదు అక్షరములు అయిదు కుడి చేతులు కాగా, చవర్గలో◌ోని అయిదు అక్షరములు అయిదు ఎడమ చేతులాయెను. టవర్గలో అయిదు, తవర్గలో అయిదు వెరసి పది అక్షరములు పాదముల వ్రేళ్లు ఆయెను. పకారము ఉదరము కాగా, ఫకారము కుడి పార్శ్వము ఆయెను. బకారము ఎడమ పార్శ్వము కాగా, భకారము స్కంధమాయెను. యోగీశ్వరుడు, మహాదేవుడునగు శంభువునకు హృదయము మకారము. సర్వవ్యాపియగు శివునకు యకారము మొదలు సకారము వరకు గల ఏడు అక్షరములు ఏడు ధాతువులు (మజ్జ మాంసాదులు) ఆయెను. హకారము నాభి అనియు, క్షకారము ఘ్రాణేంద్రియము అనియు చెప్పబడును.

ఏవం శబ్దమయం రూపమగుణస్య గుణాత్మనః ।
దృష్ట్వా తముమయా సార్థం కృతార్థోఽభూన్మయా హరిః ॥
ఏవం దృష్ట్వా మహేశానం శబ్దబ్రహ్మతనుం శివమ్ ।
ప్రణమ్య చ మయా విష్ణుః పునశ్చాపశ్య దూర్ధ్వతః ॥
ఓం కారప్రభవం మంత్రం కలాపంచక సంయుతమ్ ।
శుద్ధస్ఫటిక సంకాశం శుభాష్ఠ త్రింశదక్షరమ్ ॥
మేధాకార మభూద్భూయస్సర్వ ధర్మార్థసాధకమ్ ।
గాయత్రీ ప్రభవం మంత్రం సహితం వశ్యకారకమ్ ॥
చతుర్వింశతివర్ణాఢ్యం చతుష్కల మనుత్తమమ్ ।

నేను మరియు విష్ణువు, నిర్గుణుడే అయిననూ గుణస్వరూపుడైన శివుని ఉమాసహితమైన ఈ శబ్దమయ రూపమును గాంచి కృతార్థులమైతిమి. ఈ విధముగా నాదబ్రహ్మ రూపములో శివుని దర్శించి, నమస్కరించి, విష్ణువు మరియు నేను మరలపైకి చూచితిమి. ఓంకారము నుండి పుట్టినట్టియు, అయిదు కళలు కలిగినట్టియు, శుద్ధస్ఫటికము వలె ప్రకాశించుచున్నట్టియు, ముప్పది ఎనిమిది అక్షరములు గల శుభమంత్రమును పొందితిమి. మరియు, బుద్ధిరూపమైనట్టియు, సర్వధర్మములను, పురుషార్ధములను సాధించునట్టియు, ఇంద్రియ జయమునకు హేతువైనట్టియు, ఇరువది నాలు అక్షరములు కల్గినట్టియు, నాలు కళలు కల్గినట్టియు, సర్వశ్రేష్ఠమైన గాయత్రిని దర్శించితిమి.

అథ పంచసితం మంత్రం కళాష్టక సమాయుతమ్ ॥
ఆభిచారికమత్యర్థం ప్రాయస్త్రింశచ్ఛు భాక్షరమ్ ।
యజుర్వేద సమాయుక్తం పంచవింశచ్ఛుభాక్షరమ్ ॥
కలాష్టక సమాయుక్తం సుశ్వేతం శాంతికం తథా ।
త్రయోదశ కలాయుక్తం బాలాద్యైస్సహ లేహితమ్ ॥
బభూవురస్య చోత్పత్తి వృద్ధి సంహారకారణమ్ ।
వర్ణ ఏకాధికాః షష్టిరస్య మంత్ర వరస్య తు ॥
పునర్మృత్యుంజయం మంత్రం పంచాక్షరమతః పరమ్ ।
చింతామణిం తథా మంత్రం దక్షిణామూర్తి సంజ్ఞకమ్ ॥
తతస్తత్త్వ మసీత్యుక్తం మహావాక్యం హరస్య చ ।
పంచమంత్రాంస్తథా లబ్ధ్వా జజాప భగవాన్ హరిః ॥

తరువాత ఎనిమిది కళలతో కూడినట్టియు, శత్రు సంహారమును చేయునట్టియు, ముప్పది శుభవర్ణములు గల తెల్లని మంత్రమును, యజుర్వేదమునకు సంబంధించినట్టియు, ఇరవై అయిదు శుభవర్ణములు, ఎనిమిది కళలు కల్గినట్టియు, మిక్కిలి తెల్లనైనట్టియు, శాంతి కరమైన మంత్రమును చూచితిమి. మరియు, పదమూడు కళలు కలిగినట్టియు, బాలురకు కూడ అభీష్టమైనట్టియు, సృష్టిస్థితిలయములకు కారణమైనట్టియు, అరవై ఒక్క వర్ణములు గల శ్రేష్ఠమంత్రమును పొందితిమి. మరల మృత్యుంజయ మంత్రము, పంచాక్షర మంత్రము, చింతామణి మంత్రము, దక్షిణామూర్తి మంత్రము, తత్త్వమసి అనే శివుని మహా వాక్యము అనే ఈ అయిదు మంత్రములను పొంది, విష్ణుభగవానుడు జపించెను.

అథ దృష్ట్వా కలావర్ణ మృగ్యజుస్సామ రూపిణమ్ ।
ఈశానమీశ ముకుటం పురుషాఖ్యం పురాతనమ్ ॥
అఘోరహృదయం హృద్యం సర్వగుహ్యం సదాశివమ్ ।
వామపాదం మహాదేవం మహాభోగీంద్ర భూషణమ్ ॥
విశ్వతః పాదవంతం తం విశ్వతోఽక్షికరం శివమ్ ।
బ్రహ్మణోఽ ధిపతిం సర్గస్థితి సంహారకారణమ్ ॥
తుష్టావ వాగ్భిరిష్టాభిస్సాంబం వరదమీశ్వరమ్ ।
మయా చ సహితో విష్ణుర్భగవాంస్తుష్ట చేతసా ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే ద్వితీయాయం రుద్ర సమ్హితాయం ప్రథమ ఖండే సృష్ట్యు పఖ్యానే శబ్ధ బ్రహ్మను వర్ణనం నామ అష్టమోఽధ్యాయః.

ఋగ్యజుస్సామవేద స్వరూపుడు, నాదశరీరి, దేవతా సార్వభౌముడు, జగన్ని◌ర్మియంత, పురుష శబ్దవాచ్యుడు, జగత్పిత, ప్రసన్నమగు హృదయము గలవాడు, సుందరుడు, సర్వప్రాణుల హృదయము నందుండు వాడు, సుందరమగు పాదములు గలవాడు, దేవోత్తముడు, గొప్ప సర్పరాజములు భూషణములుగా గలవాడు, సర్వత్రా పాదములు గలవాడు, సర్వత్రా నేత్రములు గలవాడు, మంగళకరుడు, బ్రహ్మకు ప్రభువు, సృష్టిస్థితిలయకర్త అగు సదాశివుని చూచి, విష్ణుభగవానుడు నాతో కలిసి, వరములనిచ్చు దైవము అగు సాంబుని ప్రసన్నమగు మనస్సుతో ప్రియములగు వాక్కులతో స్తుతించెను.

శ్రీ శివ మహా పురాణములో రెండవది యగు రుద్ర సం హిత యందలి మొదటి ఖం◌ండములో సృష్ట్యు పాఖ్యానము నందు శబ్ధ బ్రహ్మ వర్ణనను అనే ఎనిమిదవ అధ్యాయము ముగిసినది.

9 - శివ తత్త్వము

బ్రహ్మోవాచ।

అథాకర్ణ్య నుతిం విష్ణుకృతాం స్వస్య మహేశ్వరః ।
ప్రాదుర్బభూవ సుప్రీతస్సవామం కరుణానిధిః ॥
పంచవక్త్ర స్త్రీనయనో భాలచంద్రో జటాధరః ।
గౌరవర్ణో విశాలాక్షో భస్మోద్ధూలిత విగ్రహః ॥
దశబాహుర్నీలగలస్సర్వాభరణ భూషితః ।
సర్వాంగ సుందరో భస్మత్రిపుండ్రాంకిత మస్తకః ॥
తం దృష్ట్వా తాదృశం దేవం సవామం పరమేశ్వరమ్ ।
తుష్టావ పునరిష్టాభిర్వా గ్భిర్విష్ణుర్మయా సహ ॥

బ్రహ్మ ఇట్లనెను -

దయానిధి యగు మహేశ్వరుడు, విష్ణువు మరియు నేను చేసిన స్తోత్రములను విని, చాల సంతసించి, ఉమతో కలిసి ఆవిర్భవించెను. అయిదు మోములు మూడు కన్నులు గలవాడు, నుదుట చంద్రుడు గలవాడు, జటలను ధరించిన వాడు, తెల్లని దేహవర్ణము గలవాడు, నిడివి కన్నులవాడు, భస్మపూయబడిన దేహము గలవాడు, పది చేతులు గలవాడు, నీలకంఠుడు, సర్వాభరణములచే అలరారువాడు, సర్వాంగసుందరుడు, భస్మ త్రిపుండ్రముచే అలంకరింపబడిన లలాటము గలవాడు, ఉమతో కూడియున్న వాడునగు పరమేశ్వరుని చూచి విష్ణువు మరియు నేను మరల ప్రియవచనములతో స్తుతించితిమి.

నిగమం శ్వాసరూపేణ దదౌ తస్మై తతో హరః ।
విష్ణవే చ ప్రసన్నాత్మా మహేశః కరుణాకరః ॥
తతో జ్ఞానమదాత్తస్మై హరయే పరమాత్మనే ।
పరమాత్మా పునర్మహ్యం దత్తవాన్ కృపయా మునే ॥
సంప్రాప్య నిగమం విష్ణుః పప్రచ్ఛ పునరేవ తమ్ ।
కృతార్థస్సాంజలిర్నత్వా మయా సహ మహేశ్వరమ్ ॥

అపుడు దయాళుడు, దేవదేవుడునగు శివుడు సంతసించినవాడై, విష్ణువునకు వేదమును శ్వాసద్వారా ఒసంగెను. తరువాత, విష్ణుభగవానునకు జ్ఞానమును కూడా ఒసంగెను. ఓ మహర్షీ! విష్ణువు దయతో నాకు జ్ఞానమును ఇచ్చినాడు. ఈ విధముగా విష్ణువు, నేను వేదమును పొంది, దోసిలి యొగ్గి, శివునకు నమస్కరించి మరల ఇట్లు కోరితిమి.

విష్ణు రువాచ ।

కథం చ తుష్య సే దేవ మయా పూజ్యః కథం ప్రభో ।

కథం ధ్యానం ప్రకర్తవ్యం కథం వ్రజసి వశ్య తామ్ ॥

కిం కర్తవ్యం మహాదేవ హ్యేవాభ్యాం తవ శాసనాత్ ।

సదా సదా జ్ఞాపయ నౌ ప్రీత్యర్థే కురు శంకర ॥

ఏతత్సర్వం మహారాజ కృపాం కృత్వావయోః ప్రభో ।

కథనీయం తథాన్యచ్చ విజ్ఞాయ స్వానుగౌ శివ ॥

విష్ణువు ఇట్లు పలికెను -

హే దేవా! నీవు సంతోషించు మార్గమేది? ఓ ప్రభూ! నిన్ను పూజించదగిన విధమెట్టిది ? నిన్ను ధ్యానించు పద్ధతి యేది? నీవు వశమగు ఉపాయమేది? మహాదేవా! మేమిద్దరము నీ ఆజ్ఞచే చేయదగిన కార్యమేది? ఓ శంకరా! మాకు నీవు సర్వదా సత్కార్యముల నాజ్ఞాపించి, మాయందు దయను చేయుము. ఓ ప్రభూ! శివా! మహారాజా! నీవు దయచేసి నీ భక్తులమగు మాకు ఇద్దరికి ఈ సర్వమును మాత్రమే గాక, చెప్పదగిన ఇతర విషయములను కూడా చెప్పుము.

బ్రహ్మోవాచ ।

ఇత్యేతద్వచనం శ్రుత్వా ప్రసన్నో భగవాన్ హరః ।

ఉవాచ వచనం ప్రీత్యా సుప్రసన్నః కృపానిధిః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దయానిధియగు భగవాన్ శంకరుడు ఈ మాటలను విని, మిక్కిలి ప్రసన్నుడై ప్రీతితో నిట్లు పలికెను.

శ్రీ శివ ఉవాచ ।

భక్త్యా చ భవతో ర్జ్ఞానం ప్రీతోఽహం సురసత్తమౌ ।

పశ్యతం మాం మహాదేవం భయం సర్వం విముంచతమ్ ॥

మమ లింగం సదా పూజ్యం ధ్యేయం చైతాదృశం మమ ।

ఇదానీం దృశ్యతే యద్వత్తథా కార్యం ప్రయత్నతః ॥

పూజితో లింగరూపేణ ప్రసన్నో వివిధం ఫలమ్ ।

దాస్యామి సర్వలో కేభ్యో మనోభీష్టాన్యనేకశః ॥

యదా దుఃఖం భవేత్తత్ర యువయేస్సుర సత్తమౌ ।

పూజితే మమ లింగే చ తదా స్యా దుః ఖనాశనమ్ ॥

యువాం ప్రసూతౌ ప్రకృతేర్మదీయాయా మహాబలౌ ।

గాత్రాభ్యాం సవ్యాసవ్యాభ్యాం మమ సర్వేశ్వరస్య హి ॥

శ్రీ శివుడు ఇట్లు పలికెను -

ఓ దేవోత్తములారా! మీ ఇద్దరి భక్తికి నేను సంతసించితిని. మహాదేవుడనగు నన్ను చూచి భయము నంతనూ విడనాడుడు. మీ ఎదుటనున్న అగ్నిలింగముతో సదృశమైన ఆకారము గల శివలింగమును ప్రయత్న పూర్వకముగా నిర్మించి నిత్యము పూజించి ధ్యానించవలెను. లింగ పూజను చేసిన మానవులందరి యందు నేను ప్రసన్నుడనై వారి మనస్సులలోని కోర్కెలనన్నిటినీ ఇచ్చెదను. ఓ దేవోత్తములారా! మీకు దుఃఖము కలిగినచో లింగమును పూజించుడు. అపుడు దుఃఖము నశించును. మహాబలశాలురగు మీరిద్దరు సర్వేశ్వరుడనగు నా దేహము (ప్రకృతి) యొక్క కుడి ఎడమ భాగముల నుండి జన్మించితిరి.

అయం మే దక్షిణా త్పార్శ్వాద్బ్రహ్మా లో కపితామహః ।
వామ పార్శ్వాచ్చ విష్ణుస్త్వం సముత్పన్నః పరాత్మనః ॥
ప్రీతోఽహం యువయోస్సమ్యగ్వరం దద్యాం యథేప్సితమ్ ।
మయి భక్తిర్దృఢ భూయాద్యు వయోరభ్యనుజ్ఞయా ॥
పార్థివీం చైవ మన్మూర్తిం విధాయ కురుతం యువామ్ ।
సేవాం చ వివిధాం ప్రాజ్ఞౌ కృత్వా సుఖమవాప్స్య థ ॥
బ్రహ్మన్ సృష్టం కురు త్వం హి మదాజ్ఞా పరిపాలకః ।
వత్స వత్స హరే త్వం చ పాలయైవం చరాచరమ్ ॥

పరమాత్మనగు నా కుడి పార్శ్వము నుండి లోకమునకు పితామహుడగు ఈ బ్రహ్మయు, ఎడమ పార్శ్వము నుండి నీవు (విష్ణువు) జన్మించితిరి. మీ యందు నేను మిక్కిలి ప్రసన్నుడనైతిని. మీరు కోరిన వరము నిచ్చెదను. మీకిద్దరికీ నా శాసనముచే నాయందు దృఢభక్తి కలుగుగాత! ప్రాజ్ఞులగు మీరిద్దరు పార్థివలింగమును నిర్మించి వివిధ సేవలను చేసి సుఖమును పొందుడు. ఓ బ్రహ్మా! నీవు నా ఆజ్ఞను పాలించువాడవై సృష్టిని చేయుము. వత్సా! హరీ! నీవీ చరాచరజగత్తును రక్షింపుము.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా నౌ ప్రభుస్తాభ్యాం పూజా విధిమదాచ్ఛు భామ్ ।
యేనైవ పూజితశ్శంభుః ఫలం యచ్ఛత్యనేకశః ॥
ఇత్యాకర్ణ్య వచశ్శంభోర్మయా చ సహితో హరిః ।
ప్రత్యువాచ మహేశానం ప్రణిపత్య కృతాంజలిః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ప్రభువగు శంభుడు మాకు ఇట్లు చెప్పి మంగళకరమగు పూజా విధిని బోధించెను. ఆ విధి ప్రకారముగా పూజించువారికి ఆయన అనేక ఫలముల నిచ్చును. విష్ణువు నాతో గూడి శివుని ఈ పలుకులను విని, దోసిలియొగ్గి నమస్కరించి, మహేశ్వరునితో నిట్లనెను.

విష్ణురువాచ ।

యది ప్రీతిస్సముత్పన్నా యది దే వరశ్చ నౌ ।

భక్తిర్భవతు నౌ నిత్యం త్వయి చావ్యభిచారిణీ ॥

త్వమప్యవతరస్వాద్య లీలయా నిర్గుణోఽపి హి ।

సహాయం కురు నౌ తాత త్వం పరః పరమేశ్వరః ॥

ఆవయోర్దేవదేవేశ వివాదమపి శోభనమ్ ।

ఇహాగతో భవాన్య స్మాద్వివాదశమనాయ నౌ ॥

విష్ణువు ఇట్లు పలికెను -

నీకు మాయందు దయకలిగి వరము నీయదలచినచో, మాకు నీయందు సర్వదా స్థిరమగు భక్తిని అనుగ్రహించుము. ఓ తండ్రీ! నీవు నిర్గుణుడవే అయిననూ, ఇపుడు నీ లీలతో అవతరింపుము. మాకు సహాయమును చేయుము. నీవు సర్వోత్కృష్టుడవు. పరమేశ్వరుడవు. ఓ దేవదేవా! నీవు మా ఇద్దరి వివాదమును చల్లార్చుటకు ఇచటకు విచ్చేసితివి గాన, మాకు వివాదము కూడ మంగళకరమైనది-.

బ్రహ్మోవాచ ।

తస్య తద్వచనం శ్రుత్వా పునః ప్రాహ హరే హరిమ్ ।

ప్రణిపత్య స్థితం మూర్ధ్నా కృతాంజలి పుటస్స్వయమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఇట్లు పలికి విష్ణువు దోసిలి యొగ్గి శిరసా నమస్కరించి నిలబడెను. అపుడు శివుడు ఆ మాటలను విని, మరల ఇట్లు పలికెను.

మహేశ ఉవాచ।

ప్రలయస్థితి సర్గాణాం కర్తాహం సగుణోఽగుణః ।

పరం బ్రహ్మ నిర్వికారీ సచ్చిదానందలక్షణః ॥

త్రిధా భిన్నో హ్యహం విష్ణో బ్రహ్మ విష్ణు హరాఖ్య యా ।

సర్గరక్షాలయగుణై ర్నిష్కలోఽహం సదా హరే ॥

స్తుతోఽహం యత్త్వయా విష్ణో బ్రహ్మణా మేఽవతారణే ।

ప్రార్థనాం తాం కరిష్యామి సత్యాం యద్భక్తవత్సలః ॥

మద్రూపం పరమం బ్రహ్మన్నీదృశం భవదంగతః ।

ప్రకటీ భవితా లోకే నామ్నా రుద్రః ప్రకీర్తితః ॥

శ్రీ మహేశుడు ఇట్లు పలికెను -

జగత్తు యొక్క సృష్టి స్థితి లయకర్తను నేనే. నేను నిర్గుణ పరబ్రహ్మనే అయిననూ, సగుణుడను. నేను వికారములు లేని సచ్చిదానంద స్వరూపుడను. హే విష్ణో! నేను సృష్టి స్థితి లయములను చేయు బ్రహ్మ విష్ణు రుద్రరూపములతో మూడుగా విడివడినాను. కాని నాయందేనాడూ అంశములు లేవు. హే విష్ణో! నీవు,

బ్రహ్మ కలిసి నన్ను అవతరించమని స్తుతించిరి. భక్తులయందు ప్రేమగల నేను మీ ఆ ప్రార్థనను సత్యము చేసెదను. ఓ బ్రహ్మా! నా శ్రేష్టరూపము నీ దేహము నుండి ప్రకటమై లోకములో రుద్రుడను పేర ప్రసిద్ధి జెందును.

మదంశాత్తస్య సామర్థ్యం న్యూనం నైవ భవిష్యతి ।

యోఽహం సోఽహం న భేదోఽస్తి పూజావిధి విధానతః ॥

యథా చ జ్యోతిషస్సంగా జ్జలాదేస్స్పర్శతా న వై ।

తథా మమాగుణస్యాపి సంయోగా ద్బంధనం నహి ॥

శివరూపం మమైతచ్చ రుద్రోఽపి శివవత్తదా ।

న తత్ర పరభేదో వై కర్తవ్యశ్చ మహామునే ॥

వస్తుతో హ్యే కరూపం హి ద్విధా భిన్నం జగత్యుత ।

అతో న భేదో విజ్ఞేయశ్శివే రుద్రే కదాచన ॥

నా అంశయగుటచే రుద్రుడు సామర్థ్యములో నాకంటే తక్కువ కానే కాదు. నేనే రుద్రు◌ుడు. రుద్రుడే నేను. పూజావిధిలో నైననూ మాలో భేదము లేదు. అగ్నితోడి సంగముచే నీటికి ఉష్ణస్పర్శ కలుగునే గాని, అది జలము యొక్క స్వరూపము కాదు. అటులనే, నిర్గుణుడనగు నాకు ప్రకృతి సంయోగముచే జగత్తు సృజింపబడినది. కాని, నాకు బంధము లేదు. ఓ మహర్షీ! శివునకు, రుద్రునకు భేదము లేదు గాన, వారి యందు భేద బుద్ధిని చేయరాదు. ఒకే పరమాత్మ శివరుద్రులుగా ప్రకటమైనాడు గాన, వారిద్దరిలో భేదమును ఏనాడూ భావన చేయరాదు.

సువర్ణస్య తథైకస్య వస్తుత్వం నైవ గచ్ఛతి ।

అలంకృతికృతే దేవ నామభేదో న వస్తుతః ॥

తథికస్యా మృదో భేదో నానాపాత్రే న వస్తుతః ।

కారణస్యైవ కార్యే చ సన్నిధానం నిదర్శనమ్ ॥

జ్ఞాతవ్యం బుధవర్యైశ్చ నిర్మల జ్ఞానిభిస్సు రౌ ।

ఏవం జ్ఞాత్వా భవద్భ్యాం తు న దృశ్యం భేదకారణమ్ ॥

వస్తువత్సర్వదృశ్యం చ శివరూపం మతం మమ ।

బంగారముచే చేయబడు వివిధ ఆభరణములకు నామరూపములు వేరుగా నుండును. కానీ వాటి స్వరూపభూతమైన వస్తువులో భేదమేమియు లేదు. అచట బంగారము తక్క మరియొకటి లేదు. అటులనే మట్టినుండి వివిధ పాత్రలు చేయబడును. కాని వాటి ఉపాదానము ఒక్కటియే. సర్వకార్యములయందు ఒకే కారణము అనువృత్తమై ఉండును గదా! ఓ దేవతలారా! శుద్ధ జ్ఞానము గల పండితులు ఈ కారణదృష్టిని కలిగియుందురు. మీరు కూడా ఈ సత్యము నెరింగి భేదదృష్టిని త్యజించుడు. ఈ దృశ్యవస్తువులన్నీ శివస్వరూపమేనని నా అభిప్రాయము.

అహం భవానజశ్చైవ రుద్రో యోఽయం భవిష్యతి ॥

ఏకరూపా న భేదస్తు భేదే వై బంధనం భవేత్ ।

తథాపి చ మదీయం హి శివరూపం సనాతనమ్ ॥

మూలీ భూతం సదోక్తం చ సత్య జ్ఞానమనంతకమ్ ।

ఏవం జ్ఞాత్వా సదా ధ్యేయం మనసా చైవ తత్త్వతః ॥

శ్రూయతాం చైవ భో బ్రహ్మన్ యద్గోప్యం కథ్యతే మయా ।

భవంతౌ ప్రకృతే ర్యాతౌ నాయం వై ప్రకృతేః పునః ॥

మదాజ్ఞా జాయతే తత్ర బ్రహ్మణో భ్రుకుటే రహమ్ ।

గుణేష్వపి యథా ప్రోక్తస్తామసః ప్రకృతో హరః ॥

వైకారికశ్చ విజ్ఞేయో యోఽహంకార ఉదాహృతః ।

నామతో వస్తుతో నైవ తామసః పరిచక్ష్యతే ॥

నేను, నీవు, బ్రహ్మ మరియు ఉద్భవించబోయే రుద్రుడు అను వారి స్వరూపము ఒక్కటియే. వీరిలో భేదము లేదు. భేదమును భావించువారికి బంధము కలుగును. వీరి స్వరూపము సనాతనుడు, శివుడు అగు నేనే. సత్య జ్ఞానానంత స్వరూపమగు పరబ్రహ్మయే ఈ బ్రహ్మాదులకు మూలకారణమని చెప్పబడినది. ఈ సత్యము నెరింగి మనస్సులో పరబ్రహ్మను సర్వదా ధ్యానించవలెను. ఓ బ్రహ్మా! నా మాటను వినుము. నేను చెప్పునది రహస్యము. మీరిద్దరు ప్రకృతి నుండి జన్మించితిరి. కాని రుద్రుడు ప్రకృతి నుండి జన్మించడు. నా ఆజ్ఞ ఇట్లున్నది. నేను బ్రహ్మ యొక్క కనుబొమ నుండి జన్మించెదను. హరుడు తామసుడని చెప్పెదరు. కాని ప్రకృతి వికారమగు అహంకారము మాత్రమే తామసమని పండితులు చెప్పెదరు. ఈ గుణభేదము నామరూపములయందు మాత్రమే గలదు. తత్త్వమునందు లేదు. హరుడు తామసుడు కానేకాడు.

ఏతస్మాత్కారణాద్బ్రహ్మన్ కరణీయమిదం త్వయా ।

సృష్టికర్తా భవ బ్రహ్మన్ సృష్టేశ్చ పాలకో హరిః ॥

మదీయశ్చ తథాంశో యో లయకర్తా భవిష్యతి ।

ఇయం యా ప్రకృతిర్దేవీ హ్యుమాఖ్యా పరమేశ్వరీ ॥

తస్యాస్తు శక్తి ర్వాగ్దేవీ బ్రహ్మాణం సా భజిష్యతి ।

అన్యా శక్తిః పునస్తత్ర ప్రకృతే స్సంభవిష్యతి ॥

సమాశ్రయిష్యతి విష్ణుం లక్ష్మీరూపేణ సా తదా ।

పునశ్చ కాలీనామ్నా సా మదంశం ప్రాప్స్యతి ధ్రువమ్ ॥

జ్యోతీ రూపేణ సా తత్ర కార్యార్థే సంభవిష్యతి ।

ఓ బ్రహ్మా! ఈ కారణము వలన నీవు నేను చెప్పినట్లు చేయుము. నీవు సృష్టిని చేయుము. విష్ణువు జగత్తును పాలించును. నా అంశయగు రుద్రుడు లయమును చేయగలడు. ఈమె పరమేశ్వరి యగు ఉమాదేవి. ఈమెయే ప్రకృతి. ఈమె యొక్క శక్తి వాగ్దేవి. ఆమె బ్రహ్మను సేవించగలదు. ఈ ప్రకృతి నుండి మరియొక శక్తి పుట్టును. ఆ శక్తి లక్ష్మీ రూపముతో విష్ణువును ఆశ్రయించగలదు.

కాళియను పేరు గల మరియొక శక్తి జనించి, నా అంశయగు రుద్రుని పొంది, ప్రకాశ రూపముతో రుద్రునకు లయకార్యమునందు సహకరించును.

ఏవం దేవ్యస్తథా ప్రోక్తాశ్శక్తయః పరమాశ్శుభాః ॥

సృష్టిస్థితిలయానాం హి కార్యం తాసాం క్రమాద్ధువమ్ ।

ఏతస్యాః ప్రకృతేరం శా మత్ప్రియాయాస్సు రోత్తమౌ ॥

త్వం చ లక్ష్మీ ముపా శ్రిత్య కార్యం కర్తుమిహార్హసి ।

బ్రహ్మాంస్త్వం చ గిరాం దేవీం ప్రకృత్యంశామవాప్య చ ॥

సృష్టికార్యం హృదా కర్తుం మన్నిర్దేశాదిహార్హసి ।

అహం కాలీం సమాశ్రిత్య మత్ప్రియాంశాం పరాత్పరామ్ ॥

రుద్ర రూపేణ ప్రలయం కరిష్యే కార్యముత్తమమ్ ।

చతుర్వర్ణమయం లోకం తత్ప్రైరా శ్రమైర్ధువమ్ ॥

తదన్యైర్వివిధైః కార్యైః కృత్వా సుఖమవాప్స్యథః ।

ఈ విధముగా, శక్తి స్వరూపిణులు, పరవ మంగళముల నిచ్చువారునగు ఈ దేవీ మూర్తులు క్రమముగా సృష్టి స్థితి లయ కార్యములయందు తోడ్పడగలరు. ఓ సురశ్రేష్ఠులారా! ఈ దేవీ మూర్తులు నా ప్రియురాలగు ప్రకృతి యొక్క అంశలు. హే విష్ణో! నీవు లక్ష్మిని ఆశ్రయముగా చేసుకుని నీ కర్తవ్యములననుష్ఠింపుము. ఓ బ్రహ్మ! నీవు ప్రకృతి యొక్క అంశయగు వాగ్దేవిని పొంది, నా ఆజ్ఞచే ఆనందముగా సృష్టిని చేయుము. నా ప్రియురాలి అంశమైనట్టియు, సర్వశ్రేష్ఠురాలగు కాళిని ఆశ్రయించి, నేను రుద్రరూపుడనై ఉత్తమకార్యమగు ప్రలయమును చేయగలను. నాలు వర్ణములతో, నాలు ఆశ్రమములతో వివిధ పదార్థములతో కూడిన జగత్తును నిర్మించి, సుఖమును పొందుడు.

జ్ఞాన విజ్ఞానసంయుక్తా లో కానాం హితకారకః ॥

ముక్తిదోఽత్ర భవానద్య భవ లోకే మదాజ్ఞయా ।

మద్దర్శనే ఫలం యద్వత్త దేవ తవ దర్శనే ॥

ఇతి దత్తో వరుస్తేఽ ద్య సత్యం సత్యం న సంశయః ।

మమైవ హృదయే విష్ణుర్విష్ణోశ్చ హృదయే హ్యహమ్ ॥

ఉభయోరంతరం యో వై న జానాతి మనో మమ ।

వామాంగజో మమ హరిర్దక్షిణాంగోద్భవో విధిః ॥

మహా ప్రలయ కృద్రుద్రో విశ్వాత్మా హృదయోద్భవః ।

త్రిధా భిన్నో హ్యహం విష్ణో బ్రహ్మా విష్ణు భవాఖ్యయా ॥

సర్గ రక్షాలయ కరస్త్రి గుణై రజ ఆదిభిః ।

గుణభిన్నశివ స్సాక్షాత్ ప్రకృతేః పురుషాత్పరః ॥

హే విష్ణో! నీవు జ్ఞాన విజ్ఞానములు కలవాడవై లోకములకు హితమును చేయుచూ, ఈ జగత్తులో నా ఆజ్ఞచే ముక్తిని ఇచ్చు వాడవు కమ్ము. నన్ను దర్శించినచో ఏ ఫలము లభించునో, నిన్ను దర్శించినను అదే ఫలము లభించును. నేను నీకు ఈ వరమునిచ్చు చున్నాను. ఇది ముమ్మాటికీ సత్యము. సందేహము

లేదు. విష్ణువు నా హృదయములో నున్నాడు. విష్ణువు హృదయములో నేను ఉన్నాను. మా ఇద్దరిలో భేదమును గాంచు వారికి నా మనో భావము ఎరుక కాదు. నా ఎడమ భాగము నుండి విష్ణువు, కుడి భాగము నుండి బ్రహ్మ జన్మించిరి. జగత్స్వరూపుడు, నా హృదమును నుండి పుట్టిన వాడునగు రుద్రుడు మహా ప్రలయ కర్త యగును. ఈ తీరున నేను బ్రహ్మ విష్ణురుద్రులను మూడు రూపములుగా ప్రకటమే, రజస్సు, సత్త్వము, తమస్సు అను గుణములను కలిగి, సృష్టి స్థితిలయములను చేసి, గుణ భేదముచే త్రిమూర్తి భేదమును పొందితిని. ప్రకృతి కంటే, పురుషుని కంటే అతీతమగు పరబ్రహ్మము నేనే.

పరం బ్రహ్మాదయో నిత్యోఽనంతః పూర్ణో నిరంజనః ।
అంతస్తమో బహిస్సత్త్వ స్త్రీ జగత్పాలకో హరిః ॥
అంతస్సత్త్వ స్తమో బాహ్య స్త్రీ జగల్లయ కృద్ధరః ।
అంతర్బహి రజాశ్చైవ త్రిజగత్సృష్టి కృద్విధిః ॥
ఏవం గుణాస్త్రి దేవేషు గుణ భిన్న శ్శివస్స్మృతః ।
విష్ణో సృష్టికరం ప్రీత్యా పాలయైనం పితామహమ్ ॥
సంపూజ్యస్త్రీషు లోకేషు భవిష్యసి మదాజ్ఞయా ।
తవ సేవ్యో విధేశ్చాపి రుద్ర ఏవ భవిష్యతి ॥

పరబ్రహ్మ అద్వితీయము, నిత్యము, అనంతము, పూర్ణము మరియు అసంగము. ముల్లోకములను పాలించు విష్ణువునకు లోపల తమోగుణము, బయట సత్త్వగుణము ఉండును. ముల్లోకములను లయము చేయు హరునకు లోపల సత్త్వగుణము, బయట తమోగుణము ఉండును. ముల్లో కములను సృష్టించు బ్రహ్మకు లోపల మరియు బయట రజో గుణము ఉండును. త్రిమూర్తులలో గుణముల స్థితి ఇట్లున్నది. శివుడు గుణాతీతుడు. హే విష్ణో! సృష్టికర్తయగు ఈ పితామహుని రక్షించుము. నీవు నా ఆజ్ఞచే ముల్లోకముల యందు పూజలనందు కొనగలవు. నీవు, మరియు బ్రహ్మ రుద్రుని సేవించుడు.

శివ పూర్ణావతారో పాత్రి జగల్లయ కారకః ।
పాద్మే భవిష్యతి సుతః కల్పే తవ పితామహః ॥
తదా ద్రక్ష్యసి మాం చైవ సోఽపి ద్రక్ష్యతి పద్మజః ।
ఏవముక్త్వా మహేశానః కృపాం కృత్వాఽతులాం హరః ॥
పునః ప్రోవాచ సుప్రీత్యా విష్ణుం సర్వేశ్వరః ప్రభుః ॥
ఇతి శ్రీ శివ మహా పురాణే ద్వితియాయాం రుద్ర సమ్హితాయాం ప్రథమ ఖండే సృష్ట్యు పఖ్యానే శివతత్త్వ వర్ణనం నామ నవమోఽధ్యాయః॥

ముల్లోకములను లయము జేయు రుద్రుడు శివుని పూర్ణావతారము. నీకు కల్పాది యందు పద్మములో బ్రహ్మ సుతుడై జన్మింగలడు. అపుడు నీవు, మరియు పద్మమునుండి పుట్టిన బ్రహ్మ నన్ను చూడగలరు. మహేశ్వరుడిట్లు పలికి సాటిలేని దయను చూ పెను. సర్వేశ్వరుడగు శివుడు మిక్కిలి ప్రీతితో విష్ణువు నుద్దేశించి మరల ఇట్లు పలికెను.

10 – పరమ శివతత్త్వము

పరమేశ్వర ఉవాచ ।

అన్యచ్ఛృణు హరే విష్ణో శాసనం మమ సువ్రత ।
సదా సర్వేషు లోకేషు మాన్యః పూజ్యో భవిష్యసి ॥
బ్రహ్మణా నిర్మితే లోకే యదా దుఃఖం ప్రజాయతే ।
తదా త్వం సర్వదుః ఖానాం నాశాయ తత్పరో భవ ॥
సహాయం తే కరిష్యామి సర్వకార్యే చ దుస్సహే ।
తవ శత్రూన్ హనిష్యామి దుస్సాధ్యాన్ పరమోత్కటాన్ ॥
వివిధానవతారాంశ్చ గృహీ త్వా కీర్తి ముత్తమామ్ ।
విస్తారయ హరే లోకే తారణాయ పరో భవ ॥

పరమేశ్వరుడిట్లు పలికెను –

హే విష్ణో! నీవు మంచి నిష్ఠ గలవాడవు. మరియొక మాటను వినుము. నీ◌ేవు లోకములలో సర్వదా ఆదరణీయుడవు, పూజ్యుడవు కాగలవు. ఇది నా శాసనము. బ్రహ్మ నిర్మించిన సృష్టిలో దుఃఖము పెచ్చు పెరిగినప్పుడు నీవా దుఃఖముల నన్నిటినీ నాశము చేయుట యందు తత్పరుడవు కమ్ము. నేను నీకు కఠిన కార్యములన్నిటి యందు సహాయము చేసెదను. మహాబలశాలురు, దుర్జయులు నగు నీ శత్రువులను సంహరించెదను. హే హరే! నీవు విభిన్న అవతారములను ధరించి లోకములో శ్రేష్ఠమగు కీర్తిని విస్తరించు కొనుము. లోకములను రక్షించుట యందు తత్పరుడవు కమ్ము.

గుణ రూపో హ్యయం రుద్రో హ్యనేన వపుషా సదా ।
కార్యం కరిష్యే లోకానాం తవాశక్యం న సంశయః ॥
రుద్ర ధ్యేయో భవాం శ్చైవ భవద్ధ్యేయో హరస్తథా ।
యువయోరంతరం నైవ తవ రుద్రస్య కించన ॥
వస్తుత శ్చాపి చైకత్వం వరతోఽపి తథైవ చ ।
లీలయాఽపి మహా విష్ణో సత్యం సత్యం న సంశయః ॥
రుద్ర భక్తో నరో యస్తు తవ నిందాం కరిష్యతి ।
తస్య పుణ్యం చ నిఖిలం ద్రుతం భస్మ భవిష్యతి ॥

నా గుణరూపుడే ఈ రుద్రుడు. లోకములకు నీవు చేయ జాలని కార్యమును నేను రుద్ర శరీరముతో చేసెదను. నిన్ను రుద్రుడు ధ్యానించును. నీవు రుద్రుని ధ్యానించెదవు. నీకు, రుద్రునకు లేశమైననూ భేదము లేదు. స్వరూపములో మీకిద్దరికీ భేదము లేదు. మరియు ఓ మహావిష్ణు! నా లీలచే, నేనిచ్చిన వరప్రభావము వలన మీకిద్దరికీ భేదము లేదు. ఇది ముమ్మాటికి సత్యము. సంశయము లేదు. రుద్ర భక్తుడగు మానవుడు నిన్ను నిందించినచో, వాని పుణ్యమంతయూ వెంటనే భస్మీ భూతమగును.

నరకే పతనం తస్య త్వద్వేషాత్పురుషోత్తమ ।

మదాజ్ఞయా భవేద్విష్ణో సత్యం సత్యం న సంశయః ॥

లోకేఽస్మిన్ ముక్తిదో నృణాం భక్తి దశ్చ విశేషతః ।

ధ్యేయః పూజ్యశ్చ భక్తానాం నిగ్రహానుగ్రహౌ కురు ॥

ఇత్యుక్త్వా మాం చ ధాతారం హస్తే ధృత్వా స్వయం హరిమ్ ।

కథయామాస దుఃఖేషు సహాయో భవ సర్వదా ॥

సర్వాధ్యక్షశ్చ సర్వేషు భక్తి ముక్తి ప్రదాయకః ।

భవ త్వం సర్వథా శ్రేష్ఠస్సర్వకామ ప్రసాధకః ॥

హే పురుషోత్తమా! విష్ణో! నిన్ను ద్వేషించువాడు నరకములో పడును. ఇది నా యాన. ఇది ముమ్మాటికీ సత్యము. సంశయము లేదు. నీవీ లో కములో మానవులకు భక్తిని, ముక్తిని ఇచ్చువాడవై భక్తులచే ధ్యానింప బడెదవు. పూజింపబడెదవు. నీవు భక్తులను శిక్షించుట, అను గ్రహించుట అను కార్యములను చేయుము. అని పలికి శివుడు బ్రహ్మనగు నన్ను చేతితో పట్టుకొని విష్ణువుతో ఈతనికి కష్టములలో సర్వదా తోడ్పడు మని చెప్పెను. హే విష్ణో! నీవు సర్వమునకు అధ్యక్షుడవు. భక్తిని, ముక్తిని ఇచ్చువాడవు. సర్వ శ్రేష్టుడవు. కోర్కెల నన్నిటినీ ఈడేర్చువాడవు కమ్ము.

సర్వేషాం ప్రాణరూపశ్చ భవ త్వం చ మమాజ్ఞయా ।

సంకటే భజనీయో ఏ స రుద్రో మత్తనుర్హరే ॥

త్వాం యస్సమాశ్రితో నూనం మామేవ స సమాశ్రితః ।

అంతరం యశ్చ జానాతి నిరయే పతతి ధ్రువమ్ ॥

ఆయుర్బలం శృణుష్వాద్య త్రిదేవానాం విశేషతః ।

సందేహోఽత్ర న కర్తవ్యో బ్రహ్మవిష్ణు హరాత్మనామ్ ॥

చతుర్యుగ సహస్రాణి బ్రహ్మణో దినముచ్యతే ।

రాత్రిశ్చ తావతీ తస్య మానమేతత్క్ర మేణ హ ॥

హే విష్ణో! నీవు నా ఆజ్ఞచే ప్రాణులన్నిటికీ ప్రాణరూపుడవు కమ్ము. నా అంశయగు రుద్రుని నీవు కష్ట కాలములో సేవించుము. నిన్ను ఆశ్రయించిన వ్యక్తి నిశ్చయముగా నన్ను ఆశ్రయించినట్లే యగును. మన మధ్య భేదమును దర్శించు వ్యక్తి నరకములో పడుట నిశ్చయము. ఇప్పుడు బ్రహ్మ విష్ణు రుద్రులు అనే త్రిమూర్తుల ఆయుర్దాయమును, బలమును వివరించెదను. వినుడు. దీని విషయములో మీరు సంశయమును చెందకుడు. వేయి మహాయుగములు బ్రహ్మకు ఒక పగలు. అంతే కాలము ఆతనికి ఒక రాత్రి. ఈ మానముతో ఆతని ఆయుష్షును లెక్క కట్టవలెను.

తేషాం త్రింశద్భిర్మాసో ద్వాదశైస్త్రీశ్చ వత్సరః ।

శతవర్ష ప్రమాణేన బ్రహ్మాయుః పరికీర్తితమ్ ॥

బ్రహ్మణో వర్ష మాత్రేణ దినం వైష్ణవముచ్యతే ।

సోపి వర్షశతం యావదాత్మమానేన జీవతి ॥

వైష్ణవేణ తు వర్షేణ దినం రౌద్రం భవేద్ధ్రువమ్ ।

హరో వర్షశతే యాతే నరరూపేణ సంస్థితః ॥

యావదుచ్ఛ్వ సితం వక్త్రే సదా శివసముద్భవమ్ ।

పశ్చాచ్ఛక్తిం సమా భ్యేతి యావన్ని శ్శ్వసితం భవేత్ ॥

అట్టి ముప్పది రోజులు ఒక నెల. పన్నెండు నెలలు ఒక సంవత్సరము. బ్రహ్మ యొక్క ఆయుర్దాయము ఇట్టి వంద సంవత్సరములని చెప్పబడెను. బ్రహ్మయొక్క ఒక సంవత్సరము విష్ణువునకు ఒక దినము అగును. ఈ లెక్కలో ఆయనకు వంద సంవత్సరముల ఆయుర్దాయము ఉండును. విష్ణువు యొక్క ఒక సంవత్సరము రుద్రునకు ఒక దినము. రుద్రుడు వంద సంవత్సరములు నరరూపములో నుండును. ఆ కాలము సదాశివుని ఒక ఉచ్ఛ్వాసతో సమానమగును. అటు పిమ్మట రుద్రుడు సదాశివుని నిశ్శ్వాస కాలము వరకు శక్తిలో లీనుడై ఉండును.

నిశ్శ్వాసోచ్ఛ్వసితానాం చ సర్వేషామేవ దేహినామ్ ।

బ్రహ్మ విష్ణు హరాణాం చ గంధర్వోరగ రక్షసామ్ ॥

ఏకవింశ సహస్రాణి శత్రిష్షడ్భి శ్శతాని చ ।

అహోరాత్రాణి చోక్తాని ప్రమాణం సురసత్తమౌ ॥

షడ్భి రుచ్ఛ్వాస నిశ్శ్వాసైః ఫలమేకం ప్రవర్తితమ్ ।

ఘటీ షష్టిపలాః ప్రోక్తాస్సా షష్ట్యా చ దినం నిశా॥

నిశ్శ్వా సోచ్ఛ్వసితానాం చ పరి సంఖ్యా న విద్యతే ।

సదాశివసము త్థానా మేతస్మాత్సోఽక్షయః స్మృతః ॥

ఇత్థం రూపం త్వయా తావద్రక్షణీయం మమాజ్ఞయా ।

తావత్సృష్టేశ్చ కార్యం వై కర్తవ్యం వివిధైర్గుణాఇః ॥

ఓ దేవశ్రేష్ఠులారా! సర్వప్రాణులకు, బ్రహ్మవిష్ణు రుద్రులకు, మరియు గంధర్వులకు, పాతాళ వాసులకు, రాక్షసులకు, 21, 6 0 0 ఉచ్ఛ్వాస నిశ్శ్వాసలు ఒక రోజు అగునని తెలియవలెను. ఆరు ఉచ్ఛ్వాస నిశ్శ్వాసలు ఒక పలము అగును. అరవై పలములు ఒక ఘటి. అరవై ఘటులు ఒక రోజు అగును. సదాశివుని నిశ్శ్వాసో చ్ఛ్వాసలకు పరిగణనము లేదు. కావుననే, ఆయన అక్షయుడని చెప్పబడినాడు. ఈ జగద్రూపమును నీవు నా అజ్ఞచే రక్షింపుము. మీరిద్దరు వివిధ గుణముల నాశ్రయించి సృష్టికార్యములను చేయుడు.

బ్రహ్మోవాచ।

ఇత్యా కర్ణ్య వచశ్శంభోర్మయా చ భగవాన్హరి: ।

ప్రణిపత్య చ విశ్వేశం ప్రాహ మందతరం వశీ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను

శంభుని ఈ మాటలను విని నేను, విష్ణు భగవానుడు జగత్పతియగు ఆయనకు నమస్కరించితిమి. సర్వసమర్ధుడగు విష్ణువు మెల్లగా శివునితో నిట్లనెను.

విష్ణు రువాచ ।

శంకర శ్రూయతామేతత్కృపాసింధో జగత్పతే ।

సర్వమేతత్కరిష్యామి భవదాజ్ఞా వశానుగః ॥

మమ ధ్యేయస్సదా త్వం చ భవిష్యసి న చాన్యథా ।

భవత స్సర్వ సామర్థ్యం లబ్ధం చైవ పురా మయా ॥

క్షణ మాత్రమపి స్వామింస్తవ ధ్యానం పరం మమ ।

చేతసో దూరతో నైవ నిర్గచ్ఛతు కదాచన ॥

మమ భక్తశ్చ మత్స్వామింస్తవ నిందాం కరిష్యతి ।

తస్య వై నిరయే వాసం ప్రయచ్ఛ నియతం ధ్రువమ్ ॥

విష్ణువు ఇట్లు పలికెను -

శంకరా! నీవు కృపా సముద్రుడవు. జగత్పతివి. ఈ మాటను వినుము. నీ యాజ్ఞ్ఞకు వశవర్తినై ఈ పనులనన్నిటినీ చేసెదను. నేను సర్వదా నిన్ను ధ్యానించెదను. సందేహము లేదు. నేను పూర్వము నీ నుండియే సామర్థ్యముల నన్నిటినీ పొందియుంటిని. ఓ స్వామీ! నీ శ్రేష్ఠమగు ధ్యానము నా మనస్సు నుండి క్షణమాత్రమైననూ ఏనాడైననూ తొలగి పోకుండు గాక!. ఓ స్వామీ! నా భక్తుడెవ్వరైననూ నిన్ను నిందించిన చో నిశ్చయముగా వానికి నరకవాసము నిమ్ము.

త్వద్భక్తో యో భవేత్స్వామిన్మమ ప్రియతరో హి సః ।

ఏవం వై యో విజానాతి తస్య ముక్తిర్న దుర్లభా ॥

మహిమా చ మదీయోఽద్య వర్ధితో భవతా ధ్రువమ్ ।

కదాచి దగుణశ్చైవ జాయతే క్షమ్యతామితి ॥

ఓ స్వామీ! నీ భక్తుడగు మానవుడు నాకు మిక్కిలి ప్రీతి పాత్రుడగును. ఈ సత్యము నెరింగిన వానికి ముక్తి దుర్లభము కాదు. ఈనాడు నీచే నా మహిమ నిశ్చయముగా వృద్ధి పొందింప బడినది. నేను ఏనాడైననూ తప్పు చేసినచో క్షమించవలెను.

బ్రహ్మోవాచ ।

తదా శంభుస్తదీయం హి శ్రుత్వా వచనముత్తమమ్ ।
ఉవాచ విష్ణుం సుప్రీత్యా క్షమ్యా తేఽగుణతా మయా ॥
ఏవముక్త్వా హరిం నౌ స కరాభ్యాం పరమేశ్వరః ।
పస్పర్శ సకలాంగేషు కృపయా తు కృపానిధిః ॥
ఆదిశ్య వివిధాన్ దర్మాన్సర్వ దుఃఖహరో హరః ।
దదౌ వరాననేకాంశ్చా వయోర్ప్రీత చికీర్షయా ॥
తతస్స భగవాన్ శంభుః కృపయా భక్తవత్సలః ।
దృష్ట్వా సంపశ్యతో శ్శీఘ్రం తత్రైవాంతరధీయత ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడు శంభుడు విష్ణువు యొక్క పలుకులను విని ప్రీతితో ఆతనితో నీ తప్పుపు నాచే క్షమింపదగినదే అని పలికెను. కృపానిధియగు ఆ పరమేశ్వరుడు విష్ణువుతో నిట్లు పలికి మా ఇద్దరిని అవయవములన్నిటియందు చేతులతో స్పృశించెను. దుఃఖములనన్నింటినీ పోగొట్టే శివుడు మాకు ఇద్దరికి వివిధ ధర్మముల నాదేశించి, మాకు ప్రీతిని కలిగించుటకై అనేక వరముల నిచ్చెను. అపుడు భక్తవత్సలుడగు ఆ శంభుడు కృపాదృష్టితో చూచి, మేము చూచు చుండగా వెంటనే అంతర్హితుడాయెను.

తదా ప్రభృతి లోకేఽస్మిన్ లింగపూజా విధిః స్మృతః ।
లింగే ప్రతిష్ఠిత శ్శంభుర్భుక్తి ముక్తి ప్రదాయకః ॥
లింగ వేదిర్మహాదేవీ లింగం సాక్షాన్మహేశ్వరః ।
లయనాల్లింగమిత్యుక్తం తత్రైవ నిఖిలం జగత్ ॥
యస్తు లైంగం పఠేన్నిత్యం ఆఖ్యానం లింగసన్నిధౌ ।
షణ్మా సాన్ శివరూపో హి నాత్ర కార్యా విచారణా ॥
యస్తు లింగసమీపే తు కార్యం కించిత్క రోతి చ ।
తస్య పుణ్యఫలం వక్తుం న శక్నోమి మహామునే ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే ద్వితియాయాం రుద్ర సంహితాయాం ప్రథమ ఖండే సృష్ట్యు పఖ్యానే పరమ శివతత్త్వ వర్ణనం నామ దశమోఽధ్యాయః॥

అప్పటి నుండియు ఈ లోకములో లింగపూజా విధి ప్రవర్తిల్లినది. భక్తిని, ముక్తిని ఇచ్చే శంభుడు లింగములో ప్రతిష్ఠితుడై యున్నాడు. లింగము యొక్క వేది మహాదేవి యగు ఉమ. లింగము సాక్షాత్తుగా మహేశ్వరుడు. దాని యందు జగత్తంతయు లయమగుటచే లింగమని పేరు వచ్చినది. లింగసన్నిధిలో ఆరు మాసములు నిత్యము లింగావిర్భావగాథను పఠించు వ్యక్తి శివస్వరూపుడనుటలో సందేహమక్కరలేదు. ఓ మహర్షీ! లింగసన్నిధిలో ఏదేని ధర్మ కార్యమును ఆచరించు మానవుని పుణ్యఫలమును నేను వర్ణించలేను.

11 – శివ పూజా విధి

ఋషయ ఊచుః ।

సూత సూత మహాభాగ వ్యాస శిష్య నమోఽస్తు తే ।
శ్రా వితాద్యాద్భుతా శైవకథా పరమపావనీ ॥
తత్రాద్భుతా మహా దివ్యా లింగోత్పత్తి శ్రుతా శుభా ।
శ్రుత్వా యస్యాః ప్రభావం చ దుఃఖనాశో భవేదిహ ॥
బ్రహ్మ నారద సంవాదమను సృత్య దయానిధే ।
శివార్చనవిధిం బ్రూహి యేన తుష్టో భవేచ్ఛివః ॥
బ్రాహ్మణైః క్షత్రియైర్వైశ్యైశ్శూ ద్రైర్వా పూజ్యతే శివః ।
కథం కార్యం చ తద్ బ్రూహి యథా వ్యాసముఖాచ్ఛ్రు తమ్ ॥
తచ్ఛ్రుత్వా వచనం తేషాం శర్మదం శ్రుతి సంమతమ్ ।
ఉవాచ సకలం ప్రీత్యా ముని ప్రశ్నాను సారతః ॥

ఋషులిట్లు పలికిరి –

"ఓ సూతా! మహాత్మా! వ్యాస శిష్యుడవగు నీకు నమస్కారము. నీవు అద్భు◌్భుతము, పరమ పావనము అగు శివకథను వినిపించితివి. దాని యందు మేము మిక్కిలి దివ్యము, శుభకరమునగు లింగావిర్భావమును వింటిమి. ఈ గాథను విన్నచో ఆ ప్రభావము వలన ఈ సంసారములో దుఃఖము నశించును. ఓ దయా సముద్రా! నీవు బ్రహ్మ నారద సంవాదమునను సరించి, శివునకు ప్రీతికరమగు అర్చన విధిని చెప్పుము. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులు శివుని పూజింతురు. ఈ పూజను ఎట్లు చేయవలెను? నీవు వ్యాసుని ముఖమునుండి విన్న ఆ పూజా విధిని చెప్పుము. సుఖకరము, వేద సమ్మతమునగు వారి ఆ మాటను విని, సూతుడు ప్రీతితో మునుల ప్రశ్నకు అను రూపముగా సర్వమును బోధించెను.

సూత ఉవాచ ।

సాధు పృష్టం భవద్భిశ్చ తద్రహస్యం మునీశ్వరాః ।
తదహం కథయామ్యద్య యథా బుద్ధి యథాశ్రుతమ్ ॥
భవద్భిః పృచ్ఛ్యతే తద్వత్తథా వ్యాసేన వై పురా ।
పృష్టం సనత్కుమారాయ తచ్ఛ్రుతం హ్యుపమన్యునా ॥
తతో వ్యాసేన వై శ్రుత్వా శివ పూజాదికం చ యత్ ।
మహ్యం చ పాఠితం తేన లోకానాం హిత కామ్యయా ॥
తచ్ఛ్రుతం చైవ కృష్ణేన హ్యుపమన్యోర్మహాత్మనః ।
తదహం కథయిష్యామి యథా బ్రహ్మావదత్పురా ॥

సూతుడిట్లు పలికెను –

ఓ మునీశ్వరులారా! శివపూజా రహస్యమును గూర్చి మీరు చక్కగా ప్రశ్నించితిరి. నేనా విషయమును ఇపుడు నేను విన్నదానికి అను రూపముగా నా బుద్ధికి అందినంతవరకు చెప్పెదను. మీరు నన్ను అడిగిన తీరుననే, పూర్వము వ్యాసుడు సనత్కుమారుని అడిగెను. ఆ ప్రసంగమును ఉపమన్యుడు కూడా వినెను. వ్యాసుడు శివపూజాదులను విని లోకములకు హితమును చేయగోరి నాకు బోధించినాడు. మహాత్ముడగు ఉపమన్యుని నుండి దానిని శ్రీ కృష్ణుడు వినెను. పూర్వము బ్రహ్మచే చెప్పబడిన ఆ విషయమును నేను చెప్పగలను.

బ్రహ్మో వాచ ।

శృణు నారద వక్ష్యామి సంక్షేపాల్లింగపూజనమ్ ।
వక్తుం వర్షశతేనాపి న శక్యం విస్తరాన్మునే ॥
ఏవం తు శాంకరం రూపం సుఖం స్వచ్ఛం సనాతనమ్ ।
పూజయే త్వరయా భక్త్యా సర్వకామ ఫలాప్తయే ॥
దారిద్ర్యం రోగ దుఃఖం చ పీడనం శత్రు సంభవమ్ ।
పాపం చతుర్విధం తావద్యావన్నార్చ యతే శివమ్ ॥
సంపూజితే శివే దేవే సర్వదుఃఖం విలీయతే ।
సంపద్యతే సుఖం సర్వం పశ్చాన్ముక్తి రవాప్యతే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

నారదా! లింగపూజను సంక్షేపముగా చెప్పెదను వినుము. ఓ మహర్షీ! దానిని ి విస్తరముగా చెప్పుటకు వంద సంవత్సరములైనను చాలదు. మానవుడు సర్వకామనలను పొందుట కొరకై పరా భక్తితో సుఖకరము, శుద్ధము, సనాతనమునగు శంకరుని లింగరూపమును ఈ తీరున పూజించవలెను. దారిద్ర్యము, రోగము, దుఃఖము, శత్రుపీడ అనే నాల్గు విధముల పాపఫలములు మానవునకు శివుని అర్చించ నంతవరకు మాత్రమే ఉండును. మహాదేవుని పూజించినచో దుఃఖములన్నియు తొలగి, సర్వసుఖములు కలుగును. మరణించిన తరువాత ముక్తి కలుగును.

యో వై మానుష్య మా శ్రిత్య ముఖ్యం సంతానతస్సు ఖమ్ ।
తేన పూజ్యో మహాదేవ స్సర్వకార్యార్థ సాధకః ॥
బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా శ్శూద్రాశ్చ విధివత్క్రమాత్ ।
శంకరార్చాం ప్రకుర్వంతు సర్వకామార్థ సిద్ధయే ॥
ప్రాతః కాలే సముత్థాయ ముహూర్తే బ్రహ్మసంజ్ఞకే ।
గురోశ్చ స్మరణం కృత్వా శంభోశ్చైవ తథా పునః ॥
తీర్థానాం స్మరణం కృత్వా ధ్యానం చైవ హరేర పి ।
మ మాపి నిర్జరాణాం వై మున్యా దీనాం తథా మునే ॥

మానుష దేహమును పొంది ఏ వ్యక్తి ప్రధానముగా సంతాన సుఖమును కాంక్షించునో, అట్టివాడు సర్వకార్యములను సిద్ధింపజేయు మహాదేవుని కొలువ వలెను. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు కామనలన్నియు ఈడేరుటకై శంకరుని పూజించవలెను. ఓ మహర్షీ! ఉదయమే బ్రహ్మ ముహూర్తము నందు లేచి, గురువును, శంభుని పునః పునః స్మరించి, తీర్థములను స్మరించి, హరిని నన్ను, దేవతలను మరియు మునులను ధ్యానించవలెను.

తతః స్తోత్రం శుభం నామ గృహ్ణీ యా ద్విధిపూర్వకమ్ ।

తతోత్థాయ మలో త్సర్గం దక్షిణస్యాం చరేద్దిశిః ॥

ఏకాంతే తు విధిం కుర్యాన్మలో త్సర్గస్య యచ్ఛృతమ్ ।

తదేవ కథయామ్యద్య శృణ్వాధాయ మనో మునే ॥

శుద్ధాం మృదం ద్విజో లిప్యాత్పంచ వారం విశుద్ధయే ।

క్షత్రియశ్చ చతుర్వారం వైశ్యో వారత్రయం తథా ॥

శూద్రో ద్వివారం చ మృదం గృహ్ణీ యా ద్విధిశుద్ధయే ।

గుదే వాథ సకృల్లింగే వారమేకం ప్రయత్నతః ॥

తరువాత స్తోత్రమును పఠించి, పవిత్రమగు నామమును యథావిధిగా జపించవలెను. తరువాత లేచి మలవిసర్జన కొరకు దక్షిణము వైపునకు వెళ్లవలెను. ఏకాంతములో మలవిసర్జన చేయవలెను. ఓ మహర్షీ! ఆ విధిని ఇప్పుడు చెప్పెదను. మనస్సును లగ్నము చేసి వినుము. బ్రాహ్మణుడు శుద్ధి కొరకు శుద్ధమగు మట్టిని అయిదు సార్లు, క్షత్రియుడు నాలుగుసార్లు, వైశ్యుడు మూడుసార్లు, శూద్రుడు రెండు సార్లు గుదమును లేపము చేయవలెను. ఒకసారి గుహ్యమును ప్రయత్నముతో లేపము చేయవలెను.

దశవారం వామహస్తే సప్తవారం ద్వయోస్తదా ।

ప్రత్యేకం పాదయోస్తాత త్రివారం కరయోః పునః ॥

స్త్రీ భిశ్చ శూద్రవత్కార్యం మృదా గ్రహణముత్తమమ్ ।

హస్తౌ పాదౌ చ ప్రక్షాల్య పూర్వ వన్మృదయాహరేత్ ॥

దంతకాష్ఠం తతః కుర్యాత్స్వవర్ణ క్రమతో నరః ।

విప్రః కుర్యాద్దంత కాష్ఠం ద్వాదశాంగుల మానతః ॥

ఏకాదశాంగులం రాజా వైశ్యః కుర్యాద్దశాంగులమ్ ।

శూద్రో నవాంగులం కుర్యాదితి మానమిదం స్మృతమ్ ॥

వత్సా! ఎడమ చేతిని పదిసార్లు, రెండు చేతులను ఏడుసార్లు, పాదములను ఒక్కొక్క పర్యాయము, మరల చేతులను మూడుసార్లు ప్రక్షాళనము చేయవలెను. స్త్రీలు శూద్రుల వలెనే చేయవలెను. మట్టి శుద్ధికి ఉత్తమము. చేతులను, పాదములను మట్టితో శుద్ధి చేయవలెను. తరువాత మానవుడు తన వర్ణమునకు తగ్గ దంత కాష్ఠముతో దంతములను శుద్ధి చేయవలెను. బ్రాహ్మణుడు పన్నెండు అంగుళముల కాష్ఠమును, క్షత్రియుడు పదకొండు అంగుళముల కాష్ఠమును, వైశ్యుడు పది అంగుళముల కాష్ఠమును, శూద్రుడు తొమ్మిది అంగుళముల కాష్ఠమును ఉపయోగించవలెను.

కాలదోషం విచార్యైవ మనుదృష్టం వివర్జయేత్ ।

షష్ఠ్యాద్యా మాశ్చ నవమీ వ్రతమస్తం రవేర్దినమ్ ॥

తథా శ్రాద్ధదినం తాత నిషిద్ధం రదధావనే ।

స్నానం తు విధివత్కార్యం తీర్థాదిషు క్రమేణ తు ॥

దేశకాల విశేషణ స్నానం కార్యం సమంత్రకమ్ ।

ఆచమ్య ప్రథమం తత్ర ధౌతవస్త్రం చ ధారయేత్ ॥

ఏకాంతే సుస్థలే స్థిత్వా సంధ్యా విధిమథా చరేత్ ।

యథా యోగ్యం విధిం కృత్వా పూజావిధి మథారభేత్ ॥

కాలదోషమును విచారించి మనువు చెప్పిన విధముగా షష్టి, పాడ్యమి, అమావాస్య, నవమి, వ్రతదినము, సూర్యాస్తమయ కాలము, ఆదివారము, మరియు శ్రాద్ధదినములలో దంత ధావనము (కాష్ఠముతో) నిషిద్ధము. తీర్ధములలో యథావిధిగా స్నానమును చేయవలెను. దేశకాలములను బట్టి సమంత్రకముగా స్నానమును చేయవలెను. తరువాత ఏకాంతములో మంచి చోట కూర్చుండి సంధ్యను ఆచరించవలెను. తరువాత యోగ్యతను బట్టి నిత్యవిధిని పూర్తి చేసుకొని, తరువాత పూజావిధిని ఆరంభించవలెను.

మనస్సు సుస్థిరం కృత్వా పూజాగారం ప్ర విశ్య చ ।

పూజా విధిం సమాదాయ స్వాసనే హ్యు పవిశ్య వై ॥

న్యాసాదికం విధాయాదౌ పూజయే త్క్ర మశో హరమ్ ।

ప్రథమం చ గణాధీశం ద్వారపాలాం స్తథైవ చ ॥

ధిక్పాలాంశ్చ సుసంపూజ్య పశ్చాత్పీఠం ప్రకల్ప యేత్ ।

అథ వాఽష్టదలం కృత్వా పూజాద్రవ్యం స మీపతః ॥

ఉపవిశ్య తతస్తత్ర ఉపవేశ్య శివం ప్రభుమ్ ।

ఆచమనత్రయం కృత్వా ప్రక్షాల్య చ పునః కరౌ ॥

ప్రాణాయామత్రయం కృత్వా మధ్యే ధ్యాయేచ్చ త్ర్యంబకమ్ ।

పంచవక్త్రం దశభుజం శుద్ధ స్ఫటికసన్నిభమ్ ॥

సర్వాభరణ సంయుక్తం వ్యాఘ్ర చర్మోత్తరీయకమ్ ।

మనస్సును నిశ్చలము చేసుకొని, పూజా గృహములో ప్రవేశించి, పూజావిధిని ఆరంభించుటకై మంచి ఆసనముపై కూర్చుండి, న్యాసాదులనాచరించి శివుని క్రమముగా పూజించవలెను. ముందుగా గణపతిని, ద్వారపాలకులను, దిక్పాలకులను చక్కగా పూజించి, పీఠమును ఏర్పాటు చేయవలెను. లేదా, అష్టదళపద్మమును పూజా ద్రవ్యములకు సమీపమునందు రచించి, అక్కడ కూర్చుండి, శివప్రభువును కూర్చుండబెట్టి, మూడు సార్లు ఆచమనమును చేసి, మరల చేతులను శుద్ధి చేసుకొని, మూడు ప్రాణాయామములను చేయవలెను. వాటి మధ్యలో మూడు కన్నులు, ఐదు ముఖములు, పది చేతులు కలిగి, స్వచ్ఛమగు స్ఫటికమువలె భాసించునట్టియు, సర్వాభరణములు కలిగినట్టియు, వ్యాఘ్ర చర్మము ఉత్తరీయముగా గల శివుని ధ్యానించవలెను.

తస్య సారూప్యతాం స్మృత్వా దహిత్వాపం నరస్సదా ॥

శివం తతస్సముత్థాప్య పూజయేత్పరమేశ్వరమ్ ।

దేహశుద్ధిం తతః కృత్వా మూలమంత్రం న్యసేత్క్రమాత్ ॥

సర్వత్ర ప్రణవేనైవ షడంగ న్యాసమాచరేత్ ।

కృత్వా హృది ప్రయోగం చ తతః పూజాం సమారభేత్ ॥

పాద్యార్ఘ్యాచమనార్థం చ పాత్రాణి చ ప్రకల్పయేత్ ।

స్థాపయే ద్వివిధాన్ కుంభాన్ నవ ధీమాన్యథావిధి ॥

దర్భైరాచ్ఛాద్య తైరేవ సంస్థాప్యాభ్యుక్ష వారిణా ।

తేషు తేషు చ సర్వేషు క్షిపేత్తోయం సుశీతలమ్ ॥

శివునితో సదాసారూప్యమును భావించి మానవుడు పాపములను పొగొట్టుకొనవలెను. అపుడు పరమేశ్వరుడగు శివుని ఆహ్వానించి పూజించవలెను. శరీరమును పవిత్రము చేసుకొని వరుసగా మూలమంత్ర న్యాసమును చేయవలెను. ఓం కారముతో ఆరు అంగన్యాసములను చేయవలెను. పూజా ప్రయోగమును మనసునందిడుకొని పూజను ఆరంభించవలెను. పాద్య, అర్ఘ్య, ఆచమనముల కొరకు పాత్రల నుంచవలెను. బుద్ధిమంతుడు యథావిధిగా తొమ్మిది విభిన్న కలశములను ఉంచవలెను. వాటిని దర్భలయందుంచి, దర్భలతో కప్పి, జలముతో ప్రోక్షించి, ఆ కలశములన్నిటి యందు చల్లని నీటిని పోయవలెను.

ప్రణవేన క్షిపేత్తేషు ద్రవ్యాణ్యాలో క్య బుద్ధిమాన్ ।

ఉశీరం చందనం చైవ పాద్యే తు పరికల్పయేత్ ॥

జాతీకం కలకర్పూర వటమూల తమాలకమ్ ।

చూర్ణయిత్వా యథాన్యాయం క్షిపే దాచమనీయకే ॥

ఏతత్సర్వేషు పాత్రేషు దాపయేచ్చందనాన్వితమ్ ।

పార్శ్వ యోర్దేవదేవస్య నందీశం తు సమర్చయేత్ ॥

గంధైర్ధూపై స్తథా దీపైర్వివిధైః పూజయేచ్ఛివమ్ ।

లింగశుద్ధిం తతః కృత్వా ముదా యుక్తో నరస్తదా ॥

యథోచితం తు మంత్రౌఘైః ప్రణవాదినమోంతకైః ।

కల్పయేదాసనం స్వస్తి పద్మాది ప్రణవేన తు ॥

బుద్ధిమంతుడగు సాధకుడు ప్రణవమునుచ్చరించి ఆ కలశములలో ద్రవ్యముల నుంచవలెను. పాద్యకలశము నందు ఉశీరము (వట్టివేరు) ను, చందనమును వేయవలెను. మల్లె, మిరియాలు, కర్పూరము, మర్రిచెట్టు వేళ్లు, మరియు తమలపాకులను చూర్ణము చేసి ఆచమన కలశమునందుంచవలెను. మిగిలిన కలశములన్నిటియందు చందనమును వేయవలెను. దేవదేవుని పార్శ్వములయందు నందీశ్వరుని అర్చించవలెను. శివుని గంధము, ధూపము, దీపము ఇత్యాది ఉపచారములతో పూజించవలెను. తరువాత లింగమునుండి నిర్మాల్యమును తీసివేసి సాధకుడు ప్రీతితో కూడినవాడై, ఓంకారము ఆదియందు నమః అంతమునందు గల మంత్రములతో యథోచితముగా స్వస్తికాసనము, పద్మాసనము ఇత్యాదులను కల్పించవలెను.

తస్మా త్పూర్వదిశం సాక్షాదణిమామయమక్షరమ్ ।

లఘిమా దక్షిణం చైవ మహిమా పశ్చిమం తథా ॥

ప్రాప్తిశ్చైవోత్తరం పత్రం ప్రాకామ్యం పావకస్య చ ।

ఈశిత్వం నైర్ ఋతం పత్రం వశిత్వం వాయుగోచరే ॥

సర్వజ్ఞత్వం తథైశాన్యం కర్ణికా సోమ ఉచ్యతే ।

సోమస్యా ధస్తథా సూర్యస్తస్యాధః పావకస్త్వయమ్ ॥

ధర్మాదీనపి తస్యాధో భావతః కల్పయేత్ క్రమాత్ ।

అవ్యక్తాది చతుర్దిక్షు సోమస్యాంతే గుణత్రయమ్ ॥

సద్యోజాతం ప్రవక్ష్యా మిత్యావాహ్య పరమేశ్వరమ్ ।

ఆ పద్మము యొక్క తూర్పు దిక్కున గల పత్రము నాశము లేని అణిమా అనే సిద్ధి (సూక్ష్మరూపధారణ శక్తి) అనియు, దక్షిణ పత్రము లఘిమ (మిక్కిలి తేలిక అయ్యే శక్తి) అనియు, పశ్చిమ పత్రము మహిమ (పెద్ద రూపమును ధరించగలిగే శక్తి) అనియు, ఉత్తరపత్రము ప్రాప్తి (ఏ వస్తువునైననూ పొందగలిగే శక్తి) అనియు, ఆగ్నేయ పత్రము ప్రాకామ్యము (అమోఘ సంకల్పశక్తి) అనియు, నైర్ ఋతపత్రము ఈశిత్వము (సర్వోత్కృష్టత్వము) అనియు, వాయవ్య పత్రము వశిత్వము (జితేంద్రియత్వము) అనియు, ఈశాన్యపత్రము సర్వజ్ఞత్వమనియు, కర్ణిక చంద్రుడనియు చెప్పబడెను. చంద్రునికి క్రింద సూర్యుడు, ఆ క్రింద అగ్ని గలరు. ఆ క్రింద ధర్మార్థకామ మోక్షములను భావన చేయవలెను. నాలుగు దిక్కుల యందు అవ్యక్తము, మహత్త్వము, అహంకారము, పంచ భూతములు అను తత్త్వములను, చంద్రునికి పైన త్రిగుణములను భావన చేయవలెను. సద్యోజాతం ప్రవక్ష్యామి అను మంత్రముతో పరమేశ్వరుని ఆ వాహన చేయవలెను.

వామదేవేన మంత్రేణ తిష్ఠేచ్చై వాసనోపరి ॥

సాన్నిధ్యం రుద్రగాయత్ర్యా అఘోరేణ నిరో ధయేత్ ।

ఈశానం సర్వవిద్యానామితి మంత్రేణ పూజయేత్ ॥

పాద్యమాచమనీయం చ విధాయార్ఘ్యం ప్రదాపయేత్ ।

స్నాపయేద్విధినా రుద్రం గంధచందన వారిణా ॥

పంచగవ్యవిధానేన గృహ్యా పాత్రేఽభిమంత్ర్య చ ।

ప్రణవేనైవ గవ్యేన స్నాపయేత్పయసా చ తమ్ ॥

దధ్నా చ మధునా చైవ తథా చక్షురసన తు ।

ఘృతేన తు యథా పూజ్య సర్వకామహితావహమ్ ॥

వామదేవాయ అను మంత్రముతో శివునకు ఆసనము నీయవలెను. తత్పురుషాయ అను మంత్రముతో శివుని ధ్యానించి, అఘోరేభ్యః అను మంత్రముతో శివుని స్థిరుని చేయవలెను. ఈశానం సర్వ విద్యానామ్ అను మంత్రముతో పూజించవలెను. పాద్యమును, ఆచమనమును, అర్ఘ్యమును ఈయవలెను. గంధ జలముతో రుద్రుని యథావిధిగా అభిషేకించవలెను. పంచగవ్యములను పాత్రలో నుంచి, ప్రణవముతో అభిమంత్రించి

అభిషేకించవలెను. మరియు ఆవు పాలతో అభిషేకించవలెను. పెరుగు, తేనె, చెరుకు రసము, నేయి అను ద్రవ్యములతో అభిషేకించినచో, కామనలన్నియు ఈడేరి హితము చేకూరును.

పుణ్యై ర్ద్రవ్యైర్మహాదేవం ప్రణవేనాభి షేచయేత్ ।
పవిత్రజల భాండేషు మంత్రిస్తోయం క్షిపేత్తతః ॥
శుద్ధీకృత్య యథాన్యాయం సితవ స్త్రణ సాధకః ।
తావదూరం న కర్తవ్యం న యావచ్చందనం క్షిపేత్ ॥
తందులైస్సుందరైస్తత్ర పూజయేచ్ఛంకరం ముదా ।
కుశాపామార్గ కర్పూర జాతి చంపకపాటలైః ॥
కరవీరైస్సితైశ్చైవ మల్లికాకమలోత్పలైః ।
అపూర్వ పుష్పై ర్వివిధైశ్చంద నాద్యై స్తథైవ చ ॥

పుణ్య ద్రవ్యములతో ప్రణవోచ్చారణ పూర్వకముగా మహాదేవుని అభిషేకిం◌ంచవలెను. తరువాత పవిత్ర కలశముల యందు మంత్ర పూర్వకముగా జలము నుంచవలెను. సాధకుడు ఆ జలమును తెల్లని వస్త్రముతో వడకట్టి శుద్ధి చేయవలెను. శివునకు చందనమును అర్పించువరకు ఆ జలమును దూరము చేయరాదు. అపుడు శంకరుని ఆనందముగా చక్కని అక్షతలతో పూజించవలెను. దర్భలు, అపామార్గ పుష్పములు, తెల్లని మల్లెలు, ముద్ద సంపెంగలు, పాటలు పుష్పములు, తెల్ల గన్నేరు పువ్వులు, మల్లెలు, పద్మములు, కలువలు ఇత్యాది వివిధ పుష్పములతో, చందనాదులతో పూజించవలెను.

జలేన జలధారాం చ కల్పయేత్పరమేశ్వరే ।
పాత్రైశ్చ వివిధైర్దేవం స్నాపయేచ్చ మహేశ్వరమ్ ॥
మంత్రపూర్వం ప్రకర్తవ్యా పూజా సర్వఫలప్రదా ।
మంత్రాంశ్చ తుభ్యం తాంస్తాత సర్వకామార్థ సిద్ధయే ॥
ప్రవక్ష్యామి సమాసేన సావధానతయా శృణు ।
పావమానేన మంత్రేణ తథా వాఙ్మ ఇత్యనేన చ ॥
రుద్రేణ నీలరుద్రేణ సుశుక్లేన శుభేన చ ।
హోతారేణ తథా శీర్ష్ణా శుభేనాథర్వణేన చ ॥
శాంత్యా వాథ పునశ్శాం త్యా భారుణ్ డేనా రుణేన చ ।
అర్థా భీష్టేన సామ్నా చ తథా దేవవ్రతేన చ ॥
రథం తరేణ పురుషేణ సూక్తేన యుక్తేన చ ।
మృత్యుంజయేన మంత్రేణ తథా పంచాక్షరేణ చ ॥
జలధారాస్సహస్రేణ శతేనై కోత్తరేణ వా ।
కర్తవ్యా వేదమార్గేణ నామభిర్వాథ వా పునః ॥

పరమేశ్వరునిపై పడునట్లు జలధారను కల్పించవలెను. వివిధ కలశములలోని జలముతో మహేశ్వరునకు అభిషేకము చేయవలెను. సమంత్రకముగా చేసే పూజ సర్వ ఫలముల నిచ్చును. ఓ వత్సా! కోర్కెలన్నియూ ఈడేరుట కొరకై నీకు ఆ మంత్రములను సంగ్రహముగా చెప్పెదను. సావధానముగా వినుము. పవమాన సూక్తము, వాజ్మే ఇత్యాది మంత్రము, రుద్ర నీలరుద్ర మంత్రములు, శుక్లయజుర్వేద మంత్రములు, శుభకరములగు ఋగ్వేద మంత్రములు, మరియు అథర్వ శీర్ష మంత్రములు, వివిధ వేదశాఖలలోని శాంతి మంత్రములు, భరుండ మంత్రములు, అరుణ మంత్రములు, అభీష్టసామ, దేవ వ్రతసామ, రథంతర సామ, పురుషసూక్తము, మృత్యుంజయ మంత్రము, పంచాక్షరి ఇత్యాది మంత్రములతో, వేయి జలధారలతో, లేదా నూట ఎనిమిది జలధారలతో అభిషేకించవలెను. ఇది వేదమార్గము. నామములతో నైననూ పూజించవచ్చును.

తతశ్చందనపుష్పాది రోపణీయం శివోపరి ।
దాపయేత్ప్రణవేనైవ ముఖవాసాదికం తథా ॥
తతస్స్ఫటిక సంకాశం దేవం నిష్కలమక్షయమ్ ।
కారణం సర్వలోకానాం సర్వలోకమయం పరమ్ ॥
బ్రహ్మేంద్రో పేంద్ర విష్ణ్వాద్యైరపి దేవైరగోచరమ్ ।
వేదవిద్భిర్హి వేదాంతే త్వగోచరమితి స్మృతమ్ ॥
ఆదిమధ్యాంతరహితం భేషజం సర్వరోగిణామ్ ।
శివతత్త్వమితి ఖ్యాతం శివలింగే వ్యవస్థితమ్ ॥
ప్రణవేనైవ మంత్రేణ పూజయేల్లింగమూర్ధని ।

తరువాత చందనము, పుష్పములు, తాంబూలము మొదలగు వాటిని శివునకు ఓం కారముతో ో అర్పించవలెను. తరువాత స్ఫటికమువలె తెల్లని వాడు, అంశములు లేనివాడు, నాశము లేనివాడు, సర్వలోకములకు కారణుడు, సర్వలో కస్వరూపుడు, సర్వోత్కృష్టుడు, బ్రహ్మ, ఇంద్రుడు, ఉపేంద్రుడగు విష్ణువు మొదలగు దేవతలకు కూడ గోచరము కానివాడు, ఉపనిషత్తులలో వేదవేత్తలచే అగోచరుడు అని వర్ణింపబడిన వాడు, ఆది, మధ్యము, అంతములు లేనివాడు, సర్వరోగములకు వైద్యుడు, సర్వమంగళకరమగు తత్త్వమని ప్రఖ్యాతి గాంచిన వాడు, శివలింగమునందుండు వాడు అగు మహాదేవుని లింగము నందు ఓం కారముచే పూజించవలెను.

ధూపై ర్దీపైశ్చ నైవేద్యై స్తాంబూలై స్సుందరైస్తథా ॥
నీరాజనేన రమ్యేణ యథోక్త విధినా తతః ।
నమస్కారై స్తవై శాన్యై ర్మంత్రై ర్నానావిధైరపి ॥
అర్ఘ్యం దత్వా తు పుష్పాణి పాదయోస్సువికీర్య చ ।
ప్రణిపత్య చ దేవేశ మాత్మ నారాధయేచ్ఛివమ్ ॥
హస్తే గృహీత్వా పుష్పాణి సముత్థాయ కృతాంజలిః ।
ప్రార్థయేత్పున రీశానం మంత్రేణానేన శంకరమ్ ॥
అజ్ఞానాద్యది వా జ్ఞానా జ్జపపూజాదికం మయా ।
కృతం తదస్తు సఫలం కృపయా తవ శంకర ॥

ధూపదీపనైవేద్యములతో, అందమగు తాంబూలములతో, మరియు రమ్యమగు నీరాజనముతో యథావిధిగా పూజించి తరువాత నమస్కారమును చేసి, ఇతర మంత్రములతో స్తుతించి, అర్ఘ్యమును ఇచ్చి, పాదముల యందు పుష్పములను జల్లి, సాష్టాంగ ప్రణామమును చేసి, మనస్సులో దేవదేవుడగు శివుని ధ్యానించవలెను. చేతిలో పుష్పములను తీసుకొని, లేచి నిలబడి, దోసిలి యొగ్గి ఈ క్రింది మంత్రముతో మరల శంకరుని ప్రార్థించవలెను. హే శంకరా! తెలిసి గాని, తెలియక గాని నేను చేసిన జపపూజాదులు నీ దయచే సఫలమగు గాక!

పఠిత్వైవం చ పుష్పాణి శివోపరి ముదా న్యసేత్ ।
స్వస్త్యయనం తతః కృత్వా హ్యాశిషో వివిధాస్తథా ॥
మార్జనం తు తతః కార్యం శివస్యోపరి వై పునః ।
నమస్కారం తతః క్షాంతిం పునరాచమనాయ చ ॥
అఘోచ్చారణ ముచ్చార్య నమస్కారం ప్రకల్పయేత్ ।
ప్రార్థయేచ్చ పునస్తత్ర సర్వభావ సమన్వితః ॥
శివే భక్తిశ్శివే భక్తిశ్శివే భక్తిర్భవే భవే ।
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ॥
ఇతి సంప్రార్థ్య దేవేశం సర్వసిద్ధి ప్రదాయకమ్ ।
పూజయేత్పరయా భక్త్యా గలనాదైర్విశేషతః ॥

ఈ విధముగా పఠించి, ఆ పుష్పములను ఆనందముతో శివునిపై నుంచవలెను. తరువాత స్వస్తి మంత్రములను పఠించి, వివిధములగు ఆశీస్సులను కోరవలెను. తరువాత శివునిపై మరల జలమును ప్రోక్షించవలెను. తరువాత నమస్కారమును చేసి, అపరాధ క్షమాపణను చెప్పి, మరల ఆచమనమును చేయవలెను. అఘోర మంత్రమునుచ్చరించి నమస్కారమును చేయవలెను. మరల పూర్ణ శ్రద్ధతో గూడి ప్రార్థించవలెను. ప్రతిజన్మలో శివుని యందు దృఢమగు భక్తి కలుగవలెను. నాకు మరియొక శరణు లేదు. నీవే నాకు శరణు. సర్వసిద్ధులను ఇచ్చే దేవదేవుని ఈ తీరున ప్రార్థించి, జయజయ ధ్వానములను చేయుచూ పరమశ్రద్ధతో పూజించవలెను.

నమస్కారం తతః కృత్వా పరివార గణైస్సహ ।

ప్రహర్షమతులం లబ్ధ్వా కార్యం కుర్యాద్య థాసుఖమ్ ॥

ఏవం యః పూజయేన్నిత్యం శివభక్తిపరాయణః ।

తస్య వై సకలా సిద్ధిర్జాయతే తు పదే పదే ॥

వాగ్మీ స జాయతే తస్య మనో భీష్టఫలం ధ్రువమ్ ।

రోగం దుఃఖం చ శోకం చ హ్యుద్వేగం కృత్రిమం తథా ॥

కౌటిల్యం చ గరం చైవ యద్య ద్దుఃఖముపస్థితమ్ ।

తద్దుఃఖం నాశయత్యేవ శివః శివకరః పరః ॥

తరువాత కుటుంబ సభ్యులతో కలిసి నమస్కరించి, గొప్ప ఆనందమును పొం◌ంది, సుఖముగా మిగిలిన కార్యములను చేసుకొనవలెను. ఈ విధముగా ఎవడైతే శివభక్తితో నిండిన హృదయము గలవాడై నిత్యము పూజించునో, వానికి అడుగడుగునా అన్ని కార్యములు సిద్ధించును. ఆతడు గొప్ప వక్త యగును. ఆతని మనస్సులోని కోర్కెలన్నియూ నిశ్చయముగా నీడేరును. రోగము, శోకము, కృత్రిమమగు ఉద్వేగము, మోసము, విషము ఇత్యాది ఆపదలు ఏవి సంప్రాప్తమైననూ, పరమమంగళకరుడగు శివుడు ఆ దుఃఖములను నిశ్చయముగా నాశము జేయును.

కల్యాణం జాయతే తస్య శుక్లపక్షే యథా శశీ ।

వర్ధతే సద్గుణస్తత్ర ధ్రువం శంకర పూజనాత్ ॥

ఇతి పూజావిధిశ్శంభోః ప్రోక్తస్తే మునిసత్తమ ।

అతః పరం చ శుశ్రూషుః కిం ప్రష్టాసి చ నారద ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే ద్వితియాయాం రుద్ర సంహితాయాం ప్రథమ ఖండే సృష్ట్యు పఖ్యానే శివపూజా విధి వర్ణనం నామ ఏకదశోఽధ్యాయః.

శంకరుని పూజించు భక్తునికి మంగళములు కలుగును. ఆతని సద్గుణము శుక్లపక్షమునందలి చంద్రుని వలె వృద్ధినొందును. ఓ మహర్షీ! నారదా! నీకింతవరకు శివపూజావిధిని చెప్పితిని. ఇంకనూ వినే కోరిక యున్నచో ప్రశ్నించుము.

శ్రీ శివ మహా పురాణములో రెండవది యగు రుద్ర సం హిత యందలి సృష్ట్యుయు పాఖ్యానమనే మొదటి ఖండములో శివపూజావిధి వర్ణనమనే నందు శివపూజావిధి వర్ణనమనే పదకొండవ అధ్యాయము ముగిసినది.

12 – సార, అసార వస్తు విచారము

నారద ఉవాచ:

బ్రహ్మన్ ప్రజాపతే తాత ధ్యన్యస్త్వం శివసక్తధీః ।
ఏత దేవ పునస్సమ్యగ్ బ్రూహిమే విస్తరాద్విధే ॥

నారదుడు ఇట్లు పలికెను –

ఓ ప్రజాపతీ! తండ్రీ! శివుని యందు లగ్నమైన మనస్సు గల నీవు ధన్యుడవు. హే బ్రహ్మన్! ఈ విషయమునే మరల వివరముగా చెప్పుము.

బ్రహ్మోవాచ ।

ఏకస్మిన్ సమయే తాత ఋషీనాహూయ సర్వతః ।
నిర్జరాంశ్చావదం ప్రీత్యా సువచః పద్మ సంభవః ॥
యది నిత్యసుఖే శ్రద్ధా యది సిద్ధేశ్చ కాముకాః ।
ఆగంతవ్యం మయా సార్ధం తీరం క్షీరపయోనిధీః ॥
ఇత్యేతద్వచనం శ్రుత్వా గతాస్తే హి మయా సహ ।
యత్రాస్తే భగవాన్ విష్ణుస్సర్వేషాం హితకారకః ॥
తత్ర గత్వా జగన్నాథం దేవదేవం జనార్దనమ్ ।
ఉపతస్థుస్సురా నత్వా సుకృతాంజలయో మునే ॥
తాన్ దృష్ట్వా చ తదా విష్ణు ర్బ్రహ్మాద్యానమరాన్ స్థితాన్ ।
స్మరన్ శివపదాం భోజమబ్రవీత్పరమం వచః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

వత్సా! ఒకప్పుడు పద్మ సంభవుడనగు నేను అన్ని చోట్ల నుండి ఋషులను, దేవతలను ఆహ్వానించి వారితో ప్రేమగా నిట్లంటిని. మీకు శాశ్వత సుఖమునందు శ్రద్ధ, మోక్షమునందు ఇచ్ఛ ఉన్నచో నాతో పాలసముద్ర తీరమునకు రండు. ఈ మాటను విని వారు నాతో బయల్దేరిరి. సర్వులకు హితమును చేసే విష్ణు భగవానుడు గల చోటికి వెళ్లితిమి. ఓ మహర్షీ! అచటకు వెళ్లి, జగన్నాథుడు, దేవదేవుడునగు జనార్దనుని నమస్కరించి, దేవతలు దోసిలి యొగ్గి దగ్గరకు వెళ్లిరి, అపుడు విష్ణువు ఆ బ్రహ్మాది దేవతలను చూచి, శివుని పాదపద్మములను స్మరించి, ఈ శ్రేష్ఠవచనములను పలికెను.

విష్ణు రువాచ ।

కిమర్థ మాగతా యూయం బ్రహ్మాద్యాశ్చ సురర్షయః ।
సర్వం వదత తత్ప్రీత్యా కిం కార్యం విద్యతేఽధునా ॥

విష్ణువు ఇట్లు పలికెను –

దేవశ్రేష్ఠులగు మీరు బ్రహ్మతో గూడి ఇచటకు వచ్చుటకు గల ప్రయోజనమును ప్రీతితో పూర్ణముగా చెప్పుడు. నేనిప్పుడు చేయదగిన పనియేది?

బ్రహ్మోవాచ ।

ఇతి పృష్టా స్తదా తేన విష్ణునా చ మయా సురాః ।
పునః ప్రణమ్య తం ప్రీత్యా కిం కార్యం విద్యతేఽధునా ॥
వినివేదయితుం కార్యం హ్యబ్రువన్వచనం శుభమ్ ।

బ్రహ్మ ఇట్లు పలికెను -

విష్ణువు ఇట్లు ప్రశ్నించగా, దేవతలు నాతో గూడి మరల ఆయనకు ప్రణమిల్లి, తాము కోరే కార్యమును నివేదించుటకై ఈ శుభమగు మాటలను పలికిరి.

దేవా ఉవాచ ।

నిత్యం సేవా తు కస్యైవ కార్యా దుఃఖాపహారిణీ ॥
ఇత్యేతద్వచనం శ్రుత్వా భగవాన్భక్త వత్సలః ।
సామరస్య మమ ప్రీత్యా కృపయా వాక్యమబ్రవీత్ ॥

దేవతలు ఇట్లు పలికిరి -

నిత్యము ఎవరిని సేవించినచో దుఃఖములు తొలగును? భక్తవత్సలుడగు విష్ణుభగవానుడు ఈ మాటను విని దేవతలతో గూడిన నాతో ప్రేమతో నిట్లు పలికెను.

శ్రీ భగవానువాచ ।

బ్రహ్మన్ శృణు సురై స్సమ్యక్ శ్రుతం చ భవతా పురా ।
తథాపి కథ్యతే తుభ్యం దేవేభ్యశ్చ తథా పునః ॥
దృష్టం చ దృశ్యతేఽద్యైవ కిం పునః పృచ్ఛ్యతేఽధునా ।
బ్రహ్మన్ దేవైస్సమస్తై బహుధా కార్యతత్పరైః ॥
సేవ్య స్సేవ్యస్సదా దేవశ్శంకరస్సర్వ దుఃఖహా ।
మమాపి కథితం తేన బ్రహ్మణోఽపి విశేషతః ॥
ప్రస్తుతం చైవ దృష్టం వస్సర్వం దృష్టాంతమద్భుతమ్ ।
త్యాజ్యం తదర్చనం నైవ కదాపి సుఖమీప్సుభిః ॥

శ్రీ భగవానుడిట్లు పలికెను -

ఓ బ్రహ్మా! వినుము. పూర్వము నీవు, మరియు దేవతలు పూర్తిగా వినియుంటిరి. అయిననూ, నీకు, దేవతలకు మరల చెప్పుచున్నాను. దీనిని మీరు ఇది వరలో చూచియున్నారు. ఇప్పుడు చూచుచున్నారు. మరల ఇప్పుడు ఏల ప్రశ్నించుచున్నారు? ఓ బ్రహ్మా! వివిధ కార్యముల యందు నిమగ్నమైయున్న దేవతలందరు సర్వదా సర్వదుఃఖములను పోగొట్టే శంకరదేవుని సేవించవలెను. ఈ విషయమును ఆయన నాకు, బ్రహ్మకు ప్రత్యేకముగా చెప్పియున్నాడు. అద్భుతమగు దృష్టాంతము (లింగావిర్భావము) ను మీరు చూచియే యున్నారు: మీరు సుఖమును కోరువారైనచో, శివార్చనను ఏనాడూ విడువకుడు.

సంత్యజ్య దేవదేవేశం లింగమూర్తిం మహేశ్వరమ్ ।
దారపుత్రా స్తథైవైతే నష్టాస్తే౽పి సబాంధవాః ॥
మయా చ మోహితాస్తే వై మాయయా దూరతః కృతాః ।
సర్వే వినష్టాః ప్రధ్వస్తాశ్శివేన రహితా యదా ॥
తస్మాత్సదా పూజనీయో లింగమూర్తి ధరో హరః ।
సేవనీయో విశేషేణ శ్రద్ధయా దేవసత్తమః ॥
శర్వ లింగార్చనాదేవ దేవా దైత్యాశ్చ సత్తమాః ।
అహం త్వం చ తథా బ్రహ్మన్ కథం తద్విస్మృతం త్వయా ॥

దేవదేవుడగు మహేశ్వరుని లింగమూర్తిని విడిచిన వారు భార్య, పిల్లలు మరియు బంధువులతో గూడి వినాశమును పొందెదరు. వారిని నేను మాయచే మోహింపజేసి నాకు దూరమగునట్లు జేసెదను. శివుని వీడిన అట్టి వ్యక్తులు అందరు సర్వమును పోగొట్టుకొని వినాశమును పొందెదరు. కావున లింగాకారమును ధరించిన శివుని సర్వదా పూజించవలెను. దేవోత్తముడగు శివుని ప్రత్యేక శ్రద్ధతో సేవించవలెను. శివలింగార్చన వలననే దేవతలు, రాక్షసులు, నేను, మరియు నీవు గొప్పవారమైతిమి. ఓ బ్రహ్మా! నీవు ఈ విషయమునేట్లు విస్మరించితివి?

తల్లింగమర్చయేన్నిత్యం యేన కేనాపి హేతునా ।
తస్మాద్బ్రహ్మన్ సురాశ్శర్వస్సర్వకామఫలేప్సయా ॥
సా హానిస్తన్మహాచ్ఛిద్రం సాంధతా సా చ ముగ్ధతా ।
యన్ముహూర్తం క్షణం వాపి శివం నైవ సమర్చయేత్ ॥
భవ భక్తిపరా యే చ భవప్రణత చేతసః ।
భవ సంస్మర ణా యే చ న తే దుఃఖస్య భాజనాః ॥

ఓ బ్రహ్మా! దేవతలారా! కారణమేదైనా, కోర్కెలన్నియూ ఈడేరుటకై నిత్యము◌ు శివలింగమును అర్చించవలెను. ముహూర్తకాలముగాని, క్షణకాలము గాని శివుని అర్చించనిచో, అది హానిని కలిగించును. అది మహా దోషము. అది అజ్ఞానము. అది మోహము. శివుని యందు దృఢమగు భక్తి గలవారు, శివునకు మనసా నమస్కరించువారు, మరియు శివుని స్మరించువారు దుఃఖ భాజనులు కారు.

భవనాని మనో జ్ఞాని మనోజ్ఞా భరణా స్స్త్రియః ।
ధనం చ తుష్టి పర్యంతం పుత్ర పౌత్రాది సంతతిః ॥
ఆరోగ్యం చ శరీరం చ ప్రతిష్ఠాం చాప్యలౌకికీమ్ ।
యే వాంఛంతి మహాభాగాస్సుఖం వా త్రిదశాలయమ్ ।।
అంతే ముక్తి ఫలం చైవ భక్తిం వా పరమేశితుః ।
పూర్వ పుణ్యాతిరేకేణ తే౽ర్చయంతి సదాశివమ్ ॥

సుందరమగు భవనములను, సుందరమగు ఆభరణములను, స్త్రీలను, చాలు అనే టంతటి ధనమును, పుత్రులు పౌత్రులు మొదలగు సంతానమును, ఆరోగ్యమును, దృఢమగు శరీరమును, దివ్యమగు యశస్సును, స్వర్గలోక సుఖమును, అంతమునందు ముక్తిని, లేదా పరమేశ్వరుని యందు భక్తిని గోరు పుణ్యాత్ములు అతి శయించిన పూర్వపుణ్య ప్రభావముచే సదాశివుని అర్చించెదరు.

యోఽర్చయేచ్ఛివలింగం వై నిత్యం భక్తి పరాయణః ।

తస్య వై సఫలా సిద్ధిర్న స పాపైః ప్రయుజ్యతే ॥

నిత్యము శివలింగమును భక్తి శ్రద్ధలతో అర్చించే మానవుడు సంసిద్ధుడగును. పాపము లాతనిని స్పృశించవు.

ఇత్యుక్తాశ్చ తదా దేవాః ప్రణిపత్య హరిం స్వయమ్ ।

లింగాని ప్రార్థయామాసుస్సర్వకామాప్తయే నృణామ్ ॥

తచ్ఛృత్వా చ తదా విష్ణుర్విశ్వ కర్మాణమబ్రవీత్ ।

అహం చ ముని శార్దూల జీ వోద్ధార పరాయణః ॥

విశ్వకర్మన్ యథా శంభోః కల్పయిత్వా శుభాని చ ।

లింగాని సర్వదేవే భ్యో దేయాని వచనాన్మమ ॥

లింగాని కల్పయిత్వైవ మధికారాను రూపతః ।

విశ్వకర్మా దదౌ తేభ్యో నియోగాన్మమ వా హరేః ॥

విష్ణువు ఈ తీరున పలుకగా, దేవతలు ఆయనకు నమస్కరించి, మానవుల సర్వకామనలు ఈడేరు ుట కొరకై లింగములను ప్రార్థించిరి. ఓ మునిశ్రేష్ఠా! ఆ మాటలను విని, జీవులను ఉద్ధరించుటయే పరమలక్ష్యముగా గల విష్ణువు, మరియు నేను విశ్వకర్మతో నిట్లంటిమి. ఓ విశ్వకర్మా! నా శాసనముచే నీవు శంభుని మంగళకరములగు లింగములను నిర్మించి దేవతలందరికీ ఈయవలెను. విశ్వకర్మ నాయొక్క ఆజ్ఞచేత, లేదా విష్ణువు ఆజ్ఞచేత అధికారమునకు తగిన విధముగా లింగములను నిర్మించి వారికిచ్చెను.

తదేవ కథాయామ్య ద్య శ్రూయతా మృషిసత్తమ ।

పద్మరాగమయం శక్రో హేమ విశ్రవసస్సుతః ॥

పీతం మణిమయం ధర్మో వరుణశ్యామలం శివమ్ ।

ఇంద్రనీలమయం విష్ణుర్బ్రహ్మా హేమమయం తథా ॥

విశ్వేదేవాస్తథా రౌప్యం వసవశ్చ తథైవ చ ।

ఆరకూడమయం వాపి పార్థివం హ్యశ్వినౌ మునే ॥

లక్ష్మీశ్చ స్ఫాటికం దేవీ హ్యాది త్యాస్తామ్ర నిర్మితమ్ ।

మౌక్తికం సోమరాజో వై వజ్రలింగం విభావసుః ॥

ఓ మహర్షీ! ఆ వివరములను ఇప్పుడు చెప్పెదను. వినుము. ఇంద్రుడు పద్మరాగ లింగమును, కుబేరుడు బంగరు లింగమును, యముడు పచ్చని మణిలింగమును, వరుణుడు శుభకరమగు శ్యామవర్ణము గల లింగమును, విష్ణువు ఇంద్రనీల మాణిక్య నిర్మితమైన లింగమును, బ్రహ్మ బంగరు లింగమును, విశ్వ దేవతలు వెండి లింగమును, వసువులు ఇత్తడి లింగమును, అశ్వినీ దేవతలు పార్థివ లింగమును, లక్ష్మీదేవి స్పాటిక లింగమును, ఆదిత్యులు రాగి లింగమును, చంద్రుడు ముత్యపు లింగమును, అగ్ని వజ్ర లింగమును పొందెను.

మృణ్మయం చైవ విప్రేంద్రా విప్రపత్న్య స్తథైవ చ ।
చందనం చ మయో నాగాః ప్రవాలమ యమాదరాత్ ॥
నవనీతమయం దేవీ యోగీ భస్మమయం తథా ।
యక్షా దధిమయం లింగం ఛాయా పిష్టమయం తథా ॥
శివలింగం చ బ్రహ్మాణీ రత్నం పూజయతి ధ్రువమ్ ।
పారదం పార్థివం బాణ స్సమర్చతి పరేఽపి వా ॥
ఏవం విధాని లింగాని దత్తాని విశ్వకర్మణా ।
తే పూజయంతి సర్వే వై దేవా ఋషి గణాస్తథా ॥

విప్రశ్రేష్ఠులు, వారి పత్నులు మట్టితో చేసిన లింగములను, మయుడు చందన లింగమును, నాగులు పగడపు. లింగములను ఆదరముతో స్వీకరించిరి. శచీ దేవి వెన్నతో చేసిన లింగమును, యోగులు భస్మలింగమును, యక్షులు పెరుగు లింగమును, ఛాయాదేవి పిండి లింగమును, సరస్వతి రత్నలింగమును పూజించిరి. బాణుడు పాదరసలింగమును పూజించెను. ఇతరులు కూడ ఆ లింగమును పూజించేదరు. విశ్వకర్మ ఆ విధముగా నానా లింగముల నీయగా, అందరు దేవతలు, ఋషులు పూజించుచున్నారు.

విష్ణుర్దత్వా చ లింగాని దేవేభ్యో హితకామ్యయా ।
పూజావిధిం సమాచష్ట బ్రహ్మ ణే మే పినాకినః ॥
తచ్ఛ్రుత్వా వచనం తస్య బ్రహ్మాహం దేవసత్త మైః ।
ఆగచ్ఛం చ స్వకం ధామ హర్ష నిర్భరమానసః ॥
తత్రా గత్య ఋషీన్ సర్వాన్ దేవాంశ్చా హం తథా మునే ।
శివ పూజా విధిం సమ్యగబ్రువం సక లేష్ట దమ్ ॥

సర్వుల హితమును గోరి విష్ణువు నాకు, దేవతలకు లింగములనిచ్చి పినాకధారియగు ు శివుని పూజావిధిని వివరించెను. విష్ణువు యొక్క ఉపదేశమును విన్న తరువాత బ్రహ్మనగు నేను దేవతలతో కూడి ఆనందముతో నిండిన అంతరంగము గలవాడనై నా ధామమునకు తిరిగి వచ్చితిని. ఓ మహర్షీ ! తిరిగి వచ్చిన తరువాత నేను దేవతలకు, ఋషులకు అందరికి, సకలకామనల నీడేర్చు శివపూజావిధిని చక్కగా వివరించితిని.

బ్రహ్మోవాచ।

శ్రూయతా మృషయ స్సర్వే సామరాః ప్రేమతత్పరాః ।
శివపూజా విధిం ప్రీత్యా కథయే భుక్తిముక్తిదమ్ ॥
మానుషం జన్మ సంప్రాప్యం దుర్లభం సర్వజంతుషు ।
తత్రాపి సత్కులే దేవా దుష్ప్రాప్యం చ మునీశ్వరాః ॥
అవ్యంగం చైవ విప్రేషు సాచారేషు సపుణ్యతః ।
శివసంతోష హేతోశ్చ కర్మ స్వోక్తం సమాచరేత్ ॥
యద్య జ్జాతి సముద్దిష్టం తత్తత్కర్మ న లంఘయేత్ ।
యావద్దానస్య సంపత్తి స్తావత్కర్మ సమావహేత్ ॥

ఓ ఋషులారా! మీరందరు ప్రేమ నిండిన హృదయము గలవారై దేవతలతో గూడి వినుడు. భుక్తిని, ముక్తిని ఇచ్చే శివపూజావిధిని ప్రీతితో చెప్పెదను. ఓ మునిశ్రేష్ఠులారా! దేవతలారా! సర్వప్రాణులలో మనుష్య జన్మ మిక్కిలి దుర్లభము. మనుష్యులలో సత్కులములో జన్మించుట మరింత దుర్లభము. సదాచారులగు విప్రుల ఇంటిలో జన్మ పుణ్యము వలననే లభించును. మానవులు తమకు విహితమైన వర్ణాశ్రమ ధర్మములను శివుని సంతోషము కొరకై ఆచరించవలెను. విహితకర్మను వీడరాదు. ఉన్న సంపదకు తగ్గట్లుగా దానము చేయవలెను.

కర్మయజ్ఞ సహస్రేభ్య స్తపోయజ్ఞో విశిష్యతే ।
తపో యజ్ఞ సహస్ర భ్యో జపయజ్ఞో విశిష్యతే ॥
ధ్యానయ జ్ఞాత్పరం నాస్తి ధ్యానం జ్ఞానస్య సాధనమ్ ।
యతస్సమరసం స్వేష్టం యోగీ ధ్యానేన పశ్యతి ॥
ధ్యానయజ్ఞ రతస్యాస్య సదా సంనిహితశ్శివః ।
నాస్తి విజ్ఞానినాం కించిత్ప్రాయశ్చిత్తాది శోధనమ్ ॥
విశుద్ధా విద్యయా యే చ బ్రహ్మన్ బ్రహ్మవిదో జనాః ।
నాస్తి క్రియా చ తేషాం వై సుఖం దుఃఖం విచారతః ॥

వేయి కర్మ యజ్ఞముల కంటె ఒక తపోయజ్ఞము గొప్పది. వేయి తపోయజ్ఞముల కంటె ఒక జపయజ్ఞము గొప్పది. ధ్యానము కంటే గొప్ప. యజ్ఞము లేదు. ధ్యానము జ్ఞానమునకు సాధనము. ఏలయనగా, యోగి ధ్యానము చేత తన ఇష్ట దైవమును దర్శించి, సమరసతను పొందును. ధ్యానయ జ్ఞనిష్టుడగు యోగికి శివుడు సర్వదా సన్నిహితుడై యుండును. విజ్ఞానులకు శుద్ధి కొరకై ప్రాయశ్చిత్తాదులతో పని లేదు. బ్రహ్మవేత్తలకు జ్ఞానమే శుద్ధి కారణము. వారికి కర్మలతో పనిలేదు. వారు సుఖ దుఃఖములను సరుకు జేయరు.

ధర్మా ధర్మౌ జపో హోమో ధ్యానం ధ్యానవిధిస్తథా ।

సర్వదా నిర్వికారాస్తే విద్యయా చ తయామరాః ॥

పరానందకరం లింగం విశుద్ధం శివమక్షరమ్ ।

నిష్కలం సర్వగం జ్ఞేయం యోగినాం హృది సంస్థితమ్ ॥

లింగం ద్వివిధం ప్రోక్తం బాహ్యమాభ్యంతరం ద్విజాః ।

బాహ్యం స్థూలం సముద్దిష్టం సూక్ష్మమాభ్యంతరం మతమ్ ॥

కర్మ యజ్ఞ రతా యే చ స్థూలలింగార్చనే రతాః ।

అసతాం భావనార్థాయ సూక్ష్మేణ స్థూల విగ్రహాః ॥

వారు ధర్మా ధర్మములకు, జపహోమములకు, ధ్యానమునకు, ధ్యానవిధికీ అతీతు ులు. జ్ఞానముచే అమరులైన వారు సర్వదా వికార రహితులై యుందురు. పరమానందమునిచ్చునది, విశుద్ధమైనది, మంగళకరమైనది, నాశరహితమైనది, సర్వవ్యాపకము అగు నిరాకారలింగము యోగుల హృదయములో నుండునని తెలియదగును. ఓ విప్రులారా ! బాహ్యము, ఆంతరము అని లింగము ద్వివిధముగ నున్నది యని చెప్పబడెను. స్థూల లింగము బాహ్యము. హృదయగుహలో నుండునది సూక్ష్మము (ఆంతరము) అని చెప్పబడెను. స్థూలలింగమును అర్చించువారు కర్మయజ్ఞ పరాయణులు అగుదురు. అజ్ఞానులు మనస్సులో భావన చేయ గలుట కొరకై స్థూల విగ్రహములు నిర్దేశింప బడినవి.

ఆధ్యాత్మికం యల్లింగం ప్రత్యక్షం యస్య నో భవేత్ ।

స తల్లింగే తథా స్థూలే కల్ప యేచ్చ న చాన్యథా ॥

జ్ఞానినాం సూక్ష్మ మమలం భావాత్ప్రత్యక్షమవ్యయమ్ ।

యథా స్థూల మయుక్తానా ముత్కృష్టాదౌ ప్రకల్పితమ్ ॥

అహో విచారతో నాస్తి హ్యన్యత్తత్త్వార్థ వాదినః ।

నిష్కలం సకలం చిత్తే సర్వం శివమయం జగత్ ॥

ఏవం జ్ఞాన విముక్తానాం నాస్తి దోషవికల్పనా ।

విధిశ్చైవ తథా నాస్తి విహితావిహితే తథా ॥

హృదయమునందు ఆరాధింపబడే సూక్ష్మ లింగము ఇంద్రియ గోచరము కాదు. సాధకుడు అట్టి ఆంతర లింగమునందు, మరియు స్థూల లింగమునందు అర్చన చేయవలెను. ఉత్కృష్టమగు ద్రవ్యముచే నిర్మించబడిన స్థూలలింగము అజ్ఞానులకు ఏ తీరున దృష్టిగోచరము అగునో, అదే తీరున జ్ఞానులకు నిర్దోషము, వినాశ రహితమునగు సూక్ష్మలింగము భావాత్మకముగ ప్రత్యక్ష మగును. శివతత్త్వము నెరింగిన జ్ఞానికి భిన్నముగా నిరాకార లింగము గాని, సాకారలింగము గాని లేదు. ఈ రెండు ఆతని హృదయమునందే గలవు. విచారించి చూడ, జగత్తు అంతా శివునితో నిండి యున్నది. ఇట్లు జ్ఞానముచే జీవన్ముక్తులైన వారికి దోషము యొక్క స్పర్శయైననూ ఉండదు. వారికి విధి నిషేధములు వర్తించవు.

యథా జలేషు కమలం సలిలైర్నావలిప్యతే ।
తథా జ్ఞానీ గృహే తిష్టన్ కర్మణా నావబధ్యతే ॥
ఇతి జ్ఞానం సముత్పన్నం యావన్నైవ నరస్య వై ।
తావచ్చ కర్మణా దేవం శివమారాధయేన్నరః ॥
ప్రత్యయార్థం చ జగతా మేకస్థోఽపి దివాకరః ।
ఏకోఽపి బహుధా దృష్టో జలాధారాది వస్తుషు ॥
దృశ్యతే శ్రూయతే లోకే యద్యత్స ద సదాత్మకమ్ ।
తత్తత్సర్వం సురా విత్త పరం బ్రహ్మ శివాత్మకమ్ ॥

నీటి యందు ఉండే కమలము నీటితో లేపమును పొందదు. అటులనే జ్ఞాని గృహమునందున్ననూ కర్మచే బద్ధుడు కాడు. మానవుడు జ్ఞానము కలుగనంత వరకు శివుని వివిధోపచారములతో పూజించవలెను. సూర్యుడు ఒక్కడే అయిననూ, వివిధ జల పాత్రల యందు అనేకముగా కన్పట్టును. అటులనే, ఓ దేవతలారా! సర్వాత్ముడు, పరబ్రహ్మ యగు శివుడు లోకమునందు వ్యక్త రూపముగను, అవ్యక్త రూపముగను కనబడు చున్నాడు, వినబడుచున్నాడు.

భేదో జలానాం లోకేఽస్మిన్ ప్రతి భావే విచారతః ।
ఏ వమాహుస్తథా చాన్యే సర్వే వేదార్థతత్త్వగాః ॥
హృది సంసారిణః సాక్షాత్సకలః పరమేశ్వరః ।
ఇతి విజ్ఞానయుక్త స్య కిం తస్య ప్రతిమాదిభిః ॥
ఇతి విజ్ఞాన హీనస్య ప్రతిమాకల్పనా శుభా ।
పదముచ్చై స్సమారోఢుం పుంసో హ్యాలంబనం స్మృతమ్ ॥
ఆలంబనం వినా తస్య పదము చ్చై స్సు దుష్కరమ్ ।
నిర్గుణ ప్రాప్తయే నృణాం ప్రతిమాలంబనం స్మృతమ్ ॥
సగుణా న్నిర్గుణ ప్రాప్తి ర్భవతీతి సునిశ్చితమ్ ।
ఏవం చ సర్వదేవానాం ప్రతిమా ప్రత్యయావహా ॥

నీటిలో అనేక భేదములు కాన్పించును. కానీ, విచారణ చేసినచో అవి అన్నియూ జలమే. అటులనే, జగత్తంతయూ పరమేశ్వర స్వరూపమని వేదము యొక్క తత్త్వము నెరింగిన వారు చెప్పెదరు. మానవుని హృదయములో పరమేశ్వరుడు స్వయముగా సగుణరూపుడై ఉన్నాడు. ఈ దర్శనము గల జ్ఞానికి ప్రతిమాదులతో పని యేమి? కాని, ఈ దర్శనము లేని వాడు ప్రతిమను ఏర్పాటు చేసుకొనుట మంచిది. ఉన్నత స్థానమును పొందుటకై మానవునకు ఆలంబనము ఉండవలెనని పెద్దలు చెప్పెదరు. ఆలంబనము లేకుండగా ఉన్నత స్థితిని పొందుట మిక్కిలి కష్టమైన పని. అటులనే, నిర్గుణ పరమాత్మను పొందుటకై మానవులకు ప్రతిమ ఆలంబనమని చెప్పబడినది. సగుణారాధన వలన నిర్గుణ బ్రహ్మ సాక్షాత్కారము కలుగునని సిద్ధాంతము. శివ ప్రతిమ వలెనే ఇతర దేవతల ప్రతిమలు కూడా హృదయమునందు ఈశ్వరాకార వృత్తిని కలిగించి తోడ్పడును.

దేవశ్చాయం మహీయాన్వై తస్యార్థే పూజనం త్విదమ్ ।

గంధ చందన పుష్పాది కిమర్థం ప్రతిమాం వినా ॥

తావచ్చ ప్రతిమా పూజ్యా యావద్వి జ్ఞాన సంభవః ।

జ్ఞానా భావే న పూజ్యేత పతనం తస్య నిశ్చితమ్ ॥

ఏతస్మాత్కారణాద్విప్రా శ్రూయతాం పరమార్థతః ।

స్వజాత్యుక్తం తు యత్కర్మ కర్తవ్యం తత్ప్రయత్నతః ॥

యత్ర యత్ర యథా భక్తిః కర్తవ్యం పూజనాదికమ్ ।

వినా పూజనదానాది పాతకం న చ దూరతః ॥

యావచ్చ పాతకం దేహే త్రావత్సిద్ధిర్న జాయతే ।

గతే చ పాతకే తస్య సర్వం చ సఫలం భవేత్ ॥

శివుడు దేవోత్తముడు. ప్రతిమ లేనిచో శివుని పూజకై సమకూర్చుకోబడిన గంధ చందన పుష్పాది ద్రవ్యములకు వినియోగమే మున్నది? జ్ఞానము ఉదయించు నంతవరకు ప్రతిమను పూజించవలెను. జ్ఞానము కలుగకుండగనే పూజను వీడినవాడు పతనమగుట నిశ్చయము. ఓ విప్రులారా! పరమార్థమును వినుడు. ఈ కారణము వలన మానవుడు తనకు విహితమైన కర్మను ప్రయత్న పూర్వకముగా చేయవలెను. మానవుడు భక్తికి అను రూపముగా వివిధ ప్రతిమాదులను పూజించవలెను. పూజ, దానము మొదలగు కర్మలను వీడినచో, పాపము దూరము కాదు. దేహము (సూక్ష్మ) లో పాపము ఉన్నంతవరకు సిద్ధి కలుగదు. పాపము నశించిన మానవునకు సర్వము సఫలమగును.

తథా చ మలినే వస్త్రే రంగశ్శుభతరో న హి ।

క్షాలనే హి కృతే శుద్ధే సర్వో రంగః ప్రసజ్జతే ॥

తథా చ నిర్మలే దేహే దేవానాం సమ్య గర్చయా ।

జ్ఞానరంగః ప్రజాయేత తదా విజ్ఞాన సంభవః ॥

విజ్ఞానస్య చ సన్మూలం భక్తి రవ్యభి చారిణీ ।

జ్ఞానస్యాపి చ సన్మూలం భక్తి రేవాభి ధీయతే ॥

భక్తేర్మూలం హి సత్కర్మ స్వేష్ట దేవాది పూజనమ్ ।

తన్మూలం సద్గురుః ప్రోక్తస్తన్మూలం సంగతి స్సతామ్ ॥

మలిన వస్త్రముపై రంగు అందముగా పట్టదు. ఉతికి శుద్ధిచేసిన వస్త్రముపై రంగు పూర్తిగా పట్టును. అదే విధముగా దేవతలను చక్కగా అర్చించుటచే సాధకుని (సూక్ష్మ) దేహము శుద్ధమై, జ్ఞానమనే రంగు కలుగును. అపుడు విజ్ఞానము (విశేష జ్ఞానము) పుట్టును. చలనము లేని సద్భక్తి విజ్ఞానమునకు మూలము. జ్ఞానమునకు కూడా సద్భక్తి యే మూలమని చెప్పబడినది. తన ఇష్ట దైవమును పూజించుట మొదలగు సత్కర్మలు భక్తికి మూలము గదా! సత్కర్మకు సద్గురువు మూలము. సద్గురువు లభించుటకు సత్సంగము మూలమని చెప్పబడినది.

సంగత్యా గురురా ప్యేత గురో ర్మంత్రాది పూజనమ్ ।

పూజనాజ్జాయతే భక్తి ర్భక్త్యా జ్ఞానం ప్రజాయతే ॥

విజ్ఞానం జాయతే జ్ఞానా త్పర బ్రహ్మ ప్రకాశకమ్ ।

విజ్ఞానం చ యదా జాతం తదా భేదో నివర్తతే ॥

భేదే నివృత్తే సకలే ద్వంద్వ దుఃఖ విహీనతా ।

ద్వంద్వ దుఃఖ విహీనస్తు శివరూపో భవత్యసౌ ॥

ద్వంద్వా ప్రాప్తౌ న జాయేతాం సుఖదుఃఖే విజానతః ।

విహితా విహితే తస్య న స్యాతాం చ సురర్షయః ॥

సత్సంగతి గురువు లభించును. గురువు నుండి మంత్రము, పూజా విధి లభిం◌ంచును. పూజవలన భక్తి పుట్టును. భక్తి వలన జ్ఞానము పుట్టును. జ్ఞానమునుండి విజ్ఞానము పుట్టును. విజ్ఞానము పరబ్రహ్మను ప్రకాశింప జేయును. విజ్ఞానము పుట్టగానే, భేదము తొలగి పోవును. సకల భేదములు తొలగినప్పుడు ద్వంద్వము (రాగద్వేషాదులు) ల వలన కలిగే దుఃఖము దూరమగును. ద్వంద్వ దుఃఖములు తొలగిన భక్తుడు శివస్వరూపుడగును. జ్ఞానికి ద్వంద్వములు ఉండవు. కాన, సుఖదుఃఖములు ఉండవు. ఓ దేవతలారా! ఋషులారా! జ్ఞానికి విధినిషేధములు కూడ లేవు.

ఈ దృశో విరలో లోకే గృహా శ్రమ వివర్జితః ।

యది లోకే భవత్యస్మి స్త ర్శనాత్పాపహారకః ॥

తీర్థాని శ్లాఘయంతీహ తాదృశం జ్ఞానవిత్తమమ్ ।

దేవాశ్చ మునయస్సర్వే పరబ్రహ్మాత్మకం శివ మ్ ॥

తాదృశాని న తీర్థాని న దేవా మృచ్ఛి లామయాః ।

తే పునంత్యురు కాలేన విజ్ఞానీ దర్శనాదపి ॥

యావద్గృహా శ్రమే తిష్ఠేత్తావదాకార పూజనమ్ ।

కుర్యాచ్ఛేష్ఠస్య సంప్రీత్యా సురేషు ఖలు పంచసు ॥

గృహము గాని, ఆశ్రమముగాని లేని ఇట్టి జ్ఞాని లోకములో అరుదు. ఒకచో ఉన్నచో, ఆయనను దర్శించినంత పాపములు పోవును. అట్టి జ్ఞానిశ్రేష్ఠులు పరబ్రహ్మస్వరూపులనియు, శివమూర్తులనియు తీర్థములు (అధిష్టాన దేవతలు), సురులు మరియు అందరు మునులు స్తుతించు చున్నారు. తీర్థములు గాని, మట్టితో, రాతితో చేసిన దేవతా మూర్తులు గాని అట్టి జ్ఞానికి సరి గారు. ఏలయన, అవి చిరకాలమునకు మానవులను పవిత్రులను చేయును. కాని, జ్ఞాని దర్శనముచేతనే పవిత్రులను చేయును. సాధకుడు గృహస్థాశ్రమములో నున్నంతవరకు అయిదుగురు దేవతల (బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశాన, సదాశివులు) లో శ్రేష్ఠుడగు శివుని, ప్రీతితో పూజించవలెను. మరియు మిగిలిన వారిని పూజించవలెను.

అథవా చ శివః పూజ్యో మూలమేకం విశిష్యతే ।
మూలే సిక్తే తథా శాఖాస్తృప్తా స్సంత్య ఖిలా స్సు రాః ॥
శాఖాసు చ సుతృప్తాసు మూలం తృప్తం న కర్హి చి త్ ।
ఏవం సర్వేషు తృప్తేషు సురేషు మునిసత్తమాః ॥
సర్వథా శివతృప్తిర్నో విజ్ఞేయా సూక్ష్మబుద్ధిభిః ।
శివే చ పూజితే దేవాః పూజితాస్సర్వ ఏవ హి ॥
తస్మా చ్చ పూజయే ద్దైవం శంకరం లో కశంకరమ్ ।
సర్వకామ ఫలావాప్త్యై సర్వ భూతహితే రతమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయం ప్రథమ ఖండే సృష్ట్యుట్యు పాఖ్యానే పూజా విధివర్ణనే సారాసార విచార వర్ణనం నామ ద్వాదశోఽధ్యాయః ॥

లేదా, శివుని పూజించిన చాలును మూలము ప్రధానము గాదా! ఓ దేవతలారా! మూలమున నీరు పోసినచో అన్ని శాఖలు కూడ తృప్తిని చెందును. కాని, శాఖలకు నీరు పోసినచో, మూలము తృప్తి చెందుట అసంభవము. ఇదే తీరున, ఓ ముని శ్రేష్ఠులారా! దేవతలందరు తృప్తులైననూ శివుడు తృప్తుడు కాడని సూక్ష్మ బుద్ధి గలవారు తెలియదుగును. కాని, శివుని పూజించినచో, దేవతలనందరినీ పూజించినట్లే యగును. అందువలన, సర్వప్రాణుల హితమును గోరునట్టియు, లోకములకు మంగళముల నిచ్చు శంకరదేవుని కోర్కెలన్నియూ ఈడేరుట కొరకై పూజించవలెను.

శ్రీ శివ మహాపురాణములోని రెండవది యగు రుద్ర సంహితయందు సృష్ట్యుపాఖ్యానమనే మొదటి ఖండయందు సారాసార విచార వర్ణన మనే పన్నెండవ అధ్యాయము ముగిసినది.

13 – శివ పూజ

బ్రహ్మోవాచ ।

అతః పరం ప్రవక్ష్యామి పూజా విధి మనుత్తమమ్ ।
శ్రూయతా మృషయో దేవా స్సర్వకామ సుఖా వహమ్ ॥
బ్రాహ్మే ముహూర్తే చోత్థాయ సంస్మరేత్సాంబకం శివమ్ ।
కుర్యాత్త త్ప్రార్ధనాం భక్త్యా సాంజలిర్నత మస్తకః ॥
ఉత్తిష్ఠోత్తిష్ఠ దేవేశ ఉత్తిష్ఠ హృదయేశయ ।
ఉత్తిష్ఠ త్వముమా స్వామిన్ బ్రహ్మాండే మంగలం కురు ॥
జానామి ధర్మం న చ మే ప్రవృత్తిః జానా మ్య ధర్మం న చ మే నివృత్తిః ।
త్వయా మహాదేవ హృది స్థితేన యథా నియుక్తోఽస్మి తథా కరోమి ॥

బ్రహ్మ ఇట్లు పలికెను-

ఓ ఋషులారా! దేవతలారా! మీకీ పైన సర్వశ్రేష్ఠము, సర్వకామనలను సుఖమును ఇచ్చునది యగు పూజావిధిని చెప్పగలను. వినుడు. బ్రాహ్మ ముహూర్తము నందు లేచి సాంబ సదాశివుని స్మరించవలెను. తలవంచి, అంజలి యొగ్గి భక్తితో ఆయనను ప్రార్థించవలెను. ఓ దేవదేవా! లెమ్ము, హృదయము నందుండు వాడా! లెమ్ము, ఉమాపతే! నీవు లెమ్ము. జగత్తునకు మంగళములనిమ్ము. నేను ధర్మము నెరింగియూ, అనుష్ఠంపకున్నాను. అధర్మము నెరింగి యూ పరిహరింపకున్నాను. ఓ మహాదేవా! హృదయమునందున్న నీవు ఎట్లు ఆజ్ఞాపించిననూ, అటులనే చేసెదను.

ఇత్యుక్త్వా వచనం భక్త్యా స్మృత్వా చ గురుపాదకే ।
బహిర్గచ్ఛే ద్దక్షిణాశాం త్యాగార్థం మల మూత్రయోః ॥
దేహ శుద్ధిం తతః కృత్వా సమృజ్జలవిశో ధనైః ।
హస్తౌ పాదౌ చ ప్రక్షాల్య దంత ధావన మాచరేత్ ॥
దివానాథే త్వనుదితే కృత్వా వై దంతధావనమ్ ।
ముఖం షోడశవారం తు ప్రక్షాల్యాంజలిభి స్తథా ॥
షష్ఠ్యాద్యమాశ్చ తిథయో నవమ్యర్కదినే తథా ।
వర్జ్యాస్సు రర్షయో యత్నాద్భక్తేన రదధావనే ॥

ఈ విధముగా భక్తితో స్తోత్రము చేసి, గురు పాదములను స్మరించి, మలమూత్ర వి◌ిసర్జన కొరకు దక్షిణ దిక్కునకు వెళ్లవలెను. తరువాత మట్టితో, మరియు నీటితో దేహశుద్ధి గావించుకొని, చేతులను కాళ్లను కడుగు కొని, దంతధావనమును చేయవలెను. సూర్యుడు ఉదయించుటకు ముందే దంత ధావనము చేసి, దోసిలి లోని నీటితో ముఖమును పదునారు సార్లు కడుగు కొనవలెను. ఓ దేవతలారా! ఋషులారా! షష్ఠి, పాడ్యమి, అమావాస్య, నవమి అను తిథుల యందు, ఆదివారమునాడు భక్తుడు (పుల్లతో) దంత ధావనమును వీడవలెను.

యథావకాశం సుస్నాయా న్నద్యా దిష్వథవా గృహే ।

దేశకాలా విరుద్ధం చ స్నానం కార్యం నరేణ చ ॥

రవేర్దినే తథా శ్రాద్ధే సంక్రాంతౌ గ్రహణే తథా ।

మహాదినే తథా తీర్థే హ్యు పవాసదినే తథా ॥

ఆశౌచేష్వథవా ప్రాప్తే న స్నాయాదుష్ణవారిణా ।

యథా సాభి ముఖం స్నాయాత్తీర్థాదౌ భక్తి మాన్నరః ॥

తైలాభ్యంగం చ కుర్వీత వారాన్ దృష్ట్వా క్రమేణ చ ।

నిత్యమ భ్యంగకే చైవ వాసితం వా న దూషితమ్ ॥

శ్రాద్ధే చ గ్రహణే చైవోపవాసే ప్రతి పద్దినే ।

అథవా సార్షపం తైలం న దుష్యే ద్గ్రహణం వినా ॥

అవకాశమును బట్టి నదిలో గాని, సరస్సులలో గాని, లేదా గృృహమునందు గాని చక్కగా స్నానమును చేయవలెను. మానవుడు దేశకాలములకు విరోధము లేకుండగా స్నానము నా చరించవలెను. ఆదివారము నాడు, శ్రాద్ధ దినము నాడు, సంక్రాంతి యందు, గ్రహణమునందు, శివరాత్రి నాడు, పుణ్యక్షేత్రము నందు, ఉపవాసము చేసిన నాడు, మరియు ఆ శౌచము వచ్చినప్పుడు వేడినీటితో స్నానమాడరాదు. భక్తి గలవాడు మానవుడు తీర్థాదులయందు ప్రవాహమునకు అభిముఖముగా స్నానమును చేయవలెను. వారములలోని గుణదోషములను పరికించి, నూనెతో అభ్యంగన స్నానమును చేయవలెను. నిత్యము అభ్యంగనము చేయు వ్యక్తి తైలమును వాడుటలో దోషము లేదు. సుగంధ ద్రవ్యములను కలిపిన తైలమును వాడుటలో దోషము లేదు. శ్రాద్ధమునాడు, గ్రహణకాలమునందు, ఉపవాసమున్ననాడు, మరియు పాడ్యమినాడు ఆవాల నూనెను వాడుట దోషము కాదు.

దేశం కాలం విచార్యైవం స్నానం కుర్యాద్యథా విధి ।

ఉత్తరాభి ముఖశ్చైవ ప్రాఙ్ముఖోఽప్యథవా పునః ॥

ఉచ్ఛిష్టేనైవ వస్త్రేణ న స్నాయాత్స కదాచన ।

శుద్ధవస్త్రేణ స స్నాయాత్తద్దేవ స్మర పూర్వకమ్ ॥

పరధార్యం చ నోచ్ఛిష్టం రాత్రౌ చ విధృతం చ యత్ ।

తేన స్నానం తథా కార్యం క్షాలితం చ పరిత్యజేత్ ॥

తర్పణం చ తతః కార్యం దేవర్షి పితృ తృప్తిదమ్ ।

ధౌతవస్త్రం తతో ధార్యం పునరాచమనం చరేత్ ॥

శుచౌ దేశే తతో గత్వా గోమయాద్యుపమార్జితే ।

ఆసనం చ శుభం తత్ర రచనీయం ద్విజోత్తమాః ॥

ఈ విధముగా దేశకాలములను విచారణ చేసి, తూర్పు వైపునకు, లేదా ఉత్తరాభిముఖముగా తిరిగి యథావిధిగా స్నానమును చేయవలెను. కట్టి విడిచిన వస్త్రముతో ఎన్నడునూ స్నానము చేయరాదు. శుద్ధవస్త్రమును ధరించి పరమేశ్వరుని స్మరిస్తూ స్నానము చేయవలెను. ఇతరులు ధరించిన వస్త్రము, రాత్రి

కట్టి విడిచిన వస్త్రము స్నానమునకు పనికిరాదు. అట్టి వస్త్రమును ఉతుకుటకు ఈయవలెను. స్నానము చేసిన తరువాత దేవతలకు, ఋషులకు, పితరులకు తర్పణములనిచ్చి తృప్తిని కలిగించవలెను. తరువాత తెల్లని వస్త్రమును ధరించి, మరల ఆచమనమును చేయవలెను. తరువాత శుభ్రమగు గోమయముతో అలుకబడిన స్థానమును చేరవలెను. ఓ విప్రశ్రేష్ఠులారా! అట్టి స్థానము నందు శుభమగు ఆసనమును ఏర్పాటు చేసుకొనవలెను.

శుద్ధ కాష్ఠ సముత్పన్నం పూర్ణం స్తరిత మేవ వా ।
చిత్రాసనం తథా కుర్యాత్సర్వ కామఫల ప్రదమ్ ॥
యథా యోగ్యం పునర్గ్రాహ్యం మృగచర్మాదికం చ యత్ ।
తత్రో పవిశ్య కుర్వీత త్రిపుండ్రం భస్మనా సుధీః ॥
జపస్తప స్తథా దానం త్రిపుండ్రాత్సఫలం భవేత్ ।
అభావే భస్మన స్తత్ర జలస్యాది ప్రకీర్తితమ్ ॥
ఏవం కృత్వా త్రిపుండ్రం చ రుద్రాక్షాన్ధా రయేన్నరః ।
సంపాద్య చ స్వకం కర్మ పునరా రాధయే చ్ఛివమ్ ॥

చక్కని చెక్కతో చేసి పూర్తిగా విడదీసి యున్న పీటపై కోర్కెలనన్నిటినీ ఈడేర్చు చిత్రాసనమును ఏర్పాటు చేయవలెను. ఆపైన మృగచర్మ మొదలగు వాటిని ఉచితమగు తీరున ఏర్పాటు చేసి, దానిపై కూర్చుండి విద్వాంసుడు భస్మతో త్రిపుండ్రమును ధరించవలెను. త్రిపుండ్రమును ధరించి చేసిన జపము, తపస్సు, మరియు దానములు సఫలమగును. ఈ తీరున త్రిపుండ్రమును ధరించి సాధకుడు రుద్రాక్షలను ధరించవలెను. అటు పిమ్మట నిత్య కర్మను అనుష్ఠించి, మరల శివుని ఆరాధించవలెను.

పునరాచమనం కృత్వా త్రివారం మన్త్ర పూర్వకమ్ ।
ఏకం వాథ ప్రకుర్యాచ్చ గంగా బిందురితి బ్రువన్ ॥
అన్నోదకం తథా తత్ర శివపూజార్థ మహరేత్ ।
అన్యదస్తు చ యత్కించి ద్యథా శక్తి సమీపగమ్ ॥
కృత్వా స్థేయం చ తత్రైవ ధైర్యమాస్థాయ వై పునః ।
అర్ఘ్య పాత్రం తథా చైకం జలగంధాక్ష తైర్యుతమ్ ॥
దక్షిణాంసే తథా స్థాప్యముప చారస్య క్లప్తయే ।
గురోశ్చ స్మరణం కృత్వా తదను జ్ఞామవాప్య చ ॥
సంకల్పం విధివత్ కృత్వా కామనాం చ నియుజ్య వై ।
పూజయేత్పరయా భక్త్యా శివం సపరివారకమ్ ॥

మరల మంత్రపూర్వకముగా మూడు సార్లు గాని, ఒకసారి గాని ఆచమనము ు చేయవలెను. తరువాత శివపూజ కొరకై జలమును గంగా నదిని స్మరించి తీసుకురావలెను. మరియు పూజకు కావలసిన ఇతర వస్తువులను కూడా యథాశక్తిగా దగ్గర నుండి తెచ్చుకొనవలెను. తరువాత ఆసనముపై స్థిరముగా ధైర్యముతో కూర్చుండవలెను. తరువాత ఒక అర్ఘ్య పాత్రను జలముతో నింపి,

గంధముతో అక్షతలతో అలంకరించి కుడివైపున స్థాపించి, ఆ జలముతో ఉపచారమును చేయవలెను. గురువును స్మరించి, వారి అనుజ్ఞను పొంది యథావిధిగా సంకల్పమును చేసి, మనస్సులోని కామనను కూడ ప్రకటించి, గొప్ప భక్తితో పరివారముతో గూడిన శివుని పూజించవలెను.

ముద్రామేకాం ప్రదర్శ్యైవ పూజయేద్విఘ్న హారకమ్ ।

సిందురాది పదార్థైశ్చ సిద్ధిబుద్ధి సమన్వితమ్ ॥

లక్ష లాభయుతం తత్ర పూజయిత్వా నమేత్సునః ।

చతుర్థ్యం తైర్నామ పదైర్న మోంతైః ప్రణవాదిభిః ॥

క్షమాప్యైనం తదా దేవం భ్రాత్రా చైవ సమన్వితమ్ ।

పూజయేత్పరయా భక్త్యా నమస్కుర్యాత్పునః పునః ॥

ద్వారపాలం సదా ద్వారి తిష్ఠంతం చ మహోదరమ్ ।

పూజయిత్వా తతః పశ్చాత్పూజయేద్గిరిజాం సతీమ్ ॥

ఒక ముద్రను ప్రదర్శించి, సిద్ధి బుద్ధులతో కూడిన విఘ్నేశ్వరుని సిందూరము మొదలగు పదార్థములతో పూజించవలెను. లెక్కలేనన్ని లాభములను కలుగజేయు విఘ్నేశ్వరుని, ఓం కారముతో ఆరంభమై చతుర్థి విభక్తి కలిగి నమః తో అంతమయ్యే నామములతో పూజించి మరల నమస్కరించవలెను. కుమార స్వామితో కూడియున్న విఘ్నేశ్వరునికి అపరాధ క్షమాపణను ప్రకటించి, గొప్ప భక్తితో పూజించి అనేక పర్యాయములు నమస్కరించవలెను. ఎల్లవేళలా ద్వారమునందు నిలబడియుండు మహోదరుడను ద్వారపాలుని పూజించి, తరువాత గిరిజా దేవిని పూజించవలెను.

చందనైః కుంకుమైశ్చైవ ధూపైర్దీపై రనేకశః ।

నైవేద్యైర్వి విధైశ్చైవ పూజయిత్వా తతశ్శివమ్ ॥

నమస్కృత్య పునస్తత్ర గచ్ఛేచ్ఛ శివసన్నిధౌ ।

యది గేహే పార్థివీం వా హైమీం వా రాజతీం తథా ॥

ధాతుజన్యాం తథైవాన్యాం పారదాం వా ప్రకల్పయేత్ ।

నమస్కృత్య పునస్తాం చ పూజయేద్భక్తి తత్పరః ॥

తస్యాం తు పూజితాయాం వై సర్వే స్యుః పూజితా స్తథా ।

స్థాపయేచ్చ మృదా లింగం విధాయ విధిపూర్వకమ్ ॥

తరువాత గంధములు, కుంకుమములు, ధూపములు, అనేక దీపములు, మరియు వివిధము ులైన నైవేద్యములతో శివుని పూజించవలెను. మరల శివునికి నమస్కరించి శివాలయమునకు వెళ్లవలెను. లేదా ఇంటియందు మట్టితో గాని, బంగారముతో గాని, వెండితో గాని, ఇతర ధాతువులతో గాని, లేదా పాదరసముతో గాని శివుని ప్రతిమను నిర్మించవలెను. ఆ ప్రతిమకు భక్తితో నమస్కరించి మరల పూజించవలెను. శివుని ప్రతిమను పూజించినచో దేవతలనందరినీ పూజించినట్లే యగును. మట్టితో యథావిధిగా లింగమును నిర్మించి స్థాపించవలెను.

కర్తవ్యం సర్వథా తత్ర నియమాస్స్వగృహే స్థితైః ।
ప్రాణ ప్రతిష్ఠాం కుర్వీత భూతశుద్ధిం విధాయ చ ॥
దిక్పాలాన్పూ జయేత్తత్ర స్థాపయిత్వా శివాలయే ।
గృహే శివస్సదా పూజ్యో మూల మంత్రాభి యోగతః ॥
తత్ర తు ద్వారపాలానాం నియమో నాస్తి సర్వథా ।
గృహే లింగం చ యత్పూజ్యం తస్మిన్ సర్వం ప్రతిష్ఠితమ్ ॥
పూజాకాలే చ సాంగం వై పరివారేణ సంయుతమ్ ।
ఆవాహ్య పూజయేద్దేవం నియమోఽ త్ర న విద్యతే ॥

లింగ సన్నిధిలో నియమములనన్నిటినీ తన గృహము నందు లభ్యమయ్యే పదార్థములతో ఆచరించవలెను. భూత శుద్ధిని చేసి ప్రాణ ప్రతిష్ఠను చేయవలెను. శివాలయము నందు దిక్పాలకులను స్థాపించి పూజించవలెను. గృహమునందు శివుని నిత్యము మూల మంత్రముతో నారాధించవలెను. గృహమునందు ద్వారపాలకులను ప్రతిష్ఠించవలెననే నియమము లేదు. గృహమునందు పూజింపబడే లింగము నందు సర్వము ప్రతిష్ఠితమై యున్నది. పూజాకాలము నందు శివుని సాంగముగా సపరివారముగా ఆవాహన చేసి పూజించవలెను. ఇంతకు మించి నియమము ఏదియూ లేదు.

శివస్య సన్నిధిం కృత్వా స్వాసనం పరికల్పయేత్ ।
ఉదఙ్ముఖస్తదా స్థిత్వా పునరాగమనం చరేత్ ॥
ప్రక్షాల్య హస్తౌ పశ్చాద్వై ప్రాణాయామం ప్రకల్పయేత్ ।
మూలమంత్రేణ తత్రైవ దశావర్తం నయేన్నరః ॥
పంచముద్రాః ప్రకర్తవ్యాః పూజావశ్యం కరేప్సితాః ।
ఏతా ముద్రాః ప్రదర్శ్యైవ చరేత్పూజా విధిం నరః ॥
దీపం కృత్వా తదా తత్ర నమస్కారం గురో రథ ।
బద్ధ్వా పద్మాసనం తత్ర భద్రాసనమథాపి వా ॥
ఉత్తానాసనకం కృత్వా పర్యంకాసనకం తథా ।
యథాసుఖం తథా స్థిత్వా ప్రయోగం పునరేవ చ ॥

భక్తుడు శివుని సన్నిధిలో ఆసనమును ఏర్పాటు చేసుకొని ఉత్తరదిక్కుగా నిలబడి మరల ఆచమనమును చేయవలెను. తరువాత చేతులను కడుగుకొని భక్తుడు శివసన్నిధిలో కూర్చుండి మూలమంత్రముతో పదిసార్లు ప్రాణాయామమును చేయవలెను. పూజ సార్థకమగుటకై అయిదు ముద్రలను ప్రదర్శించవలెను. భక్తుడు ఈ ముద్రలను ప్రదర్శించిన తరువాతనే పూజా విధిని. అనుష్ఠించవలెను. తరువాత అచట దీపమును వెలిగించి, గురువునకు నమస్కరించి పద్మాసనమును గాని, లేక భద్రాసనమును గాని, ఉత్తానాసనమును గాని, పర్యంకాసనమును గాని వేసి, సుఖముగా ఆసనమునందుండి, పూజా విధిని అనుష్ఠించవలెను.

కృత్వా పూజాం పురా జాతాం పిట్టకస్యైవ తాం యుతః ।

యది వా స్వయమే వేహ గృహే న నియమోఽస్తి చ ॥

పశ్చాచ్చేవార్ఘ్య పాత్రేణ క్షారయే ల్లింగముత్తమమ్ ।

అనన్యమానసో భూత్వా పూజాద్రవ్యం నిధాయ చ ॥

పశ్చాచ్చావాహయే ద్దేవం మంత్రేణానేన వై నరః ।

స్వయంభు లింగమును పానువట్టముతో సహా పూజించిన వ్యక్తి ముక్తిని పొందును. ఇట్టి లింగమును పానువట్టము లేకుండగనైననూ పూజించవచ్చును. ఇంట్లో చేయు ఆరాధనకు ఈ విషయములో నియమము లేదు. తరువాత అర్ఘ్య పాత్రతో ఉత్తమమగు ఆ శివలింగమును క్షాళన చేయవలెను. మనస్సును ఇటునటు మరలనీయకుండా, పూజా ద్రవ్యములను సిద్ధము చేసుకొని భక్తుడు ఈ మంత్రముతో శివుని ఆవాహన చేయవలెను.

కైలాస శిఖరస్థం చ పార్వతీ పతిముత్తమమ్ ॥

యథోక్త రూపిణం శంభుం నిర్గుణం గుణ రూపిణమ్ ।

పంచవక్త్రం దశభుజం త్రినేత్రం వృషభ ధ్వజమ్ ॥

కర్పూర గౌరం దివ్యాంగం చంద్రమౌలిం కపర్దినమ్ ।

వ్యాఘ్రచర్మోత్త రీయం చ గజచర్మాంబరం శుభమ్ ॥

వాసుక్యాదిపరీతాంగం పినాకాద్యా యుధాన్వితమ్ ।

సిద్ధయోఽష్టౌ చ యస్యా గ్రే నృత్యంతీహ నిరంతరమ్ ॥

జయ జయేతి శబ్దైశ్చ సేవితం భక్తపూజకైః ।

తేజసా దుస్స హేనైవ దుర్లక్ష్యం దేవ సేవితమ్ ॥

శరణ్యం సర్వసత్త్వానాం ప్రసన్న ముఖపంకజమ్ ।

వేదైశ్శా స్త్రైర్యథా గీతం విష్ణు బ్రహ్మనుతం సదా ॥

భక్తవత్సల మానందం శివమావాహయా మ్యహమ్ ।

కైలాస శిఖరము నందుండు వాడు, పార్వతీ పతి, దేవోత్తముడు, మంగళముల నిచ్చు◌్చవాడు, నిర్గుణుడు, గుణరూపములో వ్యక్తమగువాడు, అయిదు మోములు పదిచేతులు మూడు కన్నులు గలవాడు, వృషభము ధ్వజమునందు గలవాడు, కర్పూరమువలే తెల్లని వాడు, దివ్యదేహుడు, చంద్రుని శిరసునందు ధరించిన వాడు, జటాజూటము గలవాడు, వ్యాఘ్ర చర్మము ఉత్తరీయముగా గలవాడు, గజచర్మమును ధరించిన వాడు, శుభకరుడు, వాసుకి మొదలగు సర్పములచే చుట్టబడిన దేహము గల వాడు, పినాకము మొదలగు ఆయుధములతో కూడినవాడు, తన యెదుట సర్వదా నృత్యము చేయు అష్టసిద్ధులు గలవాడు, పూజలు చేయు భక్తులచే జయజయారావములతో సేవింపబడువాడు, సహింప శక్యము కాని తేజస్సును కలిగియుండుటవలన చూడ శక్యము కానివాడు, దేవతలచే సేవింపబడువాడు, సర్వప్రాణులకు శరణు పొంద దగిన వాడు, ప్రసన్నమైన ముఖపద్మము గలవాడు, వేద శాస్త్రములచే గానము చేయబడువాడు, విష్ణువుచే మరియు బ్రహ్మచే సర్వదా స్తుతింపబడువాడు, భక్తులయందు వత్సలుడు, ఆనందరూపుడునగు శివుని నేను ఆవాహన చేయుచున్నాను.

ఏవం ధ్యాత్వా శివం సాంబ మాసనం పరికల్పయేత్ ॥

చతుర్థ్యంత పదేనైవ సర్వం కుర్యాద్యథా క్రమమ్ ।

తతః పాద్యం ప్రదద్యాద్వై తతోఽర్ఘ్యం శంకరాయ చ ॥

తతశ్చాచమనం కృత్వా శంభవే పరమాత్మనే ।

పశ్చాచ్చ పంచభిర్ద్రవ్యై స్స్నాపయేచ్ఛంకరం ముదా ॥

వేదమంత్రై ర్యథాయోగ్యం నామభిర్వా సమంత్రకైః ।

చతుర్థ్యంతప దైర్భక్త్యా ద్రవ్యాణ్యేవార్ప యేత్తదా ॥

తథాభిలషితం ద్రవ్య మర్పయే చ్ఛంకరోపరి ।

తతశ్చ వారుణం స్నానం కరణీయం శివాయ వై ॥

ఈ విధముగా సాంబశివుని ధ్యానించి ఆసనము నేర్పాటు చేయవలెను. సర్వోపచారములను చతుర్థి విభక్తి పదములతో వరుసగా చేయవలెను. తరువాత, శంకరునకు పాద్యమును, అర్ఘ్యమును ఈయవలెను. తరువాత, శంభుపరమాత్మకు ఆచమనమునిచ్చి, తరువాత పంచామృతములతో శంకరునకు ఆనందముగా అభిషేకము చేయవలెను. వేద మంత్రములతో గాని, మంత్రములతో గూడిన నామములతో గాని అభిషేకించవలెను. అపుడు భక్తితో చతుర్థి విభక్తి పదములనుచ్చరించి వివిధ ద్రవ్యముల నర్పించవలెను. మానవుడు తనకు అభీష్టములగు ద్రవ్యములను శివునకు అర్పించవలెను. తరువాత, శివునకు శుద్ధోదకస్నానమును చేయించవలెను.

సుగంధం చందనం దద్యాదన్య లేపాని యత్నతః ।

ససుగంధ జలేనైవ జలధారాం ప్రకల్పయేత్ ॥

వేదమంత్రైః షడంగైర్వా నామభీ రుద్రసంఖ్యయా ।

యథావకాశం తాం దత్త్వా వస్త్రేణ మార్జయేత్తతః ॥

పశ్చాదాచమనం దద్యాత్తతో వస్త్రం సమర్పయేత్ ।

తిలాశ్చైవ జవా వాపి గోధూమా ముద్గమాషకాః ॥

అర్పణీయా శ్శివాయైవం మంత్రైర్నానా విధై రపి ।

తతః పుష్పాణి దేయాని పంచాస్యాయ మహాత్మనే ॥

సువాసనగల గంధమును, ఇతర లేపములను శ్రద్ధతో అర్పించవలెను. సుగం◌ంధముగల నీటితో మాత్రమే జలధారను కల్పించవలెను. షడంగములతో కూడిన వేద మంత్రములతో గాని, పదకొండు నామములతో గాని వీలును బట్టి జలధారను అర్పించి, తరువాత వస్త్రముతో తుడువవలెను. తరువాత ఆచమనమును, వస్త్రమును అర్పించవలెను. తిలలను, యవలను, గోధుమలను, పెసలను, మినుములను అనేక విధములగు మంత్రములతో శివునకు అర్పించవలెను. తరువాత ఐదు మోముల మహాదేవునకు పుష్పముల నర్పించవలెను.

ప్రతివక్త్రం యథాధ్యానం యథాయోగ్యాభి లాషతః ।

కమలైశ్శతపత్రైశ్చ శంఖపుష్పైః పరైస్తథా ॥

కుశపుష్పైశ్చ ధత్తూరై ర్మందారై ర్ద్రోణసంభవైః ।

తథా చ తులసీపత్రై ర్బిల్వపత్రై ర్విశేషతః ॥

పూజయేత్పరయా భక్త్యా శంకరం భక్తవత్సలమ్ ।

సర్వాభావే బిల్వ పత్రమర్పణీయం శివాయ వై ॥

బిల్వ పత్రార్పణేనైవ సర్వపూజా ప్రసిధ్యతి ।

తతస్సుగంధ చూర్ణం వై వాసితం తైలముత్తమమ్ ॥

అర్పణీయం చ వివిధం శివాయ పరయా ముదా ।

తతో ధూపః ప్రకర్తవ్యో గుగ్గులా గురుభిర్ముదా ॥

యోగ్యతకు, కామనకు అనురూపముగా భక్తుడు ఐదు మోములను ధ్యానించవలెను. వందరేకుల కమలములతో, గొప్పవి యగు శంఖ పుష్పములతో, కుశ పుష్పములతో, ధత్తూర పుష్పములతో, మందారములతో, ద్రోణ పుష్పములతో, తులసీ పత్రములతో, మరియు విశేషించి బిల్వ దళములతో, భక్త వత్సలుడగు శంకరుని గొప్ప భక్తితో పూజించవలెను. ఇతర పుష్పములు లేకపోయిననూ, శివునకు బిల్వ పత్రము నర్పించవలెను. బిల్వ పత్రము నర్పించినచో అన్ని పుష్పములతో పూజించినట్లగును. తరువాత సుగంధ చూర్ణమును, ఉత్తమమగు సుగంధినూనెను, శివునకు మిక్కిలి యానందముతో అర్పించవలెను. తరువాత గుగ్గిలముతో, అగరుతో ధూపమును ఆనందముగా నర్పింపవలెను.

దీపో దేయస్తతస్తస్మై శంకరాయ ఘృతప్లుతః ।

అర్ఘ్యం దద్యాత్ పునస్తస్మై మంత్రేణానేన భక్తితః ॥

కారయేద్భావతో భక్త్యా వస్త్రేణ ముఖమార్జనమ్ ।

రూపం దేహి యశో దేహి భోగం దేహి చ శంకర ॥

భుక్తిముక్తి ఫలం దేహి గృహీత్వార్ఘ్యం నమోఽస్తు తే ।

తతో దేయం శివాయైవ నైవేద్యం వివిధం శుభమ్ ॥

తత ఆచమనం ప్రీత్యా కారయద్వా విలంబతః ।

తతశ్శివాయ తాంబూలం సాంగోపాంగం విధాయ చ ॥

తరువాత శంకరునకు నేయితో దీపమును పెట్టవలెను. అపుడు మరల శివునకు ఈ మంత్రమునుచ్చరించి భక్తితో అర్ఘ్యమునీయవలెను. వస్త్రముతో శివునకు, భక్తి శ్రద్ధా పూర్వకముగా ముఖమును వత్తవలెను. "హే శంకరా! రూపమునిమ్ము. కీర్తిని ఇమ్ము. భోగమునిమ్ము. నీకు నమస్కారమగు గాక. ఈ అర్ఘ్యమును స్వీకరించి, భుక్తిని, మోక్ష ఫలమును ఇమ్ము'. తరువాత శివునకు వివిధ శుభ పదార్ధములను నైవేద్యమిడవలెను. తరువాత కొద్ది కాలము వేచియుండి శివునకు ప్రీతితో ఆచమనము నీయవలెను. పిమ్మట శివునకు వివిధ ద్రవ్యములతో కూడిన తాంబూలము నర్పించవలెను.

కుర్యాదారార్తికం పంచవర్తి కామను సంఖ్యయా ।

పాదయోశ్చ చతుర్వారం ద్విః కృత్వో నాభిమండలే ॥

ఏకకృత్వో ముఖే సప్తకృత్వ స్సర్వాంగ ఏవ హి ।

తతో ధ్యానం యథోక్తం వై కృత్వా మంత్రముదీరయేత్ ॥

యథాసంఖ్యం యథా జ్ఞానం కుర్యాన్మంత్ర విధిం నరః ।

గురూపదిష్ట మార్గేణ కృత్వా మంత్ర జపం సుధీః ॥

స్తోత్రైర్నానా విధైః ప్రీత్యా స్తువీత వృషభ ధ్వజమ్ ।

తతః ప్రదక్షిణాం కుర్యాచ్ఛివస్య చ శనైశ్శనైః ॥

అయిదు వత్తులు గల హారతిని సంఖ్యానియమాను సారముగా ఈయవలెను. పాదములకు నాలుగు సార్లు, నాభిమండలము నందు రెండుసార్లు, ముఖము నందొకసారి, సర్వాంగముల యందు ఏడుసార్లు హారతి నీయవలెను. తరువాత ధ్యానమును చేయవలెను. మంత్రమును జపించవలెను. భక్తుడు గురువు ఉపదేశించిన మార్గములో ధ్యాన పూర్వకముగా మంత్రమును శాస్త్రోక్త సంఖ్యలో జపించవలెను. తరువాత వృషభము ధ్వజమునందు గల శివుని ప్రేమతో అనేక స్తోత్రములతో స్తుతించవలెను. అటు పిమ్మట శివునకు మెల్లగా ప్రదక్షిణమును చేయవలెను.

నమస్కారం తతః కుర్యాతాష్టాంగం విధివత్పుమాన్ ।

తతః పుష్పాంజలిర్దేయో మంత్రేణానేన భక్తితః ॥

శంకరాయ పరేశాయ శివ సంతోష హేతవే ।

అజ్ఞానాద్యది వా జ్ఞానాద్య ద్యత్పూజాదికం మయా ॥

కృతం తదస్తు సఫలం కృపయా తవ శంకర ।

తావకస్త్వద్గత ప్రాణ స్త్వచ్చితోహం సదా మృడ ॥

ఇతి విజ్ఞాయ గౌరీశ భూతనాథ ప్రసీద మే ।

భూమౌ స్ఖలితపాదానాం భూమిరేవావలంబనమ్ ॥

త్వయి జాతాపరాధానాం త్వమేవ శరణం ప్రభో ।

ఇత్యాది బహువిజ్ఞప్తిం కృత్వా సమ్యగ్విధానతః ॥

తరువాత భక్తుడు యథావిధిగా సాష్టాంగ నమస్కారమును చేయవలెను. తరువాత దేవదేవుఁడగు శంకరునికి ప్రీతిని కలిగించుటకై భక్తితో ఈ మంత్రము నుచ్చరించి పుష్పాంజలి నీయవలెను. హే శంకరా! నేను తెలిసి గాని, తెలియక గాని చేసిన పూజాదికము నీ దయవలన సఫలమగు గాక! హే మృడా! నేను నీవాడను. నా ప్రాణములు నీయందే ఉన్నవి. నేను సర్వదా నిన్నే స్మరించెదను. ఈ విధముగా పార్వతీపతికి విజ్ఞాపన చేయవలెను. హే భూతనాథా! నాయందు దయ చూపుము. భూమి యందు జారిపడిన వారికి భూమియే ఆలంబనమగును. హే ప్రభో! అదే తీరున, నీ యందు అపరాధము చేసిన వారికి నీవే శరణు. ఇత్యాదిగా శివునకు చక్కని విధములో అనేక విజ్ఞప్తులను చేయవలెను.

పుష్పాంజలిం సమర్ప్యైవం పునః కుర్యాన్నతిం ముహుః ।

స్వస్థానం గచ్ఛ దేవేశ పరివారయుతః ప్రభో ॥

జాకా లే పునర్నాథ త్వయా గంతవ్యమా దరాత్ ।

ఇతి సంప్రార్థ్య బహుశ శ్శంకరం భక్తవత్సలమ్ ॥

విసర్జయేత్స్వ హృదయే తదపో మూర్ధ్ని విన్యసేత్ ।

ఇతి ప్రోక్త మశేషేణ మునయ శ్శివ పూజనమ్ ॥

భుక్తిముక్తి ప్రదం చైవ కిమన్య చ్ఛ్రోతు మర్హథ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయం ప్రథమ ఖండే సృష్ట్యు పాఖ్యానే శివపూజన వర్ణనం నామ త్రయోదశోఽధ్యాయః ॥

ఈ విధముగా పుష్పాంజలిని సమర్పించి మరల అనేక పర్యాయములు నమస్కరించవలెను. హే దేవదేవా! ప్రభో! పరివారముతో గూడి స్వస్థానమునకు వెళ్లుము. నాథా! పూజాకాలమునందు మరల దయతో విచ్చేయుము. ఈ రీతిగా భక్త వత్సలుడగు శంకరుని అనేక తెరంగుల ప్రార్థించి తన హృదయములోనికి విసర్జన చేసుకొనవలెను. ఆ జలములను శిరస్సుపై ఉంచుకొనవలెను. ఓ మునులారా! మీకీ విధముగా శివపూజను నిశ్శేషముగా చెప్పితిని. ఈ పూజ వలన భుక్తి, మరియు ముక్తి లభించును. మీరింకనూ ఏమి వినవగోరుచున్నారు?

శ్రీ శివ మహాపురాణములోని రెండవది యగు రుద్ర సంహితయందు సృష్ట్యు పాఖ్యాన ఖండములో శివ పూజా వర్ణనము అనే పదమూడవ అధ్యాయము ముగిసినది.

14 - శివ పూజ

ఋషయ ఊచుః ।

వ్యాసశిష్య మహాభాగ కథయ త్వం ప్రమాణతః ।

కైః పుష్పైః పూజిత శ్శంభుః కిం కిం యచ్ఛతి వై ఫలమ్ ॥

ఋషులు ఇట్లు పలికిరి-

ఓ వ్యాసశిష్యా! మహాత్మా! నీవు ప్రమాణ పూర్వకముగా చెప్పుము. శివుని ఏయే పుష్పములతో పూజించిన, ఏయే ఫలముల నిచ్చును?

సూత ఉవాచ ।

శౌనకాద్యాశ్చ ఋషయ శ్శృణుతాదర తోఽఖిలమ్ ।

కథయామ్యద్య సుప్రీత్యా పుష్పార్పణ వినిర్ణయమ్ ॥

ఏష ఏవ విధిః పృష్టో నారదేన మహర్షిణా ।

ప్రోవాచ పరమ ప్రీత్యా పుష్పార్పణ వినిర్ణయమ్ ॥

సూతుడిట్లు పలికెను-

శౌనకాది ఋషులారా! శ్రద్ధతో వినుడు. మీకీ నాడు పుష్పములను అర్పించుటయం◌ందు గల సర్వ నిర్ణయములను ప్రీతితో చెప్పెదను. పుష్పములను అర్పించుటలో గల ఈ నిర్ణయమును నారదమహర్షి ప్రశ్నించగా బ్రహ్మ మిక్కిలి ప్రీతితో చెప్పియున్నాడు.

బ్రహ్మోవాచ ।

కమలైర్బిల్వ పత్రైశ్చ శతపత్రై స్తథా పునః ।

శంఖ పుష్పై స్తథా దేవం లక్ష్మీకామోఽర్చ యేచ్ఛివమ్ ॥

ఏతైశ్చ లక్ష సంఖ్యాకైః పూజితశ్చేద్ధ్వ వేచ్ఛివః ।

పాపహా నిస్తథా విప్ర లక్ష్మీ స్స్యానాత్ర సంశయః ॥

వింశతిః కమలానాం తు ప్రస్థమేక ముదాహృతమ్ ।

బిల్వో దలసహస్రేణ ప్రస్థార్థం పరిభాషితమ్ ॥

శతపత్ర సహస్రణ ప్రస్థార్ధం పరిభాషితమ్ ।

పలైష్షోడశభిః ప్రస్థః పలం టంక దశః స్మృతః ॥

అనేనైవ తు మానేన తులామారోప యేద్యదా ।

సర్వాన్కా మానవాప్నోతి నిష్కామశ్చేచ్ఛివో భవేత్ ॥

సంపదలను కోరు భక్తుడు శివదేవుని కమలములతో, బిల్వపత్రములతో, పద్మములతో, మరియు శంఖపుష్పములతో అర్చించవలెను. హే మహర్షీ! లక్ష సంఖ్య గల ఈ పుష్పములతో శివుని అర్చించినచో, పాపములు పోవుటయే గాక, సంపదలు కలుగుననుటలో సందియము లేదు. ఇరువది కమలములకు ఒక ప్రస్థము అని పేరు. వేయి బిల్వ దళములకు అర్ధప్రస్థమని వాడుక. వేయి పద్మములు

అర్థప్రస్థమగును. పది టంకములు ఒక పలమనియు, పదునారు పలములు ఒక ప్రస్థమనియు చెప్పబడినది. భక్తుడు ఈ మానముతో పుష్పములను తూచి శివునకు సమర్పించినచో, కోర్కెలన్నియూ ఈడేరును. భక్తుడు కామనలు లేనివాడైనచో శివస్వరూపుడగును.

రాజ్యస్య కాముకో యో వై పార్థివానాం చ పూజయా ।

తోషయేచ్ఛంకరం దేవం దశకోట్యా మునీశ్వరాః ॥

లింగం శివం తథా పుష్పమఖండం తందులం తథా ।

చర్చితం చందనేనైవ జలధారాం తథా పునః ॥

ప్రతిరూపం తథా మంత్రం బిల్వీదల మనుత్తమమ్ ।

అథవా శతపత్రం చ కమలం వా తథా పునః ॥

శంఖ పుష్పై స్తథా ప్రోక్తం విశేషేణ పురాతనైః ॥

ఓ మునిశ్రేష్ఠులారా! రాజ్యమును కోరువాడు పదికోట్ల పుష్పములతో పార్థివ లింగములను పూజించి శంకరదేవుని సంతోషపెట్టవలెను. శివలింగమునకు చందనము నద్దవలెను. జలధారతో అభిషేకించవలెను. మంత్ర సహితముగా మారేడు దళములతో పూజించుట సర్వ శ్రేష్ఠము. పద్మములతో, కమలములతో, మరియు విశేషించి శంఖ పుష్పములతో పూజించవలెనని పూర్వర్షులు చెప్పిరి. ఇట్లు పూజించుట వలన ఇహలోకము నందు మాత్రమే గాక, పరలోకమునందు కూడ కోర్కెలన్నియు ఈడేరును.

ధూపం దీపం చ నైవేద్య మర్ఘ్యం చారిత్రికం తథా ।

ప్రదక్షిణాం నమస్కారం క్షమాపన విసర్జనే ॥

కృత్వా సాంగం తథా భోజ్యం కృతం యేన భవేదిహ ।

తస్య వై సర్వథా రాజ్యం శంకరః ప్రదదాతి చ ॥

ప్రాధాన్య కాముకో యో వై తదర్ధనార్చ యేత్పుమాన్ ।

కారాగృహ గతో యో వై లక్షేనైవార్చయే ద్ధరమ్ ॥

రోగగ్రస్తో యదా స్యాద్వై తదర్థేనార్చ యేచ్ఛివమ్ ।

కన్యాకామో భవేద్యో వై తదర్ధేన శివం పునః ॥

ధూప దీప నైవేద్యములను, అర్ఘ్యమును, హారతిని ఇచ్చి, ప్రదక్షిణ, నమస్కారములు చేయవలెను. క్షమార్పణ చెప్పి విసర్జించవలెను. తరువాత మృష్టాన్న భోజనమును పెట్టవలెను. ఇట్లు చేయు భక్తునకు శంకరుడు నిశ్చయముగా రాజ్యాధికారమును ఇచ్చును. ప్రధానాధికారమును కోరు పురుషుడు దీనిలో సగము పూజను చేయవలెను. కారాగృహమును పొందిన వ్యక్తి శివునకు లక్షార్చనను చేయవలెను. రోగపీడితుడగు భక్తుడు దానిలో సగము పూజను, కన్యను కోరువాడు మరల దానిలో సగము పూజను శివునకు చేయవలెను.

విద్యాకామ స్తథా యస్స్యా త్తదర్ధేనార్చ యేచ్ఛివమ్ ।

వాణీకామో భవేద్యో వై ఘృతేనైవార్చ యేచ్ఛివమ్ ॥

ఉచ్చాటనార్థం శత్రూణాం తన్మితేనైవ పూజనమ్ ।

మారణే వై తు లక్షేణ మోహనే తు తదర్ధతః ॥

సామంతానాం జయే చైవ కోటిపూజా ప్రశస్యతే ।

రాజ్ఞామయుత సంఖ్యం చ వశీ కరణ కర్మణి ॥

యశ సే చ తథా సంఖ్యా వాహనాద్యైస్సహస్రికా ।

ముక్తికామోర్చయేచ్ఛంభుం పంచకోట్యా సుభక్తితః ॥

విద్యను కోరువాడు దానిలో సగము పూజను శివునకు చేయవలెను. మధురమగు కంఠ ధ్వనిని కోరువాడు శివుని నేతితో అభిషేకించవలెను. శత్రు నాశమును కోరువాడు కోరికకు అనురూపముగా పూజించవలెను. శత్రు సంహారమైనచో లక్షార్చనను, శత్రుమోహనము కొరకై దానిలో సగము పూజను చేయవలెను. సామంతులను జయించగోరు రాజులు కోటిపూజను చేయవలెను. వశీకరణమును కోరువాడు పదివేల పూజను, యశస్సును కోరువాడు కూడా అదే పూజను, వాహనాదులను కోరువాడు సహస్రార్చనను చేయవలెను. ముక్తిని కోరువాడు భక్తితో శివునకు అయిదు కోట్ల పుష్పములతో పూజను చేయవలెను.

జ్ఞానార్థీ పూజయేత్కోట్యా శంకరం లోకశంకరమ్ ।

శివదర్శన కామో వై తదర్ధేన ప్రపూజయేత్ ॥

తథా మృత్యుంజయో జాప్యః కామనా ఫలరూపతః ।

పంచలక్షా జపా యర్హి ప్రత్యక్షం తు భవేచ్ఛివః ॥

లక్షేణ భజతే కశ్చి ద్ద్వితీయో జాతి సంభవః ।

తృతీయే కామనాలాభ శ్చతుర్థే తం ప్రపశ్యతి ॥

పంచమం చ యదా లక్షం ఫలం యచ్ఛత్య సంశయమ్ ।

అనేనైవ తు మంత్రేణ దశలక్షే ఫలం లభేత్ ॥

జ్ఞానమును కోరువాడు లోకములకు మంగళములనిచ్చే శంకరునకు కోటిపూజను చేయవలెను. శివుని దర్శించగోరువాడు దానిలో సగము పూజను చేయవలెను. ఇదే విధముగా మృత్యుంజయమంత్రమును కోరికలను బట్టి జపించవలెను. అయిదు లక్షలు జపించినచో శివుడు ప్రత్యక్షమగును. లక్ష జపించగానే ఒక మహాత్ముడు భక్తుడై సేవించును. రెండు లక్షలు జపించగానే పూర్వ జన్మస్మృతి కలుగును. మూడు లక్షలు జపించినచో కోర్కెలు ఈడేరును. నాల్గవ లక్ష పూర్తి అయినచో శివుడు ప్రత్యక్షమై ఫలమునిచ్చుననుటలో సందేహము లేదు. ఈ మృత్యుంజయ మంత్రమును పది లక్షలు జపించినచో మహా ఫలము సిద్ధించును.

ముక్తికామో భవేద్యో వై దర్భైశ్చ పూజనం చరేత్ ।

లక్ష సంఖ్యా తు సర్వత్ర జ్ఞాతవ్యా మునిసత్తమ ॥

ఆయుః కామో భవేద్యో వై దూర్వాభిః పూజనం చరేత్ ।

పుత్రకామో భవేద్యో వై ధత్తూరకు సుమైశ్చరేత్ ॥

రక్తదండశ్చ ధత్తూరః పూజనే శుభదః స్మృతః ।

అగస్త్య కుసుమైశ్చైవ పూజకస్య మహద్యశః ॥

ముక్తిని కోరువాడు దర్భలతో పూజించవలెను. ఓ మునిశ్రేష్ఠా! ఈ పూజలనన్నిటిని లక్ష సంఖ్యలో చేయవలెనని యెరుంగుము. ఆయుర్దాయమును కోరువాడు దూర్వలతో పూజించవలెను. పుత్రుని కోరువాడు ధత్తూర పుష్పములతో పూజించవలెను. ఎర్రని కాడగల ధత్తూర (ఉమ్మెత్త) పుష్పములతో పూజించినచో శుభములు కలుగునని చెప్పబడెను. అగస్త్య (అవిసె) పుష్పములతో పూజించువానికి గొప్ప కీర్తి కలుగును.

భుక్తిముక్తి ఫలం తస్య తులస్యా పూజయేద్యది ।

అర్క పుష్పైః ప్రతాపశ్చ కుబ్జ కల్హారకై స్తథా ॥

జపాకు సుమపూజా తు శత్రూణాం మృత్యుదా స్మృతా ।

రోగోచ్చాటనకానీహ కరవీరాణి వై క్రమాత్ ॥

బంధుకైః భూషణా వాప్తిర్జాత్యా వాహోన్న సంశయః ।

అతసీ పుష్పకైర్దేవం విష్ణువల్లభతా మియాత్ ॥

శమీపత్రైస్తథా ముక్తిః ప్రాప్యతే పురుషేణ చ ।

మల్లికాకుసుమై ర్దత్తై స్త్రియం శుభతరం శివః ॥

తులసితో పూజించు భక్తునకు భుక్తి, ముక్తి లభించును. జిల్లేడు పుష్పములతో పూజించిన భక్తునకు పరాక్రమము కలుగును. ఎర్రకలువలతో, మరియు ఉత్తరేణి పుష్పములతో పూజించిననూ అదే ఫలము కలుగును. ఎర్ర గులాబి పువ్వులతో పూజించినచో, శత్రువునకు మృత్యువు కలుగును. ఎర్రగన్నేరు పుష్పములతో పూజించినచో రోగములు తొలగి పోవును. జాజి పువ్వులతో పూజించు వానికి వాహనములు లభించుననుటలో సందేహము లేదు. శివుని అవిసె పువ్వులతో పూజించువాడు విష్ణువునకు ప్రియుడగును. జమ్మిపత్రి తో పూజించు భక్తుడు ముక్తిని పొందును. మల్లెలతో పూజించు భక్తునకు శివుడు పతివ్రత యగు భార్యను అను గ్రహించును.

యూథికా కుసుమై సస్యైర్గృహం నైవ విముచ్యతే ।

కర్ణికారై స్తథా వస్త్ర సంపత్తి ర్జాయతే నృణామ్ ॥

నిర్గుండీ కుసుమై ర్లోకే మనో నిర్మలతాం వ్రజేత్ ।

బిల్వపత్రై స్తథా లక్షై స్సర్వాన్కామాన వాప్నుయాత్ ॥

శృంగార హారపుష్పై స్తు వర్ధతే సుఖ సంపదా ।

ఋతు జాతాని పుష్పాణి ముక్తిదాని న సంశయః ॥

రాజికా కుసుమానీహ శత్రూణాం మృత్యు దాని చ ।

ఏషాం లక్షం శివే దద్యాద్ద ద్యాచ్చ విపులం ఫలమ్ ॥

మల్లెలతో, మరియు ధాన్యములతో ఆరాధించు వానికి నివాసగృహము చేయి జారిపోదు◌ు. కొండగోగు పువ్వులతో పూజించు మానవులకు వస్త్ర సమృద్ధి కలుగును, లోకములో వావిలి పువ్వులతో పూజించు వారికి మనస్సు నిర్మలమగును. లక్ష బిల్వార్చన చేయు మానవునకు కోర్కెలన్నియూ ఈడేరును. సిందూరపుష్పములతో మరియు మాలతో అర్చించు వానికి సుఖసంపదలు వర్ధిల్లును. ఆయా ఋతువుల యందు లభించు పుష్పములతో పూజించినచో ముక్తి లభించుననుటలో సందేహము లేదు. ఆవ పుష్పములతో పూజించిన వాని శత్రువులు మరణించెదరు. వీటిని లక్షపుష్పములను శివునకు అర్పించినచో, శివుడు మహాఫలము నిచ్చును.

విద్యతే కుసుమం తన్న యన్నైవ శివవల్లభమ్ ।

చంపకం కేతకం హిత్వా త్వన్యత్సర్వం సమర్పయేత్ ॥

అతః పరం చ ధాన్యానాం పూజనే శంకరస్య చ ।

ప్రమాణం చ ఫలం సర్వం ప్రీత్యా శృణు చ సత్తమ ॥

తందులా రోపణే నృణాం లక్ష్మీ వృద్ధిః ప్రజాయతే ।

అఖండిత విధౌ విప్ర సమ్యగ్భక్త్యా శివో పరి ॥

షట్కేనైవ తు ప్రస్థానాం తదర్ధేన తథా పునః ।

పలద్వయం తథా లక్ష మానేన సముదా హృతమ్ ॥

పూజాం రుద్ర ప్రధానేన కృత్వా వస్త్రం సుసుందరమ్ ।

శివో పరి న్యసేత్తత్ర తందులార్పణ ముత్తమమ్ ॥

శివునకు ప్రియము కాని పుష్పము లేనే లేదు. సంపంగి, మొగలి పువ్వులను విడిచి పెట్టి, మిగిలిన పుష్పములనన్నిటినీ సమర్పించవలెను. ఓ మహర్షీ! శంకరునకు ధాన్యములతో చేయు పూజలకు ఫలమును, ధాన్యముల ప్రమాణమును వివరముగా ఇప్పుడు చెప్పెదను. ప్రీతితో వినుము. ఓ విప్రా! మానవులు శివునిపై చక్కని భక్తితో నూకలు లేని బియ్యమును పోసి పూజించినచో, సంపదలు అభివృద్ధి చెందును. ఆరు ప్రస్థములు గాని దానిలో సగము గాని, రెండు పలములు గాని, మరియు లక్ష (ఒక మానము) గాని బియ్యముతో పూజించవలెను. ప్రధానముగా రుద్రాధ్యాయముతో పూజను చేసి, శివుని పై సుందరమగు వస్త్రమునుంచి, దానిపై శ్రేష్ఠమగు బియ్యమును అర్పించవలెను.

ఉపరి శ్రీ ఫలం త్వేకం గంధపుష్పాదిభి స్తథా ।
రోపయిత్వా చ ధూపాది కృత్వా పూజాఫలం లభేత్ ॥
ప్రాజాపత్యం ద్వయం రౌప్య మాసంఖ్యా చ దక్షిణా ।
దేయా తదుపదేష్ట్రే హి శక్త్యా వా దక్షిణా మతా ॥
ఆదిత్య సంఖ్య యా తత్ర బ్రాహ్మణాన్ భోజయేత్తతః ।
లక్షపూజా తథా జాతా సాంగం చ మంత్ర పూర్వకమ్ ॥
శతమష్టోత్తరం తత్ర మంత్రే విధిరుదా హృతః ।
తిలానాం చ పలం లక్షం మహాపాతక నాశనమ్ ॥
ఏకాదశ పలైరేవ లక్షమానము దాహృతమ్ ।
పూర్వవత్పూ జనం తత్ర కర్తవ్యం హిత కామ్యయా ॥

దానిపైన గంధపుష్పాదులచే అలంకరింపబడిన మారేడు ఫలము నొకదానిని ఉంచి ధూపాది ఉపచారములను చేసినచో పూజా ఫలము సిద్ధించును. ఆ బియ్యము నంతనూ రెండు రూప్యముల దక్షిణతో సహా ఈ వ్రతమును ఉపదేశించిన వానికి ఈయవలెను. దక్షిణ యథాశక్తి యైననూ కావచ్చును. తరువాత పన్నెండు మంది బ్రాహ్మణులకు భోజనమిడవలెను. ఇట్లు చేయట వలన మంత్ర పూర్వకముగా సంపూర్ణ లక్షార్చనా ఫలము లభించును. మంత్రమును నూట యెనిమిది సార్లు జపించవలెనని విధి గలదు. పలము, లేక లక్ష (ఒక మానము) తిలలతో ఇదే విధముగా పూజించినచో, మహాపాపములు తొలగిపోవును. పదకొండు పలములు ఒక లక్ష యగును. తిలలను శివునిపై నుంచి తరువాత పూర్వము చేసిన విధముగా పూజించు భక్తుడు హితములను పొందును.

భోజ్యా వై బ్రాహ్మణాస్తస్మా దత్ర కార్యా నరేణ హి ।
మహా పాతకజం దుఃఖం తత్క్షణాన్న శ్యతి ధ్రువమ్ ॥
యవపూజా తథా ప్రోక్తా లక్షేణ పరమా శివే ।
ప్రస్థానా మష్టకం చైవ తథా ప్రస్థార్ధకం పునః ॥
పల ద్వయ యుతం తత్ర మానమేత త్పు రాతనమ్ ।
యవపూజా చ ముని భి స్స్వర్గ సౌఖ్య వివర్ధినీ ॥
ప్రాజాపత్యం బ్రాహ్మణానాం కర్తవ్యం చ ఫలేప్సుభిః ।
గోధూమాన్నైస్తథా పూజా ప్రశస్తా శంకరస్య వై ॥

భక్తుడు అటు పిమ్మట బ్రాహ్మణులకు భోజనము నిడవలెను. ఇట్లు చేయుట వలన మహాపాపములనుండి పుట్టే దుఃఖము వెను వెంటనే నిశ్చితముగా నాశనమగును. లక్ష మానము గల సగ్గు బియ్యమును శివునకు అర్పించుట చాల శ్రేష్ఠము. మరియు ఎనిమిదిన్నర ప్రస్థములు, రెండు పలముల సగ్గు బియ్యమును అర్పించవలెనని పూర్వర్షులు మానమును నిర్ణయించిరి. ఇట్లు సగ్గు బియ్యమును అర్పించుట వలన స్వర్గసౌఖ్యములు లభించునని మహర్షులు చెప్పిరి. ఫలమును కోరు భక్తులు ఆ బియ్యమును అంతయూ బ్రాహ్మణులకు దానమీయవలెను. శంకరుని గోధుమలతోను, అన్నముతోను పూజించుట మిక్కిలి శ్రేష్ఠము.

సంతతి ర్వర్ధతే తస్య యది లక్షావధిః కృతా ।
ద్రోణార్ధేన భవేల్లక్షం విధానం విధి పూర్వకమ్ ॥
ముద్గానాం పూజనే దేవశ్శివో యచ్ఛతి వై సుఖమ్ ।
ప్రస్థానాం సప్తకేనైవ ప్రస్థార్ధే నాథ వా పునః ॥
పల ద్వయయుతే నైవ లక్షముక్తం పురాతనైః ।
బ్రాహ్మణాశ్చ తథా భోజ్యా రుద్ర సంఖ్యా ప్రమాణతః ॥
ప్రియంగు పూజ నాదేవ ధర్మాధ్యక్షే పరాత్మని ఈ
ధర్మార్థ కామా వర్ధంతే పూజా సర్వ సుఖావహా ॥
ప్రస్థైకేన చ తస్యోక్తం లక్షమేకం పురాతనైః ।
బ్రహ్మ భోజం తథా ప్రోక్తమర్క సంఖ్యా ప్రమాణతః ॥

లక్ష పరిమాణము గల బియ్యమును అర్పించు భక్తునికి సంతానము వర్ధిల్లును. ద్రోణము అనే పరిమాణములో సగము లక్ష అగును. ఇది శాస్త్రీయ విధానము. పెసలతో పూజించినచో శివుడు సుఖము నిచ్చును. ఏడున్నర ప్రస్థములకు రెండు పలములను కలిపినచో లక్ష అగునని పూర్వర్షులు చెప్పిరి. మరియు, పదకొండు మంది బ్రాహ్మణులకు భోజనము నిడవలెను. ధర్మాధ్యక్షుడు, పరమాత్మయగు శివునకు ప్రియంగు ధాన్యము (కొర్ర ధాన్యము) ను సమర్పించినచో, ధర్మార్థకామములు వర్ధిల్లి, సర్వసుఖములు కలుగును. ఈ ధాన్యమును ఒక ప్రస్థముతో కూడ ఒక లక్ష ప్రమాణములో అర్పించవలెనని పూర్వర్షులు చెప్పిరి. మరియు పన్నెండు మంది బ్రాహ్మణులకు భోజనము నిడవలెనని చెప్పబడినది.

రాజి కాపూజనం శంభోశ్శత్రో ర్మృత్యు కరం స్మృతమ్ ।
సార్షపానాం తథా లక్షం పలైర్వింశతి సంఖ్యయా ॥
తేషాం చ పూజనాదేవ శత్రో ర్మృత్యురుదా హృతః ।
ఆఢీకానాం దలైశ్చైవ శోభయిత్వార్చ యేచ్ఛివమ్ ॥
వృతా గౌశ్చ ప్రదా తవ్యా బలీవర్ద స్తథైవ చ ।
మరీచ సంభవా పూజా శత్రో ర్నాశకరీ స్మృతా ॥
నానా సుఖకరీ హ్యేషా పూజా సర్వఫల ప్రదా ।
ధాన్యానామితి ప్రోక్తం మయా తే మునిసత్తమ ॥

శంభుని నల్ల ఆవాలతో పూజించినచో శత్రువు మృత్యువును పొందును. ఇరువది పలముల తెల్ల ఆవాలు ఒక లక్ష మానమగును. లక్ష ఆవాలతో శివుని పూజించుట తోడనే శత్రువు నశించును. కందిపువ్వుల దళములతో శివుని అలంకరించి పూజించవలెను. దూడతో కూడిన ఆవును, ఎద్దును దానము చేయవలెను. మిరియాలతో పూజించినచో శత్రువు నశించునని చెప్పబడినది. ఈ పూజ సర్వసుఖములను, సర్వఫలములను ఇచ్చును. ఓ మునిశ్రేష్ఠా! నేను నీకింతవరకు ధాన్యములతో పూజచేయు విధమును తెలిపితిని

లక్ష మానం తు పుష్పాణాం శృణు ప్రీత్యా మునీశ్వర ।

ప్రస్థానాం చ తథా చైకం శంఖపుష్ప సముద్భవమ్ ॥

ప్రోక్తం వ్యాసేన లక్షం హి సూక్ష్మమాన ప్రదర్శినా ।

ప్రస్థై రేకాద శైర్జాతీ లక్ష మానం ప్రకీర్తితమ్ ॥

యూథికాయా స్తథా మానం రాజికాయా స్తదర్ధకమ్ ।

ప్రస్థైర్వింశతికై శ్చైవ మల్లికామాన ముత్తమమ్ ॥

తిల పుష్పైస్తథా మానం ప్రస్థాన్న్యూనం తథైవ చ ।

తతశ్చ ద్విగుణం మానం కరవీరభవే స్మృతమ్ ॥

ఓ మునిశ్రేష్ఠా! పుష్పములకు వర్తించే లక్షమానమును ప్రీతితో వినుము. శంఖపుష్పముల ఒక ప్రస్థము ఒక లక్షయగునని సూక్ష్మమానమును వివరించిన వ్యాసుడు చెప్పినాడు. పదకొండు ప్రస్థముల అడవి మల్లెలు ఒక లక్షయగును. కొండమల్లెల మానము కూడా ఇంతే. దీనిలో సగము ఆవపువ్వులు లక్షయగును. ఇరువది ప్రస్థముల తీగమల్లె పువ్వులు ఒక లక్షయగును. ప్రస్థము కంటే కొద్ది తక్కువ నువ్వుల పువ్వులు ఒక లక్షయగును. దీనికి రెండు రెట్లు ఎర్రగన్నేరు పువ్వులు ఒక లక్ష మానమగును.

నిర్గుండీ కుసుమే మానం తథైవ కథితం బుధైః ।

కర్ణికారే తథా మానం శిరీషకు సుమే పునః ॥

బంధుజీవే తథా మానం ప్రస్థానం దశకేన చ ।

ఇత్యాద్యైర్వి విధైర్మానం దృష్ట్వా కుర్యాచ్ఛి వార్చనమ్ ॥

సర్వకామ సమృద్ధ్యర్థం ముక్త్యర్థం కామనో జ్ఝితః ।

అతః పరం ప్రవక్ష్యామి ధారాపూజా ఫలం మహత్ ॥

యస్య శ్రవణ మాత్రేణ కల్యాణం జాయతే నృణామ్ ।

విధాన పూర్వకం పూజాం కృత్వా భక్త్యా శివస్య వై ॥

పశ్చాచ్చ జలధారా హి కర్తవ్యా భక్తి తత్పరైః ।

సిందూర పుష్పముల విషయములో కూడ మానము ఇటులనే అనియు, కొండగోగు పువ్వులకు మరియు దిరిసెన పువ్వులకు ఇదియే మానమనియు పండితులు చెప్పెదరు. మంకెన పుష్పముల విషయములో నలభైమానికెల కొలత ఒక లక్షయగును. భక్తుడు ఈ వివిధ మానములను పరిశీలించి, శివుని అర్చించినచో, సర్వకామనలు సిద్ధించును. కామనలు లేని భక్తునకు ముక్తి లభించును. ఈపైన పరమ పవిత్రమైన ధారాపూజ, యొక్క ఫలమును చెప్పెదను. దీనిని విన్నంత మాత్రాన మానవులకు.మంగళములు కలుగును. శివునకు యథావిధిగా భక్తితో పూజసలిపి, ఆ తరువాత భక్తి తత్పరులగు సాధకులు శివునిపై జలధారను ఏర్పాటు చేయవలెను.

జ్వరప్రలాప శాంత్యర్థం జలధారా శుభావహా ॥

శతరుద్రియ మంత్రేణ రుద్రస్యైకాదశేన తు ।

రుద్ర జాప్యేన వా తత్ర సూక్తేన పౌరుషేణ వా ॥

షడంగే నాథ వా తత్ర మహామృత్యుం జయేన చ ।

గాయత్ర్యా వా నమోంతైశ్చ నామభిః ప్రణవాది భిః ॥

మంత్రైర్వాథాగ మోక్తైశ్చ జలధారాదికం తథా ।

సుఖసంతాన వృద్ధ్యర్థం ధారాపూజన ముత్తమమ్ ॥

నానాద్రవ్యైశ్శు భైర్దివ్యైః ప్రీత్యా సద్భస్మధారణా ।

ఘృతధారా శివే కార్యా యావన్మంత్ర సహస్రకమ్ ॥

జ్వరము, దానిలో కలిగే ప్రలాపము శాంతించి, శుభములు కలుగవలెనన్నచో, శివునిపై జలధారను అభిషేకించవలెను. శతరుద్రీయమును పదకొండు సార్లు, లేదా పురుషసూక్తమును పఠించి అభిషేకించవలెను. ఋషి, దేవత, ఛందస్సు, బీజము, శక్తి, కీలకము అను ఆరు అంగములతో కూడిన మహామృత్యుంజయ మంత్రముతో గాని, గాయత్రీ మంత్రముతో గాని, లేదా ఓం కారముతో మొదలిడి నమః తో అంతమయ్యే నామములతో గాని అభిషేకించవలెను. లేదా, ఆగమోక్త మంత్రములచే జలధారను శివునిపై అభిషేకించినచో, అది ఉత్తమమగు అభిషేకమగును. దానివలన చక్కని సంతానము కలుగును. భక్తుడు మంచి భస్మను ధరించి, శుభ ద్రవ్యములతో శివుని పూజించవలెను. సహస్ర నామములను పఠిస్తూ నేతిధారతో శివుని అభిషేకించవలెను.

తథా వంశస్య విస్తారో జాయతే నాత్ర సంశయః ।

ఏవం మదుక్త మంత్రేణ కార్యం వై శివ పూజనమ్ ॥

బ్రహ్మ భోజ్యం తథా ప్రోక్తం ప్రాజాపత్యం మునీశ్వరైః ।

కేవలం దుగ్ధధారా చ తదా కార్యా విశేషతః ॥

శర్కరామి శ్రితా తత్ర యదా బుద్ధిర్జడో భవేత్ ।

తస్యా సంజాయతే జీవసదృశీ బుద్ధిరుత్తమా ॥

యావన్మంత్రాయుతం న స్యా త్తావద్ధారాప్ర పూజనమ్ ।

అపుడు వంశము విస్తరించుననుటలో సందియము లేదు. ఈ విధముగా నేను చెప్పిన మంత్రముతో శివుని పూజించవలెను. మరియు బ్రాహ్మణులకు భోజనమునిడి, ప్రాజాపత్య వ్రతము నాచరించవలెనని మునిశ్రేష్ఠులు చెప్పినారు. బుద్ధి మాంద్యము గల భక్తుడు శివునిపై పంచదార కలిపిన పాలతో ధారారూపముగా, అభిషేకించినచో, అట్టి భక్తునకు తగిన ఉత్తమమగు బుద్ధి కలుగును. పదివేల మంత్ర జపము పూర్తియగు వరకు ధారతో నిరంతరముగా అభిషేకించవలెను.

యదా చోచ్చాటనం దేహే జాయతే కారణం వినా ॥

యత్ర కుత్రాపి వా ప్రేమ దుఃఖం చ పరివర్ధితమ్ ।

స్వగృహే కలహో నిత్యం యదా చైవ ప్రజాయతే ॥

తద్ధారాయాం కృతాయాం వై సర్వం దుఃఖం విలీయతే ।

శత్రూణాం తాపనార్థం వై తైలధారా శివోపరి ॥

కర్తవ్యా సుప్రయత్నేన కార్య సిద్ధిర్ధ్రువం భవేత్ ।

వాసితేనైవ తైలెన భోగవృద్ధిః ప్రజాయతే ॥

శరీరములో కారణము లేకుండా ఉద్వేగము కలిగినప్పుడు, ఏదో ఒక వస్తువుపై లేక వ్యక్తిపై ప్రేమ కలిగి దుఃఖము పెరిగినప్పుడు, ఇంటిలో నిత్యము కొట్లాటలు బయలుదేరినప్పుడు, అట్టి ధారతో అభిషేకించినచో దుఃఖములన్నియు తొలగిపోవును. శత్రువులను తపింపజేయగోరు వ్యక్తి శివునిపై తైల ధారతో ప్రయత్న పూర్వకముగా అభిషేకించినచో, తప్పక కార్యసిద్ధి కలుగును. సువాసన నూనెతో అభిషేకించినచో భోగములు వర్ధిల్లును.

సార్షపేనైవ తైలేన శత్రునాశో భవేద్ధ్రువమ్ ।

మధునా యక్ష్మరాజో వై గచ్ఛేచ్చ శివ పూజనాత్ ॥

ధారా చేక్షుర సస్యాపి సర్వానందకరీ శివే ।

ధారా గంగాజలస్యైవ భుక్తిముక్తి ఫలప్రదా ॥

ఏతాస్సర్వాశ్చ యాః ప్రోక్తా మృత్యుంజయ సముద్భవాః ।

తత్రాయుత ప్రమాణం హి కర్తవ్యం తద్విధానతః ॥

కర్తవ్యం బ్రాహ్మణానాం చ భోజ్యం వై రుద్ర సంఖ్యయా ।

ఏతత్తే సర్వమాఖ్యాతం యత్ పృష్టోఽహం మునీశ్వర ॥

ఏతద్వై సఫలం లోకే సర్వకామ హితా వహమ్ ।

ఆవాల నూనెతో అభిషేకించినచో, శత్రువులు నిశ్చయముగా నశించెదరు. తేనెతో శివుని అభిషేకించి పూజించినచో, దీర్ఘవ్యాధి తొలగిపోవును. శివునకు చెరుకు రసముతో అభిషేకించినచో సర్వానందములు కలుగును. గంగా జలధారతో అభిషేకించినచో భుక్తి, ముక్తి కలుగును. ఈ అభిషేకములనన్నిటినీ పదివేల మృత్యుంజయ జపము పూర్తియగు వరకు చేయవలెనని విధి. అభిషేకానంతరము పదకొండు మంది బ్రాహ్మణులకు భోజనమునిడవలెను. ఓ మునిశ్రేష్ఠా! నీవు అడిగిన దానిని అంతయూ నీకు చెప్పితిని. ఈ జ్ఞానమును విన్న మానవుడు ఈ లోకములో సర్వకామనలను, పాతములను పొందును.

స్కందోమాస హితం శంభుం సంపూజ్య విధినా సహ ॥
యత్ఫలం లభతే భక్త్యా తద్వదామి యథాశ్రుతమ్ ।
అత్ర భుక్త్వాఖిలం సౌఖ్యం పుత్ర పౌత్రాదిభి శ్శుభమ్ ॥
తతో యాతి మహేశస్య లోకం సర్వసుఖా వహమ్ ।
సూర్యకోటి ప్రతీకాశైర్వి మానైస్సర్వ కామగైః ॥
రుద్ర కన్యాసమా కీర్ణైర్గేవాద్య సమన్వితైః ।
క్రీడతే శివభూతశ్చ యావదా భూత సంప్లవమ్ ॥
తతో మోక్షమ వాప్నోతి విజ్ఞానం ప్రాప్య చావ్యయమ్ ॥
ఇతి శ్రీ శివ మహపురాణే ప్రథమ ఖండే ద్వితీయాయాం రుద్ర సం౦హితాయం సృష్ట్య పాఖ్యానే శివపూజా విధాన వర్ణనం నామ చతుర్దశోఽధ్యాయః ॥

స్కందునితో, పార్వతితో కూడియున్న శంభుని యథావిధిగా భక్తితో పూజించిన వాని౦కి కలుగు ఫలమును నేను విన్న మేరకు చెప్పెదను. అట్టివాడు ఈ లోకములో పుత్రులతో, పౌత్రులతో కూడిన మంగళకరములగు సౌఖ్యములనన్నిటినీ అనుభవించి, ఆ తరువాత సర్వసుఖముల నొసగు మహేశుని లోకమును పొందును. అచట శివస్వరూపుడై, కోటి సూర్యుల కాంతితో ప్రకాశించే, యథేచ్ఛా సంచారము గల, రుద్ర కన్యలతో నిండియున్న, గానముతో వాద్యములతో అలరారే విమానములనధిష్ఠించి, మహా ప్రలయము వరకు క్రీడించును. తరువాత వినాశరహితమగు విజ్ఞానమును పొంది, మోక్షమును పొందును.

శ్రీ శివ మహపురాణములోని రెండవదియగు రుద్ర సంహితయందు సృష్ట్య పాఖ్యా౦నమనే మొదటి ఖండము నందు శివపూజా వర్ణనమనే పదునాల్గవ అధ్యాయము ముగిసినది.

15 - రుద్రావతారావిర్భావము

నారద ఉవాచ ।

విధే విధే మహాభాగ ధన్యస్త్వం సురసత్తమ ।
శ్రావితాద్యాద్భుతా శైవకథా పరమ పావనీ ॥
తత్రాద్భుతా మహాదివ్యా లింగోత్పత్తి శ్రుతా శుభా ।
శ్రుత్వా యస్యాః ప్రభావం చ దుఃఖనాశో భవేదిహ ॥
అనంతరం చ యజ్జాతం మాహాత్మ్యం చరితం తథా ।
సృష్టేశ్చైవ ప్రకారం చ కథయ త్వం విశేషతః ॥

నారదుడిట్లు పలికెను-

హే బ్రహ్మన్! మహాత్మా! సురశ్రేష్ఠా! నీవు ధన్యుడవు. నీవీనాడు అద్భుతము, పరమపవిత్రమునగు శివగాథను వినిపించితివి. ఆ గాథలో భాగముగా మిక్కిలి దివ్యమైనది, శుభకరము అగు లింగోద్భవమును వినిపించితివి. లింగ మాహాత్మ్యమును విన్న మానవులకు ఈ లోకములో దుఃఖము నశించును. లింగోద్భవము తరువాత జరిగిన వృత్తాంతమును, మాహాత్మ్యమును, సృష్టి ప్రకారమును వివరించి చెప్పుము.

బ్రహ్మోవాచ ।

సమ్యక్ పృష్టం చ భవతా యజ్జాతం తదనంతరమ్ ।
కథయిష్యామి సంక్షేపాద్యథా పూర్వం శ్రుతం మయా ॥
అంతర్హితే తదా దేవే శివరూపే సనాతనే ।
అహం విష్ణుశ్చ విప్రేంద్ర అధికం సుఖమాప్తవాన్ ॥
మయా చ విష్ణునా రూపం హంస వారాహయోస్తదా ।
సంవృతం తు తతస్తాభ్యాం లోకసర్గావనేచ్ఛయా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను-

నీవు చక్కగా ప్రశ్నించితివి. తరువాత జరిగిన వృత్తాంతమును నేను పూర్వము వినియుంటిని. ఆ వృత్తాంతమును సంగ్రహముగా చెప్పెదను. అపుడు సనాతనుడగు శివదేవుడు అంతర్హితుడయ్యెను. హే విప్రశ్రేష్ఠా! నేను మరియు విష్ణువు మిక్కిలి సుఖమును పొందితిమి. అపుడు లోకములను సృష్టించవలెననే కోరిక గలవాడనై నేను హంస రూపమును ఉపసంహరించుకుంటిని. విష్ణువు లోకములను రక్షించుటకై వరాహ రూపమును ఉపసంహరించెను.

నారద ఉవాచ ।

విధే బ్రహ్మన్ మహాప్రాజ్ఞ సంశయో హృది మే మహాన్ ।
కృపాం కృత్వాతులాం శీఘ్రం తం నాశయితుమర్హసి ॥
హంస వారాహయో రూపం యువా భ్యాం చ ధృతం కథమ్ ।
అన్య ద్రూపం విహాయైవ కిమత్ర వద కారణమ్ ॥

నారదుడిట్లు పలికెను-

హే బ్రహ్మన్! నీవు మహాప్రాజ్ఞుడవు. నా హృదయములో గొప్ప సందేహము ఒకటి గలదు. నీవు దయతో ఆ సందేహమును వెనువెంటనే పారద్రోల దగుదువు. మీరిద్దరు ఇతర రూపములను వీడి హంస వరాహ రూపములను మాత్రమే ధరించుటకు గల కారణమేమియో చెప్పుము.

సూత ఉవాచ ।

ఇత్యేతద్వచనం శ్రుత్వా నారదస్య మహాత్మనః ।
స్మృత్వా శివపదాం భోజం బ్రహ్మా సాదరమ బ్రవీత్ ॥

సూతుడిట్లు పలికెను-

నారద మహాత్ముని ఈ మాటను విని, బ్రహ్మ శివుని పాదపద్మములను స్మరించి ప్రేమతో నిట్లనెను.

బ్రహ్మోవాచ ।

హంసస్య చోర్ధ్వ గమనే గతిర్భవతి నిశ్చలా ।
తత్త్వాతత్త్వ వివేకోఽస్తి జలదుగ్ధ విభాగవత్ ॥
అజ్ఞాన జ్ఞానయోస్తత్వం వివేచయతి హంసకః ।
హంసరూపం ధృతం తేన బ్రహ్మా సృష్టికారిణా ॥
వివేకో నైవ లబ్ధశ్చ యతో హంసో వ్యలీయత ।
శివస్వరూప తత్త్వస్య జ్యోతీరూపస్య నారద ॥
సృష్టి ప్రవృత్తి కామస్య కథం జ్ఞానం ప్రజాయతే ।
యతో లబ్ధో వివేకోఽపి న మయా హంస రూపిణా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను-

హంస నిశ్చలముగా పైకి పయనించగలదు. మరియు, నీటిని పాలను వేరు చేసిన తీరున, హంస తత్త్వమును, అతత్త్వమును, జ్ఞానమును, అజ్ఞానమును వేరు చేయగలదు. అందువలననే, సృష్టికర్తయగు బ్రహ్మ హంస రూపమును ధరించెను. ఓ నారదా! జ్యోతి స్వరూపుడగు శివుని తత్త్వము యొక్క వివేకము, ఆ హంస రూపము లీనమగుటచే, నాకు లభించనే లేదు. సృష్టిలో ప్రవర్తిల్లవలెననే కోరిక గలవానికి జ్ఞానము ఎట్లు కలుగును? హంస రూపమును పొందియూ నేను వివేకమును పొందలేకపోతిని.

గమనేఽ ధో వరాహస్య గతిర్భవతి నిశ్చలా ।

ధృతం వారాహ రూపం హి విష్ణునా వన చారిణా ॥

అథవా భవకల్పార్థం తద్రూపం హి ప్రకల్పితమ్ ।

విష్ణునా చ వరాహస్య భువనావన కారణా ॥

యద్దినం హి సమారభ్య తద్రూపం ధృతవాన్హరిః ।

తద్దినం ప్రతి కల్పోఽ సౌ కల్పో వారాహ సంజ్ఞకః ॥

ఇతి ప్రశ్నోత్తరం దత్తం ప్రస్తుతం శృణు నారద ।

స్మృత్వా శివపదాం భోజం వక్ష్యే సృష్టివిధిం మునే ॥

అంతర్హితే మహాదేవే త్వహం లో కపితా మహః ।

తదీయం వచనం కర్తు మధ్యాయన్ ధ్యానతత్పరః ॥

క్రిందికి దూసుకుపోవుటలో వరాహమునకు స్థిరమైన గమనము గలదు. అందువలననే, వనములయందు సంచరించు విష్ణువు వరాహరూపమును ధరించెను. లేదా, లోకములను రక్షించు విష్ణువు సృష్టిలో కల్ప వ్యవస్థ కొరకై ఆ రూపమును ధరించియుండును, ఏనాడు హరి ఆ రూపమును ధరించెనో, ఆ నాటి నుండి ప్రవర్తిల్లిన కల్పమునకు వరాహ కల్పమని పేరు వచ్చెను. ఓ నారదా! నీ ప్రశ్నలలో కొన్నింటికి నీకు సమాధానముల నిచ్చితిని. ఓ మహర్షీ! నేనిపుడు శివుని పాద పద్మములను స్మరించి సృష్టి ప్రకారమును చెప్పెదను. మహా దేవుడు అంతర్ధానము కాగానే లోకములకు పితామహుడనగు నేను శివుని ఆజ్ఞను పాలించుటకై ధ్యానమగ్నుడనైతిని.

నమస్కృత్య తదా శంభుం జ్ఞానం ప్రాప్య హరేస్తదా ।

ఆనందం పరమం గత్వా సృష్టిం కర్తుం మనో దధే ॥

విష్ణుశ్చాపి తదా తత్ర ప్రణిపత్య సదాశివమ్ ।

ఉపదిశ్య చ మాం తాత హ్యంతర్ధానము పాగతః ॥

బ్రహ్మాండాచ్చ బహిర్గత్వా ప్రాప్య శంభో రను గ్రహమ్ ।

వైకుంఠనగరం గత్వా తత్రో వాస హరిస్సదా ॥

అహం స్మృత్వా శివం తత్ర విష్ణుం వై సృష్టి కామ్యయా ।

పూర్వం సృష్టం జలం యచ్చ తత్రాంజలి ముదా క్షిపమ్ ॥

అపుడు నేను శంభునకు నమస్కరించి, విష్ణువునుండి జ్ఞానమును పొంది, పరమా ానందమును పొంది, సృష్టిని చేయుటకు నిశ్చయించితిని. అపుడు విష్ణువు కూడా, ఓ వత్సా!, సదాశివునకు నమస్కరించి, నాకు ఉపదేశించి, అంతర్ధానమయ్యెను. విష్ణువు బ్రహ్మాండమునకు ఆవలనున్న వైకుంఠ నగరమును శంభుని అనుగ్రహముచే పొంది అచట శాశ్వత కాలము నివసించెను. నేను సృష్టిని చేయగోరి, శివుని విష్ణువుని స్మరించి, పూర్వము సృష్టింపబడిన జలము నుండి దోసిలితో నీటిని స్వీకరించితిని.

అతోఽండమ భవత్తత్ర చతుర్వింశతి సంజ్ఞకమ్ ।

విరాడ్రూపమ భూద్విప్ర జడరూపమ పశ్యతః ॥

తతస్సంశయమాపన్న స్తపస్తేపే సుదారుణమ్ ।

ద్వాదశాబ్ద మహం తత్ర విష్ణుధ్యాన పరాయణః ॥

తస్మింశ్చ సమయే తాత ప్రాదుర్భూతో హరిస్స్వయమ్ ।

మాముచాచ మహాప్రీత్యా మదంగం సంస్పృశన్ముదా ॥

హే విప్రా! ఆ నీటి నుండి ఇరువది నాలుగు తత్త్వములతో గూడిన విరాట్ అం◌ండాకారముగా జన్మించెను. ఆ విరాడ్రూపములో, జడత్వమే గాని, చైతన్యము కన్పట్టలేదు. అపుడు నాకు సందేహము కలిగి విష్ణుధ్యానతత్పరుడనై పన్నెండు సంవత్సరముల దారుణమగు తపస్సును ఆచరించితిని. ఓ వత్సా! అపుడు విష్ణువు స్వయముగా ప్రత్యక్షమై ప్రీతితో నా దేహమును స్పృశించి నాతో ఇట్లు పలికెను.

విష్ణు రువాచ ।

వరం బ్రూహి ప్రసన్నోఽస్మి నాదేయో విద్యతే తవ ।

బ్రహ్మన్ శంభు ప్రసాదేన సర్వం దాతుం సమర్థకః ॥

విష్ణువు ఇట్లు పలికెను-

ఓ బ్రహ్మా! వరమును కోరుము. నేను నీపై ప్రసన్నుడనైతిని. నేను నీకీయజాలని వరము లేదు. శంభుని అనుగ్రహముచే నేను సర్వమును ఈయగల సమర్థుడను.

బ్రహ్మోవాచ ।

యుక్త మేతన్మహా భాగ దత్తోహం శంభునా చ తే ।

తదుక్తం యాచతే మేఽద్య దేహి విష్ణో నమోఽస్తు తే ॥

విరాడ్రూప మిదం హ్యండం చతుర్వింశతి సంజ్ఞకమ్ ।

న చైతన్యం భవత్యాదౌ జడీ భూతం ప్రదృశ్యతే ॥

ప్రాదుర్భూతో భవానద్య శివానుగ్రహతో హరే ।

ప్రాప్తం శంకర సంభూత్యా హ్యండం చైతన్య మావహ ॥

ఇత్యుక్తే చ మహావిష్ణు శ్శంభో రాజ్ఞా పరాయణః ।

అనంతరూపమాస్థాయ ప్రవివేశ తదండకమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను-

మహాత్మా! నీవు చక్కగా పలికితివి. శంభుడు నన్ను నీకు అప్పగించినాడు. హే విష్ణో! నేను కోరిన దానిని నాకు ఇమ్ము, నీకు నమస్కారమగు గాక!. ఇరువది నాలు తత్త్వములు కలిగిన విరాడ్రూపమగు ఈ అండము జడాత్మకముగా నున్నది. దీనియందు చైతన్యము కానరాకున్నది. హే విష్ణో! నీవీనాడు శివుని అనుగ్రహము వలన ప్రత్యక్షమైతివి. శంకరుని అనుగ్రహముచే లభించిన ఈ అండమును చైతన్యముతో నింపుము. బ్రహ్మ ఇట్లు పలుకగా, శంభుని ఆజ్ఞను శ్రద్ధతో పాలించే మహా విష్ణువు అనంత రూపముతో ఆ అండమును ప్రవేశించెను.

సహస్ర శీర్షా పురుషస్సహస్రాక్షస్సహ స్రపాత్ ।

స భూమిం సర్వతో వృత్వా తదండం వ్యాప్త వానితి ॥

ప్రవిష్టే విష్ణునా తస్మిన్నండే సమ్యక్ స్తుతేన మే ।

సచేతన మభూదండం చతుర్వింశతి సంజ్ఞకమ్ ॥

పాతాలాది సమారభ్య సప్తలో కాధి పస్స్వయమ్ ।

రాజతే స్మ హరిస్తత్ర వైరాజః పురుషః ప్రభుః ॥

కైలాస నగరం రమ్యం సర్వోపరి విరాజితమ్ ।

నివాసార్థం నిజస్యైవ పంచవక్త్రశ్చకార హ ॥

ఆయన అనంత శిరస్సులు, అనంత నేత్రములు, అనంత పాదములు గల విరాట్పురుషుడై, భూమినంతయూ వ్యాపించి, ఆ అండమును వ్యాపించినాడు. నేను చక్కగా ఆయనను ప్రార్థించితిని. ఆయన నా ప్రార్థనను మన్నించి అండమునందు ప్రవేశించగనే, ఇరువది నాలు తత్త్వముల ఆ అండము చేతన సహితమాయెను. విరాట్పురుషుడు, జగత్ప్రభువునగు విష్ణువు పాతాలముతో మొదలిడి ఏడు లోకములకు ప్రభువై బ్రహ్మాండములో స్వయముగా ప్రకాశించుచున్నాడు. ఈ ఏడు లోకములపైన సుందరమగు కైలాసనగరమును అయిదు మోముల దైవము తన నివాసము కొరకు నిర్మించెను.

బ్రహ్మాండస్య తథా నాసే వైకుంఠస్య చ తస్య చ ।

కదాచిదేవ దేవర్షే నాశో నాస్తి తయోరిహ ॥

సత్యం పదము పాశ్రిత్య స్థితోహం మునిసత్తమ ।

సృష్టికామోఽ భవం తాత మహాదేవాజ్ఞయా హ్యహమ్ ॥

సిసృక్షోరథ మే ప్రాదుర భవత్పాప సర్గకః ।

అవిద్యా పంచకస్తాత బుద్ధి పూర్వ స్తమోపమః ॥

తతో ప్రసన్న చిత్తోఽహమ సృజం స్థావరాభిధమ్ ।

ముఖ్య సర్గం చ నిస్సంగమ ధ్యాయం శంభు శాసనాత్ ॥

ఓ దేవర్షి! బ్రహ్మాండము నశించిననూ, వైకుంఠ కైలాసములకే నాడూ నాశము లేదు. ఓ మహర్షి! నేను సత్యలోకము నాశ్రయించి ఉన్నాను. వత్సా! నేను మహాదేవుని యాజ్ఞచే సృష్టిని చేయతలపెట్టితిని. సృష్టిని చేయసంకల్పించి, నేను ముందుగా తమో గుణ ప్రధానము, పంచ అవిద్యలతో కూడినది యగు పాపసర్గమును చేసితిని. అపుడు నేను మనస్సులో దుఃఖించి వృక్షలతాది రూపమగు ముఖ్య సర్గమును సృష్టించితిని. అపుడు శివుని యాజ్ఞచే నేను మరల సృష్టిని గూర్చి ధ్యానము చేసితిని.

తం దృష్ట్వా మే సిసృక్షోశ్చ జ్ఞాత్వాసాధక మాత్మనః ।
సర్గోఽవర్తత దుఃఖాఢ్య స్తిర్యక్ స్రోతా న సాధకః ॥
తంచాసాధక మాజ్ఞాయ పునశ్చింతయతశ్చ మే ।
అభవత్సాత్త్విక స్సర్గ ఊర్ధ్వస్రోతా ఇతి ద్రుతమ్ ॥
దేవసర్గః ప్రతిఖ్యాత స్సత్యోఽతివ సుఖావహః ।
తమప్య సాధకం మత్వా చింతయం ప్రభుమాత్మనః ॥
ప్రాదురాసీత్తతస్సర్గో రాజసశ్శంకరాజ్ఞయా ।
అర్వాక్ స్రోతా ఇతి ఖ్యాతో మానుషః పరసాధకః ॥

ఈ సృష్టి కూడ పురుషార్థ సాధకము కాదని భావించితిని. తరువాత పశు పక్ష్యాయాదులతో కూడిన (తిర్యక్ స్రోతస్సు), దు:ఖబహుళమగు సర్గమును చేసితిని. అదియు పురుషార్థ సాధకము కాలేదు. అందువలన మరల నాకు చింత కలిగినది. అపుడు వెంటనే సత్త్వగుణ ప్రధానము, ఊర్ధ్వ స్రోతస్సు అను పేరు గలది, సత్య గుణము కలది, మిక్కిలి సుఖమును కలిగించునది యగు దేవ సర్గము ఆవిర్భవించెను. అది కూడా పురుషార్థ సాధకము కాదని తలంచి, నా ప్రభువగు శివుని స్మరించితిని. అపుడు శంకరుని యాజ్ఞచే అర్వాక్ స్రోతస్సు అని ప్రఖ్యాతి గాంచినది, పురుషార్ధ సాధకము, రజోగుణ ప్రధానమైనది యగు మానుష సర్గము ఆవిర్భవించెను.

మహాదేవాజ్ఞయా సర్గస్తతో భూతాదికోఽ భవత్ ।
ఇతి పంచవిధా సృష్టిః ప్రవృత్తి వై కృతా మయా ॥
త్రయస్సర్గాః ప్రకృత్యాశ్చ బ్రహ్మణః పరికీర్తితాః ।
తత్రోద్యో మహతస్సర్గో ద్వితీయ సూక్ష్మ భౌతికః ॥
వైకారిక స్తృతీయశ్చ ఇత్యేతే ప్రాకృతాస్త్రయః ।
ఏవం చాష్ట విధాస్సర్గాః ప్రకృతేర్వైకృతై స్సహ ॥
కౌమారో నవమః ప్రోక్తః ప్రాకృతో వైకృతశ్చ సః ।
ఏషామవాంతరో భేదో మయా వక్తుం న శక్యతే ॥

తరువాత మహాదేవుని యాజ్ఞచే భూతాది సృష్టి జరిగెను. ఈతీరున నేను ఐదు విధములుగా సృష్టిని ప్రవర్తిల్లజేసితిని. మరియు ప్రకృతి నుండి మూడు సర్గములు బయలుదేరినవి. మొదటిది మహత్ (సమష్టి బుద్ధి) సర్గము. రెండవది భూతసూక్ష్మముల సృష్టి. మూడవది పాంచభౌతిక (వైకారిక) సృష్టి. ఇవి మూడు ప్రకృతి నుండి బయలుదేరిన సృష్టులు. ఈ విధముగా ప్రకృత్యుద్భవములగు వాటితో కలిసి ఎనిమిది రకముల సర్గములు గలవు. తొమ్మిదవది కౌమార సర్గము. అది ప్రాకృతము, వైకృతము కూడా. ఈ సర్గములలోని అవాంతర భేదములను నేను చెప్పజాలను.

అల్పత్వాదుప యోగస్య వచ్మి సర్గం ద్విజాత్మకమ్ ।
కౌమారః సనకాదీనాం యత్ర సర్గో మహానభూత్ ॥
సనకాద్యాస్సుతా మే హి మానసా బ్రహ్మసంమితాః ।
మహా వైరాగ్య సంపన్నా అభవన్ పంచ సువ్రతాః ॥
మయాజ్ఞప్తా అపి చ తే సంసార విముఖా బుధాః ।
శివధ్యానైక మనసో న సృష్టౌ చక్రిరే మతిమ్ ॥
ప్రత్యుత్తరం చ తైర్దత్తం శ్రుత్వాహం మునిసత్తమ ।
అకార్షం క్రోధమత్యుగ్రం మోహమాప్తశ్చ నారద ॥

ఈ అవాంతర భేదముల ప్రయోజనము అల్పమగుటచే చెప్పుటలేదు. ఇపుడు ద్విజ సర్గమును చెప్పెదను. కౌమార సర్గమనగా నిదియే. దీనిలో సనకాది మహాత్ముల సృష్టి జరిగెను. నాకు నాతో సమమైనవారు, గొప్ప వైరాగ్య సంపన్నులు, దృఢవ్రతులు అగు సనకాది మానసపుత్రులు అయిదుగురు కలిగిరి. పండితులు, శివధ్యానము నందు మాత్రమే నిమగ్నులు అగు వారు సంసారమునందు అభిరుచి లేనివారై, నేను ఆజ్ఞాపించినప్పటికీ, సృష్టియందు మనస్సును లగ్నము చేయరైరి. ఓ మహర్షీ! వారు ఇచ్చిన ప్రతివచనమును విని నేను తీవ్రమగు కోపమును చేసితిని. ఓ నారదా! నేను మోహమును కూడ పొంది యుంటిని.

క్రుద్ధస్య మోహిత స్యాథ విహ్వలస్య మునే మమ ।
క్రోధేన ఖలు నేత్రాభ్యాం ప్రాపతన్న శ్రుబిందవః ॥
తస్మిన్న వసతే తత్ర స్మృతేన మనసా మయా ।
ప్రబోధితోఽహం త్వరితమాగతేన హి విష్ణునా ॥
తపః కురు శివస్యేతి హరిణా శిక్షతోఽ ప్యహమ్ ।
తపోకారి మహద్ఘోరం పరమం మునిసత్తమ ॥
తపస్యతశ్చ సృష్ట్యర్థం భ్రువో ర్ఘాణస్య మధ్యతః ।
అవిముక్తాభిధా దేశాత్ స్వకీయాన్మే విశేషతః ॥
త్రిమూర్తీనాం మహేశస్య ప్రాదురాసీద్ఘృణా నిధిః ।
అర్ధనారీశ్వరో భూత్వా పూర్ణాంశస్సకలేశ్వరః ॥

ఓ మహర్షీ! మోహముచే కోపించి విహ్వలుడనైన నాకు కోపము వలన కళ్లనుండి కన్నీటి బిందువులు రాలినవి. ఆ సమయములో నేను మనస్సులో విష్ణువును స్మరించగా, ఆయన వెంటనే వచ్చి నాకు కర్తవ్యమును బోధించెను. శివుని గూర్చి తపస్సు చేయుమని విష్ణువు హెచ్చరించగా నేను ఘోరమగు తపమునాచరించితిని. ఓ మహర్షీ! నేను సృష్టిని చేయగోరి తపస్సు చేయుచుండగా, కనుబొమలకు నడుమ ముక్కుపై గల, అవిముక్తమను పేరుగల స్థానము నుండి, త్రిమూర్తులకు ప్రభువు, దయానిధి, సర్వ జగత్ప్రభువునగు పరమేశ్వరుడు పూర్ణాంశతో అర్ధనారీశ్వర స్వరూపుడై సాక్షాత్కరించెను.

తమజం శంకరం సాక్షాత్తేజో రాశిముమాపతిమ్ ।

సర్వజ్ఞం సర్వకర్తారం నీలలోహిత సంజ్ఞకమ్ ॥

దృష్ట్వా నత్వా మహాభక్త్యా స్తుత్వాహం తు ప్రహర్షితః ।

అవోచం దేవదేవేశం సృజ త్వం వివిధాః ప్రజాః ॥

శ్రుత్వా మమ వచస్సో ఽథ దేవదేవో మహేశ్వరః ।

ససర్జ స్వాత్మనస్తుల్యా స్రుద్రో రుద్రగణాన్ బహూన్ ॥

అవోచం పునరేవేశం మహారుద్రం మహేశ్వరమ్ ।

జన్మమృత్యుభయా విష్టాస్సృజ దేవ ప్రజా ఇతి ॥

ఏవం శ్రుత్వా మహాదేవో మద్వచః కరుణానిధిః ।

ప్రహస్యోవాచ మాం సద్యః ప్రహస్య మునిసత్తమ ॥

పుట్టుక లేనివాడు, తేజోరాశి, పార్వతీ పతి, సర్వము దెలిసిన వాడు, సర్వమునకు కర్త, నీలలోహితుడను పేరుగలవాడు నగు ఆ శంకరుని ప్రత్యక్షముగా చూచి, మహాభక్తితో నమస్కరించి, మహానందముతో స్తుతించితిని. దేవ దేవుడగు శివునితో విభిన్న ప్రజలను నీవే సృష్టింపుమని అంటిని. దేవదేవుడగు ఆ మహేశ్వరుడు అపుడు నా మాటను విని, తనతో సమానమైన అనేక రుద్రగణములను సృష్టించెను. అపుడు నేను మరల మహేశ్వరునితో 'దేవా! ప్రజలను జన్మమృత్యు భయము కలవారినిగా సృష్టింపుము' అంటిని, ఓ మహర్షీ! దయానిధియగు మహాదేవుడు నా మాటను విని, వెంటనే చిరునవ్వుతో నాతో నిట్లనెను.

మహాదేవ ఉవాచ ।

జన్మమృత్యు భయావిష్టా నాహం స్రక్ష్యే ప్రజా విధే ।

అశోభనాః కర్మవశా విమగ్నా దుఃఖ వారిధౌ ॥

అహం దుఃఖో దధౌ మగ్నా ఉద్ధరిష్యామి చ ప్రజాః ।

సమ్యక్ జ్ఞాన ప్రదానేన గురుమూర్తి పరిగ్రహః ॥

త్వమేవ సృజ దుఃఖాఢ్యాః ప్రజాస్సర్వాః ప్రజాపతే ।

మదాజ్ఞయా న బద్ధస్త్వం మాయయా సంభవిష్యసి ॥

మహాదేవుడిట్లు పలికెను-

ఓ బ్రహ్మా! జన్మ మృత్యు భయముచే నిండినవారు, శోభలేనివారు, కర్మకు వశులై దుఃఖసముద్రములో మునిగిన వారు అగు ప్రజలను నేను సృష్టించను. నేను గురు రూపమును స్వీకరించి యథార్థ జ్ఞానమునిచ్చి దుఃఖ సముద్రము నందు మునిగి పోవుచున్న ప్రజలను ఉద్ధరించెదను. ఓ ప్రజాపతీ! నీవే నా యాజ్ఞచే దుఃఖితులగు ప్రజలనందరినీ సృజించుము. నీకు మాయా బంధము ఉండబోదు.

బ్రహ్మో వాచ ।

ఇత్యుక్త్వా మాం స భగవాన్ సుశ్రీమాన్నీల లోహితః ।
సగణః పశ్యతో మే హి ద్రుత మంతర్దధే హరః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయం ప్రథమ ఖండే సృష్ట్యు పక్రమే రుద్రావతారావిర్భావ వర్ణనం నామ పంచ దశోఽధ్యాయః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను-

శోభాయుతుడు, నీలరక్త వర్ణములతో కూడిన దేహము గల వాడు నగు హరభగవానుడు నాతో ఇట్లు పలికి గణములతో కూడి నేను చూచుచుండగనే వెంటనే అంతర్ధానమయ్యెను.

శ్రీ శివ మహాపురాణములోని రెండవది యగు రుద్ర సంహితయందు మెదటిది యగు సృష్టి ఖండలో రుద్రావతారావిర్భావము అనే పదునైదవ అధ్యాయము ముగిసినది.

16 - సృష్టి వర్ణనము

బ్రహ్మోవాచ ।

శబ్దాదీని చ భూతాని పంచీకృత్వాహ మాత్మనా ।
తేభ్యస్స్థూలం నభో వాయుం వహ్నిం చైవ జలం మహీమ్ ॥
పర్వతాంశ్చ సముద్రాంశ్చ వృక్షాదీనది నారద ।
కలాదియుగ పర్యంతాన్ కాలానన్యానవా సృజమ్ ॥
సృష్ట్యం తానపరాంశ్చాపి నాహం తుష్టోఽ భవం మునే ।
తతో ధ్యాత్వా శివం సాంబం సాధకాన సృజం మునే ॥
మరీచిం చ స్వనేత్రాభ్యాం హృదయాద్భృగుమేవ చ ।
శిరసోంఽగిరసం వ్యానాత్పులహం మునిసత్తమమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను-

నేను శబ్దరూపరస స్పర్శగంధములనే సూక్ష్మ భూతములను పంచీకరణము (ఏభై శాతము పృథివికి మిగిలిన నాలు భూత సూక్ష్మములను పన్నెండున్నర శాతము చొప్పున కలిపితే స్థూల పృథివి అగును) చేసి, వాటినుండి ఆకాశ వాయు అగ్ని జల పృథివులను స్థూల భూతములను సృజించితిని. ఓ నారదా! పర్వతములను, సముద్రములను, వృక్షాదులను, కళ మొదలు యుగము వరకు గల కాలావయవములను సృష్టించితిని. ఓ మహర్షీ! జన్మ మరణములు గల ప్రాణులను సృష్టించితిని. కాని సంతుష్టి కలుగలేదు. అపుడు సాంబసదాశివుని ధ్యానించి సృష్టి సాధకులగు ఋషులను సృష్టించితిని. నాకళ్ల నుండి మరీచిని, హృదయము నుండి భృగుని, శిరస్సు నుండి అంగిరసుని, వ్యానము నుండి మునిశ్రేష్ఠుడగు పులహుని సృష్టించితిని.

ఉదానాచ్చ పులస్త్యం హి వసిష్ఠం చ సమానతః ।
క్రతుం త్వపానాచ్ఛ్రోత్రా భ్యామత్రిం దక్షం చ ప్రాణతః ॥
అసృజం త్వాం తదోత్సంగాచ్ఛాయాయాః కర్దమం మునిమ్ ।
సంకల్పాద సృజం ధర్మం సర్వసాధన సాధనమ్ ॥
ఏవ మేతానహం సృష్ట్వా కృతార్థసాధకోత్తమాన్ ।
అభవం మునిశార్దూల మహాదేవ ప్రసాదతః ॥
తతో మదాజ్ఞయా తాత ధర్మస్సంకల్ప సంభవః ।
మానవం రూపమాపన్నస్సాధకైస్తు ప్రవర్తితః ॥

ఉదానము నుండి పులస్త్యుని, సమానము నుండి వసిష్ఠుని, అపానము నుండి క్రతువును, చెవుల నుండి అత్రిని, ప్రాణము నుండి దక్షుని, తొడ నుండి నిన్ను, నీడ నుండి కర్దమ మహర్షిని, సంకల్పము నుండి సర్వసాధనములకు సాధనమైన ధర్మమును సృష్టించితిని. సృష్టి సాధకులగు ఈ ఉత్తములను మహాదేవుని అనుగ్రహముచే సృష్టించి, నేను కృతార్థుడనైతిని. ఓ మునిశ్రేష్ఠా! అపుడు సంకల్పము నుండి పుట్టిన ధర్మము నా ఆజ్ఞచే మానవుని రూపమును పొందగా, సృష్టి సాధకులు దానిని ప్రవర్తిల్లజేసిరి.

తతోఽసృజం స్వగా త్రేభ్యో వివిధేభ్యోఽమితాన్సుతాన్ ।
సురాసురాది కాంస్తేభ్యో దత్త్వా తాం తాం తనుం మునే ॥
తతోఽహం శంకరేణాథ ప్రేరితోంఽ తర్గతేన హ ।
ద్విధా కృత్వాత్మనో దేహం ద్విరూపశ్చాభవం మునే ॥
అర్ధేన నారీ పురుషశ్చార్ధేన సంతతో మునే ।
స తస్యా మసృజర్ద్వంద్వం సర్వసాధన ముత్తమమ్ ॥
స్వాయం భువో మనుస్తత్ర పురుషః పరసాధనమ్ ।
శతరూపాభిధా నారీ యోగినీ సా తపస్వినీ ॥

ఓ మహర్షీ! అపుడు నేను నా దేహావయవముల నుండి దేవతలు, రాక్షసులు మొదలైన లెక్కలేనంతమంది సంతానమును వారికి ఆయా దేహములనిచ్చి సృష్టించితిని. ఓ మహర్షీ! అపుడు నేను అంతర్యామియగు శంకరునిచే ప్రేరేపింపబడిన వాడనై, నా దేహమును రెండు భాగములుగా చేసి రెండు రూపములను ధరించితిని. ఓ మునీ! ఒక సగము స్త్రీ కాగా, మరియొక సగము పురుషుడాయెను. వీరిద్దరి మధ్య విభేదము లేకుండెను. ఆ పురుషుడు ఆమె యందు సర్వమునకు సాధనమైన శ్రేష్ఠమగు జంటను సృష్టించెను. ఆ జంటలోని పురుషుడు ఉత్తమ సాధకుడగు స్వాయంభువమనువు. శతరూపయను పేరు గల స్త్రీ యోగిని, మరియు తపస్విని.

సా పునర్మనునా తేన గృహీతా తీవ శోభనా ।
వివాహ విధినా తాతాసృజత్సర్గం సమైథునమ్ ॥
తస్యాం తేన సముత్పన్న స్తనయశ్చ ప్రియవ్రతః ।
తథైవో త్తాన పాదశ్చ తథా కన్యాత్రయం పునః ॥
ఆ కూతిర్దేవహూతిశ్చ ప్రసూతిరితి విశ్రుతాః ।
ఆకూతిం రుచయే ప్రాదాత్కర్దమాయ తు మధ్యమామ్ ॥
దదౌ ప్రసూతిం దక్షాయోత్తాన పాదానుజాం సుతాః ।
తాసాం ప్రసూతి ప్రసవైసర్వం వ్యాప్తం చరాచరమ్ ॥

హే వత్సా! మనువు మిక్కిలి సుందరియగు ఆమెను యథావిధిగా వివాహమాడి స్త్రీ పురుష సం◌ంపర్కజనితమగు సృష్టిని చేసెను. వారికి ప్రియవ్రతుడు, ఉత్తాన పాదుడు అనే కుమారులు, మరియు ముగ్గురు కుమార్తెలు జన్మించిరి. వారికి ఆకూతి, దేవహూతి, ప్రసూతి అని పేర్లు. ఆ కూతిని రుచికి, దేవహూతిని కర్దమునికి, ప్రసూతిని దక్షునకు ఇచ్చి వివాహమును చేసిరి. వారిలో ప్రసూతి యొక్క సంతానముచే స్థావర జంగమాత్మకమగు జగత్తు అంతయూ వ్యాప్తమయ్యెను.

ఆ కూత్యాం చ రుచేశ్చాభూ భూ ద్వంద్వం యజ్ఞశ్చ దక్షిణా ।

యజ్ఞస్య జజ్ఞిరే పుత్రా దక్షిణాయాం చ ద్వాదశ ॥

దేవహూత్యాం కర్ధమాచ్చ బహ్వ్యో జాతాస్సుతా మునే ।

దక్షాజ్జాతాశ్చతస్రశ్చ తథా పుత్ర్యశ్చ వింశతిః ॥

ధర్మాయ దత్తా దక్షేణ శ్రద్ధా ద్యాస్తు త్రయోదశ ।

శృణు తాసాం చ నామాని ధర్మ స్త్రీణాం మునీశ్వర ॥

శ్రద్ధా లక్ష్మీర్ధృతి స్తుష్టిః పుష్టిర్మేధా తథా క్రియా ।

వసుర్బుద్ధిర్లజ్జా శాంతిస్సిద్ధిః కీర్తి స్త్రయోదశ ॥

రుచికి ఆకూతి యందు యజ్ఞము, దక్షిణ అను ద్వంద్వము కలిగెను. యజ్ఞమునకు దక్షిణయందు పన్నెండుమంది పుత్రులు కలిగిరి. ఓ మహర్షీ! కర్ధమునకు దేవహూతియందు చాలామంది కుమారులు కలిగిరి. దక్షునకు ఇరువది నలురు కుమార్తెలు కలిగిరి. దక్షుడు శ్రద్ధా మొదలగు పదముగ్గురిని ధర్మునకు ఇచ్చి వివాహము చేసెను. ఓ మహర్షీ! ధర్ముని భార్యల నామములను వినుము. శ్రద్ధ, లక్ష్మి ధృతి, తుష్టి, పుష్టి, మేధ, క్రియ, వసువు, బుద్ధి, లజ్జ, శాంతి, సిద్ధి, కీర్తి అనునవి వారిపేర్లు.

తాభ్యాం శిష్టా యవీయస్య ఏకాదశ సులోచనాః ।

ఖ్యాతి స్సతీ చ సంభూతిః స్మృతిః ప్రీతిః క్షమా తథా ॥

సన్నతిశ్చానురూపా చ ఊర్జా స్వాహా స్వధా తథా ।

భృగుర్భవో మరీచిశ్చ తథా చైవాంగిరా మునిః ॥

పులస్త్యః పులహశ్చైవ క్రతుశ్చర్షి వరస్తథా ।

అత్రిర్వసిష్ఠో వహ్నిశ్చ పితరశ్చ యథాక్రమమ్ ॥

ఖ్యాతాస్తా జగృహుః కన్యా భృగ్వాద్యాసాధకా వరాః ।

తతస్సంపూరితం సర్వం త్రైలో క్యం సచరాచరమ్ ॥

మిగిలిన పదకొండు సుందరులు వారికంటే చిన్న వారు. ఖ్యాతి, సతి, సంభూతి, స్మృతి, ప్రీతి, క్షమ, సన్నతి, అనురూప, ఊర్జ, స్వాహా, స్వధా అనునవి వారిపేర్లు. వీరిని క్రమముగా భృగువు, భవుడు, మరీచి, అంగిరస్సు, పులస్త్యుడు, పులహుడు, ఋషి శ్రేష్ఠుడగు క్రతువు, అత్రి, వసిష్ఠుడు అగ్ని మరియు పితరులు వివాహమాడిరి. భృగ్వాది సాధక శ్రేష్ఠులు ఈ కన్యలను స్వీకరించిన తరువాత స్థావర జంగమ ప్రాణులతో ముల్లోకములు నిండెను.

ఏవం కర్మానురూపేణ ప్రాణినా మంబికాపతేః ।

ఆజ్ఞయా బహవో జాతా అసంఖ్యాతా ద్విజర్షభాః ॥

కల్ప భేదేన దక్షస్య షష్టిః కన్యాః ప్రకీర్తితాః ।

తాసాం దశ చ ధర్మాయ శశినే సప్తవింశతిమ్ ॥

విధినా దత్తవాన్దక్షః కశ్యపాయ త్రయోదశ ।

చతస్రః పరరూపాయ దదౌ తార్క్ష్యాయ నారద ॥

భృగ్వంగిరః కృశాశ్వేభ్యో ద్వే ద్వే కన్యే చ దత్తవాన్ ।

తా భ్యస్తేభ్యస్తు సంజాతా బహ్వీ సృష్టిశ్చరాచరా॥

ఓ బ్రాహ్మణ శ్రేష్ఠులారా! పార్వతీపతి యొక్క ఆదేశముచే ప్రాణుల కర్మలకనుగుణముగా లెక్కలేనన్ని జీవులు పుట్టినారు. మరియొక కల్పములో దక్షునకు అరవై కన్యలు కలిగిరని చెప్పబడెను. వారిలో పది మందిని ధర్మునకు, ఇరవై ఏడు మందిని చంద్రునకు, కశ్యపునకు పధముగ్గురిని ఇచ్చి దక్షుడు యథావిధిగా వివాహమును చేసెను. ఓ నారదా! దక్షుడు నల్గురు కన్యలను గొప్ప రూపముగల తార్క్ష్యునకు ఇచ్చి వివాహము చేసెను. భృగువు, అంగిరస్సు, కృశాశ్వులకు ఇద్దరిద్దరు కన్యలనిచ్చెను. ఈ దంపతుల ద్వారా స్థావర జంగమాత్మకమగు సృష్టి విస్తారముగా కలిగెను.

త్రయోదశ మితాస్తస్మై కశ్యపాయ మహాత్మనే ।

దత్తా దక్షేణ యాః కన్యా విధివన్ము నిసత్తమ ॥

తాసాం ప్రసూతిభిర్వ్యాప్తం త్రిలో క్యం సచరాచరమ్ ।

స్థావరం జంగమం చైవ శూన్యం నైవ తు కించన ॥

దేవాశ్చ ఋషయశ్చైవ దైత్యాశ్చైవ ప్రజజ్ఞిరే ।

వృక్షాశ్చ పక్షిణశ్చైవ సర్వే పర్వతవీరుధః ॥

దక్షకన్యా ప్రసూతైశ్చ వ్యాప్తమేవం చరాచరమ్ ।

పాతాల తల మారభ్య సత్యలో కావధి ధ్రువమ్ ॥

ఓ మహర్షీ! దక్షుడు మహాత్ముడగు కశ్యపునకు ఏ పద ముగ్గురు కన్యలనిచ్చి యథావిధిగా వివాహము చేసెనో, వారి సంతానముచే స్థావర జంగమాత్మకమగు ముల్లోకములు నిండి, శూన్య స్థలము లేకుండెను. దేవతలు, ఋషులు, దైత్యులు, వృక్షములు, పక్షులు, పర్వతములు, లతలు మొదలైనవి సృష్టింపబడెను. పాతాలము నుండి సత్యలో కము వరకు గల చరాచర జగత్తు అంతయూ దక్షకన్యల సంతానముచే నిశ్చితముగా నిండెను.

బ్రహ్మాండం సకలం వ్యాప్తం శూన్యం నైవ కదాచన ।

ఏవం సృష్టిః కృతా సమ్య గ్బ్రహణా శంభుశాసనాత్ ॥

సతీ నామ త్రిశూలాగ్రే సదా రుద్రేణ రక్షితా ।

తపోర్థం నిర్మితా పూర్వం శంభునా సర్వ విష్ణునా ॥

సైవ దక్షాత్సముద్భూతా లో క కార్యార్థమేవ చ ।

లీలాం చకార బహుశో భక్తో ద్ధరణ హేతవే ॥

వామాంగో యస్య వైకుంఠో దక్షిణాంగోఽ హమేవ చ ।

రుద్రో హృదయజో యస్య త్రివిధస్తు శివస్మృతః ॥

బ్రహ్మాండ మంతయూ వ్యాపింపబడి శూన్యస్థానము లేకుండెను. ఈ తీరున, శంభుని యాజ్ఞచే బ్రహ్మ చక్కగా సృష్టిని చేసెను. పూర్వము సర్వవ్యాపకుడగు శంభునిచే తపస్సు చేయుట కొరకు నిర్మింపబడిన సతీదేవిని రుద్రుడు సర్వకాలముల యందు త్రిశూలపు కొనయందుంచి రక్షించెను. ఆమెయే లోక కార్యములను సిద్ధింపజేయుట కొరకు దక్షుని కుమార్తెగా జన్మించి, భక్తులనుద్ధరించ గోరి అనేక లీలలను ప్రదర్శించెను. శివుని వామభాగము విష్ణువు. కుడి భాగము నేను. హృదయము నుండి రుద్రుడు జన్మించెను. ఈ తీరున శివుడు మూడు రూపములలో నున్నాడని మహర్షులు చెప్పిరి.

అహం విష్ణుశ్చ రుద్రశ్చ గుణాస్త్రయ ఉదాహృతాః ।

స్వయం సదా నిర్గుణశ్చ పరబ్రహ్మా వ్యయశ్శివః ॥

విష్ణుస్సత్త్వం రజోహం చ తమో రుద్ర ఉదాహృతః ।

లోకాచారత ఇత్యేవం నామతో వస్తుతోఽన్యథా ॥

అంతస్తమో బహిస్సత్త్వో విష్ణూ రుద్రస్తథా మతః ।

అంతస్సత్త్వస్తమో బాహ్యే రజోహం సర్వథా మునే ॥

రాజసీ చ సురా దేవీ సత్త్వరూపాత్తు సా సతీ ।

లక్ష్మీస్తమోమయీ జ్ఞేయా త్రిరూపా చ శివా పరా ॥

నేను, విష్ణువు మరియు రుద్రుడు త్రిగుణస్వరూపులము. శివపర బ్రహ్మ సదా◌ా నిర్గుణుడు, వికారములు లేనివాడు. విష్ణువు సత్త్వ గుణము. నేను రజోగుణము. రుద్రుడు తమోగుణము. సృష్టి కార్యములను బట్టి ఈ నామము లేర్పడినవి. కాని వస్తుతత్త్వమునందు భేదము లేదు. ఓ మహర్షీ! విష్ణువునకు లోపల తమోగుణము, బయట సత్త్వ గుణము ఉండును. రుద్రునకు లోపల సత్త్వగుణము, బయట తమోగుణము ఉండును. నాకు లోపల, బయట రజో గుణము గలదు. సరస్వతి రజోగుణ ప్రధాన. సతీదేవి సత్త్వ స్వరూపురాలు. లక్ష్మీదేవి తమామయి. శివాపరాభట్టారికయే ఈ మూడు రూపములుగా నున్నదని తెలియవలెను.

ఏవం శివా సతీ భూత్వా శంకరేణ వివాహితా ।

పితుర్యజ్ఞే తనుం త్యక్త్వా నాదాత్తాం స్వపదం యయౌ ॥

పునశ్చ పార్వతీ జాతా దేవ ప్రార్థనయా శివా ।

తపః కృత్వా సువిపులం పునశ్శివము పాగతా ॥

తస్యా నామాన్య నేకాని జాతాని చ మునీశ్వర ।

కాలికా చండికా భద్రా చాముండా విజయా జయా ॥

జయంతీ భద్రకాలీ చ దుర్గా భగవతీతి చ ।

కామాఖ్యా కామదా హ్యంబా మృడానీ సర్వమంగలా ॥

నామధేయాన్యనేకాని భుక్తిముక్తి ప్రదాని చ ।

గుణ కర్మాను రూపాణి ప్రాయశస్తత్ర పార్వతీ ॥

శివాదేవి సతియై శంకరుని వివాహమాడినది. తండ్రియగు దక్షుని యజ్ఞములో ఆమె శరీరమును విడచి, మరల ఆ శరీరమును స్వీకరించలేదు. ఆమె తన ధామమును పొందెను. మరల దేవతలు ప్రార్థించగా శివాదేవి పార్వతియై జన్మించెను. ఆమె ఘోరమగు తపస్సును జేసి మరల శివుని పొందెను. ఓ మహర్షీ! ఆమెకు అనేక నామములు గలవు. కాలిక, చండికా, భద్ర, చాముండ, విజయ, జయ, జయంతి, భద్రకాలి, దుర్గ, భగవతి, కామాఖ్యా, కామద, అంబ, మృడాని, సర్వమంగల ఇత్యాది అనేక నామములు ఆమెకు గుణములను బట్టి, కర్మలను బట్టి ఏర్పడినవి. ఈ నామములు భక్తిని, ముక్తిని ఇచ్చును. వాటిలో పార్వతి యను పేరు ప్రసిద్ధమైనది.

గుణమయ్యస్తథా దేవ్యో దేవా గుణ మయాస్త్ర యః ।

మిలిత్వా వివిధం సృష్టేశ్చ క్రుస్తే కార్యముత్తమమ్ ॥

ఏవం సృష్టి ప్రకారస్తే వర్ణితో మునిసత్తమ ।

శివాజ్ఞయా విరచితో బ్రహ్మాండస్య మయాఽ ఖిలః ॥

పరం బ్రహ్మ శివః ప్రోక్తస్తస్య రూపాస్త్రయస్సు రాః ।

అహం విష్ణుశ్చ రుద్రశ్చ గుణభేదాను రూపతః ॥

గుణ స్వరూపులగు త్రిమూర్తులు గుణ స్వరూపలు అగు దేవీ మూర్తులతో గూడి ఉత్తమమగు సృష్టి కార్యమును చేసిరి. ఓ మహర్షీ! నేనీ సృష్టి ప్రకారమును నీకు వివరించి చెప్పితిని. నేను బ్రహ్మాండములనన్నిటినీ శివుని ఆజ్ఞచే రచించితిని. శివుడు పరబ్రహ్మ. నేను, విష్ణువు, రుద్రుడు అనే త్రిమూర్తులు గుణభేదముచే ఏర్పడిన ఆ శివుని రూపములు మాత్రమేనని ఋషులు చెప్పుచున్నారు..

శివయా రమతే స్వైరం శివలోకే మనోరమే ।
స్వతంత్రః పరమాత్మా హి నిర్గుణ స్వగుణోఽపి వై ॥
తస్య పూర్ణావతారో పా రుద్రస్సాక్షాచ్ఛివః స్మృతః ।
కైలాసే భవనం రమ్యం పంచవక్త్రశ్చకార హ ॥
బ్రహ్మాండస్య తథా నాశే తస్య నాశోఽస్తి వై న హి ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సం హితాయం ప్రథమ ఖండే సృష్ట్యు్య పాఖ్యానే బ్రహ్మనారదే సంవాదే సృష్టి వర్ణనం నామ షోడశః అధ్యాయః ॥

ఆయన మనోహరమగు శివ లోకములో ఉమతో గూడి యథేచ్ఛగా సంచరించును. ఆయన స్వతం ంత్రుడగు పరమాత్మ, నిర్గుణుడు, సగుణుడు కూడా. రుద్రుడు ఆయన యొక్క పూర్ణావతారము గనుక సాక్షాత్తు శివుడే యని చెప్పబడినాడు. అయిదు మోముల శివుడు కైలాసమునందు సుందరమగు భవనమును నిర్మించినాడు. బ్రహ్మాండము నశించిననూ దానికి నాశము లేదు.

శ్రీ శివ మహాపురాణములోని రెండవది యగు రుద్ర సంహితయందు సృష్ట్యు పాఖ్యానము నందు బ్రహ్మ నారద సంవాదములో సృష్టి వర్ణనమనే పదునారవ అధ్యాయము ముగిసినది.

17 – గుణ నిధి చరిత్ర

సూత ఉవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య బ్రహ్మణస్స తు నారదః ।

పునః పప్రచ్ఛ తం నత్వా వినయేన మునీశ్వరాః ॥

సూతుడిట్లు పలికెను–

ఓ మహర్షులారా! బ్రహ్మయొక్క ఈ పలుకులను వినిన నారదుడు వినయముతో నమస్కరించి ఆయనను మరల ఇట్లు ప్రశ్నించెను.

నారద ఉవాచ ।

కదా గతో హి కైలాసం శంకరో భక్తవత్సలః ।

క్వ వా సఖిత్వం తస్యా సీత్కు బేరేణ మహాత్మనా ॥

కిం చ కార హరస్తత్ర పరిపూర్ణశ్శివాకృతిః ।

ఏతత్సర్వం సమాచక్ష్వ పరం కౌతూ హలం హి మే ॥

నారదుడిట్లు పలికెను–

భక్త వత్సలుడగు శంకరుడు కైలాసమునకు ఎప్పుడు వెళ్లెను? ఆయనకు మహాత్ముడగు కుబేరునితో స్నేహము ఎక్కడ కలిగెను? మంగళ స్వరూపుడు, పరిపూర్ణుడునగు శివుడు అక్కడ ఏమి చేసెను? ఈ విషయమునంతనూ చెప్పుడు. నాకు వినుటయందు అతిశయించిన కుతూహలము గలదు.

బ్రహ్మోవాచ ।

శృణు నారద వక్ష్యామి చరితం శశి మౌలినః ।

యథా జగామ కైలాసం సఖిత్వం ధనదస్య చ ॥

ఆసీత్కాం పిల్య నగరే సోమయాజికులో ద్భవః ।

దీక్షితో యజ్ఞదత్తా ఖ్యో యజ్ఞవిద్యా విశారదః ॥

వేదవేదాంగ విత్ప్రాజ్ఞో వేదాంతాదిషు దక్షిణః ।

రాజమాన్యోఽథ బహుధా వదాన్యః కీర్తి భాజనః ॥

అగ్ని శుశ్రూషణరతో వేదాధ్యయనతత్పరః ।

సుందరో రమణీయాంగ శ్చంద్ర బింబ సమాకృతిః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను–

నారదా! వినుము. చంద్రమౌళి యొక్క చరితమును చెప్పెదను. ఆయన కైలాసమునకు ఎట్లు వెళ్లెను? కుబేరునితో స్నేహము ఎట్లు కలిగెను? అను విషయములను వివరించెదను. కాంపిల్య నగరములో యజ్ఞ దత్తుడను పండితుడు ఉండెను. ఆయన సోమయాజుల వంశములో జన్మించెను. ఆయన యజ్ఞదీక్షను స్వీకరించిన వాడు, యజ్ఞ విద్యలో సమర్థుడు, వేదవేదాంగముల నెరింగిన వాడు,

వేదాంతము మొదలగు వాటియందు సమర్థుడు, అనేక రాజ సన్మానములను పొందిన వాడు, దాత, కీర్తి గలవాడు, అగ్ని శుశ్రూషయందు శ్రద్ధ గలవాడు, వేదాధ్యయనము నందు నిరతుడు, రమణీయమగు అవయవములు గల సుందరుడు మరియు చంద్రబింబము వంటి ముఖము గలవాడు.

ఆసీద్గుణ నిధిర్నామ దీక్షితస్యాస్య వై సుతః ।
కృతోపనయనస్సోష్టౌ విద్యా జగ్రాహ భూరిశః ॥
అథ పిత్రాన విజ్ఞాతో ద్యూత కర్మరతోఽ భవత్ ।
ఆదాయాదాయ బహుశో ధనం మాతుస్స కాశతః ॥
సమదాద్ద్యూత కారేభ్యో మైత్రీం తైశ్చ చకార సః ।
సంత్యక్త బ్రాహ్మణాచార స్సంధ్యాస్నాన పరాఙ్ముఖః ॥
నిందకే వేదశాస్త్రాణాం దేవ బ్రాహ్మణ నిందకః ।
స్మృత్యాచార విహీనస్తు గీతవాద్య వినోదభాక్ ॥
నట పాఖండ భాండైస్తు బద్ధ ప్రేమపరంపరః ।

దీక్షితుడగు యజ్ఞదత్తునకు గుణ నిధియను కుమారుడుండెను. ఆతడు ఎని◌ిమిదవ యేట ఉపనీతుడై అనేక విద్యలనభ్యసించెను. ఆతడు తండ్రికి తెలియకుండగా జూదమునందు అభిరుచి గలవాడాయెను. తల్లివద్ద నుండి అనేక పర్యాయములు ధనమును తీసుకొని జూదగాళ్లకు ఆ ధనమును సమర్పించి, వారితో మైత్రిని చేసెను. ఆతడు స్నాన సంధ్యాది బ్రాహ్మణాచారముల యందు రుచిలేని వాడై వాటిని పరిత్యజించెను. ఆతడు వేద శాస్త్రములను, దేవబ్రాహ్మణులను నిందించువాడై, స్మృతి విహితములగు ఆచారములను విడనాడి సంగీతము మొదలగు వినోదములయందు నిమగ్నుడాయెను. ఆతడు నటులతో, హాస్యగాళ్లతో, మరియు పాపులతో దృఢమగు స్నేహమును చేసెను.

ప్రేరితోఽపి జనన్యా స న యయౌ పితురంతికమ్ ॥
గృహకార్యాంతరవ్యాప్తో దీక్షితో దీక్షితాయినీమ్ ।
యదా యదైవ తాం పృచ్ఛేదయే గుణనిధిస్సుతః ॥
న దృశ్యతే మయా గేహే కల్యాణి విదధాతి కిమ్ ।
తదా తదేతి సా బ్రూయాదిదానీం స బహిర్గతః ॥
స్నాత్వా సమర్చ్య వై దేవా నేతావంత మనేహసమ్ ।
అధీత్వా ధ్యయనార్థం స ద్విత్రై ర్మి త్రై స్సమం యయౌ ॥
ఏకపుత్రేతి తన్మాతా ప్రచారయతి దీక్షితమ్ ।
న తత్కర్మ చ తద్వృత్తం కించిద్వేత్తి స దీక్షితః ॥

తల్లి ప్రోత్సహించిననూ, ఆతడు తండ్రి వద్దకు వెళ్లలేదు. దీక్షితుడగు ఆ తండ్రి ఇతర గృహకార్యములలో నిమగ్నుడై యుండి భార్యతో 'ఓసీ! మన కుమారుడు గుణనిధి నాకు ఇంటిలో కనబడుటలేదు. ఓ కల్యాణీ! వాడు ఏమి చేయుచున్నాడు?' అని ప్రశ్నించిన ప్రతి పర్యాయము ఆమె 'ఇప్పుడే బయటకు వెళ్లినాడు. స్నానము చేసి దేవతల నారాధించి ఇంతవరకు పాఠములను

చదువుకొని, మరల అధ్యయనము కొరకు ఇద్దరు, ముగ్గురు మిత్రులతో కూడి వెళ్లినాడు' అని చెప్పెడిది. ఏకైక కుమారుడగుటచే ఆ తల్లి దీక్షితుని మోసపుచ్చే డిది. ఆయనకు వాని చేతల గురించి, వ్యవహారముల గురించి ఏ మాత్రమూ తెలియకుండెను.

సర్వం కేశాంత కర్మాస్య చక్రే వర్షే ఽథ షోడశే ।

అ థో స దీక్షితో యజ్ఞదత్తః పుత్రస్య తస్య చ ॥

గృహ్యోక్తేన విధానేన పాణిగ్రాహమ కారయత్ ।

ప్రత్యహం తస్య జననీ సుతం గుణనిధిం మృదు ॥

శాస్తి స్నేహార్ద్ర హృదయా హ్యుపవేశ్య స్మ నారద ।

క్రోధనస్తేఽస్తీ తనయ స మహాత్మా పితేత్యలమ్ ॥

యది జ్ఞాస్యతి తే వృత్తం త్వాం చ మాం తాడయిష్యతి ।

ఆచ్ఛాదయామి తే నిత్యం పితురగ్రే కుచేష్టితమ్ ॥

దీక్షితుడగు యజ్ఞదత్తుడు కుమారునకు పదునారవయేట స్నాతకము చేసి, సంస్కారములనన్నిటినీ చేయించి, గృహ్య సూత్రోక్త విధానముతో వివాహము చేసెను. ఓ నారదా! ప్రతి దినము ప్రేమతో నిండిన హృదయము గల తల్లి కుమారుడగు గుణనిధిని కూర్చుండబెట్టి భయమును చెప్పెను. కుమారా! మహాత్ముడగు నీ తండ్రి కోపిష్ఠి. ఈ చేష్టలను కట్టి పెట్టుము. నీ వృత్తాంతము ఆయనకు తెలిసినచో, నిన్ను నన్ను కూడ దండించును. ప్రతి దినము నీ చెడు చేష్టలు ఆయనకు తెలియకుండగా కప్పిపుచ్చుచున్నాను.

లో కమాన్యోఽస్తి తే తాతస్సదా చారైర్న వై ధనైః ।

బ్రాహ్మణానాం ధనం తాత సద్విద్యా సాధు సంగమః ॥

కిమర్థం న కరోషి త్వం సురుచిం ప్రీతమానసః ।

సచ్ఛ్రో త్రియాస్తేఽనూచానా దీక్షితా స్సోమయాజినః ॥

ఇతి రూఢిమిహ ప్రాప్తాస్తవ పూర్వ పితామహాః ।

త్యక్త్వా దుర్వృత్త సంసర్గం సాధుసంగరతో భవ ॥

సద్విద్యాసు మనో ధేహి బ్రాహ్మణా చారమాచర ।

తాతాను రూపో రూపేణ యశసా కుల శీలతః ॥

వత్సా! నీ తండ్రి ధనముచే గాక, సదాచారముచే లోకపూజ్యుడైనాడు. వత్సా! బ్రాహ్మణులకు సద్విద్య, మరియు సాధుసంగమము అనునవియే ధనము. నీకు వీటియందు అభిరుచి లేకపోవుటకు కారణమేమి? నీ పూర్వీకులు, తాతముత్తాతలు మంచి శ్రోత్రియులు, దీక్షితులు, సోమయాగమును చేసినవారు అనీ లోకమునందు ప్రతిష్ఠగలదు. నీవు చెడు స్నేహములను విడనాడి సత్పురుషుల స్నేహమును అలవరచుకొనుము. సద్విద్యలయందు మనస్సును నిలుపుము. బ్రాహ్మణాచారముల ననుష్ఠించుము. రూపములో, కీర్తిలో, కులములో, శీలములో తండ్రికి దగ్గవాడవు కమ్ము.

తతో న తపసే కిన్న త్యజ దుర్వృత్తతాం స్వకామ్ ।

ఊనవింశతికోఽసి త్వ మేషా షోడశవార్షికీ ॥

ఏతాం సంవృణు సద్వృత్తాం పితృభక్తియుతో భవ ।

శ్వశురోఽపి హి తే మాన్య స్సర్వత్ర గుణశీలతః ॥

తతో న త్రపసే కన్న త్యజ దుర్వృత్తతాం సుత ।

మాతులాస్తేఽతులాః పుత్ర విద్యా శీలకులాది భిః ॥

తేభ్యోఽపి న బిభేషి త్వం శుద్ధోఽస్యు భయవంశతః ।

పశ్యైతాన్ ప్రతివేశ్మస్థాన్ బ్రాహ్మణానాం కుమారకాన్ ॥

ఆయన వలన నీవేల భయపడవు? నీ చెడు చేష్టలను విడువుము. నీకు పందొమ్మిది సంవత్సరములు. ఈమె పదునారు సంవత్సరముల యువతి. పతివ్రతయగు ఈమెను ప్రేమించుము. తండ్రియందు భక్తి గలవాడవు కమ్ము. నీ మామగారు కూడ గుణముచే, శీలముచే అంతటా పూజింపబడును. నీకు ఆయన వలనైననూ భయము లేకపోవుటకు కారణమేమి? కుమారా! చెడు పనులను కట్టిపెట్టుము. పుత్రా! విద్య, శీలమ, కులము ఇత్యాదులలో నీ మేనమామలు సాటిలేని వారు. నీకు వారి వలనైననూ భయము లేకున్నది. నీ తండ్రివైపు, తల్లివైపు వంశములు రెండు శుద్ధమైనవి. మన చుట్టుప్రక్కల గృహములలోని బ్రాహ్మణ బాలకులను చూడుము.

గృహేఽపి శిష్యాన్ పశ్యైతాన్ పితుస్తే వినయోచితాన్ ।

రాజాపి శ్రోష్యతి యదా తవ దుశ్చేష్టితం సుత ॥

శ్రద్ధాం విహాయ తే తాతే వృత్తిలోపం కరిష్యతి ।

బాలచేష్టితమేవైత ద్వదంత్య ద్యాపి తే జనాః ॥

అనంతరం హరిష్యంతి యుక్తాం దీక్షిత తామిహ ।

సర్వేఽప్యాక్షారయిష్యంతి తవ తాతం చ మామపి ॥

మాతుశ్చరిత్రం తనయో ధత్తే దుర్భాషణైరితి ।

పితాపి తే న పాపీయాన్ శ్రుతిస్మృతి పథానుగః ॥

మన ఇంటిలో గల నీ తండ్రి గారి శిష్యులను, వారి వినయమును చూడుము. కుమారా! నీ చెడు ప్రవృత్తిని గురించి రాజు గారికి తెలియగలదు. అపుడు వారికి నీ తండ్రి యందు శ్రద్ధ తొలగి పోయి, మన జీవికకు ముప్పు రాగలదు. జనులీ నాటికీ నీ చేష్టలను చిన్న కుర్రవాని చేష్టలనియే భావించుచున్నారు. కానీ వారు కొద్ది కాలములోనే మీ తండ్రిగారి దీక్షితత్వమును రద్దు చేయగలరు. జనులందరు తండ్రిని, నన్ను కూడ నిందించెదరు. 'తల్లి శీలము కుమారునకు సంక్రమించును' ఇత్యాది దుర్భాషలాడెదరు. శ్రుతిస్మృతులు విధించిన మార్గములో జీవించు నీ తండ్రి పాపము నెరుంగడు.

తదంఘ్రి లీన మనసో మమ సాక్షీ మహేశ్వరః ।
న చర్తు స్నాతయాపీహ ముఖం దుష్టస్య వీక్షితమ్ ॥
అహో బలీయాన్స విధిర్యేన జాతో భవానితి ।
ప్రతిక్షణం జనన్యేతి శిక్ష్యమాణోఽతి దుర్మతిః ॥
న తత్యాజ చ తద్ధర్మం దుర్బోధో వ్యసనీ యతః ।
మృగయా మద్యపైశున్యా నృత చౌర్య దురో దరైః ॥
స వారదారై ర్వ్యసనైరేభిః కోత్ర న ఖండితః ।
యద్యన్మధ్య గృహే పశ్యేత్తత్తన్నీత్వా సుదుర్మతిః ॥
అర్పయేద్ద్యూతకారాణాం సకుప్యం వసనాదికమ్ ।

నేను ఆయన పాదముల యందు లగ్నమైన మనస్సు గలదానను. నాకు మహేశ్వరుడు◌ు సాక్షి. నేను ఋతు స్నానమును చేసిన తరువాత దుష్టుల ముఖమునైననూ చూడలేదు. నీవు నా కుమారుడవగుట విధి బలీయమనుటకు నిదర్శనము. ఈ విధముగా ఆ తల్లి ఆతనికి ఎన్నో సార్లు బోధించిననూ, అతి దుష్టుడగు ఆతడు తన చెడు తిరుగుళ్లను వీడలేదు. వ్యసనముల కు బానిసయైన వ్యక్తికి బోధించుట దుస్సాధ్యము. వేట, మద్యపానము, కొండెములు చెప్పుట, అసత్యమును పలుకుట, చౌర్యము, జూదము, వేశ్యాగమనము అను వ్యసనములచే పతితుడు కాని వాడెవ్వడు? దుష్టుడగు నాతడు ఇంటిలో కనబడిన వస్తువులనన్నిటినీ, గిన్నెలు వస్త్రములతో సహా, జూదగాళ్లకు అర్పించెడివాడు.

న్యస్తాం రత్నమయీాం గేహే కరస్య పితురూర్మికామ్ ॥
చోరయిత్వై కదాదాయ దురో దరకరేఽర్పయత్ ।
దీక్షితేన పరిజ్ఞాతో దైవాద్ద్యూతకృతః కరే ॥
ఉవాచ దీక్షితస్తం చ కుతో లబ్ధా త్వయోర్మికా ।
పృష్టస్తేనాథ నిర్బంధాదస కృత్తమువాచ సః ॥
మామాక్షిపసి విప్రోచ్చైః కిం మయా చౌర్యకర్మణా ।
లబ్ధా ముద్రా త్వదీయేన పుత్రేణైవ సమర్పితా ॥
మమ మాతుర్హి పూర్వేద్యుర్జిత్వా నీతో హి శాటకః ।
న కేవలం మమ్మైవై త దంగులీయం సమర్పితమ్ ॥

ఒక నాడు ఆతడు, తండ్రి తన వ్రేలి రత్నపు ఉంగరమును ఇంటిలో నుంచగా దానిని అపహరించి జూదగానికి అర్పించెను. దైవ వశమున దీక్షితుడు ఆ జూదగాని చేతికి గల తన ఉంగరమును గుర్తించి ఆతనితో నిట్లు పలికెను. నీకీ ఉంగరము ఎక్కడ నుంచి వచ్చినది? ఆయన వానిని నిర్బంధముతో అనేక పర్యాయములిట్లు ప్రశ్నించగా, ఆతడిట్లనెను. హే విప్ర! నన్ను బలముగా ప్రశ్నించుచున్నావు. నేను చౌర్యము చేసి ఈ ఉంగరమును సంపాదించితి ననుకొంటివా? దీనిని నీ కుమారుడే నాకు ఇచ్చినాడు. ఆతడు నాకు సమర్పించినది ఈ ఉంగరము మాత్రమే కాదు. మొన్న ఆతడు తన తల్లియొక్క చీరను జూదములో పోగొట్టుకొనెను.

అన్యేషాం ద్యూతకర్తృణాం భూరి తేనార్పితం వసు ।
రత్న కుప్య దుకూలాని శృంగార ప్రభృతీని చ ॥
భోజనాని విచిత్రాణి కాంస్య తామ్ర మయాని చ ।
నగ్నీకృత్య ప్రతిదినం బధ్యతే ద్యూతకారిభిః ॥
న తేన సదృశః కశ్చి దాక్షికో భూమిమండలే ।
అద్యావధి త్వయా విప్ర దురో దర శిరోమణిః ॥
కథం నాజ్ఞాయి తనయోఽ వినయానయ కోవిదః ।
ఇతి శ్రుత్వా తపా భార వినమ్ర తర కంధరః ॥
ప్రావృత్య వాససా మౌలిం ప్రావిశన్నిజ మందిరమ్ ।
మహాపతి వ్రతామస్య పత్నీం ప్రోవాచ తామథ ॥
స దీక్షితో యజ్ఞదత్త శ్రౌతకర్మ పరాయణః ।

ఆతడు ఇతర జూదగాండ్రకు కూడా చాల ధనమును సమర్పించినాడు. రత్నములను, గిన్నెలను, పట్టు వస్త్రములను, ఇతరములగు వస్త్రములను, విచిత్రములగు పాత్రలను, కంచు పాత్రలను, రాగి పాత్రలను కూడ ఆతడు జూదములో ఓడినాడు. ఆతనిని జూదగాండ్రు ప్రతి దినము బంధించి బట్టలను ఒలుచుకొనెడివారు. ఈ భూమండలములో ఆతనితో సమానమైన జూదగాడు లేడు. హే విప్రా! నీ కుమారుడు జూదగాండ్రకు నాయకుడు, అవినయములో మోసములో పండితుడు అను సంగతి నీకీనాటి వరకు ఎట్లు తెలియలేదు? ఈ మాటలను విని సిగ్గుతో తలను, భుజస్కంధములను వంచుకొనీ, బట్టతో శిరస్సును కప్పుకొని తన గృహమునకు చేరుకొనెను. అపుడా దీక్షితుడు, వేదోక్త కర్మలయందు నిరతుడునగు యజ్ఞదత్తుడు మహా పతివ్రతయగు భార్యతో నిట్లనెను.

యజ్ఞదత్త ఉవాచ ।

దీక్షితాయని కుత్రాస్తి ధూర్తే గుణనిధిస్సుతః ॥
అథ తిష్ఠతు కిం తేన క్వ సా మమ శుభోర్మికా ।
అంగో ద్వర్తన కాలే యా త్వయా మేంఽగులితో హృతా ॥
సా త్వం రత్నమయీం శీఘ్రం తామానీయ ప్రయచ్ఛ మే ।
ఇతి శ్రుత్వాథ తద్వాక్యం భీతా సా దీక్షితాయనీ ॥
ప్రోవాచ స్నాన మధ్యాహ్నీం క్రియాం నిష్పాదయంత్యథ ।
వ్య గ్రాస్మి దేవ పూజార్థ ముపహారాది కర్మణి ॥
సమయోఽయ మతిక్రామే దతిథీనాం ప్రియాతిథే ।
ఇదానీ మేవ పక్వాన్న కారణవ్య గ్రయా మయా ॥
స్థాపితా భాజనే క్వాపి విస్మృతేతి న వేద్మ్యహమ్ ।

యజ్ఞదత్తుడిట్లు పలికెను-

ఓ సోమిదేవమ్మా! ధూర్తురాలా! గుణనిధియగు నీ కుమారుడు ఎక్కడ ఉన్నాడు? కానిమ్ము. వానితో నాకు పని యేమి? నా మంగళకరమగు ఉంగరమెక్కడ? నీవు నా వంటికి తైలాదులను మర్దించిన సమయములో నా వ్రేలి నుండి తీసితివి. కాన నీవు నా రత్నపుటుంగరమును వెనువెంటనే తెచ్చి నాకిమ్ము. ఈ మాటలను విని భయపడిన సోమిదేవమ్మ ఇట్లు పలికెను. నేను మీకు మధ్యాహ్న స్నానమునకు ఏర్పాట్లు చేయుచున్నాను. మరియు దేవ పూజకు కావలసిన సంభారముల నమర్చుటలో తీరిక లేకయున్నాను. మీకు అతిథులు ప్రియమైన వారు గదా! అతిథులకు భోజన వేళ మించి పోరాదు. నేను ఇప్పుడు అన్నమును వండుటలో తీరిక లేకుండా ఉన్నాను. నేనా ఉంగరమును ఏదో గిన్నెలో మరచినాను. ఇప్పుడు అది ఎక్కడ ఉన్నదో నాకు తెలియదు.

దీక్షిత ఉవాచ ।

హం హేఽసత్పుత్ర జనని నిత్యం సత్య ప్రభాషిణి ॥
యదా యదా త్వాం సంపృచ్ఛే తనయః క్వ గతస్త్వితి ।
తదా తదేతి త్వం బ్రూయాన్నాథేదానీం స నిర్గతః ॥
అధీత్యాధ్యయనార్థం చ ద్విత్రై ర్మి త్రై స్సయుగ్గృహాః ।
కుతస్తే శాటకః పత్ని మాంజిష్ఠో యో మయార్పితః ॥
లంభతే యోఽనిశం ధామ్ని తథ్యం బ్రూహి భయం త్యజ ।
సాంప్రతం నేక్ష్యతే సోఽపి భృంగారో మణిమండితః ॥
పట్టసూత్రమయీ సాపి త్రిపటీ యా మయార్పితా ।
క్వ దాక్షిణాత్యం తత్కాంస్యం గౌడీ తామ్రఘటీ క్వ సా ॥

దీక్షితుడిట్లు పలికెను-

ఓసీ! దుష్టకుమారుని తల్లీ! నీవు నిత్యము సత్యమునే పలుకుచుంటివి కాబోలు!. కుమారుడు ఎక్కడకు వెళ్లినాడు అని నేను ప్రశ్నించిన ప్రతిసారి, 'నాథా! ఇప్పటి.వరకు చదువుకొని ఇద్దరు ముగ్గురు మిత్రులతో కలిసి చదువుకొనుట కొరకై ఇప్పుడే బయటకు వెళ్లినాడు' అని చెప్పెడిదానవు. హే పత్నీ! నేను నీకు చక్కగా ప్రకాశించే ఎర్రని పట్టుచీరను ఇచ్చియుంటిని. అది ఏమైనది? భయమును వీడి సత్యమును చెప్పుము. మరియు, మణులను పొదిగిన బంగరు గిన్నె కానవచ్చుట లేదు. నేను నీకు మూడు పేటల పట్టుతో నేసిన పట్టు పంచను ఇచ్చితిని. అది కనబడుట లేదు. దక్షిణ దేశము నుండి కొని తెచ్చిన ఇత్తడి పాత్ర ఏది? గౌడ దేశము నుండి తెచ్చిన రాగి పాత్ర ఎక్కడ నున్నది?

నాగదంతమయీ సా క్వ సుఖ కౌతుక మంచికా ।
క్వ సా పర్వత దేశీయా చంద్రకాంతిరి వాద్భుతా ॥
దీపకవ్య గ్ర హస్తాగ్రా లంకృతా శాలభంజికా ।
కిం బహూక్తేన కులజే తుభ్యం కు ప్యామ్యహం వృథా ॥
తదాభ్యవ హరిష్యేహ ముపయంస్యామ్యహం యదా ।
అనపత్యోఽస్మి తేనాహం దుష్టన కులదూషిణా ॥
ఉత్తిష్ఠానయ పాథస్త్వం తస్మై దద్యాస్తి లాంజలిమ్ ।
అపుత్రత్వం వరం నృణాం కుపుత్రాత్కుల సాంసనాత్ ॥

ఏనుగు దంతముతో చేసినది, సుఖమును ఉత్సాహమును కలిగించునది, పర్వత ప్రాంరాంతములో తయారైనది, వెన్నెల వలె అద్భుతముగా ప్రకాశించునది యగు మంచము ఎక్కడ ఉన్నది ? చేతిలో దీపమును పట్టుకొని ప్రకాశించే శాలభంజిక యేది? ఇన్ని మాటలేల? నీవు కులస్త్రీవి. నీపై కోపించుట వ్యర్థము. నేను వివాహమును చేసుకున్న తరువాతనే భుజించెదను. దుష్టుడు, కులపాంసనుడు అగు వాడు నా కుమారుడే కాదు. లెమ్ము. నీటిని తెమ్ము. వానికి నువ్వులను, నీళ్లను వదిలి వేయుము. కుల దూషకుడగు కుపుత్రుని కంటే మానవులకు పుత్రుడు కలుగకుండుటయే మేలు.

త్యజేదేకం కులస్యార్థే నీతిరేషా సనాతనీ ।
స్నాత్వా నిత్యవిధిం కృత్వా తస్మిన్నేవాహ్ని కస్యచిత్ ॥
శ్రోత్రియస్య సుతాం ప్రాప్య పాణిం జగ్రాహ దీక్షితః ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయం రుద్ర సంహితాయం ప్రథమ
ఖండే సృష్ట్యుపాఖ్యానే గుణనిధి చరిత్ర వర్ణనం నామ సప్తదశోఽధ్యాయః ॥

కులము కొరకు ఒకనిని విడువవలెనని సనాతన ధర్మము చెప్పుచున్నది. ఆతడు స్నానము ు చేసి నిత్యకర్మననుష్ఠించి, అదే దినమున ఒకానొక శ్రోత్రియుని కుమార్తెను వివాహమాడెను.

శ్రీ శివ మాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందు సృష్ట్య పా ాఖ్యానమనే మొదటి ఖండలో గుణనిధి చరిత్ర యను పదునేడవ అధ్యాయము ముగిసినది.

18 – గుణనిధి సద్గతిని పొందుట

బ్రహ్మోవాచ ।

శ్రుత్వా తథా స వృత్తాంతం ప్రాక్తనం స్వం వినింద్య చ ।
కాంచిద్దిశం సమాలోక్య నిర్యయౌ దీక్షితాంగజః ॥
కియచ్చిరం తతో గత్వా యజ్ఞదత్తాత్మజస్స హి ।
దుష్టో గుణనిధిస్తస్థౌ గతోత్సాహో విసర్జితః ॥
చింతామవాప మహతీం క్వ యామి కరవాణి కిమ్ ।
నాహమభ్యస్త విద్యోఽస్మి న చైవాతి ధనోఽస్మ్యహమ్ ॥
దేశాంతరే యస్య ధనం స సద్యస్సుఖమేధతే ।
భయమస్తి ధనే చోరాత్స విఘ్నస్సర్వతో భవః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఆ దీక్షితపుత్రుడా వృత్తాంతమును విని తన పూర్వకర్మను నిందించుకొని ఏదో ఒక దిక్కున బయలు దేరెను. చాలసేపు అట్లు ప్రయాణించి, యజ్ఞదత్తపుత్రుడు దుష్టుడునగు గుణనిధి తండ్రిచే పరిత్యజింపబడి ఉత్సాహము లేనివాడై నిలబడెను. ఆతడు గొప్ప దుఃఖమును పొందెను. నేను ఎచటికి వెళ్లేదను? ఏమి చేయుదును ? నేను విద్యలను విస్మరించితిని. నా వద్ద ధనము కూడా అధికముగా లేదు. దేశాంతరమునందు ధనమున్నవానికి సుఖము వెనువెంటనే లభించును. ధనము ఉన్నచో చోరుల భయము తప్పదు. కాని ఇది అన్ని దేశములకు సమానమే.

యాజకస్య కులే జన్మ కథం మే వ్యసనం మహత్ ।
అహో బలీయాన్ హి విధిః భావి కర్మాను సంధయేత్ ॥
భిక్షితుం నాధిగచ్ఛామి న మే పరిచితః క్వచిత్ ।
న చ పార్శ్వే ధనం కించిత్కిమత్ర శరణం భవేత్ ॥
సదానభ్యుదితే భానౌ ప్రసూర్మే మిష్టభోజనమ్ ।
దద్యా దద్యాత్ర కం యాచే న చేహ జననీ మమ ॥

దీక్షితుని గృహములో జన్మించిన నాకు తీవ్రమగు వ్యసనము లెట్లు అబ్బినవి ? ఆశ్చర్యము! విధి బలవత్తరమైనది. నేను ఇప్పుడు భావి కార్యమును గూర్చి ఆలోచించ వలెను. యాచించుటకై నాకు పరిచితమైన వాడెవ్వడూ కానరాడు. నావద్ద ధనమేమియూ లేదు. ఈ పరిస్థితిలో నాకు శరణు యెవ్వరు? తెల్లవారకుండగానే నాకు నా తల్లి మృష్టాన్న భోజనమునిడెడిది. ఆ నా తల్లి ఇచట లేదు. నేనిచట ఎవరిని యాచించదగును ?

బ్రహ్మోవాచ ।

ఇతి చింతయతస్తస్య బహుశస్తత్ర నారద ।
అతిదినం తరోర్మూలే భానురస్తాచలం గతః ॥
ఏతస్మిన్నేవ సమయే కశ్చిన్మాహేశ్వరో నరః ।
సహోపహారానదాయ నగరాద్బహిరభ్య గాత్ ॥
నానావిధాన్ మహాదివ్యాన్ స్వజనైః పరివారితః ।
సమభ్యర్చితు మీశానం శివరాత్రా వుపోషితః ॥
శివాలయం ప్రవిశ్యాథ స భక్త శ్శివ సక్తధీః ।
యథోచితం సుచిత్తేన పూజయామాస శంకరమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ నారదా! ఇట్లు ఆతడు అచట చెట్టుమొదట్లో కూర్చుండి పరిపరివిధముల చింతించుచుండగా సూర్యుడు అస్తమించేను. ఇదే సమయములో ఒక మహేశ్వర భక్తుడు నైవేద్యము కొరకు ఉపహారములను తీసుకొని నగరమునుండి బయటకు బయలుదేరెను. ఆతని వద్ద గొప్ప దివ్యములైన అనేక విధముల ఉపహారము లుండెను. ఆతని బంధువులు ఆతనిని చుట్టు వారియుండిరి. ఆతడు శివరాత్రి నాడు ఉపవాసముండి శివుని ఆరాధించుటకు బయలుదేరేను. శివునియందు లగ్నమైన మనస్సుగల ఆ భక్తుడు శివాలయమును ప్రవేశించి, పవిత్రమగు మనస్సుతో యథావిధిగా శంకరుని పూజించెను.

పక్వాన్న గంధమాఘ్రాయ యజ్ఞదత్తాత్మజో ద్విజః ।
పితృత్యక్తో మాతృహీనః క్షుధితస్ప తమన్వగాత్ ॥
ఇదమన్నం మయా గ్రాహ్యం శివాయోపకృతం నిశి ।
సుప్తే శైవజనే దైవాత్సర్వస్మిన్ వివిధం మహత్ ॥
ఇత్యాశామవలంబ్యాథ ద్వారి శంభోరుపావిశత్ ।
దదర్శ చ మహాపూజాం తేన భక్తేన నిర్మితామ్ ॥
విధాయ నృత్య గీతాది భక్తస్సుప్తాః క్షణే యదా ।
నైవేద్యం స తదాదాతుం భర్గాగారం వివేశ హ ॥

తండ్రిచే విడువబడి, తల్లి లేక ఆకలి గొనియున్న ఆ యజ్ఞదత్తపుత్రుడగు బ్రా◌ాహ్మణుడు ఆహారపదార్థముల గంధము నాఘ్రాణించి ఆతని వెనుకనే వెల్లెను. శివభక్తులు ఈ అన్నమును శివునకు నివేదన చేసి రాత్రి యందు నిద్రించగనే, నేను ఈ వివిధములగు దివ్యమైన వంటకములను పరిగ్రహించెదను. ఆతడీ తీరున ఆశించి శివసన్నిధిలో ద్వారము నందు కూర్చుండి, ఆ భక్తుడు చేసిన మహాపూజను దర్శించెను. ఆ భక్తులు నాట్యములను చేసి, పాటలను పాడి నిద్రించగనే; ఆ నైవేద్యమును గ్రహించుటకు ఆతడు శివసన్నిధిలోనికి ప్రవేశించెను.

దీపం మందప్రభం దృష్ట్వా పక్వాన్న వీక్షణాయ సః ।

నిజచేలాంచలాద్వర్తిం కృత్వా దీపం ప్రకాశ్య చ ॥

యజ్ఞదత్తాత్మ జస్సోఽథ శివనైవేద్యమాదరాత్ ।

జగ్రాహ సహసా ప్రీత్యా పక్వాన్నం బహుశస్తతః ॥

తతః పక్వాన్న మాదాయ త్వరితం గచ్ఛతో బహిః ।

తస్య పాదతలాఘాతాత్ప్రగుప్తః కోఽప్యబుధ్యత ॥

కోఽయం కోఽయం త్వరాపన్నో గృహ్యతాం గృహ్యతా మసా ।

ఇతి చుక్రోశ స జనో గిరా భయమహోచ్చయా ॥

యావద్భయాత్సమాగత్య తావత్స పురరక్షకైః ।

పలాయమానో నిహతః క్షణా దంధత్వ మాగతః ॥

ఆతడు ఆ వివిధ ఆహార పదార్థములను చూడబోగా దీపకాంతి తగినంత లేకుండెను. ఆతడు తన ఉత్తరీయము నుండి వస్త్ర శకలమును చింపి వత్తిని చేసి దీపమును ప్రకాశింపజేసెను. అపుడా యజ్ఞదత్తుని పుత్రుడు వివిధములైన వంటకములు గల శివనైవేద్యమును ప్రీతితో ఆదరముతో స్వీకరించెను. ఆతడు ఆహారమును తీసుకొని త్వరితముగా బయటకు వెళ్లుచుండగా కాలు తగిలి నిద్రపోవుచున్న వ్యక్తి యొకడు తెలివిని పొందెను. ఎవరు వారు? ఎవరు వారు? వానిని తొందరగా పట్టుకొనుడు, పట్టుకొనుడు అని ఆతడు భయముతో పెద్ద స్వరముతో అరచెను. గుణనిధి భయపడి పరుగెత్తుచుండగా రక్షక భటులు కొట్టిరి. ఆతడు పడిపోయెను. మరియు చూపును కోల్పోయెను.

అభక్షయచ్చ నైవేద్యం యజ్ఞదత్తాత్మజో మునే ।

శివానుగ్రహతో నూనం భావిపుణ్య బలాచ్చ సః ॥

అథ బద్ధ స్సమాగత్య పాశముద్గరపాణి భిః ।

నినీషు భి స్సంయమనీం యామ్యైస్స వికటైర్భటైః ॥

తావత్పారిషదాః ప్రాప్తాః కింకిణీ జలమాలినః ।

దివ్యం విమాన మాదాయ తం నేతుం శూల పాణయః ॥

ఓ మహర్షీ! ఆ యజ్ఞదత్త కుమారుడు శివుని అనుగ్రహము వలన, మరియు లభించబో◌ోవు పుణ్యము యొక్క ప్రభావము వలన నైవేద్యమును భక్షించి మరణించెను. అపుడు భయంకరాకారులు, పాశము ముద్గరము అను ఆయుధములను ధరించిన వారునగు యమభటులు అచటకు వచ్చి ఆతనిని బంధించి యమపురికి తీసుకొని పోవనుద్యమించిరి. ఇంతలో చిరుగంటల మాలలను ధరించిన, చేతియందు శూలముగల శివగణములు ఆతనిని తీసుకొని వెళ్లుటకై దివ్యవిమానమును తీసుకొని వచ్చిరి.

శివగణా ఊచుః ।

ముంచతైనం ద్విజం యామ్యా గణాః పరమధార్మికమ్ ।
దండ యోగ్యో న విప్రోఽసౌ దగ్ధ సర్వాఘ సంచయః ।
ఇత్యా కర్ణ్య వచస్తే హి యమరాజ గణాస్తతః ।
మహాదేవ గణానాహుర్భ భూవుశ్చకితా భృశమ్ ॥
శంభోర్గణా నథాలోక్య భీతైస్తైర్యమ కింకరైః ।
అవాది ప్రణతైరిత్థం దుర్వృత్తోఽయం గణా ద్విజః ॥

శివగణముల వారిట్లనిరి –

యమగణములారా! గొప్ప ధార్మికుడగు ఈ ద్విజుని విడువుడు. ఈ విప్రుడు శిక్షకు అర్హుడు కాడు. ఈతని పాపములన్నియూ నశించినవి. ఈ మాటను విన్న యమగణముల వారు ఆశ్చర్యమగ్నులై మహాదేవగణముల వారితో ఇట్లు మాటలాడిరి. శంభుగణములను చూచి భయపడిన యమగణముల వారు నమస్కరించి "ఓ గణములారా! ఈ ద్విజుడు దుర్మార్గుడు" అని పలికిరి.

యమగణా ఊచుః ।

కులాచారం ప్రతీర్యైష పిత్రోర్వాక్య పరాఙ్ముఖః ।
సత్యశౌచపరి భ్రష్టస్సంధ్యాస్నాన వివర్జితః ॥
ఆస్తాం దూరేస్య కర్మాన్యచ్ఛివనిర్మాల్యలంఘకః ।
ప్రత్యక్షతోఽత్ర వీక్షధ్వ మస్పృశ్యోఽయం భవాదృశామ్ ॥
శివనిర్మాల్య భోక్తారశ్శివ నిర్మాల్య లంఘకాః ।
శివనిర్మాల్య దాతార స్స్పర్శస్తేషాం హ్యపుణ్యకృత్ ॥
విషమాలో క్య వా పేయం శ్రేయో వా స్పర్శనం పరమ్ ।
సేవితవ్యం శివస్వం న ప్రాణైః కంఠగతైరపి ॥

యమగణము లిట్లు పలికిరి –

ఈతడు కులాచారము నుల్లంఘించి తల్లిదండ్రుల మాటను జవదాటినాడు. సత్య శౌచములను, సంధ్యా స్నానములను పరిత్యజించినాడు. ఇతని ఇతర పాపకర్మల నటుంచుడు. ఈతడు శివనిర్మాల్యమును అవమానించుటను మనము ప్రత్యక్షముగా చూచియుంటిమి. మీవంటి వారు స్పృశించుటకు ఈతడు దగడు. శివనిర్మాల్యమును భుజించిన వారిని, అవమానించిన వారిని, మరియు ఇచ్చిన వారిని స్పృశించినచో పాపము కలుగును. విషమును స్పృశించవచ్చును; లేదా, త్రాగవచ్చును. కాని ప్రాణములు పోవునప్పుడైననూ శివధనమును సేవించరాదు.

యూయం ప్రమాణం ధర్మేషు యథా న చ తథా వయమ్ ।

అస్తి చేద్ధర్మలేశోఽస్య గణాస్తం శృణుమో వయమ్ ॥

ఇత్థం తద్వాక్యమాకర్ణ్య యమానాం శివకింకరాః ।

స్మృత్వా శివపదాంభోజం ప్రోచుః పారిషదాస్తు తాన్ ॥

ధర్మముల విషయములో మీరే ప్రమాణము. మేము కాదు. ఓ గణములారా! వీనియందు ధర్మలేశము ఉన్నచో, మేము వినగోరుచున్నాము. శివకింకరులు యమకింకరుల ఈ మాటను విని శివుని పాదపద్మమును స్మరించి వారితో నిట్లనిరి.

శివకింకరా ఊచుః ।

కింకరా శ్శివధర్మా యే సూక్ష్మాస్తే తు భవాదృశైః ।

స్థూలలక్షైః కథం లక్ష్యా లక్ష్యా యే సూక్ష్మదృష్టిభిః ॥

అనే నానేనసా కర్మ యత్కృతం శృణుతేహ తత్ ।

యజ్ఞదత్తాత్మజేనాథ సావధానతయా గణాః ॥

పతంతీ లింగశిరసి దీపచ్ఛాయా నివారితా ।

స్వచై లాంచలతోఽనేన దత్త్వా దీపదశాం నిశి ॥

అపరోఽపి పరో ధర్మో జాతస్తత్రస్య కింకరాః ।

శృణ్వతశ్శివనామాని ప్రసంగాదపి గృష్ణతామ్ ॥

శివకింకరు లిట్లు పలికిరి -

ఓ కింకరులారా! శివధర్మములు సూక్ష్మమైనవి. సూక్ష్మదృష్టి గలవారు మాత్రమే దర్శించగల ఆ ధర్మములు స్థూల దృష్టి గల మీ వంటి వారికి ఎట్లు భాసించును ? అపాపియగు ఈ యజ్ఞదత్త కుమారుడు చేసిన కర్మను, ఓ గణములారా! సావధానముగా వినుడు. ఈతడు నిన్న రాత్రి తన వస్త్రముతో వత్తిని చేసి దీపమును కాపాడి లింగశిరస్సుపై దీపపు నీడ పడకుండగా నివారించినాడు. ఓ కింకరులారా! ప్రసంగవశాత్తు శివనామములను ఆతడు విని మరియొక గొప్ప ధర్మము నాచరించినాడు.

భక్తేన విధినా పూజా క్రియమాణా నిరీక్షితా ।

ఉపోషితేన భూతాయా మనేనాస్థిత చేతసా ॥

శివలోకమయం హ్యద్య గంతాస్మాభి స్సహైవ తు ।

కంచిత్కాలం మహాభోగాన్ కరిష్యతి శివానుగః ॥

కలింగరాజో భవితా తతో నిర్ధూతకల్మషః ।

ఏష ద్విజవరో నూనం శివప్రియతరో యతః ॥

అన్యత్కించిన్న వక్తవ్యం యూయం యాత యథాగతమ్ ।

యమదూతాస్స్వలోకం తు సుప్రసన్నేన చేతసా ॥

భక్తుడు ఉపవాసముండి మనస్సును లగ్నము చేసి యథా విధిగా చేసిన పూజను ఈతడు చూచినాడు. ఈతడిప్పుడు మాతో శివలోకమునకు వచ్చి, శివుని అనుచరుడై, కొంత కాలము మహాభోగముల ననుభవించగలడు. తరువాత, సర్వ దోషములు తొలగిన ఈ ద్విజశ్రేష్ఠుడు శివునకు మిక్కిలి ప్రీతి పాత్రుడగుటచే కళింగరాజు కాగలడు. మీతో చెప్పదగినది మరి ఏదియూ లేదు. యమదూతలారా! మీరు ప్రసన్నచిత్తులై వచ్చిన దారినీ మీలో కమునకు పొండు.

బ్రహ్మోవాచ ।

ఇత్యా కర్ణ్య వచస్తేషాం యమదూతా మునీశ్వర ।
యథాగతం యయుస్సర్వే యమలోకం పరాఙ్ముఖాః ॥
సర్వం నివేదయామాసుశ్శమనాయ గణా మునే ।
తద్వృత్తమాదితః ప్రోక్తం శంభుదూతైశ్చ ధర్మతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మునిశ్రేష్ఠా! యమదూతలు వారి ఈ మాటలను విని వెనుదిరిగి యమలోకమునకు వచ్చిన దారిని అందరు వెళ్లిరి. ఓ మహర్షి! శంభుని దూతలు ధర్మము ప్రకారము చేసిన ఈ కార్యమునంతనూ యమునకు ఆ దూతలు ఆదినుండి అంతమువరకు విన్నవించిరి.

ధర్మరాజ ఉవాచ ।

సర్వే శృణుత మద్వాక్యం సావధానతయా గణాః ।
తదేవ ప్రీత్యా కురుత మచ్ఛాసన పురస్సరమ్ ॥
యే త్రిపుండ్ర ధరా లోకే విభూత్యా సీతయా గణాః ।
తే సర్వే పరిహర్తవ్యా నానే తవ్యాః కదాచన ॥
ఉద్ధూలనకరా యే హి వీభూత్యా సీతయా గణాః ।
తే సర్వే పరిహర్తవ్యా నానే తవ్యాః కదాచన ॥
యే రుద్రాక్షధరా లోకే జటా ధారిణ ఏవ యే ।
తే సర్వే పరిహర్తవ్యా నానే తవ్యాః కదాచన ॥
శివ వేషతయా లోకే యేన కేనాపి హేతునా ।
తే సర్వే పరిహర్తవ్యా నానే తవ్యాః కదాచన ॥

ధర్మరాజు ఇట్లు పలికెను -

ఓ గణములారా! మీరందరు సావధానముగా నా మాటలను విని, నా ఈ ఆజ్ఞను ప్రీతితో ఆచరించుడు. లోకములో తెల్లని విభూతితో త్రిపుండ్రమును ధరించు వారిని, తెల్లని విభూతితో శరీరము నంతయూ భస్మమయముగా చేసుకొను వారిని, రుద్రాక్షలను ధరించు వారిని, జటాధారులను, కారణమేదైనా లోకములో శివవేషమును ధరించు వారిని ఇచటకు ఎన్నడునూ తీసుకొని రావలదు. వారికి దూరముగా నుండుడు.

ఉప జీవనహేతోశ్చ శివవేషధరా హి యే ।
తే సర్వే పరిహర్తవ్యా నానే తవ్యాః కదాచన ॥
దంభేనాపి చ్ఛలేనాపి శివవేషధరా హి యే ।
తే సర్వే పరిహర్తవ్యా నానే తవ్యాః కదాచన ॥
ఏవ మాజ్ఞాపయామాస స యమో నిజకింకరాన్ ।
తథేతి మత్వా తే సర్వే తూష్ణీమాసన్ శుచిస్మితాః ॥

జీవిక కొరకై శివవేషమును ధరించు వారిని, తాము ధర్మాత్ములమని చె్ప్పుకొనుట కొరకు గాని, లేదా ఇతరులను మోసగించుట కొరకు గాని శివవేషమును ధరించు వారినైననూ ఇచ్చటికి ఏనాడు గొనిరావలదు. వారికి దూరముగా నుండుడు. ఆ యముడు తన భటులనీ తీరున ఆజ్ఞాపించెను. వారందరూ చిరునవ్వులతో అటులనే చేసెదమని నిర్ణయించుకొని ఊరకుండిరి.

బ్రహ్మోవాచ ।

పార్షద్యైర్యమదూతే భ్యో మోచితస్మ్యితి స ద్విజః ।
శివలోకం జగామాశు తైర్గత్వై శ్శుచి మానసః ॥
తత్ర భుక్త్వాఖిలాన్ భోగాన్ సంసేవ్య చ శివాశివౌ ।
అరిందమస్య తనయః కలింగాధి పతేరభూత్ ॥
దమ ఇత్య భిధానోఽభూ చ్ఛివ సేవా పరాయణః ।
బాలోఽపి శిశుభస్సాకం శివభక్తిం చకార సః ॥
క్రమాద్రాజ్య మవాప్యాథ పితర్యుపరతే యువా ।
ప్రీత్యా ప్రవర్త యా మాస శివధర్మాంశ్చ సర్వశః ॥
నాన్యం ధర్మం స జానాతి దుర్దమో భూపతిర్దమః ।
శివాలయేషు సర్వేషు దీప దానాదృతే ద్విజాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

యమదూతల నుండి ఈ తెరంగున శివగణములచే విడిపింపబడిన ఆ బ్రాహ్మణుడు శుద్ధమగు అంతః కరణము గల వాడై వారితో గూడి శీఘ్రముగా శివలోకమునకు వెళ్లెను : అచట అతడు సమస్త భోగముల ననుభవించి, పార్వతీ పరమేశ్వరులను చక్కగా సేవించి, కలింగరాజగు అరిందముని కుమారుడై జన్మించెను. ఆతనికి దముడు అని పేరు. ఆతడు బాల్యము నుండియూ శివుని సేవించుట యందు శ్రద్ధ గలవాడై పిల్లలతో గూడి శివుని భజించెడివాడు. కొంత కాలమునకు తండ్రి రాజ్యాధికారము నుండి నివృత్తుడయ్యెను. అపుడు యువకుడగు దముడు రాజు అయ్యెను. ఆతడు సర్వత్రా ప్రీతితో శివధర్మములను ప్రవర్తిల్ల జేసెను. ఓ ద్విజులారా! జయింప శక్యము కాని ఆ దమ మహారాజునకు, శివాలయములన్నింటి యందు దీపములను వెలిగింపజేయుట తక్క మరియొక ధర్మము తెలియదు.

గ్రామాధీశాన్సమాహూయ సర్వాన్స విషయస్థితాన్ ।

ఇత్థమాజ్ఞాపయామాస దీపా దేయాశ్శివాలయే ॥

అన్యథా సత్యమేవేదం స మే దండ్యో భవిష్యతి ।

దీపదానాచ్ఛి వస్తుష్టో భవతీతి శ్రుతీరితమ్ ॥

యస్య యస్యాభితో గ్రామం యావంతశ్చ శివాలయాః ।

తత్ర తత్ర సదా దీపో ద్యోతనీయోఽ విచారితమ్ ॥

మమాజ్ఞా భంగ దోషేణ శిరశ్ఛేత్స్యా మ్య సంశయమ్ ।

ఇతి తద్భయతో దీప్తా దీపాః ప్రతి శివాలయమ్ ॥

ఆతడు తన రాజ్యమందలి గ్రామాధికారుల నందరిని పిలిచి, ఇట్లు ఆజ్ఞాపిం◌ిచెను: శివాలయమందు దీపములను వెలిగించవలెను. అట్లు చేయని వ్యక్తిని నేను దండించెదను. ఇది సత్యము. దీపములను వెలిగించినచో, శివుడు సంతుష్టుడగునని వేదములు చెప్పుచున్నవి. ప్రతి అధికారి తన అధికార క్షేత్రములోని గ్రామములలో ఉన్న శివాలయములన్నింటి యందు నిత్యము దీపమునకు ఏర్పాటు చేయవలెను. దీని విషయములో చర్చకు తావు లేదు. నా ఆజ్ఞను ఉల్లంఘించిన వారికి ఉరిశిక్ష వేయబడును. సందేహము లేదు. ఈ విధమగు రాజ భయము వలన ప్రతి శివాలయమునందు దీపములు ప్రకాశించెను.

అనేనైవ స ధర్మేణ యావజ్జీవం దమో నృపః ।

ధర్మర్ధిం మహతీం ప్రాప్య కాలధర్మవశం గతః ॥

స దీపవాసనాయోగా ద్బహూన్ దీపాన్ ప్రదీప్య వై ।

అలకాయాః పతిరభూద్రత్న దీప శిఖాశ్రయః ॥

ఏవం ఫలతి కాలేన శివేఽల్పమపి యత్కృతమ్ ।

ఇతి జ్ఞాత్వా శివే కార్యం భజనం సుసుఖార్థిభిః ॥

క్వ స దీక్షితదాయాదస్సర్వ ధర్మారతిస్సదా ।

శివాలయే దైవయోగాద్యాతశ్చోరయితుం వసు ॥

దమ మహారాజు జీవించి యున్నంత కాలము ఇదే ధర్మము నాచరించి గొప్ప పుణ్యయ సమృద్ధిని పొంది మరణించెను. ఆతడు దీపమును వెలిగించిన సంస్కార బలముచే అనేక దీపములను వెలిగించి, రత్న దీపముల కాంతులకు నిలయమైన అలకానగరమునకు ప్రభువు ఆయెను. ఈ తీరున శివునకు చేసిన ఆరాధన అల్పమైనా కొంత కాలమునకు ఫలించునని యెరింగి సుఖమును గోరు మానవులు శివుని భజించవలెను. సర్వదా సర్వధర్మములకు విముఖుడైన దీక్షితపుత్రుడు ఎక్కడ ? ఆతడు దైవయోగము వలన సంపదనపహరించుటకు శివాలయమును జొచ్చినాడు.

స్వార్థదీప దశో ద్యోతలింగమౌలి తమోహరః ।

కలింగ విషయే రాజ్యం ప్రాప్తో ధర్మరతిం సదా ॥

శివాలయే సముద్దీప్య దీపాన్ ప్రాగ్వాసనోదయాత్ ।

క్వైషా దిక్పాలపదవీ మునీశ్వర విలోకయ ॥

మనుష్య ధర్మిణానేన సాంప్రతం యేహ భుజ్యతే ।

ఇతి ప్రోక్తం గుణనిధేర్యజ్ఞ దత్తాత్మజస్య హి ॥

చరితం శివ సంతోషం శృణ్వతాం సర్వకామదమ్ ।

సర్వ దేవశివేనాసౌ సఖిత్వం చ యథేయివాన్ ॥

తదప్యేకమనా భూత్వా శృణు తాత బ్రవీమి తే ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ప్రథమ ఖండే సృష్టుపా◌ాఖ్యానే కైలాస గమనోపాఖ్యానే గుణ నిధేఅ స్సద్గతి వర్ణనం నామ అష్టాదశోఽధ్యాయః.

ఒక ప్రయోజనము నాశించి ఈతడు దీపమును ప్రకాశింపజేయగా శివలిం◌ంగ శిరస్సుపై గల చీకటి తొలగినది. దాని మహిమచే ఈతడు కలింగాధిపతియై, సర్వదా ధర్మశ్రద్ధ కలిగియుండెను. పూర్వ జన్మ సంస్కారము ఉద్బుద్ధమగటచే నీతడు శివాలయములలో దీపములను పెట్టించినాడు. ఓ మునిశ్రేష్ఠా! తిలకించుము. ఈతడు ఇప్పుడు దిక్పాల పదవిని పొందినాడు. ఈతడు ఇప్పుడు కుబేరుడై దుస్సాధ్యమగు దిక్పాల పదవిని అనుభవించుచున్నాడు. యజ్ఞదత్తుని కుమారుడగు గుణనిధి యొక్క వృత్తాంతము నింతవరకు చెప్పితిని. ఈ చరితము శివునకు ప్రీతిని కలిగించును. వినువారల కోర్కెల నన్నిటినీ ఈడేర్చును. దేవదేవుడగు శివునితో ఈతనికి మైత్రి ఎట్లు కలిగినది ? అను వృత్తాంతమును చెప్పెదను. హే వత్సా! నీవు మనస్సును లగ్నము చేసి వినుము.

శ్రీ శివ మహాపురాణాములో రెండవది యగు రుద్ర సంహిత లో మొదటిదగు సృష్టిఖండములో గుణనిధి సద్గతిని పొందుట అనే పదునెనిమిదవ అధ్యాయము ముగిసినది.

19 – శివునితో కుబేరుని మైత్రి

బ్రహ్మోవాచ ।

పాద్మే కల్పే మమ పురా బ్రహ్మణో మానసాత్సుతాత్ ।
పులస్త్యాద్విశ్రవా జజ్ఞే తస్య వైశ్రవణస్సుతః ॥
తేనేయ మలకా భుక్తా పురీ విశ్వకృతా కృతా ।
ఆరాధ్య త్ర్యంబకం దేవమాత్యుగ్ర తపసా పురా ॥
వ్యతీతే తత్ర కల్పే వై ప్రవృత్తే మేఘ వాహనే ।
యాజ్ఞ దత్తి రసౌ శ్రీ దస్తపస్తేపే సుదుస్సహమ్ ॥
భక్తి ప్రభావం విజ్ఞాయ శంభోస్తద్దీప మాత్రతః ।
పురా పురారేస్సం ప్రాప్య కాశికాం చిత్ప్ర కాశికామ్ ।

బ్రహ్మ ఇట్లు పలికెను –

పూర్వము పాద్మకల్పమునందు బ్రహ్మనగు నాయొక్క మానసపుత్రుడైన పులస్త్యునకు విశ్రవసుడు అను కుమారుడు కలిగెను. ఆతనికి వైశ్రవణుడు (కుబేరుడు) అను కుమారుడు కలిగెను. ఆతడు పూర్వము ముక్కంటి దేవుని అతిఘోరమగు తపస్సుతో నారాధించి విశ్వకర్మచే నిర్మింపబడిన ఈ అలకాపురిని పాలించెను, పాద్మకల్పము గడిచి, మేఘ వాహన కల్పము రాగా, యజ్ఞదత్తుని కుమారుడుగా నున్న ఈ కుబేరుడు ఘోరమగు తపస్సును చేసెను. దీపమును వెలిగించుట మాత్రముచేత తనకు లభించిన మహా ఫలముచే భక్తి యొక్క ప్రభావమును ఎరింగి, ఆతడు పూర్వము పురారియగు శివుని చైతన్య స్వరూపమును ప్రకాశింపజేయు కాశీనగరమును చేరుకొనెను.

శివైకాదశముద్బోధ్య చిత్తరత్న ప్రదీపకైః ।
అనన్య భక్తి స్నేహాఢ్య స్తన్మయో ధ్యాననిశ్చల: ॥
శివైక్యం సుమహాపాత్రం తపోఽగ్ని పరిబృంహితమ్ ।
కామక్రోధ మహావిఘ్న పతంగాఘాత వర్జితమ్ ॥
ప్రాణసంరోధనిర్వాత నిర్మలం నిర్మలేక్షణాత్ ।
సంస్థాప్య శాంభవం లింగం సద్భావ కుసుమార్చితమ్ ॥
తావత్తతాప స తపస్త్వగస్థి పరిశేషితమ్ ।
యావద్బభూవ తద్వర్ష్మ వర్షాణామయుతం శతమ్ ॥

ఆతడు చిత్తము అనే రత్న దీపముచే ఏకాదశ రుద్రులను మేల్కొలిపి, అనన్యమగు భక్తితో, ప్రేమతో నిండిన హృదయము గలవాడై, ధ్యానమునందు అచంచలుడై యుండెను. ఆతడు మహాత్ములకు మాత్రమే లభ్యమగునట్టియు, తపస్సు అనే అగ్నిచే వృద్ధి పొందింపబడునట్టియు, కామక్రోధరూపములో నుండే మహావిఘ్నములను పక్షుల దెబ్బలు తగులనట్టి శివైక్యమును భావనచే పొందెను. ఆతడు ప్రాణాయామములో వాయువును స్తంభింపజేయుటచే వాయు సంచారము

లేనట్టియు, దోషరహితమగు అంతర్ముఖత్వముచే కాలుష్యములు లేనట్టి మనో దేశమునందు శంభులింగమును స్థాపించి పవిత్రమగు చిత్త వృత్తులనే పుష్పములచే నారాధించెను. ఆతడు శరీరములో చర్మము, ఎముకలు మాత్రమే మిగులునంత వరకు పదివేల వంద సంవత్సరముల కాలము తపస్సును చేసెను.

తతస్సహ విశాలాక్ష్యా దేవో విశ్వేశ్వరస్స్వయమ్ ।

అలకాపతి మాలోక్య ప్రసన్నేనాంత రాత్మనా ॥

లింగే మనస్స మాధాయ స్థితం స్థాణుస్వరూపిణమ్ ।

ఉవాచ వరదోఽస్మీతి తదాచక్ష్వాలకాపతే ॥

ఉన్మీల్య నయనే యావత్స పశ్యతి తపోధనః ।

తావదుద్యత్సహస్రాంశు సహస్రాధిక తేజసమ్ ॥

పురో దదర్శ శ్రీ కంఠం చంద్రచూడము మాధవమ్ ।

తత్తేజః పరిభూతాక్షితేజాః సంమీల్య లోచనే ॥

ఉవాచ దేవదేవేశం మనో రథపదాతిగమ్ ।

నిజాం ఘ్రిదర్శనే నాథ దృక్సామర్థ్యం ప్రయచ్ఛ మే ॥

అపుడు విశ్వేశ్వర దేవుడు నిడివికన్ను అర్ధాంగితో కూడి ప్రసన్నమగు మనస్సుతో స్వయముగా ప్రత్యక్షమై అలకాపతియగు కుబేరుని చూచెను. ఆతడు మనస్సును లింగమునందు లగ్నము చేసి స్థాణువు వలె నిశ్చలుడై యుండెను. అపుడు ఆయన 'హే అలకాపతే! వరము నిచ్చెదను. కోరుకొనుము' అని పలికెను. తపస్సే ధనముగా గల ఆ కుబేరుడు కన్నులను తెరచి, ఉదయించే కోటి సూర్యుల కన్న అధికమగు తేజస్సు కలిగినట్టియు, విషమును కంఠమునందు ధరించినట్టియు, చంద్రుని శిరస్సుపై అలంకరించుకొనియున్న పార్వతీ పతిని ఎదురుగా చూచెను. ఆ తేజస్సును కన్నులతో చూడజాలక, ఆతడు వెంటనే కన్నులను మూసుకొనెను. మనో గోచరము కాని ఆ దేవదేవునితో ఆతడిట్లనెను. నాథా! నీ పాదములను చూడగలిగే శక్తిని నా కన్నులకు ఇమ్ము.

అయమేవ వరో నాథ యత్త్వం సాక్షాన్నిరీక్ష్యసే ।

కిమన్యేన వరేణేశ నమస్తే శశిశేఖర ॥

ఇతి తద్వచనం శ్రుత్వా దేవదేవ ఉమాపతిః ।

దదౌ దర్శన సామర్థ్యం స్పృష్ట్వా పాణితలేన తమ్ ॥

ప్రసార్య నయనే పూర్వముమామేవ వ్యలో కయత్ ।

తతోఽసా యాజ్ఞదత్తిస్తు తత్సామర్థ్య మవాప్య చ ॥

నాథా! నిన్ను ప్రత్యక్షముగా చూడగలుగుటయే నేను కోరే వరము. ఈశా! ఇతర వరములతో పనియేమి? ఓ చంద్రశేఖరా! నీకు నమస్కారమగు గాక! దేవదేవుడగు పార్వతీపతి ఈ మాటను విని, ఆతనిని అరచేతితో స్పృశించి, చూడగలిగే శక్తిని ఇచ్చెను. యజ్ఞదత్త కుమారుడగు ఆ కుబేరుడు చూడగలిగే శక్తిని పొంది, కన్నులను తెరచి, ముందుగా పార్వతీ దేవిని చూచెను.

శంభోస్సమీపే కా యోషిదేషా సర్వాంగ సుందరీ ।

అనయా కిం తపస్తప్తం మమోపి తపసోఽధికమ్ ॥

అహో రూపమహో ప్రేమ సౌభాగ్యం శ్రీ రహో భృశమ్ ।

ఇత్యవాదీదసౌ పుత్రో ముహుర్ముహురతీవ హి ॥

క్రూరదృగ్వీక్షతే యావత్పునః పునరిదం వదన్ ।

తావత్పుస్ఫోట తన్నేత్రం వామం వామావిలో కనాత్ ॥

అథ దేవ్య బ్రవీద్దేవం కిమసౌ దుష్టతాపసః ।

అసకృద్వీక్ష్య మాం వక్తి కురుత్వం మే తపః ప్రభామ్ ॥

అసకృద్వీ క్షణేనాక్ష్ణా పునర్మామేవ పశ్యతి ।

అసూయ మానో మే రూపప్రేమ సౌభాగ్య సంపదా ॥

శంభుని సమీపములో సర్వాంగ సుందరియగు ఈ యువతి ఎవరు? ఈమె ఎట్టి తపస్సును చేసినదో? నా కంటే అధికమైన తపస్సును చేసినది. అహో! ఏమి రూపము! అహో! ఏమి ప్రేమ! ఏమి సౌభాగ్యము! ఏమి శోభ! ఇట్లు కుబేరుడు మరల మరల పలుకుచు అతిగా ప్రవర్తించెను. ఇట్లు పలుకుచూ క్రూరమగు చూపులతో ఆమెను చూచుటచే, ఆతని ఎడమ నేత్రము పగిలిపోయెను. అపుడా దేవి దేవునితో నిట్లనెను. ఏమి ఇది? ఈ దుష్టతాపసుడు అదే పనిగా నన్ను చూచి మాటలాడుచున్నాడు. నా తపశ్శక్తిని వీనికి తెలుపుడు జేయుము. మరల మరల నన్నే చూచుచున్నాడు. నా రూపమును, ప్రేమను, సౌభాగ్యమును, సంపదను చూచి అసూయపడుచున్నాడు.

ఇతి దేవీగిరం శ్రుత్వా ప్రహస్య ప్రాహ తాం ప్రభుః ।

ఉమే త్వదీయః పుత్రోసౌ న చ క్రూరేణ చక్షుషా ॥

సంపశ్యతి తపోలక్ష్మీం తవ కిం త్వధి వర్ణయేత్ ।

ఇతి దేవీం సమాభాష్య తమీశః పునరబ్రవీత్ ॥

వరాన్ దదామి తే వత్స తపాసానేన తోషితః ।

నిధీనామథ నాథస్త్వం గుహ్యకానాం భవేశ్వరః ॥

యక్షాణాం కిన్నరాణాం చ రాజ్ఞాం రాజా చ సువ్రతః ।

పతిః పుణ్య జనానాం చ సర్వేషాం ధనదో భవ ॥

దేవి యొక్క ఈ మాటలను విని శివప్రభువు చిరునవ్వుతో ఆమెతో నిట్లనెను: ఉమా! ఈతడు నీ కుమారుడు. ఈతడు నిన్ను క్రూరదృష్టితో చూచుట లేదు. పైగా నీ తపస్సంపదను వర్ణించుచున్నాడు. ఇట్లు దేవితో పలికి ఈశుడు మరల కుబేరునితో నిట్లనెను. వత్సా! నీ తపస్సును నేను మెచ్చితిని. నీకు వరములనిచ్చెదను. నీవు నిధులకు నాథుడవు అగుము. గుహ్యకులకు ప్రభువు అగుదువు. యక్షులకు, కిన్నరులకు, రాజులకు రాజువై వ్రతములననుష్ఠించుము. పుణ్యాత్ములకు ప్రభువు అగుదువు. అందరికీ నీవే ధనమును ఇచ్చెదవు.

మయా సఖ్యం చ తే నిత్యం వత్స్యామిచ తవాంతికే ।

అలకాం నిక షా మిత్ర తవ ప్రీతి వివృద్ధయే ॥

ఆగచ్ఛ పాదయోరస్యాః పత తే జననీ త్వియమ్ ।

యాజ్ఞదత్త మహాభక్త సుప్రసన్నేన చేతసా ॥

నీకు నాతో నిత్యమైత్రి కలిగినది. నేను నీకు దగ్గరగా అలకానగర సమీపములో నివసించెదను. హే మిత్రమా! నేను నీకు అధికమగు ప్రీతిని కలిగించెదను. యజ్ఞదత్త కుమారా! నీవు మహాభక్తుడవు. రమ్ము, ఈమె నీ తల్లి. ప్రసన్నమగు మనస్సుతో ఈమె పాదములపై పడుము.

బ్రహ్మోవాచ ।

ఇతి దత్త్వా వరాన్ దేవః పునరాహ శివాం శివః ।

ప్రసాదం కురు దేవేశి తపస్విన్యంగజేఽత్ర వై ॥

ఇత్యా కర్ణ్య వచశ్శంభోః పార్వతీ జగదంబికా ।

అబ్రవీద్యాజ్ఞదత్తం తం సుప్రసన్నేన చేతసా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

శివ దేవుడు ఈ విధముగా వరములనిచ్చి, మరల దేవితో నిట్లనెను: ఓ దే◌ేవదేవీ! తపశ్శాలియగు ఈ నీ పుత్రునిపై దయను చూపుము. శంభుని ఈ మాటలను విని, జగదంబ యగు పార్వతి ప్రసన్నమగు మనస్సు గలదై యజ్ఞదత్త కుమారునితో నిట్లనెను.

దేవ్యువాచ ।

వత్స తే నిర్మలా భక్తిర్భవే భవతు సర్వదా ।

భవైక పింగో నేత్రేణ వామేన స్ఫుటితేన హ ॥

దేవేన దత్తా యే తుభ్యం వరాస్సంతు తథైవ తే ।

కుబేరో భవ నామ్నా త్వం మమ రూపేర్ష్యయా సుత ॥

ఇతి దత్త్వా వరాన్దేవో దేవ్యా సహ మహేశ్వరః ।

ధనదాయ వివేశాథ ధామ వైశ్వేశ్వరాభిధమ్ ॥

ఇత్థం సఖిత్వం శ్రీ శంభోః ప్రాపైష ధనదః పురమ్ ।

అలకాన్నికషా చాసీత్కైలాసశ్శంకరాలయః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితియాయాం రుద్ర సంహితాయాం ప్రథమ ఖండే కైలాస గమనోపాఖ్యానే కుభేరస్య శివమిత్రత్వ వర్ణనం నామ ఏకోన వింశః అధ్యాయః॥

దేవి ఇట్లు పలికెను -

వత్సా! నీకు సర్వకాలముల యందు శివునిపై నిర్మలమగు భక్తి కలుగుగాక! నీ ఎడమ కన్ను పగిలినది గదా! కాన ఎర్రని ఒకే నేత్రము గల వాడవు కమ్ము. నీకు శివుడు ఇచ్చిన వరములు ఫలించుగాక! ఓ కుమారా! నీవు నా రూపమునందు ఈర్ష్యను పొందితివి గాన, కుబేరుడు అను పేర ప్రసిద్ధుడవగుదువు. మహేశ్వరుడు ఈ విధముగా దేవితో గూడి కుబేరునకు వరములనిచ్చి, విశ్వేశ్వరధామమును ప్రవేశించెను. కుబేరుడు ఈ తీరున శ్రీ శంభుని మైత్రిని, అలకానగరమును పొందెను. శంకరుని నివాసమగు కైలాసము అలకా నగరమునకు సమీపములో వెలసెను.

శ్రీ శివ మహాపురాణాములో రెండవది యగు రుద్ర సం హిత యందు మొదటి ఖండములో◌ో కైలాశోపాఖ్యానములో కుభేరునకు శివునితో మైత్రి కలుగుట అనే పందొమ్మిదవ అధ్యాయము ముగిసినది.

20 - శివుడు కైలాసమునకు వెళ్లుట

బ్రహ్మోవాచ ।

నారద త్వం శృణు మునే శివాగమన సత్తమమ్ ।
కైలాసే పర్వత శ్రేష్ఠ కుబేరస్య తపోబలాత్ ॥
నిధిపత్య వరం దత్త్వా గత్వా స్వస్థానముత్తమమ్ ।
విచింత్య హృది విశ్వేశః కుబేర వరదాయకః ॥
విధ్యంగజ స్వరూపో మే పూర్ణః ప్రలయ కార్యకృత్ ।
తద్రూపేణ గమిష్యామి కైలాసం గుహ్య కాలయమ్ ॥
రుద్రో హృదయ జో మే హి పూర్ణాంశో బ్రహ్మనిష్కలః ।
హరి బ్రహ్మదిభిస్సేవ్యో మదభిన్నో నిరంజనః ॥
తత్స్య రూపేణ తత్రైవ సుహృద్భూత్వా విలాస్యహమ్ ।
కుబేరస్య చ వత్స్యామి కరిష్యామి తపో మహత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ నారదమునీ! కుబేరుని తపః ప్రభావము వలన శివుడు పర్వతరాజమగు కైలాసమునకు వచ్చుట అనే పుణ్య వృత్తాంతమును వినుము. విశ్వేశ్వరుడు కుబేరునకు వరములనిచ్చి, శ్రేష్ఠమగు తన ధామను పొంది, హృదయములో నిట్లు ఆలోచించెను. బ్రహ్మ శరీరము నుండి ఆవిర్భవించిన ప్రళయ కర్త యగు రుద్రుడు నా పూర్ణావతారము. నేను ఆ రూపములో గుహ్యకులుండే కైలాసమునకు వెళ్లెదను. నా హృదయము నుండి పుట్టిన రుద్రుడు పూర్ణాంశము గలవాడు, నిర్గుణ పరబ్రహ్మ, హరి బ్రహ్మదులచే సేవింపబడువాడు, నా కంటె వేరు కానివాడు, దోషరహితుడు. నేను ఆ రూపముతో అచట కుబేరుని మిత్రుడనై విహరించెదను. మరియు గొప్ప తపస్సును చేసెదను.

ఇతి సంచింత్య రుద్రోఽసౌ శివేచ్ఛాం గంతుముత్సుకః ।
ననాద తత్ర ఢక్కాం స్వాం సుగతిం నాదరూపిణీమ్ ॥
త్రిలోక్యా మానసే తస్యా ధ్వనిరుత్సాహ కారకః ।
ఆహ్వానగతి సంయుక్తో విచిత్రస్సాంద్ర శబ్దకః ॥
తచ్ఛ్రుత్వా విష్ణు బ్రహ్మాద్యా స్సురాశ్చ మునయస్తథా ।
ఆగమ నిగమా మూర్తా స్సిద్ధా జగ్ముశ్చ తత్ర వై ॥
సురాసురాద్యాస కలాస్తత్ర జగ్ముశ్చ సోత్సవాః ।
సర్వేఽపి ప్రమథా జగ్ముర్యత్ర కుత్రాపి సంస్థితాః ॥

ఇట్లు తలపోసినంతనే, రుద్రుడు శివుని ఇచ్ఛను పూర్తి చేయుటలో ఉత్సాహము గలవాడై, పుణ్య గతిని ఇచ్చే నాద స్వరూపిణియగు తన ఢక్కను నినదించెను. ఉత్సాహమును కలిగించునది, గమనమునకు ఆహ్వానించునది, విచిత్ర మైనది, గంభీర శబ్దము గలది అగు ఆ ఢక్క యొక్క ధ్వని ముల్లో కములలో

వ్యాపించెను ఆ ధ్వనిని విని, విష్ణు బ్రహ్మాది దేవతలు, మునులు, ఆగమములు, వేదములు మూర్తి దాల్చి, సిద్ధులు అచటకు వెళ్లిరి. అందరు దేవతలు, రాక్షసులు ఉత్సాహముతో నచటకు వెళ్లిరి. ప్రమథులు (రుద్ర గణములు) ఎక్కడ ఉన్ననూ అచటకు బయలు దేరిరి.

గణపాశ్చ మహా భాగాస్సర్వలోక నమస్కృతాః ।
తేషాం సంఖ్యా మహం వచ్మి సావధానతయా శృణు ॥
అభ్యయాచ్ఛంఖ కర్ణశ్చ గణకోట్యా గణేశ్వరః ।
దశభిః కేకరాక్షశ్చ వికృతోఽష్టాభిరేవ చ ॥
చతుష్షష్ట్యా విశాఖశ్చ నవభిః పారియాత్రకః ।
షడ్భి స్సర్వాంతక శ్రీమాన్ దుందుభోష్టాభిరేవ చ ॥
జాలంకో హి ద్వాదశభిః కోటి భిర్గణ పుంగవః ।
సప్త భి స్సమద శ్రీమాంస్త ధైవ వికృతాననః ॥
పంచభిశ్చ కపాలీ హి షడ్భి స్సందారకశ్శుభః ।
కోటి కోటి భిరేవేహ కండుకః కుండకస్తథా ॥

మహాత్ములు, సర్వ జీవులచే నమస్కరింపబడువారు నగు గణపతులు కూడ బయలు దేరిరి. వారి సంఖ్యను నేను చెప్పెదను. సావధానముగా వినుము. శంఖకర్ణుడను గణనాథుడు కోటి గణములతో బయలుదేరెను. కేకరాక్షుడు పది, వికృతుడు ఎనిమిది, విశాఖుడు అరవై నాలుగు, పారియాత్రకుడు తొమ్మిది, సర్వాంతకుడు ఆరు, శ్రీమాన్ దుందుభుడు ఎనిమిది, గణశ్రేష్ఠుడగు జాలంకుడు పన్నెండు, శ్రీమాన్ సమదుడు ఏడు, వికృతాననుడు కూడ ఏడు, కపాలి అయిదు, శుభకరుడగు సందారకుడు ఆరు, కండుకుడు, కుండకుడు ఒక్కొక్కటి కోట్ల గణములతో కూడి వెళ్ళిరి.

విష్టంభోఽష్టాభి రగమదష్టాభిశ్చంద్ర తాపనః ।
మహాకేశ స్సహస్రేణ కోటీనాం గణపో వృతః ॥
కుండీ ద్వాదశభి ర్వాహస్తథా పర్వతనశ్శుభః ।
కాలశ్చ కాలకశ్చైవ మహాకాలశ్శతేన వై ॥
అగ్నికశ్శత కోట్యావై కోట్యాభిముఖ ఏవ చ ।
ఆదిత్య మూర్ధా కోట్యా చ తథా చైవ ధనావహః ॥
సన్నాహశ్చ శతేనైవ కుముదః కోటిభిస్తథా ।
అమోఘః కోకిలశ్చైవ కోటి కోట్యా సుమంత్రకః ॥
కాకపాదోఽపరష్షష్ట్యా షష్ట్యా సంతానకః ప్రభుః ।
మహాబలశ్చ నవభిర్మధుపింగశ్చ పింగలః ॥

విష్టంభుడు ఎనిమిది, చంద్ర తాపనుడు ఎనిమిది, మహాకేశుడనే గణపతి వేయి, కుండి, వాహుడు, శుభకరుడగు పర్వతకుడు, కాలుడు, కాలకుడు అనువారు ఒక్కొక్కరు పన్నెండు, మహాకాలుడు వంద, అగ్నికుడు వంద,

అభిముఖుడు, ఆదిత్యమూర్తుడు, ధనావహుడు ఒక్కొక్కటి, సన్నాహుడు వంద, కుముదుడు వంద, అమోఘుడు, కోకిలుడు, సుమంత్రకుడు ఒక్కొక్కటి, కాకపాదుడను వాడు అరవై, సంతానకుడను గణపతి అరవై, మహాబలుడు, మధుపింగుడు, పింగలుడు ఒక్కొక్కరు తొమ్మిది కోట్ల గణములతో వచ్చిరి.

నీలో నవత్యా దేవేశం పూర్ణ భద్రస్తథైవ చ ।
కోటీనాం చైవ సప్తానాం చతుర్వక్త్రో మహాబలః ॥
కోటికోటి సహస్రాణాం శతైర్వింశతి భిర్వృతః ।
తత్రాజగామ సర్వేశః కైలాస గమనాయ వై ॥
కాష్ఠా గూఢశ్చతుష్షష్ట్యా సుకేశో వృషభస్తథా ।
కోటి భిస్సప్తభిశ్చైత్రో నకులీశస్స్వయం ప్రభుః ॥
లో కాంతకశ్చ దీప్తాత్మా తథా దైత్యాంతకః ప్రభుః ।
దేవో భృంగీ రిటిశ్రీమాన్ దేవదేవ ప్రియస్తథా ॥
అశనిర్భానుకశ్చైవ చతుష్షష్ట్యా సనాతనః ।
నందీశ్వరో గణాధీశశ్శత కోట్యా మహాబలః ॥

నీలుడు తొంభై, పూర్ణ భద్రుడు కూడ తొంభై, మహాబలశాలియగు చతుర్వక్త్రుడు ఏడు కోట్ల గణములతో శివుని వద్దకు వచ్చిరి. సర్వేశ్వరుడగు శివుడు కైలాసమునకు వెళ్లుటకై ఇరువది వందల కోటి కోట్ల గణములతో కూడి బయలుదేరెను. కాష్ఠాగూడుడు, సుకేశుడు, వృషభుడు ఒక్కొక్కరు అరవై నాలుగు, చైత్రుడు, నకులీశుడు, లోకాంతకుడు, దీప్తత, దైత్యాంతకుడు, భృంగి దేవుడు, శివునకు అతి ప్రియుడగు శ్రీమాన్ రిటి, అశని, భానుకుడు ఒక్కొక్కరు ఏడు, సనాతనుడు అరవై నాలుగు, మహాబలుడగు నందీశ్వరుడనే గణపతి వంద కోట్ల గణములతో విచ్చేసిరి.

ఏతే చాన్యే చ గణపా అసంఖ్యాతా మహాబలాః ।
సర్వే సహస్ర హస్తాశ్చ జటాముకుట ధారిణః ॥
సర్వే చంద్రావతంసాశ్చ నీలకంఠా స్త్రిలోచనాః ।
హారకుండల కేయూర ముకుటాద్యై రలంకృతాః ॥
బ్రహ్మేంద్ర విష్ణు సంకాశా అణి మాది గణైర్వృతాః ।
సూర్యకోటి ప్రతీకాశాస్తత్రా జగ్ముర్గణేశ్వరాః ॥
ఏతే గణాధిపాశ్చాన్యే మహాత్మానోఽమలప్రభాః ।
జగ్ముస్తత్ర మహాప్రీత్యా శివదర్శనలాలసాః ॥

వీరేగాక మహా బలశాలురగు గణాధీశులు ఎందరో లెక్కలేనంత మంది వచ్చిరి. వారందరు అనేక హస్తములను కలిగి యుండిరి. వారు జటలను. కిరీటములను ధరించి యుండిరి. వీరందరు చంద్రుని శిరస్సుపై ధరించిరి. నల్లని కంఠమును, మూడు కన్నులను కలిగి యుండిరి. వారు హారములు, కుండలములు, కేయూరములు, కిరీటములు మొదలగు వాటితో అలంకరించు కొనిరి. వారు బ్రహ్మ, ఇంద్రుడు, విష్ణువులతో సమమగు సామర్థ్యమును

కలిగియుండిరి. వారిని అణిమాది సిద్ధులు సేవించుచుండెను. కోటి సూర్యుల కాంతితో ఒప్పు గణపతులు అచటకు వచ్చియుండిరి.. మహాత్ములు, దివ్యకాంతితో ఒప్పువారు, శివుని దర్శించుట. యందు అభిరుచి గల వారునగు ఎందరో గణాధిపులు అచటకు వచ్చిరి.

గత్వా తత్ర శివం దృష్ట్వా నత్వా చక్రుః పరాం నుతిమ్ ।
సర్వే సాంజలయో విష్ణు ప్రముఖా నతమస్తకాః ॥
ఇతి విష్ణ్వాదిభిస్సార్ధం మహేశః పరమేశ్వరః ।
కైలాస మగమత్ప్రీత్యా కుబేరస్య మహాత్మనః ॥
కుబేరోఽప్యాగతం శంభుం పూజయామాస సాదరమ్ ।
భక్త్యా నానోపహారైశ్చ పరివార సమన్వితః ॥
తతో విష్ణ్వాదికాన్ దేవాన్ గణాంశ్చాన్యానపి ధ్రువమ్ ।
శివానుగాన్స మానర్చ శివతోషణ హేతవే ॥

విష్ణువు మొదలగు వారందరు శివుని వద్దకు వెళ్లి, ఆయనను చూచి, దోసిలియొగ్గి శిరసా నమస్కరించి గొప్ప స్తోత్రములను చేసిరి. పరమేశ్వరుడగు మహేశుడు విష్ణువు మొదలగు వారితో గూడి, మహాత్ముడగు కుబేరుని యందలి ప్రీతీతో, కైలాసమునకు వెళ్లెను. కుబేరుడు పరివారముతో గూడి, వేంచేసిన శివుని ఆదరముతో, భక్తితో గూడిన వాడై అనేకములగు ఉపహారములనర్పించి పూజించెను. తరువాత ఆయన శివుని ఆనందింపజేయుట కొరకై విష్ణువు మొదలగు దేవతలను, శివుని అనుచరులగు గణములను. ఆదరముతో పూజించెను.

అథ శంభుస్సమాలింగ్య కుబేరం ప్రీతమానసః ।
మూర్ధ్ని చాఘ్రాయ సంతస్థావలకాం నికషాఖిలైః ॥
శశాస విశ్వకర్మాణం నిర్మాణార్థం గిరౌ ప్రభుః ।
నానా భక్తైర్ని వాసాయ స్వపరేషాం యథోచితమ్ ॥
విశ్వకర్మా తతో గత్వా తత్ర నానావిధాం మునే ।
రచనాం రచయామాస ద్రుతం శంభోరనుజ్ఞయా ॥
అథ శంభుః ప్రముదితో హరిప్రార్థనయా తదా ।
కుబేరాను గ్రహం కృత్వా యయౌ కైలాసపర్వతమ్ ॥

అపుడు శంభుడు ఆనందించిన మనస్సు గలవాడై, కుబేరుని ఆలింగనము చేసుకొని, లలాటముపై ముద్దిడి, అందరితో గూడి అలకానగర సమీపములో నుండెను. ప్రభువగు శివుడు తనకు, తన భక్తులందరికీ నివసించుట కొరకై తగిన నివాసములను పర్వతము నందు నిర్మించుమని విశ్వకర్మను ఆజ్ఞాపించెను. ఓ మహర్షీ! విశ్వకర్మ శంభుని యాజ్ఞచే కైలాసమునకు వెళ్లి, అచట నానా విధములగు ప్రాసాదములను శీఘ్రముగా నిర్మించెను. అపుడు మిక్కిలి యానందించిన శివుడు విష్ణువు యొక్క ప్రార్థననాలకించి, కుబేరుని అనుగ్రహించి, కైలాస పర్వతమునకు వెళ్లెను.

సుముహూర్తే ప్రవిశ్యాసౌ స్వస్థానం పరమేశ్వరః ।
అకరో దఖిలాన్ ప్రీత్యా సనాథాన్ భక్తవత్సలః ॥
అథ సర్వే ప్రముదితా విష్ణు ప్రభృతయస్సురాః ।
మునయశ్చాపరే సిద్ధా అభ్యషించన్ముదా శివమ్ ॥
సమానర్చుః క్రమాత్సర్వే నానోపాయన పాణయః ।
నీరాజనం సమాకర్చుర్మహోత్సవ పురస్సరమ్ ॥
తదాసీ త్సుమనో వృష్టి ర్మంగలాయతనా మునే ।
సుప్రీతా నన్నృతుస్త త్రాప్సరసో గానతత్పరాః ॥
జయశబ్దో నమశ్శబ్ద స్తత్రాసీత్సర్వ సంస్కృతః ।
తదోత్సాహో మహానాసీత్సర్వేషాం సుఖవర్ధనః ॥

పరమేశ్వరుడు సుముహూర్తమునందు తన స్థానమగు కైలాసమును ప్రవేశించెను. భక్త్త్రవత్సలుడగు ఆయన ప్రీతితో అందరినీ సనాథులను చేసెను. అపుడు విష్ణువు మొదలగు దేవతలందరు ఆనందించినవారై, మునులతో సిద్ధులతో గూడి శివుని ప్రీతితో అభిషేకించిరి. వారందరు చేతులలో ఉపాయనములను పట్టుకొని శివుని వరుసగా అర్చించి, మహోత్సవముతో నీరాజనమునిచ్చిరి. ఓ మహర్షీ! అపుడు దేవతలు మంగళకరమగు పుష్పవృష్టిని కురిపించిరి. అచట అప్సరసలు గానము చేయుచూ ప్రీతితో నాట్యమాడిరి. అపుడు అచట జయజయ ధ్వానములు, నమశ్శబ్దములు సర్వులచే పలుకబడినవి. ఆ గొప్ప ఉత్సాహము అందరికి సుఖవర్ధకమయ్యెను.

స్థిత్వా సింహాసనే శంభు ర్విరరాజాధికం తదా ।
సర్వైస్సంసే వితోఽభీక్ష్ణం విష్ణ్వాద్యైశ్చ యథోచితమ్ ॥
అథ సర్వే సురాద్యాశ్చ తుష్టువుస్తం పృథక్ పృథక్ ।
అర్థ్యాభిర్వాగ్భిరిష్టాభి శ్శంకరం లోకశంకరమ్ ॥
ప్రసన్నాత్మా స్తుతిం శ్రుత్వా తేషాం కామాన్ దదౌ శివః ।
మనోఽభిలషితాన్ ప్రీత్యా వరాన్ సర్వేశ్వరః ప్రభుః ॥
శివాజ్ఞయాథ తే సర్వే స్వం స్వం ధామ యయుర్మునే ।
ప్రాప్త కామాః ప్రముదితా అహం చ విష్ణునా సహ ॥
ఉపవేశ్యాసనే విష్ణుం మాం చ శంభురువాచ హ ।
బహు సంబోధ్య సుప్రీత్యాఽనుగృహ్య పరమేశ్వరః ॥

శంభుడు సింహాసనమునందున్న వాడై మిక్కిలి విరాజిల్లెను. విష్ణ్వాది దేవతలందరు యథో చితముగ ఆయనను సేవించిరి. అపుడు దేవతలు, ఇతరులు లోకములకు మంగళములనిచ్చు ఆ శంకరుని అర్థవంతములైన, శివ ప్రీతికరములైన వాక్కులతో వేర్వేరుగా స్తుతించిరి. సర్వేశ్వరుడు, ప్రభువు అగు శివుడు వారి స్తోత్రములను విని, ప్రసన్నమగు మనస్సుగలవాడై, వారు మనస్సులో కోరుకున్న కోర్కెలనన్నిటినీ వరములుగా నిచ్చెను. అపుడు వారందరు శివుని వద్ద సెలవు తీసుకొని తమ తమ నెలవులకు వెళ్లిరి. ఓ మునీ! నేను, మరియు విష్ణువు

ఈడేరిన కోర్కెలు గలవారమై ఆనందించితిమి. పరమేశ్వరుడగు శంభుడు నన్ను, విష్ణువును ఆసనము నందు కూర్చుండబెట్టి, మిక్కిలి ప్రేమతో అనుగ్రహించి, అనేక విధములుగా సంబోధించి ఇట్లనెను.

శివ ఉవాచ ।

హే హరే హే విధే తాతౌ యువాం ప్రియతరౌ మమ ।
సురోత్తమౌ త్రి జగతోఽవనసర్గక రౌ సదా ॥
గచ్ఛతం నిర్భయాన్నిత్యం స్వస్థానం చ మదాజ్ఞయా ।
సుఖప్రదాతాహం వై వాం విశేషాత్ప్రేక్షకస్సదా ॥
ఇత్యాకర్ణ్య వచశ్శంభో స్సు ప్రణమ్య తదాజ్ఞయా ।
అహం హరిశ్చ స్వం ధామాగమావ ప్రీతమాన సౌ ॥
తదానీమేవ సుప్రీతశ్శంకరో నిధిపం ముదా ।
ఉపవేశ్య గృహీత్వా తం కర ఆహ శుభం వచః ॥

శివుడు ఇట్లు పలికెను –

"హే హరే! హే బ్రహ్మన్! వత్సలారా! మీరిద్దరు నాకు మిక్కిలి ప్రీతిపాత్రులు. మీరు దేవోత్తములు. మీరు జగత్తును సృష్టించి, సదా రక్షించుచుందురు, మీరు మీ స్థానమునకు వెళుడు. నిత్యము నిర్భయముగా నుండుడు. ఇది నా యాన. నేను మీకు సుఖములనిచ్చెదను. సదా మీ బాగోగులను చూచెదను. శంభుని ఈ మాటలను విని, విష్ణువు మరియు నేను ఆయనకు నమస్కరించి, మిక్కిలి సంతసించిన వారమై, ఆయన ఆజ్ఞచే మా స్థానములకు తిరిగి వచ్చితిమి. అదే సమయములో మిక్కిలి సంతసించిన శంకరుడు ఆనందముతో కుబేరుని చేతిని పట్టుకొని కూర్చుండబెట్టి ఈ శుభకరమగు వాక్కును పలికెను.

శివ ఉవాచ ।

తవ ప్రేమ్ణా వశీ భూతో మిత్రతా గమనం సఖే ।
స్వస్థానం గచ్ఛ విభయస్సహాయో౽హం సదానఘ ॥
ఇత్యాకర్ణ్య వచశ్శంభోః కుబేర: ప్రీతమానసః ।
తదాజ్ఞయా స్వకం ధామ జగామ ప్రముదాన్వితః ॥
స ఉవాస గిరౌ శంభుః కైలాసే పర్వతోత్తమే ।
సగణో యోగనిరతస్స్వచ్ఛందో ధ్యానతత్పరః ॥
క్వచిద్దధ్యౌ స్వమాత్మానం క్వచిద్యోగరతో౽భవత్ ।
ఇతి హాస గణాన్ ప్రీత్యా౽వాదీత్స్వ చ్ఛందమానసః ॥

శివుడు ఇట్లు పలికెను -

ఓ మిత్రమా! నీ ప్రేమచే నేను నీకు వశమై మైత్రి కొరకై ఇచటకు వచ్చితిని. ఓ అనఘా! నీ స్థానమునకు వెళ్లుము. నీకు భయము లేదు. నేను నీకు సర్వదా సహాయుడను. కుబేరుడు శంభుని ఈ మాటను విని సంతసించినవాడై గొప్ప ఆనందముతో శివుని యాజ్ఞ ప్రకారముగా తన ధామకు వెళ్లెను. ఆ శివుడు గణములతో కూడిన వాడై, యోగమునందు లగ్నమైన వాడై, ధ్యానమునందు తత్పరుడై యథేచ్ఛగా ఆ పర్వత శ్రేష్ఠమగు కైలాసగిరి యందు నివసించెను. ఒకప్పుడు ఆయన ఆత్మరతుడై యుండెను. మరియొకప్పుడు యోగనిష్ఠుడై యుండెను. ఆయన మనసునకు నచ్చినపుడు ప్రీతితో అనేక ఇతిహాసములను చెప్పెడివాడు.

క్వచిత్కైలాస కుధరసు స్థానేషు మహేశ్వరః ।
విజహార గణైః ప్రీత్యా వివిధేషు విహారవిత్ ॥
ఇత్థం రుద్రస్వరూపో౽సౌ శంకరః పరమేశ్వరః ।
అకార్షీత్స్వగిరౌ లీలా నానా యోగివరో౽పి యః ॥
నీత్వా కాలం కియంతం సో౽పత్నీకః పరమేశ్వరః ।
పశ్చాదవాప స్వపత్నీం దక్షపత్నీ సముద్భవామ్ ॥
విజహార తయా సత్యా దక్షపుత్ర్యా మహేశ్వరః ।
సుఖీ బభూవ దేవర్షే లోకాచార పరాయణః ॥

విహారమునెరింగిన మహేశ్వరుడు ఒకప్పుడు కైలాస పర్వత ప్రదేశముల యందు గణములతో కూడి ప్రీతితో విహరించెడివాడు, శంకర పరమేశ్వరుడు యోగి శ్రేష్ఠుడే అయినా, ఈ తీరున రుద్ర రూపుడై తన పర్వతమునందు అనేక లీలలను చేసెను. ఆ పరమేశ్వరుడు భార్య లేకుండగా కొంతకాలమును గడిపి, తరువాత దక్షుని కుమార్తెను వివాహమాడెను. ఓ దేవర్షీ! మహేశ్వరుడు దక్షపుత్రియగు ఆ సతీదేవితో గూడి లోకాచారములను అనుష్ఠించుచూ సుఖియై విహరించెను.

ఇత్థం రుద్రావతారస్తే వర్ణి తోఽయం మునీశ్వర ।

కైలాస గమనం చాస్య సఖిత్వాన్నిధిపస్య హి ॥

తదంతర్గత లీలాపి వర్ణితా జ్ఞాన వర్ధినీ ।

ఇహాముత్ర చ యా నిత్యం సర్వకామ ఫలప్రదా ॥

ఇమాం కథాం పఠేద్యస్తు శృణుయాద్వా సమాహితః ।

ఇహ భుక్తిం సమాసాద్య లభేన్ముక్తిం పరత్ర సః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితియాయాం రుద్ర సమ్హితాయాం ప్రథమ ఖం◌ండే కైలాశోపాఖ్యానే శివస్య కైలాస గమనం నామ వింశోఽధ్యాయః.

ఓ మహర్షీ! నీకు ఈ తీరున రుద్రావతారమును, కుబేరుని మైత్రి కారణము వలన శివుడు కైలాసమునకు వెళ్లుటను వర్ణించితిని. ఈ గాథలో అంతర్గతముగా నున్న లీలలను కూడ వర్ణించితిని. ఈ గాథ జ్ఞానమును వృద్ధి పొందించును. ఇహ పరములయందు నిత్యము కోర్కెలనన్నిటినీ ఈడేర్చును. ఎవరైతే ఈ కథను శ్రద్ధతో పఠించెదరో, లేదా వినెదరో, వారు ఇహలోకములో భుక్తిని పొంది, పరలోకములో ముక్తిని పొందెదరు.

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సం హిత యందు మొదటి ఖండములో కైలాశోపాఖ్యానములో శివుడు కైలాసమునకు వెళ్ళుట అనే ఇరువదియవ అధ్యాయము ముగిసినది.

రుద్ర సంహితా – సృష్టిఖండః సర్వము సమాప్తం.